
# బైబిలు సంక్షిప్త వివరణ చిత్ర కథా రేఖా

## BIBLE OVERVIEW PICTURE STORY LINE




Creation to Moses

సృష్టి నుండి మోషే వరకు




Joshua to 400 Silent Years

యెహోషువ నుండి 400 సంవత్సరాల నిశ్శబ్దం



Jesus

యేసు



New Testament

నూతన నిబంధన



Church Age to Eternity

సంఘయుగం నిత్యత్వం

రెవ. డా. జెర్రీ స్మోయర్

# బైబిలు సంక్షిప్త వివరణ

*"ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంత ముందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను. తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను." (1 కొరింథీ 10:11-12)*

*"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా, సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది." (2 తిమోతి 3:16-17)*

*"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటేను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." (హెబ్రీ 4:12)*

– రెవ.డా. జెర్రీ స్మోయర్
2016

ప్రచురణ 2016

కాపీలు 5000

(సి) సర్వ హక్కులు రచయితవే

*హెచ్చరిక : ప్రచురణలో ఎట్టి భాగమును పునర్ముద్రించుట, సమాచారమును ఎట్టి పద్ధతులలో నైన నిలువ ఉంచుట లేదా ఏ రూపము లేదా పద్ధతులలోనైనా; ఎలక్ట్రానిక్, యంత్రములు, ఫోటోకాపీంగ్ మొదలగు రూపములో సరఫరా చేయరాదు. అలా చేయుటకు ప్రచురణ కర్తల ముందస్తు అనుమతి తీసుకొనవలెను.*

**వెల రూ. 150/-**

**ప్రతులకు సంప్రదించవలసిన చిరునామా:**

**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**

**ఇ.నెం. 8-3-293/129, రోడ్డు నెం. 14**

**వెంకటేశ్వరనగర్, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034**

bpfellowship@gmail.com

**మోబైల్ నెం : 9866543468**

ముద్రణ :

స్ఫూర్తి డిజిటల్ గ్రాఫిక్స్

హైదరాబాద్, తెలంగాణ, ఇండియా.

# బైబిలు సంక్షిప్త వివరణ విషయ సూచిక


| | | |
|---|---|---|
| | పరిచయం | 8 |
| | ముందుమాట | 9 |
| | **పీఠిక** | **10** |
| | **ఉపోద్ఘాతము** | **12** |
| | **సంగ్రహంగా బైబిలు సంక్షిప్త వివరణ** | **14** |
| | **పరిశుద్ధ గ్రంథ పుస్తకములతో పరిశుద్ధ సంక్షిప్త ఘటనలు** | **16** |
| | **పరిశుద్ధ గ్రంథ పుస్తకములు మరియు అంశములు** | **18** |
| **1.** | **సృష్టి** | **20** |
| | ఆదికాండము : ప్రారంభం | **23** |
| **2.** | **ఆదాము మరియు హవ్వ** | **28** |
| **3.** | **నోవాహు మరియు జలప్రళయము** | **32** |
| **4.** | **బాబేలు** | **35** |
| **5.** | **అబ్రాహాము** | **39** |
| | యోబు : శ్రమ | **45** |
| **6.** | **ఇస్సాకు** | **50** |
| **7.** | **యాకోబు** | **55** |
| **8.** | **యోసేపు** | **59** |
| **9.** | **మోషే** | **66** |
| | నిర్గమకాండం : విమోచన | 73 |
| | లేవీయకాండము : పరిశుద్ధ జీవనము | 79 |
| | సంఖ్యాకాండము : విశ్వాసంతో నడచుట | 84 |
| | ద్వితీయోపదేశకాండము : విధేయత | 89 |
| **10.** | **యెహోషువ** | **123** |
| | యెహోషువ : స్వాధీనపరచుకొనుట | 129 |
| **11.** | **సమూయేలు** | **134** |
| | న్యాయాధిపతులు: ఓటమి మరియు విడుదల | **138** |
| | రూతు : రక్తసంబంధియైన విమోచకుడు | **142** |
| **12.** | **సౌలు** | **146** |

| | | |
|---|---|---|
| | 1 సమూయేలు: అంతరంగమును చూచుట | 149 |
| **13.** | **దావీదు** | **153** |
| | 2 సమూయేలు : పాపంయొక్క ప్రభావాలు | **160** |
| | కీర్తనలు : ఆరాధన | **163** |
| **14** | **సొలొమోను** | **167** |
| | 1 రాజులు : విగ్రహారాధన | **170** |
| | పరమగీతము :దాంపత్య ప్రేమ | **174** |
| | సామెతలు : జ్ఞానం | **178** |
| | ప్రసంగి : దేవుడులేని జీవితం వ్యర్థం | **182** |
| **15.** | **విభజన** | **186** |
| | 2 రాజులు : తీర్పు | **189** |
| | I, II దినవృత్తాంతములు : విశ్వసనీయత | 194 |
| **16.** | **ప్రవక్తలు** | 198 |
| | యోవేలు : ప్రభువు దినము | 211 |
| | ఒబద్యా : ప్రతీకారం | 214 |
| | యోనా : విధేయత | **218** |
| | ఆమోసు : లెక్క అప్పజెప్పుట | 222 |
| | హోషేయ : నమ్మకమైన ప్రేమ | 226 |
| | యెషయా : దేవుడే రక్షణ | 230 |
| | మీకా : నిరీక్షణ | 235 |
| | నహూము : న్యాయము | 240 |
| | జఫన్యా : ప్రభువుదినము | 244 |
| | హబక్కూకు : సహనం | **247** |
| **17.** | **అష్షూరుచెర** | **251** |
| **18.** | **బబులోను చెర** | **254** |
| | యిర్మీయా: ఆఖరు అవకాశము | 257 |
| | విలాపవాక్యములు : పాపం విచారాన్ని తెస్తుంది | 261 |
| **19.** | **దానియేలు** | **265** |
| | దానియేలు : సార్వభౌమత్వం | 267 |

| | | |
|---|---|---|
| | **యెహెజ్కేలు : దేవునియొక్క మహిమ** | **274** |
| **20.** | **ఎజ్రా (తిరిగి వచ్చుట)** | **278** |
| | ఎజ్రా: తిరిగి వచ్చుట | 283 |
| | ఎస్తేరు : సమకూర్చే శ్రద్ధ | 287 |
| | నెహెమ్యా : నూత్నీకరణ | 292 |
| | హగ్గయి : ప్రాధాన్యతలు | 296 |
| | జెకర్యా : చరిత్ర | 300 |
| | మలాకీ : పశ్చాత్తాపం | 305 |
| **21.** | **400 నిశ్శబ్ద సంవత్సరములు** | **309** |
| **22.** | **యేసు** | **314** |
| | మత్తయి : రాజైన యేసు | 329 |
| | మార్కు : సేవకుడైన యేసు | 335 |
| | లూకా : మనుష్యుడైన యేసు | 341 |
| | యోహాను : దేవుని కుమారుడైన యేసు | 349 |
| | **మత్తయి, మార్కు, లూకా, యోహాను పోలికలు మరియు భిన్నత్వం** | |
| | యేసు కాలంలో పాలస్తీనా భౌగోళిక స్థితి | |
| | 22 ఎ. యేసు జననం | 365 |
| | 22 బి. బాప్తిస్మము మరియు శోధన | 369 |
| | 22 సి. అద్భుతములు | 373 |
| | 22 డి. శిష్యులు మరియు బోధలు | 382 |
| | 22 ఇ. సిలువ మరణము | 401 |
| | 22 యఫ్. పున:రుత్థానము | 413 |
| | 22 జి. ఆరోహణము మరియు ప్రస్తుతం | 417 |
| **23.** | **పేతురు** | **419** |
| | అపొ. కార్యములు : ఆదిమ సంఘము | 420 |
| | యాకోబు : నిజమైన విశ్వాసము | 423 |
| | I పేతురు : శ్రమపడుట | 427 |
| | II పేతురు : విశ్వాసమును కాపాడుకొనుట | 431 |
| **24** | **పౌలు** | **435** |
| | 24 ఎ. పౌలు, నేపథ్యం | 437 |

| | |
|---|---|
| 24 బి. మొదటి మిషనెరీ ప్రయాణం | 446 |
| 24 సి. యెరూషలేము సభ | 450 |
| గలతీయులకు: క్రైస్తవ స్వాతంత్ర్యం | 454 |
| 24 డి. రెండవ మిషనెరి ప్రయాణం | 459 |
| 1 థెస్సలోనీకయులకు : యేసు తిరిగి రాబోవుచున్నాడు | 463 |
| II థెస్సలోనీకయులకు : యేసు త్వరలో వస్తున్నాడు | 467 |
| 24 ఇ. మూడవ మిషనెరీ ప్రయాణము | 471 |
| 1 కొరింథీయులకు : లోకజ్ఞానము | 475 |
| 11 కొరింథీయులకు : దైవిక పరిచర్య | 479 |
| రోమీయులకు : రక్షణ | 483 |
| 24 యఫ్. రోమ్‌కు ప్రయాణం | 489 |
| ఎఫెసీయులకు : క్రీస్తులో | 493 |
| ఫిలిప్పీయులకు : ఆనందము | 497 |
| కొలస్సయులకు : క్రీస్తు అన్నింటిలో మిన్న | 501 |
| ఫిలేమోను : క్రైస్తవ సౌజన్యం | 505 |
| 24 జి. చివరి ప్రయాణం | 509 |
| 1 తిమోతి : సంఘక్రమము | 519 |
| తీతు : అనుదిన నడత | 523 |
| 2 తిమోతి : నమ్మకమైన సేవ | 527 |
| 22 హెచ్. ఆదిమ సంఘము | 532 |
| హెబ్రీయులు : క్రీస్తు శ్రేష్ఠత | 534 |
| 1 యోహాను : సహవాసము | 539 |
| 11 యోహాను : సత్యములో నడుచుట | 544 |
| III యోహాను : ఆతిథ్యము | 548 |
| యూదా: విశ్వాస భ్రష్టత్వం | 552 |
| ప్రకటన : ప్రవచనము | 555 |
| 25. సంఘయుగం | 560 |
| 26. ఎత్తబడుట | 567 |
| 27. మహాశ్రమలు మరియు వెయ్యేండ్ల పాలన | 574-584 |



# పరిచయం

**రెవ. డా. జెర్రీస్మోయర్** గారు గొప్ప దైవ జ్ఞాన కోవిదుడు అంతేగాదు ప్రభువు సేవలో తరించాలని నిరంతరం తహతహలాడే తాత్వికుడు. నశించు ప్రజలపట్ల ఎంతో భారం కలిగి మన దేశంలో కూడా పరిచర్య చేయుటకు ఇష్టపడి కాపరులకు తర్ఫీదు నిచ్చుటకు ఎంతగానో శ్రమిస్తూ ఉన్నారు. వీరు అమెరికాలో సంఘ కాపరిగా పనిచేస్తూనే వివాహ జీవితంమీద, కుటుంబ సంబంధాల మీద, యువతకోసం సెమినార్లను నిర్వహి స్తు న్నా రు. **రెవ. డా. జెర్రీస్మోయర్** గారి రచనలు తెలుగు పాఠకులకు సుపరిచితమే . సులభమైన శైలితో ఎంతో లోతైన ఆధ్యాత్మిక సత్యాలను చదువరులకు అర్థం అయ్యేలా బోధించడంలో అందె వేసిన రచనా శైలి వీరి సొంతం.

**"బైబిలు సంక్షిప్త వివరణ"** అనే ఈ గ్రంథం బైబిలులోని 66 గ్రంథాలలోని సారాన్ని సారాంశంగా పొందపరచి మనకు అందించారు. ఇది సంఘ కాపరులకేకాక, సామాన్య విశ్వాసులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనుటలో ఎలాంటి సందేహం లేదు. పరిశుద్ధ గ్రంథాన్ని చక్కగా అర్థం చేసికొనుటలో ఇది గైడ్‌గా మీకు ఉపయోగపడుతుంది. మీరు ఈ గ్రంథాన్ని చదువుతూ  దేవుని సన్నిధిని సమీపంగా అనుభవించాలన్నదే నా అభిలాష మరియు ఆకాంక్ష. దేవునికే అధిక మహిమ కలుగును గాక!

**రెవ. పోలిసెట్టి కరుణాకర్ మోజెస్**

**సంఘ కాపరి, బేతేలు ప్రార్థనా సహవాసం,**

**బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ.**



# ముందుమాట

**రెవ. డా. జెర్రీ స్కోమ్మయర్** గారి దైవ ప్రేరిత కలం నుండి జాలువారిన మరో భావ గర్భిత జల పాతం **"బైబిలు సంక్షిప్త వివరణ".** ఈ గ్రంథంలో వీరు ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు బైబిలులోని గ్రంథాలను సంక్షిప్తంగా వివరించారు.

ప్రతి గ్రంథంలోవున్న ముఖ్య వచనం, ముఖ్య వ్యక్తులు, గ్రంథ రచయిత, రచనా కాలం, ఎవరికోసం వ్రాయబడింది, గ్రంథం లిఖించబడిన నేపథ్యం, సమకాలీన సంఘటనలు, మరియు సంఘటనల స్థలాలు మున్నగు విషయాలతో పాటు, ఆయా గ్రంథాలలో పేర్కొనబడిన పాత్రల పరిచయం, వారి జీవిత విశేషాలు మరియు వారి నుండి మనం నేర్చుకోవలసిన ఆధ్యాత్మిక సత్యాలను ఎంతో స్పష్టంగా వివరించారు. అందుకు వారు చేసిన పరిశోధన, పరిశ్రమ ఎంతో అభినందనీయం.

ప్రభువు ఇచ్చిన బృహత్తర ఆజ్ఞకు విధేయుడై, తన అనుభవాన్ని రంగరించి భావి తరాల వారికి అందించి తన వంతు కృషిని ప్రభువు కొరకు చేయుటకు నవ యవ్వన ఉత్తేజంతో తన కలానికి సదును పెట్టి బీడుబారిన హృదయాల్లోకి జీవ జలాన్ని వరదలా పారింపజేసి విశ్వాసం, నిరీక్షణ మరియు ప్రేమను పంటను పండే పచ్చని పొలాలుగా మార్చిన కృషీవలుడు రెవ. డా. జెర్రీ స్కోమ్మయర్. ఈ గ్రంథం బైబిలు బోధకులకు, విధ్యార్థులకు, సండేస్కూల్ టీచర్లకు మరియు దేవుని వాక్యాన్ని లోతుగా అధ్యయనం చేయాలనుకునే తపనగల విశ్వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**రెవ. డా. దేవ కుమార్ సర్వేపల్లి**

**కన్వీనర్, లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాద్, తెలంగాణ.**

# పీఠిక

ఆకారము సాధారణముగా కనిపించక పోయినప్పటికి అవి లేకుండా నిర్మాణాలు దెబ్బతింటాయి. భవనములకు ఆకారము అవసరము. అలాగే సంఘాలు మరియు సంస్థలకు కూడా. దేవుడు మానవ శరీరమునకు కూడా దృఢమైన ఆకారముతో మన అస్థిపంజర క్రమమును సృష్టించాడు. శరీరములో దేవుడు ఎముకలను ఉ ంచనిచో మనమెలాగుందుమో ఊహించుము. ఆకారము దృఢత్వాన్ని మరియు స్థిరత్వాన్ని ఇస్తుంది.

ఆకారములతో పాటుగా వాటి చుట్టూ ఇతరమైనవి ఉంచబడుట అవసరము. వ్యాపారాలు మరియు ప్రభుత్వాలు, అలాగే గృహాలు మరియు షాపులు ఒక చోట స్థిరంగా ఉండాలంటే  దృఢమైన ఆకార వ్యవస్థ అవసరం.

దేవుడు తన వాక్కుకు ఆకారాన్ని ఇచ్చుటలో ఆశ్చర్యమేమి కాదు. ఒక ఆకారము చుట్టూ దానిని నిర్మించి తద్వార ఒక దిశలో ప్రవహించునట్లు అది రూపాన్నిస్తుంది. దుర దృష్టవశాత్తు అనేక మంది క్రైస్తవులు పరిశుద్ధ గ్రంథ క్రమమును అర్థము చేసుకోలేరు. వారు కొంతభాగము చదివి దేవుని ప్రణాళికప్రవాహంలో అది ఎక్కడ సరిపోతుందో, చరిత్రలో ఇతర సమయాలకు అది ఎట్లు సంబంధం కలిగివుందో చూడరు. అందుచేత దాని సంపూర్ణ అర్థమును వారు గ్రహించ లేకపోవుచున్నారు. ఓ ఇల్లు లేదా భవనం కట్టునప్పుడు ముందుగా,ఎదిటి గోడను మాత్రమే కట్టరు, ద్వారములు మరియు కిటికీలు పూర్తయినప్పుడు ప్రక్కగోడ కట్టుట ఆరంభింతురు. దృఢమైన ఆకారమును తొలుత నిర్మించి తరువాత మిగతావి పూర్తిచేస్తారు.

అలాగే పరిశుద్ధ గ్రంథమును కూడా అర్థము చేసుకోవాలి. దేవుని వాక్కును తెలుసుకొనుటకు, అన్వయించుకొనుటకు ఒకడు తప్పక దాని క్రమముపై సంపూర్ణమైన పట్టు ఉండాలి. కాలగమనంలో క్రమక్రమంగా తేటగా అర్థమౌతాయి. పరిశుద్ధ గ్రంథ చరిత్రను సంక్షిప్తంగా  నేర్చుకొనుట ద్వారా చరిత్రలో దేవుని ప్రణాళిక ఎట్లు సాగుతుందో సరిగా అర్థము చేసుకోగలం. దైవ గ్రంథంయొక్క ముఖ్యాంశంతో ఆరంభించి, లేఖన సందర్భం తెలుసుకొనుట ముఖ్యం. అప్పుడే పరిశుద్ధ గ్రంథములోని ప్రతి పుస్తక ఉద్దేశమును కనుగొని అది మిగతా వాటితో ఎట్లు సంబంధము కలిగి ఉన్నదో తెలుసుకోగలం. అధ్యాయ సంగ్రహంను  అర్థము చేసుకొనుట కూడా ఇది పునాదిగా ఉంటుంది.

బైబిలు అంతటిపై సంక్షిప్త వివరణను అందించాలన్నదే ఈ గ్రంథాన్ని వ్రాయుటలో నా అభిలాష. దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయటం అంటే నా కెంతో ఇష్టం అయితే మిగతా గ్రంథాల వలె గ్రంథకర్తల ఉద్దేశాన్ని ముందుగా నేను అర్థం చేసుకోవాలి. అన్ని గ్రంథాలకంటె అద్భుతమైన గ్రంథం, మహా గొప్ప గ్రంథం దేవుని వాక్యం, బైబిలు గ్రంథం.

## ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి

మీ పరిశుద్ధ గ్రంథముతో పాటుగా ఈ పుస్తకమును చదువుము. మీ పరిశుద్ధ గ్రంథమును చదువుటకు బదులుగా ఇది లేదు కాని బైబిలును ఎక్కువగా అర్థము చేసుకొనుటకు సహాయపడు ఓ మార్గము. నీవు నేర్చిన దానిని బోధించుటకు ఒకరిని కనుగొనుము. సత్యములను నీ పిల్లలకు మరియు కుటుంబానికి, నీ స్నేహితులకు మరియు నీ సంఘమునకు తెలియపర్చుము. ఒక సమయాన్ని ఏర్పర్చుకొని భోధించుము. అవసరమైతే అనేక సమావేశాలను ఏర్పర్చుకోవచ్చు. జ్ఞాపకముంచు కోవలసిన వాని కొరకు కార్డు ముక్కలను ఉపయోగించుము. క్రమముగా వాటిని పరిశీలించుట ద్వారా సంఘటనలు భాగా తెలుస్తాయి. నీవు సంఘకాపరివి అయితే ప్రతి సమయములో ఓ సందేశము ప్రసంగించుటకు ఏది ముందు వచ్చినదో తరువాత ఏది వచ్చునో చూపెట్టవచ్చును. ప్రసంగించే ప్రతి సమయములో ఓ ముఖ్యవ్యక్తిని ఎంచుకొని అతని జీవితంపై అధ్యయనం చేయవచ్చును.

ఈ పుస్తకము మరియు పరిశుద్ధ గ్రంథము చదువుతూ నోట్సు తయారు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. బైబిలు అధ్యయనం సందేశాల కొరకు నీవు తయారు చేసుకొనిన నోట్సును చదివి, అందులో దేవుడు నీకు చూపెట్టిన దానిని పున: సమీక్షించుకొని, తగిన సమాచారమును సేకరించుకొనుము. దేవుని వాక్యము దేవుని బిడ్డలకు అంతులేని జ్ఞానమును, ప్రోత్సాహాన్ని, చైతన్యాన్ని మరియు ఆదరణను ఇస్తుంది.

దీనిని చేయుటకు అనేక మార్గాలు కలవు. తప్పు మార్గమేమంటే అసలు దీనిని చేయకుండుటయే. దేవుని వాక్యము భుజించుట ద్వారా ఆత్మపోషించ బడుతుంది (యోహా 21:15-17). ఈ విధంగా మనం ఎదిగి ఆధ్యాత్మికంగా పరిపక్వం చెందగలం (1 కొరింథీ 3:1-3).

# ఉపోద్ఘాతం



ఒక నిర్మాణం కట్టడానికి మరియు పనిచేయుటకు ఓ ఆకారము అవసరము. దేవుని వాక్యములో మానవుని కొరకు ప్రత్యక్షపరచబడిన దేవుని ప్రణాళిక ఆకారముయొక్క సంక్షిప్తతను మీరు చూచుటకు నేను సహాయం చేస్తాను. భవనముయొక్క దృడత్వానికి గట్టి పునాది అవసరం. భవనము పెద్దదైతే యింకా దృఢమైన పునాది ఉండాలి. యింటి పునాది ఒక్కటే ఇల్లు కాదు. ప్రారంభము మాత్రమే, అయితే మిగతా భవన నిర్మాణం దృఢంగా ఉండాలంటే పునాది కీలకమైంది. పరిశుద్ధగ్రంథములో పాతనిబంధన మనకు పునాది లాంటిది. సృష్టి నుండి యేసు జన్మ మధ్యకాలములో జరిగిన విషయాలపై సంపూర్ణ అవగాహన, యేసు యొక్క జీవితము మరియు మిగతా పరిశుద్ధగ్రంథాన్ని సరిగా అవగాహన చేసుకోటానికి చాలా ప్రధానమైంది.

యేసు జీవితము, మరణము మరియు పునరుత్థానము ఆకారముగా నుండి పాతనిబంధన పునాది మీద కట్టబడింది. ఆదికాండము నుండి మలాకీ గ్రంథము వరకు గల విషయాల వెలుగులో మత్తయి, మార్కు లూకా మరియు యోహాను సువార్తలను సరైన రీతిగా అర్థము చేసుకొనవచ్చును. యేసు జీవితము ఓ భవన నిర్మాణంవలె ఉంది. ఇది ముఖ్య స్థంభాలను మరియు దూలములను మిగతా నిర్మాణానికి ఆధారముగా ఉంచుతుంది. దీని తరువాత వచ్చేవన్నియు ఆకారమునకు బలము చేకూర్చేవిగా ఉంటాయి. యేసు జీవితము మరణము మరియు పునరుత్థానము గూర్చిన నిజమైన అవగాహన నూతన నిబంధన మిగతా అంతటిని అర్థము చేసుకోటానికి అత్యవసరం.

నాలుగు సువార్తలకు సరైన విధముగా అవగాహన చేసుకొన్న పిదప నూతన నిబంధన మిగతా భాగం వైపు కదులుదాం. అపొస్తలుల కార్యముల నుండి ప్రకటన గ్రంథము వరకు యేసు ఆకారము మీద కట్టబడింది గోడలు, కిటికీలు, ద్వారములు మరియు పైకప్పు భవన నిర్మాణమును ముగించును. కాని కనబడని లోపలి అంతరంగ ఆకారము మాత్రము మిగిలియుండును. నూతన నిబంధనలోని మిగతా వాటిలో నిలిచియున్న యేసు బోధలు అలాగే ఉండును. గోడలు, పైకప్పు భవనానికి ఎలాగు

రక్షణగా ఉండునో అలాగే అవి జీవితానికి సంరక్షణ మరియు సంతోషము తెచ్చును. భయట నుండు వారికి కనిపించే భాగము అదే. వారు పునాది లేద ఆకారమును చూడరు. కాని భయట గోడలు మాత్రమే చూస్తారు. అలాగే ప్రజలు మనల్ని చూచినప్పుడు మన అనుదిన క్రైస్తవ జీవితమును జీవిస్తున్నప్పుడు పాత నిబంధన సత్యాలు మరియు సూత్రాల మీద యేసు ఆకారము మనము చూపుట ద్వారా దేవునికి మహిమ తెస్తాం.

ఈ పుస్తకములో పరిశుద్ధ గ్రంథమంతటిని నీవు అర్థము చేసుకొనవలెనని నేను ఆశపడుచున్నాను. పాత నిబంధన పునాదితో మనము ప్రారంభిద్దాం. దాని మీద యేసు జీవితము మరియు నాలుగు సువార్తలను కడుదాం.

చివరిగా, మిగతా నూతన నిబంధన యేసు నందు ఎలాగు జీవించాలని మనకు చూపిస్తుందో, లోకమునకు ఆయనను ఎలాగు చూపెట్టాలో చూద్దాం.

మీ సమయము మరియు ప్రయత్నములో యిదోక ఆసక్తికరమైన ప్రయాణము. మీ జీవితములో మీరు చేసే ప్రతీది ఓ రోజు ముగుస్తుంది, కాని దేవుని గురించి మరియు ఆయన వాక్యము గురించి మీరు నేర్చుకొన్నది నిత్యమునిలుచును (యెషయా 40:8; 1 పేతు 1:25). దేవుని వాక్యమును మీరు నేర్చుకొనిన కొలది దేవుడు మిమ్ము ను ఈ జీవితమందును మరియు నిత్యరాజ్యమందును దీవించునని నేనెరుగుదురు.

# సంగ్రహంగా బైబిలు సంక్షిప్త వివరణ

బైబిలు సంక్షిప్త వివరణ కొరకై 27 విభాగాలుగా విభజింపబడి ఒక్కొక్కటి కాల పరిమితితో అధ్యయనము చేయడం జరిగింది. పాత నిబంధనలో 21, నూతన నిబంధనలో 6 విభాగాలుగా చేయబడ్డాయి. వాటిని పరిచయము చేయుటకుగాను క్రింద సమీక్ష ఇవ్వబడింది.

ఆదియందు దేవుడు ఆకాశము, భూమి, చెట్లు, జంతువులు మరియు నీటిని సృజించాడు. ఇది ఆయన **సృష్టి**. ఆయన **ఆదాము మరియు హవ్వలను** చేశాడు. సాతాను తోటలోనికి వచ్చి హవ్వతో అబద్ధము చెప్పెను. పాపము లోకములోనికి వచ్చెను. లోకము బహుగా చెడిపోయి ఉండగా దేవుడు **జలప్రళయమును** పంపెను. జల ప్రళయము నుండి ప్రజలు గుణపాఠం నేర్చుకొనలేదు మరియు **బాబేలు గోపురము** కట్టగా దేవుడు మరల పాపమునకు తీర్పుతీర్చెను.

అప్పుడు దేవుడు తన కొరకు ఒక జనమును ఏర్పాటు చేయుటకు ఒక మనుష్యుని ఎంచుకొనెను. ఒకని ద్వారా లోకమును చేరుటకు **అబ్రాహామును** ఎన్నుకొనెను. **ఇస్సాకు** అను కుమారుడు ఆయన కుండెను, మరియు ఇస్సాకు కుమారుడు **యాకోబు**. యాకోబు కుమారుడైన **యోసేపు** ఐగుప్తునకు కొనిపోబడెను. ఫలితంగా అతని కుటుంబమంతయు అక్కడికి చేరెను. వారావిధముగా 400 సం॥ల దాస్యములో అచ్చట నుండిరి. అప్పుడు దేవుడు **మోషే** అను మనుష్యుని వారిని ఐగుప్తు దాస్యము నుండి విడిపించుటకు పంపెను. మోషే తరువాత **యెహోషువ** నాయకత్వములో ప్రజలు వాగ్దాన భూమికి నడిపించబడిరి.

తన ప్రజలను నడిపించుటకుగాను దేవుడు మరో 400 సం॥లు న్యాయాధిపతులను ఏర్పాటు చేసెను. వీరిలో గిద్యోను, సమ్సోను మరియు దెబోరా వంటి వారు కలరు. వీరిలో చివరి న్యాయాధిపతి మరియు మొదటి ప్రవక్త **సమూయేలు**. అతడు వృద్ధుడు కాగా ప్రజలు రాజు కావాలని కోరగా తొలిరాజుగా **సౌలును** దేవుడు వారికి అనుగ్రహించెను. సౌలు తరువాత **దావీదును** కూడా రాజుగా అభిషేకించిన వాడు సమూయేలే. మూడవరాజు దావీదు కుమారుడైన **సొలొమోను.** అతడు దేవుని మందిరమును కట్టెను కాని ఎక్కువ పన్నులు మరియు ఇతర సమస్యలతో ప్రజలను కష్టపెట్టినందున ఉత్తర దేశమందున్న పదిగోత్రాలు తిరిగుబాటు చేయగా దేశము

రెండుగా **చీలిపోయింది**. ఉత్తర పదిగోత్రాల ఇశ్రాయేలు దేశానికి దైవవ్యతిరేకులైన అనేకమంది రాజులు వరుసగా యేలిరి. దక్షణ దేశ రెండు గోత్రాలు, యూదా అంత శ్రేష్ఠమైనవి కావు **ప్రవక్తల** ద్వారా ప్రజలను తనవైపు తిరగాలని లేనిచో నాశనము మరియు దాస్యము పొందుదురని దేవుడు హెచ్చరించాడు. 250 సం॥ల తరువాత ఉత్తర రాజ్యము **అష్షూరువారి దాస్యము** క్రిందకు వెళ్ళింది. దక్షిణ దేశము 150 సం॥ల తరువాత **బబులోనుకు చెరగా** కొనిపోబడింది. అట్టివారిలో ఒకడు **దానియేలు**.

యూదా 70సం॥ల దాస్యము తరువాత **ఎజ్రా** నాయకత్వములో కొందరు యూదులు తిరిగి వెళ్ళి దేవాలయమును పునర్నిర్మించుటకు దేవుడు పంపాడు. తరువాత **నెహెమ్యా** కొంతమంది ప్రజలతో తిరిగి వచ్చి గోడలు తిరిగి కట్టాడు. యూదుల యేసు జన్మించేవరకు **400 నిశ్శబ్ద సంవత్సరాలు** అక్కడ జీవించారు.

యేసు శిష్యులలో ఒకడు **పేతురు.** యెరూషలేములోని ఆది క్రైస్తవ సంఘ నాయకుడు, ఇతర దేశములకు ప్రజలకు సువార్త ప్రకటించుటకు దేవుడు **పౌలును** పిలిచాడు. **సంఘము** ఎదుగుదల కొనసాగుతూనే ఉంది.

దేవుని కార్యక్రమములో తదుపరి ఘటన ఎత్తబడుట. ఆకాశములో యేసు తిరిగిరాగ ఆయన విశ్వాసులు ఆయనతో పాటు పరలోకము కొనిపోబడుదురు. తరువాత యేడు సంవత్సరములు **మహాశ్రమ** మరియు తీర్పు తరువాత **వెయ్యేండ్ల పాలన** మరియు **నిత్యత్వము.**

**అభ్యాసం:** *ఈ 27 సంఘటనలను నేర్చుకొనుటకు చక్కటి మార్గం: ఒక పేపరును తీసుకొని దానిపై ఈ 27 సంఘటనలను వ్రాయుము. సంఖ్యను వ్రాయ కూడదు, కేవలం సంఘటనలను మాత్రమే వ్రాయాలి. తరువాత వాటిని సరైన క్రమంలో పెట్టుటకు ప్రయత్నించుము. ఈ విధంగా చేసినట్లయితే, బైబిలు సంక్షిప్త వివరణను నేర్చుకొని గుర్తుపెట్టుకోగలవు. చిన్న పిల్లలకు కూడా ఈ విధానంలో చక్కగా నేర్పించ వచ్చును. ప్రతి సంఘటనకు చిత్రాన్ని (బొమ్మను) కూడా కూడ వచ్చును. దీని వలన గుర్తుపెట్టుకోవడం మరింత తేలికౌతుంది.*

## బైబిలు సంక్షిప్త వివరణ సంఘటనలతో బైబిలు పుస్తకాలు

1. సృష్టి - ఆది కాండం 1
2. ఆదాము, హవ్వ - ఆది కాండం 2-4
3. నోవహు, జలప్రళయం - ఆది కాండం 5-10
4. బాబెలు - ఆది కాండం 11
5. అబ్రహాము - ఆది కాండం 12-25, యోబు
6. ఇస్సాకు - ఆది కాండం 21-28, 35
7. యాకోబు - ఆది కాండం 25-37, 46-50
8. యోసేపు - ఆది కాండం 37-50
9. మోషే - నిర్గమ, లేవీ, సంఖ్యా, ద్వితీయోపదేశకాండం
10. యెహోషువ - యెహోషువ
11. సమూయేలు - న్యాయాధిపతులు, రూతు
12. సౌలు - 1 సమూయేలు
13. దావీదు - 2 సమూయేలు, కీర్తనలు
14. సొలొమోను -1 రాజులు, సామెతలు, ప్రసంగి, పరమగీతము
15. విభజన - 2 రాజులు, 1,2 దినవృత్తాంతములు
16. ప్రవక్తలు - ఉత్తర రాజ్యం (ఇశ్రాయేలు): హోషేయ, ఆమోసు, ఏలీయా, ఎలీషా)
    - దక్షిణ రాజ్యము (యూదయ): యోవేలు, యెషయా, మీకా, జఫన్యా, హబుక్కుకు
    - నినెవె (అష్షూరు) : యోనా, నహూము
    - ఎదోము: ఒబద్యా
17. అష్షూరు చెర - (ఉత్తర రాజ్యం)
18. బబులోను చెర (దక్షిణ రాజ్యము) : యిర్మీయా, విలాప వాక్యములు
19. దానియేలు - దానియేలు, యెహెజ్కేలు
20. ఎజ్రా ( తిరిగి వచ్చుట) - ఎజ్రా, హగ్గయి, జకర్యా, నెహెమ్యా, మలాకీ, ఎస్తేరు

21. 400 ఏండ్లు నిశ్శబ్ద సంవత్సరాలు

22. యేసు - మత్తయి, మార్కు, లూకా, యోహాను

ఎ) జననం

బి) బాప్తిస్మము మరియు శోధనలు

సి) అద్భుతాలు

డి) శిష్యులు మరియు బోధలు

ఈ) సిలువ మరణము

యఫ్) పునరుత్థానము

జి) ఆరోహణము మరియు ప్రస్తుతం

23. పేతురు -ఎ) పేతురు :అపొ. కార్య 1-7; 1, 2వ పేతురు పత్రికలు

బి) ఫిలిప్పు, పేతురు, పౌలు :అపొ.కా. 8-12 (యాకోబు)

24. పౌలు - అపొ. కా. 13-28; రోమాపత్రిక, ఫిలేమోను పత్రిక

ఎ) పౌలు పూర్వ నేపథ్యం

బి) మొదటి మిషనరీ ప్రయాణం -అపొ.కా. 13,14 అధ్యా

సి) యెరూషలేము సభ -అపొ.కా. 15, గలతీ పత్రిక

డి) రెండవ మిషనరీ ప్రయాణం - అపొ.కా. 16-18, (1, 2వ థెస్సలోనికయ పత్రికలు)

ఈ) మూడవ మిషనరీ ప్రయాణం - అపొ.కా. 19-20,(1, 2వ కొరింథీ పత్రికలు, రోమా పత్రిక)

యఫ్) రోమ్‌కు ప్రయాణం - అపొ. కా. 21-28; (ఎఫేసీయులకు, కొలస్సీయులకు, ఫిలిప్పీయులకు, ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలు)

జి) చివరి ప్రయాణం - (1 తిమోతి, తీతు, 2వ తిమోతి)

హెచ్) ఆదిమ సంఘం- (హెబ్రీయులకు, యోహాను 1,2,3 , యూదా పత్రికలు, ప్రకటన గ్రంథం)

25. సంఘము

26. ఎత్తబడుట

27. మహాశ్రమలు - ఎత్తబడుట, శ్రమలు, వెయ్యేండ్ల పాలన, నిత్యత్వము

# బైబిలులోని పుస్తకములు మరియు అంశములు

| | |
|---|---|
| ఆదికాండము | ప్రారంభము |
| నిర్గమకాండము | విమోచన |
| లేవీయకాండము | పవిత్ర జీవితము |
| సంఖ్యాకాండము | విశ్వాసముతో నడచుట |
| ద్వితీయోపదేశకాండము | విధేయత |
| యెహోషువ | జయించుట |
| న్యాయాధిపతులు | ఓటమి మరియు విడుదల |
| రూతు | రక్తసంబంధియైన విమోచకుడు |
| I సమూయేలు | అంతరంగమును చూచుట |
| II సమూయేలు | పాపఫలితము |
| I రాజులు | విగ్రహారాధన |
| II రాజులు | తీర్పు |
| I దినవృత్తాంతములు | విశ్వాసము |
| II దినవృత్తాంతములు | విశ్వాసము |
| ఎజ్రా | తిరిగివచ్చుట |
| నెహెమ్యా | నూత్నీకరణ |
| ఎస్తేరు | దైవిక శ్రద్ధ |
| యోబు | శ్రమ |
| కీర్తనలు | ఆరాధన |
| సామెతలు | జ్ఞానము |
| ప్రసంగి | దేవుడు లేని జీవితం శూన్యం |
| పరమగీతము | వైవాహిక ప్రేమ |
| యెషయా | దేవుడు రక్షణ |
| యిర్మీయా | చివరి అవకాశము |
| విలాపవాక్యములు | దు:ఖము |
| యెహెజ్కేలు | దేవునియొక్క మహిమ |
| దానియేలు | సార్వభౌమత్వం |
| హోషేయ | నమ్మకమైన ప్రేమ |
| యోవేలు | ప్రభువు దినము |
| ఆమోసు | జవాబుదారి తనము |
| ఒబద్యా | ప్రతీకారం |
| యోనా | విధేయత |
| మీకా | నిరీక్షణ |
| నహూము | న్యాయము |

| | |
|---|---|
| హబక్కూకు | సహనం |
| జెఫన్యా | ప్రభువు దినము |
| హగ్గయి | ప్రాధాన్యతలు |
| జెకర్యా | చరిత్ర |
| మలాకీ | పశ్చాత్తాపము |
| | |
| మత్తయి సువార్త | రాజైన యేసు |
| మార్కు సువార్త | సేవకుడైన యేసు |
| లూకా సువార్త | మనుష్యుడైన యేసు |
| యోహాను సువార్త | దేవుని కుమారుడైన యేసు |
| అపోస్తులుల కార్యములు | ఆదిమ సంఘము |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | రక్షణ |
| 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక | లోకానుసారమైన జ్ఞానము |
| 2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక | దైవిక పరిచర్య |
| గలతీయులకు వ్రాసిన పత్రిక | క్రైస్తవ స్వాతంత్ర్యము |
| ఎఫెస్సీయులకు వ్రాసిన పత్రిక | క్రీస్తులో |
| ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక | ఆనందము |
| కొలస్సీయులకు వ్రాసిన పత్రిక | క్రీస్తు అందరిలోమిన్న |
| 1 థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రిక | యేసు తిరిగి వచ్చుచున్నాడు |
| 2 థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రిక | యేసు త్వరగా వస్తున్నాడు |
| 1 తిమోతి వ్రాసిన పత్రిక | సంఘ క్రమము |
| 2 తిమోతి వ్రాసిన పత్రిక | నమ్మకమైన సేవ |
| తీతుకు వ్రాసిన పత్రిక | అనుదిన నడత |
| ఫిలేమోను వ్రాసిన పత్రిక | క్రైస్తవసౌజన్యం |
| హెబ్రీయులకు వ్రాసిన పత్రిక | క్రీస్తు శ్రేష్ఠత |
| యాకోబు వ్రాసిన పత్రిక | నిజమైన విశ్వాసము |
| పేతురు వ్రాసిన 1 పత్రిక | శ్రమ |
| పేతురు వ్రాసిన 2 పత్రిక | విశ్వాసంలో నిలిచియుండుట |
| యోహాను వ్రాసిన 1 పత్రిక | సహవాసము |
| యోహాను వ్రాసిన 2 పత్రిక | సత్యములో నడచుట |
| యోహాను వ్రాసిన 3 పత్రిక | ఆతిథ్యము |
| యూదా వ్రాసిన పత్రిక | విశ్వాసభ్రష్టత్వం |
| ప్రకటన గ్రంథం | ప్రవచనాలు |

# *1.* సృష్టి




**ముఖ్యఘటన :** లోకమును సృష్టించుట

**ముఖ్య ప్రజలు :** దేవుడు

**పరిశుద్ధ గ్రంథ పుస్తకములు :** ఆదికాండము -1


**పరిశుద్ధ గ్రంథ వచనము :** ఆదికాండము 1:1

"ఆదియందు భూమ్యాకాశములను సృజించెను"

**కాలము :** 4700 క్రీ.పూ

**భౌగోళిక ప్రదేశము :** విశ్వం

**సృష్టి 4000 క్రీ.పూ. 3000 క్రీ.పూ 2000 క్రీ.పూ 1000 క్రీ.పూ 1 క్రీ.పూ**




ఆదియందుతో ప్రారంభిద్దాం- ఆదికాండం 1 అధ్యా. ఇక్కడ పునాదిని వేసి దానిమీద పరిశుద్ధ గ్రంథమంతటిని కడదాం. ఏ పుస్తకము యొక్క మొదటి అధ్యాయమైనను ప్రాధాన్యము కలిగి తరువాత జరిగే విషయాలకు వేదికగా ఉంటుంది. పుస్తకము యొక్క మిగతా భాగము అంతటిని అర్థము చేసుకొనుటకు పూర్వ నేపథ్య సమాచారము ఎంతో కీలకమైనది. మొదటి అధ్యాయము కాక ఎక్కడ నుండో ప్రారంభిస్తే పాఠకునికి అర్థము కాదు. అందుచేత మొదటి అధ్యాయము జాగ్రత్తగా చదవుట ద్వారా పుస్తకము యొక్క మిగతా భాగమును అర్థము చేసుకొనుటకు వీలవుతుంది. పరిశుద్ధ గ్రంథములోని ఆదికాండము 1 అధ్యాయము కూడా అంతే ప్రాముఖ్యమైంది. మిగతా గ్రంథాన్ని అర్థము చేసుకొనుటకు ఆదికాండమును ఆ విధంగా అర్థం చేసుకోవాలి.

బైబిలులోని ఆదికాండం మొదటి అధ్యాయం ఎంతో ప్రాముఖ్యమైనది.ప్రతిదీ దేవునితో ప్రారంభించబడుతుంది. ఆదికాండము మొదటి వచనము దేవునితో ప్రారంభమౌతుంది ఆది 1:1. దేవుడు నిత్యుడు అనే సత్యాన్ని మన కొద్ది అవగాహనతో గ్రహించుట కష్టం. పరిశుద్ధ గ్రంథములో తన ఉనికిని వివరించుటకు లేదా రుజువు

పరచుటకు దేవుడు ఎన్నడూ ప్రయత్నించడు. మనచుట్టూ వున్న ప్రకృతిని మించిన గొప్పశక్తి ప్రపంచము లోపల మరియు బయట ఉన్నదనే వాస్తవము దేవుని ఉనికికి నిదర్శనం (రోమా 1:20; కీర్త 19:1–6). ప్రపంచంలో అద్భుతమైన రూపకల్పనను మనం చూచినపుడు, అలాంటి రూపాన్ని కలిగించిన వాడు దానికంటే గొప్పవాడని మనము అర్థము చేసుకోగలం. ఒక గడియారమును చూచినపుడు దానిని ఒవరో ఒకరు రూపకల్పన చేశాడని గ్రహిస్తాం.ఎందుకంటె అలాంటి అద్భుతమైన ఆవిష్కరణ దానికదే ఏర్పడదు. మన చుట్టూ వున్న ప్రపంచం కూడా దానంతట అదే ఏర్పడలేదనేది వాస్తవం.

దేవుడు ఉన్నాడు ఎందుకనగా మన చుట్టూ నున్న ప్రపంచములో మనము ఆయనను చూస్తున్నాం. అంతేకాదు మన హృదయాలలో ఆయన వ్రాసిన మంచి మరియు చెడుగుణాలబట్టి ఆయన ఉన్నాడని కూడా మనము ఎరుగుదుము (రోమా 1:19; 32:2:15; ప్రసంగి 3:11). మన హృదయాల్లో కొంత ఖాళీ స్థలముంటుంది. దానిని నింపగలవాడు దేవుడే. జీవితంలో దేవుని ఆహ్వానించక మనం చేసే ప్రయత్నం వ్యర్థమే. ఆయన ఉన్నాడనుటకు తగిన రుజువులు లేకపోవడంవలన ప్రజలు దేవుని తిరస్కరించరు గాని విశ్వానికి నిజ దేవుడు మరియు కచ్చితమైన ప్రమాణాలు కలిగిన వానికి బద్ధులై ఉండుటకు తమ్మును తాము సమర్పించుకొని లెక్కచెప్పుటకు యిష్టపడరు గనక వారు దేవుని తిరస్కరిస్తారు.

దైవ ప్రత్యక్షత స్పష్టంగా వివరణాత్మకంగా నుండుటకే దేవుడు పరిశుద్ధ గ్రంథమును యిచ్చాడు. ఇది దేవుడు లోకానికి యిచ్చిన ఏకైక అధికారిక నిజమైన మరియు ప్రేరణతో నిండిన దైవప్రత్యక్షత. ఆయనను గురించిన సత్యాలను దేవుడు మనకు తెలియపరచకపోయిన యెడల మనము ఆయనను ఎరిగే వారము మరియు వెంబడించే వారమే కాదు. ఆయన దేవుడు కాబట్టి తనను గూర్చి తెలియపరచే పరిశుద్ధ గ్రంథమును ప్రేరేపించుటకు సమర్థుడు. దేవుడు కాబట్టి శతాబ్దాల తరబడి దానిని భద్రపరచాడు. పరిశుద్ధగ్రంథము ద్వార తనను మనకు తెలియపరచుకొనుటకు దేవుడు యిష్టపడుతున్నాడు. మానవుడు తన ఇష్టాయిష్టాలను బట్టి వ్రాసినది కాదు పరిశుద్ధ గ్రంథం. మానవునికి తెలియని విషయాలైన సృష్టి, ఏక దేవుడు, త్రిత్వం, నిత్యత్వం పరలోకం, నరకం మరియు భవిష్యత్తుల గూర్చి ఇది మాట్లాడుతుంది. పరిశుద్ధగ్రంథము తెలియపరచి వందలాది శాస్త్రీయ, చారిత్రక ప్రవచనాల నెరవేర్పు

పరిశుద్ధ గ్రంథం మానవాతీతమైందని చూపెట్టాయి. ఏ ఒక్కరు ఆ విధంగా ఖచ్చితంగా ప్రవచించలేరు మరియు చెయ్యలేదు. ఏ ప్రవచనము తప్పుగా చెప్పబడ లేదు మరియు నెరవేర్చబడకుండ ఉండలేదు. పరిశుద్ధ గ్రంథము దైవప్రేరణతో దేవుని మనకొరకు ప్రత్యక్షపరచినదనుటలో ఎట్టి సందేహము లేదు.

పరిశుద్ధ గ్రంథములో దేవుడు వివరించబడలేదుగాని ఆయన మహిమ స్పష్టంగా మొదటివచనం నుండే ప్రత్యక్షపర్చబడింది. ఆయన మాట పలుకగా సర్వసృష్టి ఏర్పడింది (ఆదికాండము1). మనం సృష్టిని ఆస్వాదించుటకు గాను దానికి రంగులను అందమును వాసనలు, రుచులు, సంగీతము మరియు హాస్యములను జతచేసాడు ఇదంతా ఏడు వేల సంవత్సరాల క్రితం జరిగింది. దేవుడు సమస్తమును ఆరు దినములలో ముగించి, ఏడవ దినమున విశ్రమించెను (ఆదికాండము 1:1-2:3). దేవుడు చేసినది ఎవ్వరూ చూడలేదు, కాని తరువాత దానిగూర్చి దేవుడు ఆదాముతో చెప్పెను. ఆదాము షేతుతో చెప్పగా వరుసగా అది మోషేకు చేరింది. కావున మోషే ఆ వివరాలను వ్రాశాడు. సర్వ విషయాలకు ఆరంభాన్ని గురించి చెప్పే ఆదికాండం యొక్క సంక్షిప్త వివరణను ఇప్పుడు చూద్దాం:

**ఆదికాండం యొక్క సంక్షిప్త వివరణ**

**1. మూల సంఘటనలు (మానవజాతి) 1-11**

ఎ. సృష్టి 1-2

బి. పతనము 3-4

సి. జలప్రళయము 5-9

డి. బాబేలు 10-11

**II మూల జనులు (యూదా జాతి) 12-50**

ఎ. అబ్రాహాము 12-25:18


బి. ఇస్సాకు 25:19-26

సి. యాకోబు 27-36

డి. యోసేపు 37-50

తరువాత రెండు పేజీలు ఆదికాండము గ్రంథం యొక్క సమీక్షను వివరిస్తాయి. ఈ విధముగా పరిశుద్ధగ్రంథము యొక్క ప్రతి పుస్తకముపై ఒక పుటలో ఆ గ్రంథము యొక్క క్లుప్త సమీక్ష ఉంటుంది. కావున దానిని చదివి గ్రహించుము.

# ఆదికాండము : ఆరంభము




ఆరంభము

**శీర్షిక :** ఆరంభమునకు గ్రీకు పదము

**రచయిత :** మోషే

**వ్రాయబడిన కాలము :** సుమారుగా 1440 క్రీ.పూ.

**వ్రాసిన స్థలము :** ఎడారి అరణ్యమందు

**ఎంతకాలమును గూర్చి వ్రాయబడింది** : సృష్టి నుండి 1804 క్రీ.పూ వరకు

**ఎవరికి వ్రాయబడింది :** యూదులకు

**ముఖ్యవచనము :** "మరియు నీకును స్త్రీకిని నీసంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమెమీద కొట్టుదువని చెప్పెను" ఆదికాండము 3:15

**ముఖ్యపదము :** "తరములు" (19సార్లు )

**ఉద్దేశము :** సర్వసృష్టి ఆరంభమును చూపెట్టుట, ప్రత్యేకించి ఇశ్రాయేలు

**అంశము :** సర్వసృష్టి ఆరంభము

కొన్ని సంవత్సరాల క్రితం అవెక్స్‌హాలె, "రూట్స్" (మూలాలు) అనే గ్రంథమును వ్రాయగా దానికి ప్రజలందరూ ఆకర్షితులయ్యారు. ఈ గ్రంథములో తాను, తన పూర్వనేపథ్యాన్ని అన్వేషించాడు. మూలాలు అను సరియైన పేరును దానికి పెట్టాడు. మనందరికి మూలాలు అవసరం. మన మెక్కడనుండి వచ్చామో తెలిసికొంటే మన మెక్కడ ఉన్నాం, ఎక్కడికెళ్తున్నావెూ తెలుసుకొనుటకు సహాయపడుతుంది.

**ఆరంభము** మోషే వ్రాసిన గ్రంథానికి కూడా 'మూలాలు' అనే పేరు పెట్ట వచ్చును అయితే ఆ గ్రంథం 'ఆదికాండము'గా పిలువబడింది. గ్రీకు పుస్తకములోని మొదటి పదము ఆదికాండముకు యివ్వబడునని. "ఆదియందు" ఆదికాండము, ఆరంభము, జీవితము, దైవప్రత్యక్షత, త్రిత్వం, కృప, మనుష్యుడు, సబ్బాతు, వివాహము, గృహము. పాపము, శోధన, ఒప్పుకొనుట, క్షమాపణ, గర్వము, సాతాను, క్రీస్తు, ఎన్నిక, ప్రవచనము, విశ్వాసము, తీర్పు, శ్రమ, హత్య, కుటుంబము, ఆరాధన, ప్రతిఫలములు,

ప్రార్థన, నిత్యసంరక్షణ, సాక్షమిచ్చుట, గృహ నిర్వాహకత్వము, ముఖ్యశిక్ష, ప్రేమ, పాప స్వభావము మొదలగు ఎన్నో విషయాలు చూడగలం. ప్రతిదాని ఆరంభమును ఆదికాండములో చూడగలం. చెప్పబడని ఆరంభము ఏమిటనగా దేవుని గూర్చిన ఆరంభము, ఎందుకంటె, దేవునికి ఆరంభము లేదు.

ఆదికాండము చాలా ముఖ్యమైంది. కాబట్టి యిది ఎక్కువగా విమర్శించబడింది. ఏ పుస్తకమైననూ ముందు, వెనుక, ప్రక్కల పుటలు చింపబడ్డాయనగా అది దూషణకు లోనయ్యిందని తెలుస్తుంది. పరిశుద్ధ గ్రంథ విషయములో కూడా అదే జరిగింది. ఆదికాండము మొదటి మూడు అధ్యాయాలు (సృష్టి) మరియు ప్రకటన గ్రంథము చివరి మూడు అధ్యాయాలు (యేసు పునరాగమము మరియు నిత్యత్వము) కూడా దూషణకు గురయ్యాయి. సాతాను అక్కడ దాడిచేస్తాడు. అచట ఏదో ఒక దానిని తక్కువ చేస్తే, మిగతా గ్రంథముల యొక్క సత్యము తక్కువ చేయబడుతుందనే అభిప్రాయము.

**ఒకదానిలో రెండు పుస్తకములు** ఆదికాండము వాస్తవంగా ఒకే దానిలో రెండు పుస్తకాలులు గలవు. 1-11 అధ్యాయాలు భూమిపై జాతుల గూర్చి తెలియపరచగా, 12-50 అధ్యాయము వరకు ఇశ్రాయేలు జాతిని గూర్చి చెప్పబడింది. పదకొండు అధ్యాయాలు 2300 సంవత్సరముల చరిత్రను గూర్చి తెలియపరచాయి. ఇందులో ముఖ్యసంఘటనలు:సృష్టిపతనము, జలప్రళయము మరియు బాబెలు గోపురము. మిగతా గ్రంథము నలుగురు వ్యక్తులకు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపుకు సంబంధించి 300 సంవత్సరముల విషయాలు గూర్చి చెప్పబడ్డాయి. అబ్రాహాము మరియు ఇశ్రాయేలు ఆరంభానికిగాను మొదటి పదకొండు అధ్యాయాలను పూర్వరంగ వేదికగా దేవుడు సిద్ధపర్చాడు. పల్లె ప్రాంతములో దూరంగా ఓ పల్లెటూరుతో ప్రారంభమయ్యే చలన చిత్రము చూసినట్లుగా యిది వుంది. తరువాత పట్టణములో ఓ వ్యక్తి వీధిలో నడచి ఓ యింటిలోకి వెళ్తున్న రీతిగానుండి వ్యక్తిజీవితంలో జరుగుతున్న ఘటనలుగా కథముగుస్తుంది. ఆదికాండము అలాగుంటుంది. సృష్టి మరియు పతనము గూర్చి మనకు కావలసిన సమాచారమంతటిని దేవుడు యిచ్చుటకు ప్రయత్నించలేదు. ఏమి జరిగిందో అది మాత్రము చెప్పిముందుకు కదిలాడు.

**చరిత్ర మరియు శాస్త్రీయం** శాస్త్ర విజ్ఞానమును గురించి ఎంతో సమాచారాన్ని ఆదికాండం ఇస్తుంది, అందులో పేర్కొనబడిన సమాచారమంతా సత్యమైనదే. అయితే

ఆది కాండం విజ్ఞాన శాస్త్రగ్రంథం కాదు. ఎందుకంటే అది విజ్ఞాన శాస్త్రంయొక్క అన్ని రంగాలను గూర్చిగాని లేదా, తలెత్తే అన్ని ప్రశ్నలకు సమాధానాలు గాని యివ్వదు, చరిత్ర విషయంలో కూడా అంతే. ఆదికాండము చరిత్రనుగూర్చి కూడా ఎంతో కలిగియుంది. అయితే అది చారిత్రక గ్రంథం కాదు ఎందుకనగా యిది ఎంతో చరిత్రను విడచిపెట్టింది. దేవుని ఉద్దేశమేమనగా చరిత్రను మరియు విజ్ఞాన శాస్త్రమును గురించి సవివరంగా తెల్పుట కాదుగాని అబ్రాహాము మరియు ఇశ్రాయేలుకు పూర్వరంగమును సిద్ధపరచుటయే. ఆదికాండముతో బాటుగా పరిశుద్ధ గ్రంథమంతా చూపెట్టింది- విమోచన. ఆదికాండము 1-11 అధ్యాయాలు విమోచన అవసరత చూపెట్టగా 12-50 అధ్యాయము వరకు ఇశ్రాయేలు ద్వారా ఆరంభమైన విమోచన మెస్సీయాయైన యేసు అను వ్యక్తియందుఏ విధంగా నెరవేరిందో చూపెట్టింది.

**అసలు సృష్టి :** ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. పరిశుద్ధ గ్రంథములో 'ఆదియందు' అనే మాటతో ఆరంబించబడిన మూడు పుస్తకములు గలవు. యోహాను 1:1లో సృష్టాదికిముందే యేసును దేవుడుగా చెప్పబడింది. ఆదికాండము 1:1లో సృష్టి ఆరంభము మరియు 1 యోహా 1:1లో భూమి మీద యేసు జీవిత ఆరంభము గూర్చి చెప్పబడింది. సృజించెను అనే మాటకు హెబ్రీ పదము 'బారా' అనగా, శూన్యము నుండి సృజించుట. రెండవ వచనములో ప్రత్యేక పదము 'ఆసా' వాడబడింది, అనగా ఉనికిలోవున్న పదార్థాన్ని ఉపయోగించి క్రొత్తవాటిని చేయుట.

**ఇతర గ్రహాలపై జీవరాశి ఉందా?** భూమి ఆకాశమండలము నుండి ప్రత్యేకింపబడినదిగా ఉందని ప్రస్థావించబడింది (కీర్త 115:16 చూడుము). మనవలె దేవుని స్వరూపమందున్న వారు జీవముకల్గిన గ్రహము భూమండలమొక్కటే అని నేను నమ్ముచున్నాను. ఎందుకనగా వ్యక్తిత్వముతో (మనసు, భావోద్రేకములు మరియు చిత్తము) సృజింపబడిన ఏ జీవితమైనను స్వేచ్ఛా చిత్తములో దానిని పాపమువైపు నడిపంచును (మానవుడు మరియు పడిపోయిన దూతలవలె). దేవుడు సృజించిన దేనినైనను సాతానుడు శోధించును. పాపము కొరకై భూమిమీద ప్రాణము పెట్టు నిమిత్తం దేవుడు ఒకే ఒక్కసారి పరలోకాన్ని విడిచి పెట్టెను. భూమిమీద ఉన్న మనందరి పాపములను ఆయన భరించెను. కాబట్టి ఆయన ద్వారా కాక లోకములో

ఎవ్వరికి విమోచనలేదు. సృజింపబడిన విశాల ప్రపంచము దేవుడెంత గొప్పవాడో చూపెడుతుంది గాని ఎన్నో జీవప్రాణులు కల్గి ఉందని చెప్పుటకు గాదు. ఒకవేళ దేవుడు ఇతర జీవములు సృజించి యుంటే ఆయన చేసిన విధముగా మనము ఆయనకు అవసరము లేదు.

**సృష్టి దినములు యుగములా?** కొంతమంది పరిణామ సిద్ధాంతమును అంగీకరిస్తూ దేవుడు పరిణామకాలములను సృష్టికి ఉపయోగించాడని చెప్పుటకు ప్రయత్నించారు. హెబ్రీ పదము 'దినము' (యోమ్) పరిశుద్ధ గ్రంథములో 1300 సార్లు వాడబడింది దాని అర్థము 99% 24 గంటల దినముగా చెప్పబడింది. కొన్ని సందర్భాలలో ఎక్కువ కాలముకు ( "ప్రభువు దినము"వలె) బహుశా చెప్పబడియుండవచ్చు. పరిశుద్ధగ్రంథములో స్పష్టముగా "అస్తమయమును ఉదయమును" మరియు "పగలు మరియు రాత్రి" అని సాధారణ 24 గంటల దినములు ప్రస్తావించబడినవి. నిర్గమకాండము 20:8-11లో 'యామ్' 6 సార్లు వాడబడింది. రెండు సృష్టిదినములు నాలుగు సార్లు ఇరువది నాలుగు గంటల దినములగా ప్రస్తావించబడినవి. సబ్బాతు దినము సృష్టి విశ్రాంతి దినము ఆధారముగా చెప్పబడింది. గమనిస్తే ప్రస్తావించబడిన దినములన్నియు అదే కాలపరిమితి కలిగియుండి, కేవలం రెండు మాత్రము వేరుగా ఉన్నాయి.


అందుచేత సృష్టి దినములు భౌగోళిక యుగాలు కాదని తెలుస్తుంది. భూమిపై మూడు దినములు మాత్రమే ఎలాంటి ప్రభావమైనా చూపగలవు (3,5,6). అయితే మూడు కంటే ఎక్కువ భౌగోళిక యుగాలు కలవని తెలుస్తుంది. దేవుడు సృజించిన సృష్టి క్రమానికి మరియు పరిణామ సిద్ధాంతపరంగా ఎదుగుదలకు చాలా వ్యత్యాసం ఉంది. రోమా 5:12 ప్రకారము పాపానికి ముందు మరణం లేదు. అయితే లక్షల సంవత్సరాలకాలంలో మరణించిన (లేదా కాల గర్భంలో కలిసిపోయిన) అనగా మానవునికి ముందున్న జంతుజాలములకు ఏమి సంభవించింది?

**భూచరాల ప్రభావం :**ఆదికాండము 1:6-8లో 'విశాలము' అనే పదం నాలుగుసార్లు ప్రస్తావించబడింది. ఇది భూమి చుట్టూ పొరగా ఆవరించుకొని మొత్తం భూభాగాన్ని కప్పుతుంది. ఇది సూర్యుని తీక్షణమైన వేడినుండి భూమిని సంరక్షించి అంతటా ఒకే వాతావరణము నుండునట్లు చేస్తుంది. ఆ విధంగా రాక్షస బల్లులకు పచ్చిక లభిస్తుంది. వర్షము లేదు. దాని అవసరము లేదు. సమస్తము ఆ విధంగా నుండగా

గొప్ప జలప్రళయముతో ఈ పొర తొలగించబడింది. నీరు భూమి మీదకు వచ్చాయి. ఆ విధంగా రాక్షస బల్లులు అంటార్కిటికాలో గడ్డగట్టిపోయాయి. వాటి నోళ్లలో గడ్డి మొలిచింది.

**మూలాలు (రూట్స్) :** ఆ విధంగా మీ మూలాలు ఎక్కడ? భౌతికంగా కాదు ఆధ్యాత్మికంగా. నీవు యేసునందు వేళ్ళూని స్థిరంగా నిలిచియున్నావా? ఆ పునాదే నిత్యము నిలిచేది. నీళ్ళకు కొట్టుకు పోదు. యేసునందు మీ వేళ్ళు ధృడంగా పాదుకొనునట్లు చూచుకొనుము.

# 2. ఆదాము మరియు హవ్వ




**ముఖ్యఘటన :** ఏదేనుతోటలో ఆదాము, హవ్వలు


**ముఖ్య ప్రజలు :** ఆదాము, హవ్వలు

**బైబిలు పుస్తకములు :** ఆదికాండము 2-4

**బైబిలు వచనము :** ఆదికాండము 2:7 "దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను."

**కాలము :** 4,700 క్రీ.పూ

**భౌగోళక స్థలము :** ఏదేను, ప్రపంచము







బైబిలు సంక్షిప్త వివరణలో మనం చూడబోయే రెండవ చారిత్రాత్మక సంఘటన ఆదాము, హవ్వల మీద కేంద్రీకరించబడింది. దేవుడు మొదట ఆదామును చేశాడు తరువాత హవ్వను చేశాడు. తన స్వరూపం నందు వారిని పరిపూర్ణముగా చేశాడు. వారికి మనస్సు, భావోద్రేకాలు మరియు స్వేచ్ఛా చిత్తాన్ని యిచ్చాడు. ఎందుకనగా వ్యక్తి యిష్టపూర్వకంగా తనను ప్రేమించి విధేయత కల్గియుండాలని (ఆదికాండ 4:6-7). స్వేచ్ఛా చిత్తము లేకుండా మనము దేనిని ఎంపిక చేసుకోలేము. ఇది నిజమైన కుక్క మరియు చెక్కతో చేసిన బొమ్మకుక్కకు

మధ్యగల వ్యత్యాసము వలెనుండును. బొమ్మకుక్క సమస్యను తీసుకొనరాదు గాని నిజమైన కుక్కయిచ్చే ఆనందమును యివ్వలేదు. మన విషయములో కూడా అదే సత్యము. మనము ఎంపిక చేసుకోగలం గనుక తనను ఇష్టపూర్వకంగా ప్రేమించాలని దేవుడు యిష్టపడుతున్నాడు.

అయితే స్వేచ్ఛా చిత్తముతో పాపముచేయుటకు మరియు దేవుని తిరస్కరించుటకు అవకాశముంది. సాతానుడితో మొదటిగా పాపము ఆరంభమైంది. సాతానుడు గర్వముతో పరలోకమందు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు (2 థెస్స 2:4, యెష 14:12-16; యెహె 28:15-17; లూకా 10:18). ఆదాము, హవ్వలు సృజింపబడిన వెంటనే సాతాను వారిని దేవుడు చెప్పిన మాటను, ఆయన మంచితనము మరియు శీలము గూర్చి శోధించాడు. దేవుడు తన దగ్గర కొంత మంచి ఉంచుకొని తమను మోసము చేశాడని హవ్వ అనుకొనేలా సాతానుడు చేశాడు. హవ్వ తనను తప్పు మార్గములో నడిపించినపుడు తాను దేవునికి అవిధేయుడనవుతున్నానని ఆదాముకు పూర్తిగా తెలుసు (1 తిమోతి 2:13-15). తమ సొంత పాపమును కప్పుకోడానికి ఆదాము, హవ్వలు ప్రయత్నించగా దేవుడు వారికి చర్మపు చొక్కాయిలను సమకూర్చెను. ఒక అమాయక జంతువు వారి పాపములను కప్పుటకు చనిపోయెను, సిలువపై ఒక రోజున యేసు మనకొరకేమి చేయునో అది సూచించుచున్నది.

స్వేచ్ఛా చిత్తముతో మానవుడు పాపము చేయునని దేవుడెరిగి సృష్టాదిలోనే దాని మూల్యం చెల్లించుటకు ఆయన సిద్ధపడెను (ఎఫెసీ 1:4). మనుష్యుని పాపమునకు శిక్ష ఏదైనప్పటికి నిత్యత్వమునుండి మానవుడు తననుండి దూరమవ్వడం దేవునికి కిష్టము లేదు. కుమారుడైన దేవుడు మానవునిగా భూమిపై అవతరించి మన స్థానమును తీసుకొని, మన పాపము మరియు అవిధేయత కొరకైన అపరాధ రుసుమును చెల్లించాడు. ఎందుకనగా ఆయన మానవుడు గనుక ఆయన మన స్థానమును తీసికొనెను. ఆయన దేవుడు గనుక జీవించే ప్రతివ్యక్తి పాపమును భరించగలడు. పాప సమస్యకు యిది పరిపూర్ణ పరిష్కారము, ఎందుకనగా మానవాళి స్వేచ్ఛా చిత్తము కల్గియుండి మరియు దేవునితో నిత్యత్వములో నుండుటకు యిదొక్కటే మార్గము.

దైవచిత్తానికి విరుద్ధంగా జరిగించబడే కార్యంకంటే పెద్దది పాపం, అది తలంపు లేదా మాట ఏదోకొంత జరగటం లేదా చెడు ఉద్దేశంతో మంచిజరిగించడం వంటివి.

పాపమంతటికి ప్రాయశిత్తము చెల్లించడము దేవుని ప్రణాళిక (యోహాను 3:16). మానవుని కొరకైన దైవ ప్రణాళికను వ్యతిరేకించడమే సాతాను శక్తులపని, అయితే దేవుడు సాతానును జయిస్తాడు. ఏదేను తోటలోనే దేవుడు ఆదాము హవ్వలతో ఈ విధంగా చెప్పెను- “నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీదకొట్టును. నీవు దానిని మడిమె మీద కొట్టుదువు” (ఆదికాండము 3:15). ఇది యేసును గూర్చిన మొదటి ప్రవచనము (యెష 7:14).

పరిశుద్ధ గ్రంథ సమీక్షలో రెండవ రంగము ఆదాము, హవ్వలు ఏదోనుతోటలో నుండి వెళ్ళగొట్టుబడటంతో ముగుస్తుంది (ఆది 3:22-24). దోషము, అవమానము మరియు భయము మానవజాతిలో ప్రవేశించాయి. ఇప్పుడు మనుష్యుడు జీవించడానికి నేలను సేద్యము చేయాలి మరియు స్త్రీ ప్రసవ వేదనపడుటతో బాటుగా భర్త అధికారానికి లోబడాలి. పాపము భూమికి కూడా శాపము తెచ్చింది. రోగము మరియు రుగ్మతలు వ్యాపించడం ఆరంభమైంది. తోటలోనుండి దేవుడు వారిని వెళ్ళగొట్టడంలో దేవుని కృపను చూస్తున్నాం. వారక్కడే ఉంటే నిత్యం పాపములోనేజీవించేవారు మరియు దేవుని నుండి ఎడబాసేవారు.

ఆదాము దేవునికి అవిధేయుడగుటతో మానవజాతిలో భౌతిక మరణముతో బాటుగా ఆధ్యాత్మిక మరణము ప్రవేశించింది. ఆదాము, హవ్వల తరువాత జన్మించిన మానవులందరూ పాప స్వభావంతో (మత్త 15:19) జన్మించారు. ఫలితంగా దేవుడు మానవునినుండి దైవసన్నిధిని ఉపసంహరించుకున్నాడు. ఎందుకనగా పాపము వారిరువురు మధ్యదూరం పెంచింది.

విమోచకుని వాగ్దానములో దైవకృపకన్పిస్తుంది (ఆది. 3:15). చర్మపు చొక్కాయిలు వారికి తొడిగించి వెంటనే మరణించకుండా దూరంగా వెళ్ళి, భౌతికంగా జీవించుటకు అనుమతించి, అవసరాలు తీర్చి జీవవృక్షము నుండి వారిని దూరంగా ఉంచాడు. ఎల్లకాలము జీవించుటం ఇక ఎంత మాత్రము దీవెన కాదు. ఎందుకనగా పాప ప్రపంచములో మానవుడు శాశ్వతంగా దేవుని నుండి దూరపరచబడతాడు. మానవునికి మరణాన్ని సంక్రమింపజేయుట ద్వారా దేవునితో నిత్యముండేలా తిరిగి ఐక్యపరచబడే వీలు కల్పించడంలో కృప దాగివుంది.

మన పరిశుద్ధ గ్రంథ సమీక్షలో ఓ అందమైన రక్షణ చిత్రము చూడగలం. మానవుడు పాపి (ఆది3:6) మరియు తన సొంత పాపమును కప్పుకొనలేడు (ఆది 3:7; ఎఫెసీ 2:8-9). వాస్తవంగా, మానవుడు పాపములలో నిస్సహాయకుడుగా నుండి దేవుని నుండి దూరపరచబడినవాడు (ఆది 3:8-13). పాపము శిక్షార్హమైనది. (ఆది 3:14-19; రోమా 6:2). మానవుడు దేవుని నుండి దూరంగా పరుగెత్తాడు. తన ప్రేమ మరియు కనికరాన్ని చూపెట్టుటకై దేవుడే మానవుని వెదకుతాడు (ఆది 3:8).

ఆయనొక్కడే పాపమును మరియు సాతానుని జయించేవాడు (ఆది 3:15). నిర్దోషమైన రక్త ప్రోక్షణ ద్వారా ఈ విజయము చేకూరింది (ఆది 3:31; 4:3-5), ఇది మొదటి మరణము లేదా శ్రమ. మరియు నిర్దోషమైన జంతుచర్మము మానవ పాపము కప్పుటకు ఏది అవసరమో తెలియజేస్తుంది. వాస్తవంగా ఏదేనుతోటలో ఆదాముతో ఉన్నది త్రిత్వములోని రెండవ వ్యక్తి (ఆయన జన్మము ముందు యేసు). ఏకాలములోనైననూ ఎవ్వడూ తండ్రియైన దేవుని చూచియుండలేదు (యోహా 6:46) మరియు పరిశుద్ధాత్ముడు యేసును తెలియపరచుటకు పనిచేశాడుగాని మానవ రూపం దాల్చలేదు. ఆ విధంగా మొదటిగా ప్రొక్షించబడిన నిర్దోష రక్తము ఆయన రాక మరియు పాపము కొరకు సిలువపై మరణానికి ముంగుర్తుగా నుందని ఆయనకు తెలుసు. ఇది ఎంత ప్రేమను మరియు నిబద్ధతను చూపెడుతుందో! ఇదంతా ఆయనే చేశాడు (రోమా 8:12-21), యిట్టి ఉచిత బహుమానమును మనమందరము అంగీకరించాలి (ఎఫెసీ 2:8-9). మన పాపమును బట్టి దేవుని లేదా యితరులను నిందించక (ఆది 3:12-13), స్వేచ్ఛగా దీనిని అంగీకరించాలి (1 యోహా 1:9) ఆదాము, హవ్వలు తమను జంతు చర్మపు చొక్కాయిలు తొడుగుటకు యేసును అంగీకరించగా అవి అనుగ్రహించబడ్డాయి. మనము కూడా ఆయన నీతివస్త్రములతో మనలను కప్పునట్లు యేసును అనుమతించాలి. పాపమును కప్పే మన దుస్తులు అంజూరపు కచ్చడముల కంటే నీచమైనవి, అవి మురికిగుడ్డలు (యెష 64:6). వారు పాపములో ఉండగా ఆదాము, హవ్వలను వెదకిన అదే ప్రేమించే, క్షమించే దేవుడు మన స్థితులలో మనలను కూడా వెదకుచున్నాడు (ప్రక 3:20). ఆయనకు స్వాగతము పలికి నీ పాపమును బట్టి నిన్ను కప్పుటకు అంగీకరింతువా? ఆయన మరియు ఆయనొక్కడే ఆ పని చేయగలడు? ఆయన యిచ్చే బహుమానమును విడిచిపెట్టరాదు. ఆయనిచ్చే ఉచిత బహుమానమును తిరస్కరించరాదు. ఇప్పుడే ఆయనను అంగీకరించుము.

# 3. నోవహు మరియు జలప్రళయము




**ముఖ్య సంఘటన :** ప్రపంచవ్యాప్త జలప్రళయం


**ముఖ్య ప్రజలు: –** నోవహు మరియు అతని కుటుంబం

**బైబిలులోని గ్రంథం: –** ఆది 5–10 అధ్యా.

**బైబిలు వచనం:** “ అయితే నోవహు యెహోవా దృష్టియందు కృపపొందినవాడాయెను...నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను దేవునితో కూడ నడిచిన వాడు” (ఆది 6:8–10)

**కాలము :** క్రీ.పూ. 3000

**భౌగోళిక స్థలం:** ప్రపంచం, అరారత్ పర్వతం







మన బైబిలు సంక్షిప్త వివరణలో ఇది మూడవ కాలం ఆదాము హవ్వలు ఏదోను తోటను విడిచిపెట్టుటతో ఆరంభమై (ఆది 3:22–24), జళప్రళయం ముగింపుతో అంతం అవుతుంది(ఆది8:14). ఈ కాలంలో, జీవించుటకు భూమిని సేద్యం చేయాల్సిన బాధ్యత మానవునికి ఉండెను. స్త్రీలు కాన్పునొప్పులతోను, భార్యలు తమ భర్తలకు లోబడి ఉండాల్సిన ఆవశ్యకత ఉండెను. ఏదోను తోటలో పతనం నుండి నోవహు రోజుల్లో జలప్రళయం వరకు 2000 సంవత్సరాలు గతించెను. క్రీ.పూ. 3000 కాలంలో దేవుని సహనం

నశించింది. జలప్రలయం రూపంలో దేవుని తీర్పు వెలువడింది. మానవాళి దేవునికి లోబడకుండా విఫలమైంది. మొట్టమొదటగా పుట్టిన కయీను తన స్వంత తమ్మున్నే హతమార్చాడు. ఈ లోకాన్ని తీర్పుతీర్చుటకు నోవాహు దినములలో గొప్ప జలప్రళయాన్ని పంపించేంత వరకు జనులు పాపం చేస్తూనే

ఉన్నారు. అయినా, ఓడను ఏర్పాటు చేయించి ఆయన నోవహు అతని కుటుంబాన్ని కాపాడడంలో జళప్రళయంలో కూడా దేవుని కృపను మనం చూడవచ్చును. దేవునికి నమ్మకంగా ఉండే దేవునియందు విశ్వాసముంచిన కొద్ది శేషం ఎల్లప్పుడు ఉంటుంది.

**నోవహును కలుసుకొందాం**

నోవహు కాపాడబడెను. ఎందుకంటే అతడు దేవుని దృష్టిలో నీతిమంతుడు, దేవునికి విధేయత చూపాడు (ఆది 6:9; 7:1). ఒక పెద్ద ఓడను నిర్మించమని దేవుడు నోవహుతో చెప్పెను. 170 మీటర్ల పొడవు 15 మీటర్ల వెడల్పు, 25 మీటర్ల ఎత్తు. దానిని నిర్మించుటకు 120 సంవత్సరాలు పట్టింది. అది ఎంత పెద్దదంటే 600 రైలు రోడ్డు కార్లు పడతాయి. నోవహు, అతని భార్య ముగ్గురు కుమారులు (షేము, హాము, యాపేతు) వారి భార్యలు అందులోకి వెళ్లిరి. ఓడ నిర్మాణం పూర్తి అయ్యేసరికి నోవహు 600 ఏండ్ల వయస్సు గలవాడు. వారితో పాటు రెండేసీ అపవిత్ర జంతువులను మరియు ఏడు జతల పవిత్ర జంతువులను తీసుకొని వెళ్లిరి (ఆది 7:2). ఆ తరువాత దేవుడు గొప్పజలప్రళయాన్ని పంపించి మానవాళిని నాశనం చేయుటకు నిర్ణయించుకొనెను. నోవహు అతని కుటుంబం మాత్రం ఓడలో సురక్షితంగా భద్రంగా ఉండిపోయారు. ఇప్పుడు మనం ఏ శిక్షా విధిలేనిస్థితిలో ఉన్నాము. దేవుడు తన ప్రజలకు తీర్పుతీర్చును (రోమా 8:1).

40 రోజులు ఎడతెరిపి లేకుండా వర్షంకురిసింది. ఏడాదిపాటు నీరు భూమిని కప్పివేసింది. ఒక మైలు లోతు నీరు నిలిచిపోయింది. ఆ సమయంలోనే నేడు మనం చూస్తున్న ఖండాలు ఏర్పడినవి. నీరంతయు భూమి మీదికి వచ్చునప్పుడు భూమిపై భాగంలో ఉన్న తేమ అంతము అదృశ్యమైపోయింది. 950ఏండ్లకుపైగ జీవించగలిగిన మానవుని ఆయుషు తగ్గిపోయింది. ఉత్తర, దక్షిణ ధృవాలు మంచుముద్దులైపోయాయి. జలప్రళయం ముందు మొలిచినంత ఏపుగా వృక్షసంపద పెరుగుటకు ప్రతికూల పరిస్థితులు ఎదురైయ్యాయి.

కాబట్టి డైనోసరస్ లాంటి జంతువులు ఆహారం దొరకక కాల గర్భంలో కలిసిపోయాయి.

జలప్రళయం తరువాత ఇక ఎన్నడు లోకాన్ని జలప్రళయం చేత తీర్పు తీర్చను అనే వాగ్దానానికి గుర్తుగా దేవుడు ఆకాశంలో 'వర్షపు ధనస్సు'ను ఉంచెను. నోవహు  దేవునికి రక్తబలినిచ్చి తన కృతజ్ఞతను తెలియజేశాడు. జలప్రళయం అనంతరం నోవాహు మరో 350 ఏండ్లు జీవించెను. పాత నిబంధనలో అది మూడవ ముఖ్యకాలం.

# 4. బాబేలు




**ముఖ్య సంఘటన :** బాబేలు గోపురము

**ముఖ్య ప్రజలు :** నిమ్రోదు

**బైబిలులోని గ్రంథం :** ఆదికాండం -11

**బైబిలు వచనము :** మరియు వారు – మనము భూమియందంతట చెదరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరముగల ఒక గోపురమును కట్టుకొని పేరుసంపాదించుకొందము రండని మాటలాడు కొనగా... ఆది 11:4

**కాలము :** క్రీ.పూ. 2,600

**ఈ సమయంలో ప్రపంచంలో జరిగిన సంఘటనలు:** సింధూలోను, హరప్పన్ దక్షిణ భారతదేశంలో ద్రావిడుల సంస్కృతి ఆరంభం చైన సామ్రాజ్యం ఏర్పడడం.

ఐగుప్తు పాత సామ్రాజ్యం, సుమోరియాలో క్యూనిఫారం రచనలు,మాయా సంస్కృతి ఆరంభం, ఐగుప్తులో గొప్ప పిరమిడ్ నిర్మాణం




పాత నిబంధనలో నాలుగవ భారీ సంఘటన బాబేలు గోపురము. ఈ కాలము నోవహు అతని కుటుంబం ఓడలోంచి బయటిరావడంతో ఆరంభమై (ఆది 8:15). దేవుడు అబ్రామును పిలువడంతో అంతమగును (ఆది 11:32–12:1). దేవుడు నోవహుతో చేసిన నిబంధనను నిలుపుకోవలసిన బాధ్యత మానవునిది. మానవుడు భూమిని లోబరచుకోవాలి. ఇప్పుడు దేవుడు మాంసము తినుటకు మానవునికి అనుమతినిచ్చాడు (అయితే రక్తం లేకుండా) మరియు మరణశిక్షను



విదించాడు. అయితే ఈ సారికూడా మానవుడు విఫలుడయ్యాడు. మానవుని తిరుగుబాటు మరియు అవిధేయత బాబేలు గోపురాన్ని కట్టుటకు నిర్ణయించుకొనుటతో పతాకస్థాయికి చేరుకుంది. వారి భాషను తారుమారుచేయుట ద్వారా దేవుడు వారి అవిధేయతకు తీర్పుతీర్చాడు. నలుదిక్కుల చెదరగొట్టాడు. కాని భాషలను అనువదించుకునే ఏర్పాటును కలుగజేసి తద్వారా ఒకరినొకరు సంభాషించుకునేలా చేశాడు.

## నిమ్రోదును కలుసుకుందాం

నిమ్రోదు జలప్రళయం తరువాత కేవలం పేరును పేర్కొనకుండా కొంత సమాచారం ఇయ్యబడిన మొదటి వ్యక్తి. 'నిమ్రోదు' అనగా 'తిరుగబడుట'. అతడు భూమిమీద పరాక్రమశాలి (ఆది 10:8). అహంభావం మరియు గర్వం కలిగి అందరికంటే మిన్నగా ఎంచుకున్నాడు. యెహోవా ఎదుట పరాక్రమము గల వేటగాడుగా పేరుపొందెను (ఆది 10:9). యెహోవా ఎదుట అనగా ఆయనకు వ్యతిరేకంగా అని అర్థం. దేవుని అధికారాన్ని ఉల్లంఘించుటకు తానే నాయకత్వం వహించెను.

మనుష్యులను వేటాడుతూ చంపేవాడు. చంపడం అతని క్రీడ. అధికార వాంఛ అతనిలోని మృగాన్ని బయటికి తెచ్చింది. దేవుణ్ణికాక తననే ఆరాధించాలి అని ప్రజలను హెచ్చరించాడు. అతడు క్రూరుడు, దేవుని దిక్కరించేవాడు. అతడు రెండు గొప్ప నాగరికతలను స్థాపించాడు. బబులోను మరియు నీనెవె (ఆది 10:10-12). ఈ రెండు నాగరికతలు ఆనాటి లోకాన్ని పాలించాయి. కొన్ని వందల ఏండ్లు అందరూ ఒకేచోట ఉండి తనను మాత్రమే ఆరాధించాలనే ఉద్దేశం నిమ్రోదు కలిగి ఉండెను.

నిజంగా **నిమ్రోదు క్రీస్తు విరోధికి సాదృశ్యం.** క్రీస్తు విరోధికూడా ప్రపంచాన్ని ఐక్యపరుస్తాడు. నిమ్రోదు, క్రీస్తు విరోధి పేరు అర్థం కూడా ఒక్కటే "తిరుగుబాటు, ధర్మవిరోధి" (2థెస్స 2:8). వీరిద్దరు కూడా నరహంతకులు (కీర్తన 5:6). లోకాధిపతి (రాజు-దాని 11:36), బబులోను అధిపతి (యెష 14:4; ప్రక 17:3-5). బలవంతుడు (2 థెస్స 2:9). గర్వంచే ప్రేరేపితుడు (2 థెస్స 2:4). దేవుని అధికారాన్ని ధిక్కరించే ప్రతిప్రయత్నం తీర్పుతో అంతమగును. ప్రకటన 17 మరియు 18లో

క్రీస్తు విరోధి బబులోను సామ్రాజ్యం అని పేర్కొనబడింది.

నిమ్రోదు కాలం వరకు లోకమంతా ఒకే **భాష** ఉండెను (ఆది 11:1). ఆదాము హవ్వలు సృజింపబడినప్పుడు ఎరిగిన భాష అది. ఇప్పుడు మనకున్న భాషలు అన్నియు ఆ మూలభాషనుండి వచ్చినవే. ఒకే భాష ఒకే పలుకును ఆధారం చేసుకుని ప్రజలు అందరూ కూడి ఒకేచోట తనను ఆరాధించేలా గొప్ప దేవాలయాన్ని కట్టాలని నిర్ణయించెను. దేవుడు ఆజ్ఞాపించినట్లు భిన్నమైన దిక్కులకు వారు చెదరిపోతే తన అభిలాష నెరవేరదని ఎరిగెను నిమ్రోదు (ఆది 1:28; 9:1). వారు దేవుని మీద కాక నిమ్రోదు మీద ఆధారపడాలి కోరుకున్నాడు. మనము భూమియందంతట చెదరిపోకుండ ఒక పట్టణమును ఆకాశము నంటు శిఖరముగల ఒక గోపురమును కట్టుకొని పేరు సంపాదించుకొందమని మాటలాడుకున్నారు. సూర్యుని, చంద్రుని, ఆకాశాలను ఆరాధించుటకు వారు గోపురాన్ని కట్టుకొని ఉంటారు. నిమ్రోదు యేసు మీదకాక తన మీదే దృష్టిని పెట్టాలని దేవుని రక్షణ ప్రణాళికను వక్రీకరించెను. ఆకాశాన్ని ఆరిధించే వివిధ రకాల దేవాలయాలను (“జిగ్గురూట్స్”) పురావస్తు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. జ్యోతిశ్య శాస్త్రానికి ఆరంభమిది. అందుకే దేవుడు వారి భాషను తారుమారు చేసి వారిని చెదరగొట్టుడు పెద్దగోపురాన్ని కట్టుకోవాలని సంకల్పించినందుకు కాదుగాని దేవుని సువార్త సత్యాన్ని వక్రీకరించి సాతానుతో ఐక్యప్రపంచాన్ని నిర్మించుకోవాలనుకున్నందుకు. అందుకే దేవుడు తీవ్రంగా తీర్పుతీర్చాడు (ఆది 11:5-9). మహాశ్రమల కాలంలో మరోసారి ఆ విధంగా జరుగును.

ఈ కాలంలో సుమారు 70 కుటుంబాలు (అనగా 800 నుండి 100 మంది ప్రజలు) భూమిమీద ఉండిఉంటారు. 70 కుటుంబాల వారు 70 జాతులుగా విడిపోయారు ఆది 10వ అధ్యాయంలో పేర్కొనబడినట్లుగా షేము సంతతి మధ్య ఆసియాలో స్థిరపడ్డారు. వీరు యూదులు, అష్షూరీయులు, పారసీకులు, అరబ్బులు, కల్దీయులు, భారతీయులు, చైనావారు, అమెరికా ఇండియన్స్‌గా మారారు. హాము సంతతివారు ఆఫ్రికా ఐగుప్తులో స్థిరపడి నిగ్రోలు ఐగుప్తీయులు, కనానీయులు, హిత్తీయులుగా మారారు. యాపేతు సంతతి వారు ఐరోపాలో స్థిరపడి గ్రీకులు, రోమీయులు, ఐరోపావారు, ట్యూటోన్స్, ఆంగ్లోసాక్షన్స్‌గా మారారు.

దీని అర్థం మనకు ప్రపంచ ప్రమాణాలతో కొలతలు గాని, డబ్బుగాని, భాషగాని లేదా దేవునిమీద కాక సాతాను తనమీదే దృష్టినిలిపేలా సాధ్యమైనంత వరకు చేయగలిగాడు అనడం తప్పు. క్రీస్తు విరోధి వచ్చి తన సామ్రాజ్యాన్ని స్థాపిస్తాడు అనుకోవడం తప్పు. దేవుని యందు, ఆయన పరిష్కారాల యందు గాక మానవుని నమ్మగలం అనుకోవడం తప్పు. దేవుని అన్ని విషయాల్లో స్తుతించి, ఆరాధించాలి. ఆయనకే ప్రథమ స్థానం ఇవ్వాలి. ఆయనకు ప్రాధాన్యతనివ్వాలి. ఆయన పరిశుద్ధనామం స్తుతింపబడునుగాక!

అయినప్పటికీ, దేవుడు మానవుని విడిచిపెట్టలేదు. అబ్రాహాము అనే వ్యక్తి ద్వారా, యూదా జాతి ద్వారా దేవుడు మానవులను చేరుకొనుటకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నాడు.

# 5. అబ్రాహాము





**ముఖ్య సంఘటన :** అబ్రాహాము, ఊరు నుండి పాలస్తీనాకు

**ముఖ్యప్రజలు :** అబ్రాహాము, శారా (యోబు)
**బైబిలులోని గ్రంథం:** ఆది 12-25 (యోబు)
**బైబిలు వచనం :** ఆది 15:6 అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.

**కాలము :** క్రీస్తు పూర్వము 2,200

**ఈ సమయంలో ప్రపంచ సంఘటనలు:** చైనాలో ***Xi*** పరిపాలన, సింధూ నాగరికత పతాకస్థాయిలో ఉంది.







అబ్రాము (తరువాత కాలంలో అబ్రాహాము)ను దేవుడు పిలిచెను. దీనితో మానవునితో దేవుని వ్యవహారంలో ఒక క్రొత్త దశ ఆరంభమైంది (ఆది 12:1). ఆదాము తరువాత సుమారు 4500 సంవత్సరాలకు, యేసుకు 2200 సంవత్సరాలు ముందు అబ్రాము జీవించెను. బాబేలు గోపురం నిర్మాణానికి 400 ఏండ్ల తరువాత అబ్రాము పుట్టాడు. ఆయన కథ ఆదికాండం 12వ అధ్యాయంలో ప్రారంభమౌతుంది. బైబిలు చరిత్రలో మనం ప్రయాణించే ఐదవ కాలం ఇది. దేవుడు మానవాళినంతటిని చేరుకోవాలని ప్రయత్నించక, ఈ సారి ఒకవ్యక్తి మీద తన దృష్టిని నిలిపి, అతని ద్వారా ఒక క్రొత్త జాతిని, ఇశ్రాయేలు జాతిని ఏర్పాటుచేశాడు. వారి ద్వారా మిగతా లోకాన్ని ఆయన చేరుకోవాలని వారికి తనవాక్కును బైబిలును

ఇచ్చాడు. వారిని చూసి లోకం అనుసరించాలని కోరుకున్నారు. ఈ జాతినుండే వాగ్దానం చేయబడిన మెస్సీయాను పంపిస్తాడు (ఆది 3:15). పాత నిబంధన పునాదిని అభివృద్ధి చేయుటకు దీనిని గ్రహించుట చాలాముఖ్యం. యూదులు ఇప్పటికీ దేవునిచే ఏర్పాటు చేయబడిన ప్రజలే, మరోసారి వారు ప్రాధాన్యతగల వారిగా పునరుద్ధరించబడతారు.

బైబిలు వివరణలో మొదటి నాలుగు సంఘటనలు 2000 సంవత్సరాలకాలంలో జరిగాయి. వాటిని గురించి ఆదికాండం 11 అధ్యాయాలు మనకు చెబుతాయి. ఇప్పుడు కథ కాస్త నెమ్మదిగా నడుస్తుంది. తరువాత నాలుగు సంఘటనలు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మరియు యోసేపు కేవలం 300 సంవత్సరాల కాలంలోనే జరిగాయి అని ఆదికాండంలో 39 అధ్యాయాలలో పేర్కొనబడినది (ఆది 12-50).

ఆదికాండం మొదటి 11 అధ్యాయాలు చరిత్ర యొక్క దేవుని విశాల దృష్టికోణాన్ని 4500 సంవత్సరాల కాలాన్ని క్లుప్తంగా వివరిస్తాయి. అబ్రాము కాలం వచ్చేసరికి, సమీపం నుండి చూడడం ఆరంభిస్తాడు. దేవుడు యూదా జాతిని, ఎన్నికచేయబడిన జనాంగాన్ని ఏర్పాటు చేయుటకు అబ్రాహామును వాడుకున్నాడు. దేవుడు అబ్రాహామునుగాక, ఆ కాలంలో నివసించిన విశ్వాసులలో ముఖ్యమైన యోబునో, మెల్కిసెదెకునో వాడుకునేవాడు గాని అందరిలో బలహీనున్ని, ఆయన చేసిన దానికి పూర్తి మహిమా ఘనతలు ఆయనే పొందుకునేలా అబ్రామును ఎంచుకున్నాడు, అందుకే సాధించిన దానికి ఆయన నామం ఘనత మహిమలను పొందాలని ఆయన అసాధ్యమైన కార్యాలను తలపెట్టమని మనలను పిలుస్తాడు.

**అబ్రాహామును కలుసుకుందాం**

ఆధ్యాత్మికంగా ఎదుగుటకు దేవుడు అబ్రాము జీవితంలో ఎన్నో పరీక్షలను పెట్టాడు. దేవుని యందు నమ్మికయుంచుటకు అవి అవకాశాలు, కొన్నింటిలో అతడు పాసయ్యాడు, కొన్నింటిలో ఫెయిల్ అయ్యాడు.

**1. ఊరును విడిచిపెట్టుము** (ఆది 11:24-12:9) ఎంతో అభివృద్ధి చెందిన ఊరు అనే పట్టణాన్ని విడిచివెళ్లమన్నాడు. ఊరు ప్రజలు చంద్రుని ఆరాధించేవారు. 60ఏండ్లుగా ఆ పట్టణంలో జీవిస్తున్నాడు గనుక ఆ పట్టణాన్ని విడిచిపెట్టడం కష్టమే. ఈ పరీక్షలో అబ్రాము పాసయ్యాడు ఎందుకంటే 600 మైళ్ల దూరంలో వున్న

హారానుకు బయలుదేరాడు. అయితే ఇక్కడ ఫేలయ్యాడు. ఎందుకంటే తానొక్కడే వెళ్లకుండ తన తండ్రిని, తమ్ముని కుమారుని వెంటబెట్టుకొని వెళ్లాడు. అందువలన అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. హారానులో తన తండ్రి చనిపోయేంత వరకు 15 సంవత్సరాలు ఆగిపోవలసివచ్చింది (అ.కా. 7:2-4). ఆ తరువాత 400 మైళ్లు ప్రయాణం చేసి పాలస్తీనాకు చేరుకున్నాడు. ఈ సమయానికి అతని వయస్సు 75ఏండ్లు.

**2. కరువు** (ఆది 12:10-20) అబ్రాము వచ్చేసరికి ఆ ప్రాంతంలో కరువు నెలకొనివుంది. అక్కడే దేవుడు మీద నమ్మకం ఉంచి ఉండిపోకుండ ఆహారం కోసం ఐగుప్తుకు వెళ్లాడు (లోకానికి సాదృశ్యం). భయంతో అబ్రాము ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. తన ప్రాణాన్ని కాపాడుకొనుటకు శారాను తన సోదరి అని అబద్దమాడెను. ఫరో చేతుల్లోనుండి దేవుడు అబ్రామును కాపాడకపోతే, దేవుడు ఏర్పాటు చేయుటకు పూనుకున్న నూతన జాతి అవతరించేది కాదు. అబ్రాము నమ్మకంగా లేకపోయినా దేవుడు నమ్మదగిన వాడు.

**3. సంపద** (ఆది 13:1-4) అబ్రామును ఐగుప్తులో దేవుడు ఎంతో సంపన్నుని చేశాడు. అయితే అబ్రాము ఎంతో నమ్మకంగా ఉండి దేవుని కాక సంపదను నమ్ముకోలేదు (కీర్త 118:8-9; సామె 28:25).

**4. లోతుతో సంఘర్షణ** (ఆది 13:5-18) కొద్దికాలానికి వారున్న స్థలం లోతుకు అబ్రాముకు సరిపోకుండెను. అబ్రాము లోతును ఏ భూభాగం కావాలో ఎంచుకోమన్నాడు. ఆ స్థలం అబ్రాముకే చెందినప్పటికీ లోతుసారవంతమైన భూభాగమైన సొదొమాను ఎంచుకున్నాడు.

**5. లోతు బందింపబడెను** (ఆది 14:1-16) లోతు పాపంతో నిండిన పట్టణంలో జీవించెను. శత్రువులు సొదొమాను ఆక్రమించుకున్నప్పుడు అబ్రాము ఎంతో సాహసంతో లోతును కాపాడెను.

**6. అధికారము మరియు సంపద** (ఆది 14:17-24) తన ప్రజలను కాపాడినందుకు సొదొమా రాజు అబ్రాముకు సంపదను ఇచ్చేందుకు సిద్ధమైయ్యాడు. గాని అబ్రాముకు తెలుసు తాను కేవలం దేవుని మీద ఆధారపడి జీవించాలని అందుకే మెల్కొసెదెకు ప్రోత్సాహం మరియు మద్దతుతో సున్నితంగా తిరస్కరించాడు (కీర్తనలు 40:4).

**7. కుమారుడు వాగ్దానం చేయబడెను** (ఆది 15:1–211) భౌతికంగా అబ్రాము భార్యయైన శారా వృద్ధురాలైనప్పటికీ, అబ్రాముకు వారసుడు పుడతాడని దేవుడు సెలవిచ్చాడు. సమయం దాటిపోతున్నప్పటికీ దానికి సంబంధించిన సూచనలేని కనబడనప్పుడు అలాంటి దేవుని వాగ్ధానాన్ని నమ్మడం కష్టమే. అయితే తనను పూర్తిగా నమ్మాలని అబ్రాముకు దేవుడు బోధిస్తూ ఉండెను (కీర్తన 27:14;37:5).

**8. హాగరు** (ఆది 16:1–4) కనిపెడుతూ ఉండగా శారాయి సంస్కృతిపరంగా అంగీకృతమైన ఒక పథకాన్ని ఆలోచించింది. శారాయి దాసియైన హాగరుతో పోయి అబ్రాము ఫలితం పొందాలన్నదే ఆమె ఆలోచన. అది సమస్యకు చక్కటి పరిష్కారంలా తోచింది. కాబట్టి దేవుని కొరకు కనిపెట్టకుండా, శారాయి చెప్పినట్లు అబ్రాము విన్నాడు.

**9. ఇష్మాయేలు** (ఆది 16:5–16) హాగరుతో కుమారుని కనడం అంత సులభంగా అనిపించలేదు. కుటుంబంలో అసూయద్వేషాలు చెలరేగాయి. దానిని దాసి కుమారుడైన ఇస్మాయేలును ఇంటిలో నుండి వెళ్లగొట్టమని శారాయి అబ్రామును కోరింది. అబ్రాము అలాగే చేశాడు.

**10. విధేయత (సున్నతి)** (ఆది 17:1–27) ఇప్పటికి అబ్రాము వయస్సు 99 ఏండ్లు, ఇంకా కుమారుడు పుట్టలేదు. శారాయి కుమారుని కనే వయస్సు దాటిపోయింది రాబోయే కుమారుని గురించిన వాగ్దానాన్ని విశ్వసించుటకు గుర్తుగా మగవారికందరికి సున్నితి చేయుమని అబ్రామును దేవుడు ఆదేశించాడు. దేవుడు వారి పేర్లను సహితం మార్చెను అబ్రాము (హెచ్చించబడిన తండ్రి ) పేరును అబ్రాహాము (అనేక జనములకు తండ్రి)గా మార్చెను. శారాయి (పోటీతత్వం) శారా (రాకుమార్తె)గా మారింది. అబ్రాహాము విశ్వాసంతో విధేయత చూపాడు.

**11. వచ్చె సంవత్సరానికి కుమారుడు** (ఆది 18:–15) ఇప్పుడు దేవుని వాగ్దానం మరింత నిర్దిష్టంగా మారింది. వచ్చే ఏటికి కుమారుడు పుడతాడని దేవుడు చెప్పెను. శారా దేవుని వాగ్దానాన్ని విని నవ్వుకుంది కాని అబ్రాహాము నమ్మెను. ఈ పరీక్షలో నెగ్గెను.

**12. విజ్ఞాపన** (ఆది 18:16–33) సొదొమా గొమొట్ట వారి పాపాలను బట్టి తీర్పు తీర్చబడబోవుచున్నదని దేవుడు అబ్రాహాముతో అనెను. లోతుకూడా చనిపోయే

వాడేగాని అబ్రాహాము విజ్ఞాపన చేయుట వలన బతికిపోయాడు.

**13. శారాను బట్టి అబ్రాహాము అబద్దమాడెను** (ఆది 20:1-17) రెండవ సారి శారా తన భార్యకాదు సహోదరి అని అబద్ధమాడి తన ప్రాణాన్ని కాపాడుకున్నాడు. మొట్టమొదట ఐగుప్తుకు బయట ఉండి దేవుని యందు నమ్మిక ఉంచలేదు. ఈ విషయములో అబ్రాహాము ఫేలయ్యెను.

**14. ఇష్మాయేలు బయటికి పంపబడెను** (ఆది 21:1-21) శారా హాగరును, ఇస్మాయేలును బయటికి పంపించమని రెండవసారి కోరగా, అబ్రాహాము భార్యమాటను వినకుండా దేవుడేమిచెబుతాడో విందామనకున్నాడు. దేవుడు వారిని పంపించమని, వారి గురించి నీవు చింతించవద్దని అబ్రాహాముతో చెప్పెను. ఆ విధంగా అబ్రాహాము దేవుని మాటను బట్టి (భార్యమాటను బట్టికాక) హాగరును, ఇస్మాయేలును బయటికి పంపించెను.

**15. ఇస్సాకు బల్యర్పణ** (ఆది 22:1-19) దేవునియందు అబ్రాహాముకు వున్న విశ్వాసం విషమపరీక్షకు గురైంది. తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని దేవుడు కోరినప్పుడు అదే స్థలంలో దేవుడు తన కుమారుడైన యేసు బల్యర్పణగా అర్పించిన దానికి సాదృశ్యంగా అది ఉంది. అబ్రాహాము విషయంలో ప్రతిక్షేపణ బలిగా గొఱ్ఱెపోతు సమకూర్చబడింది గాని దేవుని కుమారుడైన యేసు సిలువమీద వ్రేలాడుచున్నప్పుడు ఎలాంటి ప్రతిక్షేపణ సమకూర్చబడలేదు. ఎందుకంటే మానవులందరి పక్షాన ప్రతిక్షేపణ బలిగా ఆయన అర్పించడెను. అబ్రాహాము తన కుమారుని బల్యర్పించాల్సిన అవసరం రాలేదు. అయితే ఆయన మన ప్రతిక్షేపణ బలిగా మారుటకు తండ్రియైన దేవుడు యేసును అర్పించాల్సి వచ్చింది.

**16. శారా చనిపోవుట** (ఆది 23:1-20) 127 ఏండ్ల ప్రాయంలో శారా చనిపోయింది. అయితే ఆమెను సమాధి చేయుటకు స్థలం లేక పోయెను. తన జీవిత భాగస్వామిని తీసుకొనిపోయిన దేవునికి తన భవిష్యత్, తన కుమారుడైన ఇస్సాకు భవిష్యత్ తెలుసునని అబ్రాహాము విశ్వసించెను. దేవుడు అబ్రాహాముకు కెతూరాను సమకూర్చెను.

**17. ఇస్సాకు భార్య** (ఆది 24:1-9) ఇస్సాకు కోసం భార్యను వెదకుటకు అబ్రాహాము దేవుని మీద ఆధారపడెను. అయితే అబ్రాహాము తన సేవకుడైన ఏలీయాజరును తన స్వజనుల యొద్దకు పంపించి అక్కడనుండి ఇస్సాకు భార్యను తెచ్చేందుకు

కోరుకున్నాడు. దేవుడు ఇస్సాకుకు రిబ్కాను సమకూర్చాడు.

**18. మరణం** (ఆది 25:1–11) అబ్రాహాము 175 ఏండ్లు బ్రతికెను. మరణాన్ని ఎదుర్కొనే సమయంలో పరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. పూర్ణహృదయంతో, ఆత్మతో దేవునియందు విశ్వాసముంచి అబ్రాహాము సమాధానంలో చనిపోయెను (యెష 26:4; కీర్త 9:9–10).

**19. సంపూర్ణ జీవితం** అబ్రాహాము జీవితం మొత్తం పరీక్షే. కొన్నింటిలో విఫలం చెందాడు కొన్నింటిలో నెగ్గాడు. దేవుడు అతనిపట్ల దయగల్గి ఉండెను. విశ్వాసుల గుంపులో దేవుడు అబ్రాహామును కూడా లెక్కించెను (హెబ్రీ 11:8–19). “విశ్వాసులకు తండ్రిగా” యూదులు అబ్రాహామును భావిస్తారు.


నీ గురించిన సంగతేమిటి? ఆయన యందు నమ్మకం ఉంచుటకు నీ స్పందన ఏమిటి? నీ జీవితంలో దేవుడు మార్కులేస్తూ ఉంటే నీవు ఎన్నింటిలో నెగ్గావు? ఎన్నింటిలో విఫలం చెందావు? ఆ తరువాత కాలంలో ఏదైనా పురోభివృద్ధి ఉందా? ఆయన సహాయంలో నీవు సాధించగలవు అనే విషయాన్ని జ్ఞాపకం చేసుకొనుము (అ.కా. 1:8; రోమా 15:13; ఎఫె 3:16).

అబ్రాహాము కాలంలో, అబ్రాహాము నిబంధనలో పేర్కొనబడినట్లు దేవుని వాగ్దానాలను నమ్ముతూ మానవుడు విశ్వాసంతో జీవించుట అతని బాధ్యత (ఆది 15). ఇక్కడ కూడా మానవుడు విఫలడౌతూనే ఉన్నాడు. అబ్రాహాము దేవుని సమయాన్ని నమ్మలేదు. గనుకనే హాగరు ద్వారా ఇస్మాయేలును కన్నాడు. అయితే అబ్రాహామును పునరుద్ధరించి, తన వాగ్ధానాన్ని నెరవేర్చుటలో దేవుని కృపను మనం చూస్తాం.

అబ్రాహాము జీవించిన కాలంలోనే యోబు కూడా జీవించాడు గనుక యోబును కూడా ఈ కాలంలోనే పేర్కొన్నాం. యోబు గ్రంథంలో యోబు జీవిత చరిత్రను మనం చూడగలం.

# యోబు:శ్రమ

**శీర్షిక :** యోబు




**రచయిత :** యోబు (19:23-24) లేదా మోషే

**తేది :**2000 క్రీ.పూ (అబ్రాహాము కాలం)

**రచించిన స్థలం :** ఊజు (మధ్యపాశ్చ్య)

**కాలం :** యోబు ఆఖరు జీవితకాలం

**పాఠకులు :** తెలియదు

**ముఖ్యవచనం :** 1:21- "నేను నా తల్లి గర్భములో నుండి దిగంబరినై వచ్చితిని; దిగంబరినై అక్కడికి తిరిగివెళ్లెదను. యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక!"

**ముఖ్యపదం -** "శ్రమ" (11సార్లు) "నీతిమంతులు" (21సార్లు) "ప్రత్యుత్తరమిచ్చెను" (32సార్లు)

**ఉద్దేశము** : "నీతిమంతుడు ఎందుకు శ్రమనొందును?" అనే ప్రశ్నకు జవాబును కనుగొనుట

**అంశం :** శ్రమలకు కారణాలు, ఉద్దేశాలు

నాకు అన్నగాని తమ్ముడుగాని లేరుగాని ఒక అక్క ఉంది. ఆమె యేసునందు విశ్వాసముంచిన ప్రేమగల స్నేహశీలి గల స్త్రీ. ఆమె తెలిసిన వారందరికి మేలు చేసింది. ఆమెకు భర్త, ఇద్దరు చిన్నబాబులు ఉన్నారు. అయితే 33 ఏటనే క్యాన్సర్ బారిన పడిచనిపోయింది. "ఎందుకు జూడీ, ఈ విధంగా అకాల మరణానికి గురైంది?" అని అందరూ అడగడం ఆరంభించారు. దేవుడు చేసే దానిని అర్థం చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ జవాబులు ఇవ్వడానికి ప్రయత్నించారు గాని 'ఎందుకు?' అనే ప్రశ్నకు జవాబే లేదు. కేవలం దేవునికే దాని జవాబు తెలుసు. ఆయన మౌనం వహించాడు. నింధించే విధంగా లేదా తిరుగుబాటు ధోరణితో ప్రశ్నించడం కూడా తప్పే. దేవునికి సవాలు విసిరినట్లు ఆయన తప్పుచేశాడని నిందించినట్లు అవుతుంది. ప్రజలకు కీడెందుకు కలుగుతుంది? అది విశ్వవ్యాప్త ప్రశ్న, పురాతనమైన ప్రశ్న. అయితే బైబిలులో మొట్టమొదటిగా వ్రాయబడిన గ్రంథం, ప్రజలు ఎందుకు

శ్రమపడతారు? అనే ప్రశ్నకు జవాబును కనుగొనేందుకు ప్రయత్నించింది. అదే యోబు గ్రంథం.

**యోబు సంఘర్షణలు** యోబు యథార్థవర్తనుడు, న్యాయవంతుడైన దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించిన వాడు. తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడు (యోబు 1:1-5). దేవుని ప్రజలను నిందించే సాతాను యోబు మీద దేవునికి ఫిర్యాదు చేయవచ్చెను. "అపవాది" అనగా విశ్వాసులను నిందించేవాడు (ప్రకటన 12:10). దేవుని సేవించే వ్యక్తిని అతడు నిందిస్తున్నాడు. దేవుని అనుమతి లేకుండా సాతాను దేవుని ప్రజలకు ఏమి చేయలేడు. మనం ఎదుర్కొనే ప్రతి శోధన ఆయన అనుమతినిచ్చినదే. దేవునిపట్ల యోబుకున్న ప్రేమ స్వార్థపూరితం కాదని, యథార్థమైనదని ఋజువు చేయుటకే దేవుడు సాతానుకు అనుమతినిచ్చెను (యోబు 1:12). ఏదో ఒక విధంగా సాతాను యోబుకున్న సంపదను, సంతతిని తీసుకొని వెళ్లెను (1:13-17; 1:4,5, 18-19). యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక" అని యోబు పలికెను (1:20-22). విశ్వాసాన్ని గురించి చక్కటి సాక్ష్యం అది, సరైన జీవన వైఖరి, ఇలా ఎందుకు జరుగుతుందో యోబుకు తెలియదన్న సంగతిని మనం మరచిపోకూడదు. యోబు దేవుని మీద నమ్మకం పెట్టుకొని, ఎంతో ప్రేమించాడు. గనుకనే సమస్తం పోయినప్పటికీ దేవునికి స్తుతి చెల్లించాడు. మనకున్నది మనదికాదు దేవునిదే అని గ్రహించుట కీలకాంశం అని నాకు తోచుచున్నది.

యోబుకున్నదంతా పోగొట్టుకున్నాడు అయినా దేవుని స్తుతిస్తునే ఉన్నాడు గనుక అతని ఆరోగ్యాన్ని దెబ్బతీయాలనుకున్నాడు - ఎందుకంటే ఆరోగ్యమే మహాభాగ్యం (2:1-5). మళ్లీ దేవుడు సాతానుకు యోబును శోధించుటకు అనుమతినిచ్చాడు. ఈసారి, భౌతికంగా శోధించుటకు (2:6-7). అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధించే కురుపులతో యోబును మొత్తెను (2:7). అతడు ఒళ్లుగోకుకొనుటకై చిల్లపెంకు తీసికొని బూడిదెలో కూర్చుండగా అని భార్యవచ్చి నీవు ఇంకను యథాదార్థతను వదలక యుందువా? దేవుని దూషించి మరణం కమ్మనెను (2:8-9). అయినా దేవునిపట్ల తనకున్న ప్రేమ, భక్తిని బట్టి విశ్వాసంతో ఉండెను (2:10).

**యోబు సలహాదారులు** యోబు గ్రంథం 3-37 అధ్యాయాల వరకు పద్యకావ్యం.

అందుకే యోబు గ్రంథాన్ని పద్యకావ్యంలో ఉంచారు. పాపం చేసినందువలననే నీవు శ్రమపడుచున్నావు గనుక నీ పాపాన్ని ఒప్పుకోమని యోబుకు గ్రహింపు కలుగుజేయుటకు యోబు ముగ్గురు స్నేహితులు ప్రయత్నించారు. నాలుగవ స్నేహితుడు సగం మట్టుకు సమర్థిస్తున్నట్లుగా అనిపించినా అతడేమి తక్కువ కాదు. యోబు అనుభవిస్తున్న శ్రమలు దేవుని శిక్షలో భాగమే అని వారు నొక్కిచెప్పారు. ఒకసారి ఊహించుకొనుము, నీ గృహంలో పెద్ద విస్ఫోటం జరిగి నీ ఇంటిలో వున్న సర్వం నాశనం అయ్యిపోతే, నీ ఇంటిలో వున్న వారందరు చనిపోయారు. కేవలం నీవొక్కడివే ఆసుపత్రిలో పడివున్నావు. సంఘకాపరి మరి కొద్దిమంది విశ్వాసులతో ఆ వ్యక్తిని దర్శించి నీవు పాపంలో పడివున్నావు గనుక దేవుడు నీకీగతి కలిగించాడని నీవు నీ పాపాన్ని ఒప్పుకోమని బలవంతం చేశారు అనుకోండి వారి వలన ఆ వ్యక్తికి ఆదరణ కలుగుతుందా? దేవుడు తన ప్రజలను శిక్షించడు (రోమా 8:1) అని ఎరిగి యోబు తన నిర్దోషకత్వాన్ని సమర్థించుకున్నాడు.

నేటికి మనం కూడా ఎవరైనా ఇబ్బందుల గుండా వెళ్తున్నారంటే వారు ఏదో పాపం చేశారు గనుక దేవుడు వారిని శిక్షిస్తున్నాడని భావిస్తాం. ఇది నిజం కాదు మనం పాపంలో నుండి మరలకపోతే దేవుడు మనలను క్రమశిక్షణలో ఉంచుతాడు (హెబ్రీ 12:5-11). గాని మనం ఆయనలో నిలిచివుండి విశ్వాసంలో మరింతగా దృఢపడాలనే ఉద్దేశంతో దేవుడు విశ్వాసుల జీవితాలలో కూడా శోధనలను రప్పిస్తాడు (యోహా 15 అధ్యా). ఈ విషయాలు ఇప్పుడే ఎందుకు జరుగుచున్నావో ఆయన మనకు చెప్పడు గాని మనం పరలోకం వెళ్ళినప్పుడు మనకేది శ్రేష్ఠమో ఆయన దృష్టిలో ఏది సరైనదో దానికే ఆయన చేశాడని చూస్తాం (యోహాను 13:7). ఇప్పుడు మనం ఆయన యందు నమ్మకం ఉంచాలి (రోమా 8:28).

డాక్టర్ సూది గుచ్చుటకు తన తల్లిదండ్రులు ఎందుకు అనుమతినిచ్చారో చిన్నపాపకు తెలియదు. అలాగే ఇబ్బందులను దేవుడు మన జీవితంలోకి ఎందుకు అనుమతినిస్తున్నాడో కూడా మనకు తెలియదు. జీవిత లోయలో మనం ప్రయాణించాల్సి వచ్చినప్పటికీ ఆయనయందు నమ్మిక యుంచిన బిడ్డలను సమృద్ధిగా దీవించి, ప్రతిఫలమిస్తాడన్న విషయం వాస్తవం (2 కొరింథీ 4:16-17; రోమా 8:18). అది ఈ జీవితంలోనే జరగవచ్చును లేదా జరుగక పోవచ్చునుగాని పరలోకంలో తప్పక మనం దీవించడతాము.

**యోబు ఆత్మవిశ్వాసం** ఈ పరిస్థితికి యోబే కారణం అని అనేక అధ్యాయాలలో ప్రయత్నించక, దేవుడు కల్పించుకొని ఆదరణ కల్గించడం మానేసి నిందించే ఈ స్నేహితులు ఎవరూ, ఎవరిచ్చారు వీరికి ఈ అధికారం అని దేవుడు మందలించాడు. యోబు 38–41 అధ్యాయాలు చదివినప్పుడు, ఆయన చేస్తున్నది దేవుడు ఎందుకు చేస్తున్నాడో అనే ఆశ్చర్యం కలుగక మానదు. నా సేవకుడైన యోబు పలికినట్లు మీరునన్ను గూర్చియుక్తమైనది పలుకలేదు గనుక నా కోపము నీ మీదను నీ ఇద్దరు స్నేహితుల మీదను మండుచున్నది అని ఎలీఫజుతో దేవుడు సెలవిచ్చెను. ఈ మాట వారిని నిజంగా తగ్గించుకునేలా చేసి ఉండవచ్చును. ఆ తరువాత రెండింతలుగా దేవుడు యోబును దీవించాడు (42:10–16). తన సంతానాన్ని పునరుద్ధరించాడు. వారిని రెండింతలు చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వారు పరలోకంలో జీవించి ఉన్నారు. ఆ విధంగా యోబు సంతతి కూడా రెండింతలు అయినట్లే!

దేవుడు ఈ స్థితిని యోబుకు ఎందుకు కల్గించాడో తెలియదు. నేడు మనకీ తెలియదు. సరైన కారణం చేతనే వారు దేవుని ప్రేమిస్తున్నారు అని సాతానుకు తెలియజేయుటకు బహుశా మంచి వారికి చెడు సంభవిస్తుందేమో ఆయన కృపమీద సంపూర్ణంగా ఆధారపడేందుకేమో (పౌలు శరీరంలో వున్న ముల్లు లా.. 2 కొరింథీ 12:7) లేదా ఆయన విడుదలను, సమకూర్పును చూసి ఆయనను మహిమపరచేందుకేమో. లేదా శ్రమలగుండా వెళ్తున్న వారికి జాలిచూపుటకేమో (2 కొరింథీ 1:3–4). కారణం ఏదైనప్పటికీ, దేవుడు సార్వభౌముడు, మనలను గాఢంగా ప్రేమిస్తున్నాడు (రోమా 8). ఆయన సమస్తం ఆయన మహిమార్థం, మన ప్రయోజనార్థం చేస్తుంటాడు.

## దేవుడు శ్రమలను ఎందుకు అనుమతిస్తాడు?

శ్రమల యొక్క అంతిమలక్ష్యం దేవునికి మహిమ తెచ్చుట మరియు శ్రమల గుండా వెళ్తున్న వారు విశ్వాసంలో బలపరచబడుట. దేవుడు శ్రమలను మరికొన్నింటి విషయాలకు కూడా వాడుకుంటాడు. దేవునికి సాతానుకు మధ్య సంఘర్షణను చూపించుటకు (యోబు 1–2 అధ్యా). దేవుని సందేశాన్ని అందించుటకు (హోషేయ), దేవుని పట్ల విధేయత నేర్పించుటకు (హెబ్రీ 5:8; ఫిలి 2:8), దేవుని కృపమీదే ఆధారపడుటకు నేర్చుకొనుటకు (2 కొరింథి 12:7–10); క్రీస్తుకు సమీపంగా మనలను తెచ్చుటకు (1 పేతు 1:7–8; యెష 49:2); దేవుని శక్తిని ప్రదర్శించుటకు (యోహా

13:16; 16:33; 1 పే 1:13). శ్రమలగుండా వెళ్తున్న వారికి సహాయపడు నిమిత్తం (2 కొరింథీ 1:3-4).

**శ్రమల పట్ల మన స్పందన ఎలాగు ఉండాలి?**

శ్రమలగుండా వెళ్తున్నప్పుడు నీవు దేవుని చిత్తంలో ఉండేలా చూసుకోవాలి (1 పేతురు 4:19). దేవుడు మన మేలు నిమిత్తమే చేస్తున్నాడని నమ్మాలి (యోహా 15:2; రోమా 8:28). శ్రమలెందుకు సంభవిస్తున్నాయో మనకైతే తెలియదు, తరువాత తెలుస్తుంది (యోహాను 13:7). శ్రమలు కలిగినప్పుడు దేవుని మీద నమ్మకం పెట్టుకునేందుకు ఇదొక అవకాశంగా చూడాలి (హెబ్రీ 13:5). సిలువమీద ఆయన మనకోసం చేసిన దానిని బట్టి మనపట్ల ఆయనకున్న ప్రేమ ఋజువైంది కాబట్టి మనం సందేహపడుటకు హేతువేమిలేదు.

**యోబు సంక్షిప్త వివరణ**

**1 యోబుయొక్క సంఘర్షణ** (శ్రమలు) - 1-2

ఎ) యోబు**యొక్క** పరిస్థితులు -1:1-5

బి) యోబు**యొక్క** ఉపద్రవాలు 1:6-2:10

సి) యోబు**యొక్క** ఆదరణ కర్తలు 2:11-13




**2. యోబుయొక్క సలహాదారులు** (జవాబులు) 3

ఎ) **యోబుయొక్క** విలాపం 3

బి) **యోబుయొక్క** విమర్శకులు 4-31

(ఎలీఫజు, బిల్దాదు, జోఫర్)

1. చక్రము 1-4-14
2. చక్రము 2 -15-21
3. చక్రము 3-22-32

సి)**యోబుయొక్క** ఆదరణ కర్త ఏలీహు 32-37

డి)**యోబుయొక్క** సృష్టికర్త 38-42

**3. యోబుయొక్క ఆత్మవిశ్వాసం** - 42

ఎ) **యోబుయొక్క** నిర్ధారణ 42:7

బి) **యోబుయొక్క** ఓదార్పు 42:10

# 6. ఇస్సాకు




**ముఖ్య సంఘటనలు :** ఇస్సాకు పుట్టుక, బలి

**ముఖ్య ప్రజలు :** ఇస్సాకు, రిబ్కా


**బైబిలులోని గ్రంథము :** ఆది 21-28, 35

**బైబిలు వచనం :** ఆది 17:19-"దేవుడు- నీభార్యయైన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును; నీవతనికి ఇస్సాకు అని పేరుపెట్టుదువు; అతని తరువాత అతని సంతానము కొరకు నిత్యనిబంధనగా నా నిబంధనను అతనితో స్థిరపరచెదను"

**కాలము:** క్రీ.పూ. 2100

**ప్రపంచ సంఘటనలు:** ఐగుప్తు, పాతరాజ్యస్థానంలో మధ్యరాజ్యం హిత్తీయుల నాగరికత ప్రారంభం

**భౌగోళిక స్థలం:** పాలస్తీనా







అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానం మన అధ్యయనంలోని ఆరవ కాలంలో అతని కుమారుడైన ఇస్సాకుకు చెందుతుంది. వారు పిల్లలు కనలేనంత వృద్ధులైనప్పటికి వారికి ఒక కుమారుని అనుగ్రహిస్తానని దేవుడు ఇచ్చిన వాగ్దానం నెరవేరింది (హెబ్రీ 11:17-19). తన తండ్రియైన అబ్రాహాము తనను బలిగా అర్పించేందుకు

సిద్ధమైనప్పుడు ఇస్సాకు గొప్ప విశ్వాసాన్ని ప్రదర్శించెను (ఆది 22 అధ్యా). అయితే ఇస్సాకు జీవితంలో కొన్ని అవిధేయతకు దారి తీసిన సంఘటనలు కూడా ఉన్నవి.

## ఇస్సాకును కలుసుకుందాం

బహువృద్ధులైన దంపతులకు ఇస్సాకు పుట్టాడు. తన తండ్రియైన అబ్రాహాము వయస్సు 100, తల్లియైన శారా వయస్సు 90 ఏండ్లు (ఆది 21:15; 17:17). ఇస్సాకు అద్భుత పుత్రుడు అందుకే వృద్ధ దంపతులు ఎంతో సంతోశించారు. 'ఇస్సాకు' అనగా 'నవ్వు' అని అర్థం (ఆది 17:19).

సాంప్రదాయం ప్రకారం ఇస్సాకుకు ఎనిమిదొవ రోజున సున్నతి చేయించారు. రెండు సంవత్సరాల పాలు విడిచే సమయానికి (ఆది 21:8) కుటుంబంలో కలతలు చెలరేగాయి. కుమారుని కోసం అబ్రాహాము ఎంతో కాలం వేచి ఉండి, శారా సలహాను బట్టి దాసియైన హాగరుతో కూడి ఇష్మాయేలును కన్నాడు. ఆ కాలంలో అదొక సాంప్రదాయం. భార్య గొడ్రాలైనప్పుడు ఆమె దాసివలన కనిన బిడ్డను యజమానురాలు పెంచుకొనే సాంప్రదాయం ఉంది. ఇస్సాకు పాలు విడిచే సమయానికి ఇష్మాయేలు పెద్దవాడై ఇస్సాకును గేలిచేస్తూ, హింసించే వాడు, ఎందుకనగా, తనను, తన తల్లిని  పంపివేయమని శారా కోరుతున్నందున,  శారాను బట్టి అసూయచెంది ఇష్మాయేలు ఆ విధంగా ప్రవర్తించెను (ఆది 21:9–14). దేవుడు హాగరు, ఇష్మాయేలు పట్ల శ్రద్ధను కనబరిచాడు (21:12–21).

ఇస్సాకు బాల్యం మామూలుగానే గడిచిపోయింది. ఎంతో అల్లారు ముద్దుగా పెరిగాడు. అతని తల్లిదండ్రులు దేవుని ప్రేమించి, విధేయత చూపాలని నేర్పించారు. అయితే యవ్వనప్రాయానికి వచ్చేసరికి దేవునిపట్ల, తండ్రి పట్ల వున్న విశ్వాసాన్ని కనబరచుకునే సవాళ్ళు ఎదురైంది. దేవుని ఆరాధించేందుకు తనతో పాటు రమ్మని అబ్రాహాము ఇస్సాకును అడిగాడు (ఆది 22 అధ్యా ). అది తరచుగా జరిగేదే, అసాధారణమైన విషయం ఏమికాదు, అయితే ఈసారి బలికి జంతువు లేదు. "నా కుమారుడా, నిన్నే బలిగా ఇవ్వబోవుచున్నాను" అని చెప్పినప్పుడు ఇస్సాకు నమ్మలేకపోయెను. దేవుడు ఎందుకు ఇలాంటి పరీక్షకు తనను గురిచేస్తున్నాడో అబ్రాహాముకు తెలియదుగాని ఇస్సాకును బలి ఇచ్చినప్పటికీ దేవుడు ఎలాగైనా తిరిగి బ్రతికిస్తాడు అని నమ్మాడు (హెబ్రీ 11:17–19). తనకన్న తండ్రే బలిగా అర్పించడం అంటే ఇస్సాకు నమ్మలేకపోయెను గాని తన చిన్నతనం నుండే దేవుని

యందు, తండ్రి యందు విశ్వాసముంచాలని నేర్చుకున్నాడు. కాబట్టి ఇష్టపూర్వకంగానే బలిపీఠం మీదికి ఎక్కెను. తన ఇష్టానికి విరుద్ధంగా బలవంతం చేసేటంత శక్తి లేదు అబ్రాహాముకు. అబ్రాహాము తన చేతిని పైకెత్తి కత్తితో బలివ్వాలనుకున్నప్పుడు ఒక వింత జరిగింది. దేవుడు మాట్లాడి –“ అబ్రాహామా! నీవు నీ కుమారుని చంపవద్దు, నేను ఒక ప్రతిక్షేపణ బలిని, గొఱ్ఱెపొట్టేలును ఏర్పాటు చేశాను. పొదలో ఉంది చూడు” అని పలికెను. అబ్రాహాము, ఇస్సాకు దేవుని ప్రతిక్షేపణ బలిని బట్టి దేవుని స్తుతించారు.

మోరియా పర్వతం మీద బలి అర్పించబడడానికి తన్నుతాను సమర్పించుకొని విధేయత చూపిన ఇస్సాకు, మరణం అయ్యేంతగా విధేయత చూపిన క్రీస్తుకు సాదృశ్యంగా ఉన్నాడు (ఫిలి 2:5-8). తన కుమారుని మనందరి కోసం త్యాగం చేసిన తండ్రియైన దేవునికి అబ్రాహాము సాదృశ్యం (యోహాను 3:16;రోమా 8:32). పొదలో చిక్కుకొని వున్న గొఱ్ఱెపోతు యేసుక్రీస్తుకు సాదృశ్యం (హెబ్రీ 10:5-10). మనం వెళ్లి ఆరాధించి తిరిగి వస్తాము అని చెప్పిన అబ్రాహాము మాటలో విశ్వాసం వుంది, మరణం నుండి పునరుత్థానానికి సాదృశ్యంగా ఉంది (హెబ్రీ 11:17-19 (ఆది 22:5). బైబిలు అంతటితో దేవుడు తన ప్రేమను, బలాన్ని చూపిస్తాడు, యేసు ఈ భూమిమీదికి వచ్చాక ఏమేమి చేయబోతున్నాడో వాటి యొక్క సాదృశ్యాలు ఉన్నాయి. పాతనిబంధన యేసును సూచిస్తుంది. పాపాన్ని తొలగించి, రక్షణను సమకూర్చడానికి యేసు ఏమి చేస్తాడో గ్రహించుటకు మనకు సహాపడుటకు పాతనిబంధన పునాది.

ఇస్సాకు జీవితంలో తరువాత భారీ సంఘటన రిబ్కాతో వివాహం, తన తల్లి శారా చనిపోగానే, అప్పటికీ ఇస్సాకు వయస్సు 37 ఏండ్లు అతని తండ్రియైన అబ్రాహాము తన నమ్మకమైన సేవకుని మెసపటోనియా దేశానికి పంపించి ఇస్సాకు కోసం తగిన వధువును తన స్వజనులలో నుండి తీసుకొని రమ్మని పండించాడు. రిబ్కాను వివాహం చేసుకునే సమయానికి ఇస్సాకు వయస్సు 40 ఏండ్లు (ఆది 24 అధ్యా). అప్పుడు ఇస్సాకు తన తల్లి విషయమై దు:ఖనివారణ పొందెను.

అబ్రాహాము తనకు కలిగిన యావత్తు ఇస్సాకుకు ఇచ్చెను. అబ్రాహాము తన ఉపపత్నుల కుమారులకు బహుమానములిచ్చి, తాను సజీవుడై యుండగానే తన కుమారుడగు ఇస్సాకు యొద్దనుండి వారిని పంపివేసెను. అబ్రాహాము నిండు

వృద్ధాప్యంలో మృతిపొందగా మక్పేలా గుహలో అతని కుమారులగు ఇస్సాకును, ఇష్మాయేలును అతని పాతిపెట్టిరి. ఇస్సాకు బేయేర్ లహాయిరోయి దగ్గర కాపురముండెను (ఆది 25:5-11).

వివాహం అయి 20 ఏండ్లుకావస్తున్నా ఇస్సాకు రిబ్కాలకు పిల్లలు కలుగలేదు గనుక వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా దేవుడు వారికి ఇద్దరు కుమారులను (కవలలను) యాకోబు, ఏశావులను అనుగ్రహించెను (ఆది 25:21-26). రిబ్కా ఇస్సాకులు విడిపోయి ఒక్కో కుమారుని చెంతకు ఒకరు చేరిపోయినట్టనిపిస్తుంది. ఇస్సాకుకేమో వేటగాడైన ఏశావు అంటే ఇష్టం. నెమ్మదిగా ఉండే యాకోబు అంటే రిబ్కాకు ఇష్టం. దురదృష్టకరమైన సంఘటన ఏమంటే చిన్నతనంలో వున్న విశ్వాసం, భయం, భక్తి, వయస్సు మీదపడ్డాక తగినట్లుగా ఉంది ఇస్సాకులో. వయస్సుపై పడుతా ఉంటే విశ్వాసం నుండి వైదొలగే అపాయం ఉంది. అయితే తన బిడ్డలు చివరిదాక విశ్వాసాన్ని కాపాడుకోవాలని విశ్వాసంలో ఎదుగుతూ ఉండాలని దేవుడు కోరుతున్నాడు. ఒకవేళ నీవు ఇస్సాకు వలె ఉంటే వెంటనే ఆ పాపాన్ని ఒప్పుకొని తిరిగి పఠనంలోను, ప్రార్థనలోను జీవితాన్ని గడుపుతూ దేవునికి విధేయుడవై పవిత్రమైన జీవితాన్ని గడుపుము.

ఇస్సాకు నివసిస్తున్న భూభాగంలో కరువు ఎదురైనప్పుడు దేవునిమీద ఆధారపడకుండా వాగ్దాన భూమిని విడిచి ఆహారం కోసం వేరే ప్రాంతానికి తరలివెళ్లాడు తన తండ్రికి, తనకు చేసిన దేవుని వాగ్దానాలు అతనికి తెలుసు. అయినా దేవునిపూర్తిగా నమ్మలేదు. అతడు తన భయాందోళనలు నమ్మి గెరారు దేశానికి వలస వెళ్లెను. రిబ్కాను సోదరి అని పరిచయం చేశాడు లేకపోతే తనను చంపి ఆమెను కొనిపోతారేమో అని భయపడ్డాడు. అతని తండ్రియైన అబ్రాహాము కూడా రెండుసార్లు ఈ విధంగా చేశాడు. దురదృష్టవశాత్తు తండ్రి అడుగుజాడల్లోనే ఇస్సాకు నడుస్తున్నాడు. వారు వెళ్లిన ఫిలిష్తీయా రాజైన అభిమెలెకు వాస్తవాన్ని తెలుసుకొని, గట్టిగా హెచ్చరించి వారిని దేశంలో ఉండనిచ్చెను. (ఆది 26:1-11)

కొద్దికాలంలోనే ఇస్సాకు బహుగా దీవించబడి అభివృద్ధి చెందెను. అతనికి గొఱ్ఱెలు ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహమును కలిగినందున ఫిలిష్తీయులు అతనియందు అసూయపడిరి. ఇస్సాకుకు అక్కడి నుండి అతడు బేయేర్షబాకు వెళ్లెను. దేవుడు ఇస్సాకుకు ప్రత్యక్షమై నిబంధనను గురించి మాట్లాడెను.

దేవుని నుండి ఎంత అద్భుతమైన ఆశీర్వాదమో గదా!

ఇస్సాకు వయస్సు నూరేండ్లు, ఏశావు వయస్సు 40 ఏండ్లు అప్పుడు ఏశావు హిత్తీయుడైన బేయేరీ కుమార్తెయగు యహూదీతును, ఏలోను కుమార్తెయగు బాశెమతును పెండ్లి చేసికొనెను. అయితే వీరు ఇస్సాకునకును రిబ్కాకును మహావేదన కలుగజేసిరి (ఆది 26:34-35).

ఇస్సాకు వృద్ధుడై అతని కన్నులకు మందదృష్టి కలిగినప్పుడు, మరణం సమీపించి ఉందని ఎరిగి- "నేను చావకముందు నిన్ను నేను ఆశీర్వాదించునట్లు నాకిష్టమైన రుచిగల భోజ్యమును సిద్ధపరచి నేను తినుటకు నా యొద్దకు తీసికొని రమ్ము" అని ఏశావుతో అనెను. దేవుని ఆశీర్వాదములు కొనబడవు, అమ్మబడవని ఇస్సాకు తెలుసు, అంతేగాక అవి యాకోబుకు చెందవలసిన ఆశీర్వాదాలు అని కూడా తెలుసు (ఆది 25:23). ఇస్సాకు విశ్వాసం గల్గి జీవించుటలేదు, రిబ్కా యాకోబుకు చెందవలసినది ఏశావుకు చెందుతున్నాయని తెలుసుకొని పథకం వేసింది. తెలియకుండానే ఇస్సాకు యాకోబును దీవించేలా రిబ్కా పథకం వేసింది. ఆ విధంగా యాకోబు దీవించబడ్డాడు. అందువలన యాకోబు మీద ఏశావుకు కోపం వచ్చి అతని చంపాలని చూశాడు. దానితో యాకోబు ఇల్లు విడిచి పారిపోయాడు. యాకోబు మెసపటోనియా దేశానికి వెళ్లి అక్కడే పెండ్లి చేసుకుని స్థిరపడ్డాడు (ఆది 27:41-28:6).

అనేక సంవత్సరాలు అనంతరం యాకోబు తన ఇద్దరు భార్యలను, 13 మంది బిడ్డలతో తన స్వగృహానికి తిరిగి వచ్చినప్పుడు ఇస్సాకు హెబ్రోనులో నివాసం చేస్తుండెను. ఇస్సాకు 180 ఏండ్ల ప్రాయంలో చనిపోగా అతని కుమారులు అతని పాతిపెట్టిరి (ఆది 35:27-29). యవ్వనప్రాయంలో వున్నప్పుడు విశ్వాస విషయంలో బలంగా ఉండి వయస్సు పైబడుచున్నప్పుడు దేవుని నుండి దూరమయ్యేవారికి ఇస్సాకు సాదృశ్యంగా ఉన్నాడు. దేవుడు తన విశ్వాసములును బట్టి మందదృష్టిని కలుగజేసి ఆయనతో సహవాసం చేసి విశ్వాసంలో ఎదిగే అవకాశాన్ని ఇస్సాకుకు ఇచ్చెను. గాని ఇస్సాకు ఆ అవకాశాన్ని వాడుకోలేదు. ఇస్సాకు దేవుని నుండి దూరంగా వెళ్లిపోకుండా ఉంటే ఎంతో బాగుండును. బహుశా, నీవు కూడా నీ జీవితంలో ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నావేమో? నిన్ను ఆయనకు సమీపంగా తెచ్చుటకు దేవుడు ఈ విషయాన్ని నీతో పంచుకుంటున్నాడేమో ఆలోచించుము!

# 7. యాకోబు




**ముఖ్యసంఘటనలు:** యాకోబు పుట్టుక, ఏశావుతో సంఘర్షణ, లాబాను

**ముఖ్యమైన వ్యక్తులు:** యాకోబు, ఏశావు, రాహేలు, లాబాను


**బైబిలు గ్రంథం:** ఆది 25–37, 46–50 అధ్యా


**బైబిలు వచనం:** ఆది 32:28–“ అప్పుడు ఆయన – నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలేగాని యాకోబు అనబడదని చెప్పెను.”

**కాలము:** క్రీ.పూ. 2000

**ఈ కాలంలో ప్రపంచ సంఘటనలు:** ఇగ్లాండులో స్టోన్‌హెంజే నిర్మాణం, హిత్తీములు నాగరికత టర్కీ వరకు వ్యాప్తి ,
సిందూ నాగరికత అంతం, క్రేతులో మిన్నోను నాగరికతల అభివృద్ధి

**భాగోళిక స్థలం:** పాలస్తీనా, పద్దనురాము




దేవుడు అబ్రాహాము, ఇస్సాకుతో ఇశ్రాయేలు జాతికి చేసిన వాగ్దానం యాకోబుకు చేరింది. బైబిలు సంక్షిప్త వివరణలో ఏడవ కాలంలో యాకోబు తరువాత కాలంలో ఇశ్రాయేలుగా మారాడు, అదే పేరుతో ఇశ్రాయేలు దేశము అవతరించింది.

## యాకోబును కలుసుకుందాం

తండ్రి ప్రార్థనకు జవాబు యాకోబు(ఆది 25:21). అయితే యాకోబు తల్లి కుమారుడు (ఆది 25:28). యాకోబు అతని ముద్దుపేరు ఎందుకనగా ఏశావు పుడుతున్నప్పుడు అతని మడియెను యాకోబు పట్టుకొని ఉండెను (ఆది 25:26). తన అన్నకు చెందిన దానిని తాను చేబట్టుకున్నట్లు జేష్ఠత్వాన్ని కొనుకున్నప్పుడు (ఆది 25:29–34), తండ్రి దీవెనలను పొందినప్పుడు (ఆది 27:1–29) ఆలాగు చేసెను. ఆ తరువాత దేవుడు యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు (ఆది 32:28).

తన తాతయైన అబ్రాహాము వలె యాకోబు కూడా ఎంతో ప్రయాణం చేశాడు. బెహెర్షబా నుండి బేతేలు వరకు ఆ తరువాత షెకెము వరకు (ఆది 28:10–22; 33:18–20); మళ్లీ బేతేలుకు (ఆది 35:6–7), ఆ తరువాత హెబ్రోనుకు వచ్చెను (ఆది 35:27). అబ్రాహామువలె యాకోబు ఎక్కడికెళ్లిన అక్కడ బలిపీఠాలు కట్టి దేవుని ఆరాధించెను. తరువాత కాలంలో తన కుమారుడైన యోసేపుతో ఐగుప్తుకు వెళ్లెను. అక్కడే మృతి పొందాడు (ఆది 46–49).

యాకోబు జీవితం చాలా మట్టుకు సాదాసీదాగానే జరిగిపోయింది. మెసపటోనియాలోని హారానుకు వెళ్లినప్పుడు కొంత ఉత్తేజం, ఉద్వేగం కలుగుతుంది తప్ప, ఏశావుకు భయపడి పారిపోతున్నాడు ఎందుకంటే తండ్రియైన ఇస్సాకు ఏశావుకు ఇద్దామనుకున్న ఆశీర్వాదాలను యాకోబు దోచేసుకున్నందుకు తన మేనమామయైన లాబాను ఇంటికి చేరుకున్నాడు (ఆది 28:10). బేతేలు యొద్ద ఒక రాయిని తలగడ చేసుకుని నిద్రిస్తున్నప్పుడు ఒక కల గన్నాడు. దేవదూతలు పైకి క్రిందికి దిగివస్తూ ఎక్కిపోతూ వున్న ఒక నిచ్చెనను చూశాడు. దేవుడు తన తాతయైన అబ్రాహాముకు, తన తండ్రియైన ఇస్సాకుకు చేసిన వాగ్దానాన్ని యాకోబుకు పునరుద్ఘాటించాడు.

హారానులో ఉండగా రాహేలును, లేయాలను పెండ్లిచేసుకున్నాడు. లేయా ద్వారా నలుగురి కుమారులను కన్నాడు. రూబేను, షిమియోను, లేవీ, యూదా రాహేలు అప్పటికి గొడ్రాలు గనుక ఎంతో అసూయచెందింది. తన దాసియైన బిల్హాను యాకోబుకు ఇచ్చి ఆమె ద్వారా కలిగే పిల్లలకు తాను తల్లియింది. బిల్హాకు దాను, నఫ్తాలీ పుట్టారు. లేయా కూడా తన దాసియైన బిల్హా యాకోబుకు ఇచ్చెను. బిల్హా గాదు, ఆశేరులకు జన్మనిచ్చింది. తరువాత లేయా ఇస్సాఖారు, జెబూలూనుకు

జన్మనిచ్చింది. చివరికి రాహేలుకు కూడా పిల్లలు పుట్టారు – యోసేపు, బెన్యామీను. దీనా అనే ఒక కుమార్తె కూడా యాకోబుకు కలిగెను. ఈ పండ్రెండు కుమారుల నుండి పండ్రెండు గోత్రాలు వచ్చాయి. లేవీ యాజకత్వపు గోత్రము కాబట్టి లెక్కించబడలేదు. ఈ ఖాళీని పూడ్చుటకు యోసేపు కుమారులు ఎఫ్రాయిము మనష్షే గోత్రాలను లెక్కించారు. యోసేపు గోత్రం లేదు. ఆ విధంగా ఇశ్రాయేలు పండ్రండు గోత్రాలు.

హారాను నుండి యాకోబు తిరిగి వస్తుండగా యబ్బోకు వాగు దగ్గర దేవుని ఎదుర్కొనెను. ఏ శావుతో ఏ విధంగా కలుసుకోవాలో భయపడుతూ ఉండెను (ఆది 32:7). తన అంతరంగంలో పడే మనోవేదనకు సాదృశ్యంగా ఒక వ్యక్తితో ముఖాముఖిగా పోరాడుచుండెను. తాను గెలువ లేకపోయినందు వలన యాకోబు అతడు గూడు వసిలేను. నీవు నన్ను ఆశీర్వదించితేనేగాని వదలను అన్నాడు యాకోబు. అప్పుడతడు నీవు దేవునితోను, మనుష్యులతోను పోరాడి గెలిచావు గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలేగాని యాకోబు కాదు. ఇశ్రాయేలు అనగా దేవుని యొక్క రాకుమారుడు. దేవుని ముఖాముఖిగా చూచి బ్రతికెను గనుక (ఆది 32:30) ఆ స్థలానికి యాకోబు 'పెనూయేలు' అని పేరుపెట్టెను. ఈ అనుభవాలు యాకోబును దైవజనునిగా మార్చి వేశాయి. తన జీవితం ముగింపులో వృద్ధాప్యంలో ఉండగా (ఆది 47:28), అఖరు రోజుల్లో వారికేమి సభవించబోవుచున్నదో వారికి తెలియజేయుటకై పండ్రెండు మంది కుమారులను తన పడక చుట్టూ కూర్చుండబెట్టుకుని వారికి తెలియజేసెను (ఆది 49:1). వారు పుట్టిన క్రమము చొప్పున వారితో పలికెను. తన జ్యేష్ఠ కుమారుడైన రూబేను విషయంలో అతని పాపాన్ని బట్టి గట్టిగా మందలించెను (ఆది 49:3-4). షిమ్యోను, లేవీలను ఆయన వారి కోపాన్ని క్రూరత్వాన్ని బట్టి శపించెను (ఆది 49:5-7). యూదామీద గొప్ప దేవుని ఆశీర్వాదాన్ని కుమ్మరించెను. నమ్మకత్వానికి నిదర్శనంగా యూదా గోత్రం ఉండబోతున్నది (ఆది 49:8-12). తరువాత యాకోబు చనిపోయాడు. తరువాత యోసేపు సుగంధ ద్రవ్యములతో తన తండ్రి శవమును సిద్ధపరచి, నా తండ్రుల యొద్ద నన్ను పాతిపెట్టాడని యాకోబు చెప్పిన విధంగా కనాను దేశంలో భూస్థాపన చేశారు (ఆది 49:29-32; 50:13). మనమీద మనం ఆధారపడకుండా దేవుని మీద ఆధారపడాలనే సత్యాన్ని యాకోబు జీవితం ద్వారా మనం నేర్చుకుంటాం.

యాకోబు జీవితం ద్వారా ఇది కఠినమైనదైనప్పటికి ఆరోగ్యకరమైనది. ఇస్సాకు యవ్వన ప్రాయంలో విశ్వాసంలో ధృఢంగా ఉండి వృద్ధాప్యంలో వైదొలగిపోయాడు గాని యాకోబు మాత్రం చిన్నప్పుడు మోసగాడిగా ఉన్నప్పటికీ తరువాత అవసాన కాలంలో విశ్వాసం విషయంలోను భక్తిలోను ఎదిగి విశ్వాసవీరుడైయ్యాడు.

# 8. యోసేపు




**ముఖ్య సంఘటనలు:** యోసేపు, ఐగుప్తులోవున్న యూదులందరు

**ముఖ్య వ్యక్తులు:** యోసేపు, సహోదరులు, ఫరో


**బైబిలులోని గ్రంథం:** ఆది 37–50 అధ్యా


**బైబిలు వచనం:** ఆది 50:20– మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని నేటి దినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రతికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను

**కాలము:** క్రీ.పూ. 1900

**ఆ కాలంలోప్రపంచ సంఘటనలు:** హమ్మూరాబీ బబులోను సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసింది అష్షూరు సామ్రాజ్యం బలోపేతమైంది.

**భౌగోళిక స్థలం:** పాలస్తీనా, ఐగుప్తు




యాకోబు ప్రియకుమారుడు యోసేపు. మన బైబిలు సంక్షిప్త వివరణలో 8వ భాగంలో యోసేపు ఐగుప్తుకు బానిసగా అమ్మబడెను. కరువు కాలంలో ఇశ్రాయేలు జాతి అంత ఆశ్రయం పొందుటకు ఈ పరిస్థితి దోహదం చేసింది. మెస్సీయా యూదా గోత్రంనుండి వస్తాడు గాని ప్రస్తుతకాలాన్ని యోసేపు పేరున పిలుస్తాం. ఎందుకంటే ఈ కాలం అతని మీద దృష్టిని నిలుపుతుంది.

**యోసేపును కలుసుకుందాం**

కుటుంబంలో వున్న వారందరిచే అంగీకరించబడాలని, ప్రేమించబడాలని అందరం కోరుకుంటాం గాని నీ సహోదరులు నిన్ను ఇష్టపడకపోతే నీవేమి చేస్తావు? యోసేపుకు అలాంటి పరిస్థితియే ఎదురైంది. యాకోబు పదకొండవ సంతానం. యోసేపు అయితే రాహేలు అనే తన ఇష్టమైన భార్య మొదటి సంతానం యోసేపు (ఆది 33:2,7). అందుకే తన తండ్రికి కూడా ప్రియమైనవాడయ్యెను. యాకోబు హారానులో లాబాను దగ్గర కొలువు చేస్తున్నప్పుడు యోసేపు పుట్టెను (ఆది 30:22-25).

రాహేలు మొదటి సంతానం అయినందునవలనను, దేవుడు యోసేపును అనేక వరాలతో దీవించాడు గనుకను అందరికంటె మిన్నగా యాకోబు యోసేపును ఇష్టపడెను. అందుకే ఒక రంగురంగుల అంగీని కుట్టించెను (ఆది 37:2-4). యోసేపు సహోదరులు అసూయపడి అతని ద్వేషించారు. వారు చేసే ఘోరకృత్యాలను తన తండ్రికి తెలియజేసేవాడు గనుక వారు యోసేపును ద్వేషించారు. కుటుంబం మీద తన ఆధిపత్యాన్ని గురించి కలను గురించి వారితో చెప్పడం మరింత వారిని కలవరపెట్టింది (ఆది 37:5-11). అందును బట్టి యోసేపును ఐగుప్తు వ్యాపారికి వారు అమ్మివేసిరి. వారి మోసాన్ని కుట్రను కప్పిపెట్టుటకు వారు తన తండ్రితో యోసేపును క్రూరమృగమొకటి చీల్చివేసిందని అబద్ధమాడారు. ఐగుప్తులో ఫరో రాజు కొలువులో అధికారిగా ఉన్న పోతీఫర్‌కు బానిసగా యోసేపు అమ్మబడెను.

బానిసత్వంలో కూడ దేవుడు యోసేపుకు తోడుగా ఉండి దీవించెను. నమ్మకమైన బంటుగా ఉండి యజమాని మన్నలను పొందెను. అయితే పోతీఫర్ భార్య యోసేపును మోహించినప్పుడు తప్పించుకున్నాడు. గాని పోతీఫర్ భార్య అతనిమీద నిందవేసెను. అందువలన అతడు చెరసాలలో వేయబడెను. అక్కడ కూడ దేవుడు యోసేపును దీవించి, చెరసాల అధికారి మన్నలను పొంది రోజూ వారి కార్యక్రమాలను చూసే అధికారము అతనికి ఇవ్వబడెను (ఆది 39:1-23).

చెరసాలలో ఉండగా తనతోటి ఖైదీల కలలను సరిగ్గా వివరించి చెప్పాడు గాని రెండు సంవత్సరాలపాటు చెరలోనే ఉండాల్సి వచ్చింది. ఫరో కలను వివరించుటకు అతనికి అవకాశం ఇవ్వబడెను (ఆది 40 అధ్యా). దేవుడు ఫరో కలలు భావాన్ని యోసేపుకు బయలుపరచెను. ఏడు సంవత్సరాల కాలం గొప్ప పంట పండుతుంది.

ఆ తరువాత ఏడు సంవత్సరాలపాటు క్షామం కలుగును అని వివరించాడు. కాబట్టి బాగా పంటలు పండినప్పుడు ధాన్యాన్ని సేకరించి నిల్వచేయాలని యోసేపు ఫరోకు సలహా ఇచ్చెను. యోసేపు జ్ఞాన వివేచనను మెచ్చుకొని ఫరో తన రాజ్యం మీద ప్రధాన మంత్రిగా నియమించెను. యోసేపుకు ఫరో ఐగుప్తు యజమాని కుమార్తెను ఇచ్చి పెండ్లిచేసెను. యోసేపు ప్రవచించినట్లే జరుగుచున్నవి. ప్రతి సంవత్సరం కరువు అధికమగుచుండెను. ఫరో దగ్గర నిల్వవున్న ధాన్యం కోసం ప్రజలు వచ్చుచుండిరి. తత్ఫలితంగా ఫరో సంపన్నుడైయ్యాడు, బలవంతుడుయ్యాడు. ఈ కాలంలోనే యోసేపుకు ఇద్దరు బిడ్డలు పుట్టారు మనష్షే, ఎఫ్రాయిము (ఆది 41:47వ 2).

దేవుడు ఈ సంఘటనలన్నింటి వెనుక సహోదరుల గర్వం అణచి, యోసేపుతో సమాధానపరచి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు కుటుంబాలను కాపాడాలనుకున్నాడు. కనాను నుండి ఇశ్రాయేలీయులను త్వరగా కొనిపోవాలని దేవుడు తలంచాడు. ఎందుకంటే వారు ఐగుప్తు కుమార్తెలతో వివాహం చేసుకొనుచుండిరి. తరువాత దేవునికి ప్రత్యేక ప్రజలుగా ఉండరని తలంచాడు అందువలన ఐగుప్తులో వారు తిరస్కరించబడ్డారు. ఒంటరిగా జీవించాల్సి వచ్చింది. దేవుడు ఏర్పాటు చేసినట్లు యూదులనే వివాహమాడుతూ ఇరవై అయిదు లక్షల మంది అయ్యేంత వరకు ఐగుప్తులోనే ఉండిరి. తరువాత కాలంలో మోషే వారిని ఐగుప్తు నుండి విడిపించెను.

దేవుడు యోసేపును తన పనికోసం ప్రత్యేకంగా వాడుకొనెను. అయితే అది బాధాకరమైన జీవితం. బహుశ్రమలు కలిగినను నమ్మకంగా జీవించాల్సి ఉండెను. తన సహోదరులచే తిరస్కరించబడినప్పటికీ, దేవుడు సమస్తం సమకూడి మేలుకరంగా జరిగించాడు (రోమా 8:28). “మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరిగాని... అది మేలుకే దేవుడు ఉద్దేశించెను” (ఆది 50:20). ఈ సత్యం నేడు మన జీవితాలకు కూడా వర్తిస్తుంది.

అనేక విషయాలలో యోసేపు యేసుకు సాదృశ్యం. ఇద్దరు తండ్రులచే ప్రత్యేక ప్రేమను పొందారు (అది 37:3; మత్త 3:17; 12:8). ఇద్దరు రాజులై ఏలుతారని ప్రవచించబడింది (ఆది 37:5-11; దాని 7:13-14; మీకా.4:7; 5:2). సహోదరులచే తిరస్కరించబడతారు (ఆది 37:4-5; 11; యోహాను 7:3-5;

15:18–19). వారిని క్షమించుతారు (ఆది 45:5; 10–15; లూకా 23:34). ఇద్దరు కూడా తండ్రులచే ప్రత్యేకమైన పని నిమిత్తం పంపబడ్డారు (ఆది 37:13; 18:20; మత్త 21:27–38; మార్కు 12:6–7). అయితే తిరస్కరించబడి, చంపుటకు వన్నాగాలు వన్నుతారు (ఆది 37:18–28; యోహాను 11:47–53; అపొ.కా. 2:22–23). ఇద్దరు ఐగుప్తుకు వెళ్లారు (ఆది 37:28; మత్తయి 2:13–15), బానిసలుగా చేయబడ్డారు (ఆది 39:1; ఫిలి 2:7), దేవుని ఆత్మకు నివాసంగా మారారు (ఆది41:38; లూకా 4:1; అ.కా. 10:38). వారి చుట్టూ వున్న వారిలో జీవాన్ని తెచ్చుటకు నియమింపబడ్డారు (ఆది 41:55–57; అ.కా. 4:12 1 యోహాను 511–12). వారికి చేయబడిన కీడును దేవుడు మంచికోసం వాడుకున్నాడు (ఆది 45:5–8; 50:20; అ.కా. 3:12–18); ఇద్దరు ప్రజలను రక్షించారు (ఆది 47:25; అ.కా. 13:23). యేసు పాపరహితుడు, పరిపూర్ణుడు (1 పే 2:22); యోసేపును గురించి పేర్కొనప్పుడు బైబిలులో ఎక్కడ ఆయన పాపం చేశాడని పేర్కొనబడలేదు.

## యోసేపు తరువాత యూదులు ఐగుప్తులో

మోషే వారిని విడుదల చేసినంత వరకు **యూదులు ఐగుప్తులో** 400 ఏండ్లు ఉన్నారు. దేవుడు యూదులను మతాంతర వివాహాలు చేసుకోకుండా ఉంచాడు. దురదృష్టవశాత్తు అది వారికి ఎంతో బాధను కలిగించింది. మనకు కూడా అంతే. ఇశ్రాయేలు దేశానికి ఒక పరదేశి విహారయాత్రకై వెళ్లాడు. అక్కడ పొలములో గొర్రెలకాపరి ఒక గొర్రెను తన భుజాలమీద వేసుకొని వెళ్లుచుండగా చూసి ఆ గొర్రెకు ఏమైంది? దానిని ఎందుకు భుజాన వేసికొని మోస్తున్నావు? అని అడిగాడు. అందుకు గొర్రెల కాపరి బదులిస్తూ –“ ఈ గొర్రెమొండిది, నన్ను వదలి దూరంగా వెళ్లుటకు ప్రయత్నిస్తూ ఉంటుంది. అందుకే దానికాళ్లు విరగగొట్టాను. ఇప్పుడు ఇది నా మీదే పూర్తిగా ఆధారపడి ఉంటుంది. ఆహారం, నీరు, ఎక్కడికైనా వెళ్లాలన్నా నేను సమకూర్చాలి. గాయం మానే సమయానికి అది ఒక గుణపాఠాన్ని నేర్చుకుంటుంది. గొర్రెల కాపరిని వదలి వెళ్లకూడదని.” దేవుడు కూడ తన ప్రజలకు ఈ విధంగానే చేస్తాడు. అయితే మనం త్వరతగతినా నేర్చుకోము ఇప్పటి వరకు కూడా ఆయన చరిత్రలో ఆ విదంగానే చేస్తూ ఉండెను. దానికి స్పష్టమైన ఉదాహరణ ఐగుప్తులో యూదులకు దేవుడు చేసినది.

**ఐగుప్తులోనికి** ఇశ్రాయేలు, ఐగుప్తు ఈ రెండు దేశాల చరిత్రలు ఒక దానికొకటి పెనవేసుకున్నవి. పితరుల తరం నుండి నేటి వరకు కూడా, ఇశ్రాయేలు ఐగుప్తు దగ్గరి సంబంధాన్ని కలిగివున్నవి. అబ్రాహాము ఇస్సాకు, యాకోబు, యోసేపుల ద్వారా దేవుడు ఒక జాతిని ఏర్పాటు చేసినప్పుడు, పవిత్రంగా ఉండాలని, అన్యజాతి వారిని వివాహం చేసుకోకూడదని సెలవిచ్చెను. తన ప్రజలైన జాతిగా ఎదగాలంటే ఆ విధంగా పవిత్రంగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే వారు దేవుని మాటను పెడచెవినపెట్టి అన్యజాతి వారిని వివాహం చేసికొని, అన్యదేవతలను తమ గృహాలలోనికి తీసికొని వచ్చి దేవుని యందలి విశ్వాసం నుండి తొలిగిపోయిరి. అందుకే దేవుడు వారిని కాపాడేందుకు చొరవచూపాడు. కరువుకాలంలో యోసేపు ద్వారా 70 మంది ఐగుప్తులోకి ప్రవేశించారు (నిర్గ 1:1–5). ఐగుప్తులో వారు ఐగుప్తువారిని పెండ్లిచేసుకోకుండా యూదులనే పెండ్లి చేసికొని పవిత్రంగా ఉండాలి. గొఱ్ఱెల కాపరిమీదనే ఆధారపడి, విధేయత చూపాలని కవ్వించే విధానం అది(హెబ్రీ 12:5–10; ప్రకటన 3:19) ఇశ్రాయేలు జాతికి అది బాహ్యప్రపంచాన్ని ఎదుర్కొనే పరీక్ష సమయం తప్పిపోయిన కుమారునికి బుద్ధి రావడం చాలా కష్టంతో కూడిన పనే. మనకు కూడాను.

**ఐగుప్తులో...**

కాల క్రమేణా యోసేపు, అతని సమకాలికులు చనిపోయారు (నిర్గమ 1:6). ఇశ్రాయేలు జాతి అభివృద్ధి చెందినది (నిర్గ 1:7). 70 మంది నుండి 400 సంవత్సరాలలో 25 లక్షల మంది జనాభా అయ్యింది. గొప్పజనముగా చేస్తానని చెప్పిన దేవుని వాగ్దానం నెరవేరింది. అయితే ఐగుప్తు విహారయాత్ర స్థలం కాదు, కాని పుటం వేయుటకు వాడబడె కొలిమిలాంటిది. ఆధ్యాత్మికంగా వారు ఎదుగుతూ ఉండాలి. వారు విననొల్లకపోతే ఆ కొలిమిలోని వేడిని అధికం చేస్తూపోయాడు.

**పథకం –1 : కార్మిక శిబిరాలు:** అప్పుడు యోసేపును ఎరుగని క్రొత్తరాజు ఐగుప్తును ఏలనారంభించెను (నిర్గ 1:8). బైబిలులో ఐగుప్తు సాతాను ఆధీనంలో వున్న ప్రపంచ వ్యవస్థకు సాదృశ్యం. భౌతిక సంపద, అధికారం పుష్కలంగా ఉన్న స్థలం అది (హెబ్రీ 11:26). శరీరసంబంధమైన జ్ఞానం, అబద్ధపు మతం (నిర్గ 8:7; 1 రాజు 4:30). దేవుని మన్నా అక్కడ ఉండదు గాని ఉల్లిపాయలు, వెల్లుల్లి దొరికే చోటు. దేవుని ప్రజలను పిలిపిస్తుంది, ఆకర్షిస్తుంది (ద్వి.తీ.4:25).దేవుని

తీర్పుకు గురౌతుంది (నిర్గమ 12:29; 15:4-7). యూదులను అణచివేస్తూ ఫరో తన ద్వేషాన్ని కనబరచెను. క్రైస్తవులను హింసించుటలో సాతాను ఎలాగు ఉందో అలాగే యూదులను హింసించుట వెనుక సాతాను ఉన్నాడు. సాతాను దేవుని మీద దాడి చేయలేడు గాని దేవుడు ప్రేమించే ఆయన ప్రజల మీద దాడిచేస్తాడు.

వారిని ఎదుగకుండా చేయుటకు వారిని కఠిన శ్రమకు అప్పగించెను. వారు విస్తరిస్తే తన పదవికే ముప్పు వస్తుందని ఫరో భావించెను (నిర్గ 1:9-14). కఠినమైన శ్రమవలన ఐగుప్తు వారికి ఆదాయం కలుగుటే కాక యూదులు నిర్వీర్యులై, ఐక్యత నుండి తొలిగిపోతారని ఫరో భావించెను. సహాయం కోసం తనతో మొఱ్ఱపెట్టుకుంటారనే ఉద్దేశంతో దేవుడు అందుకు అనుమతినిచ్చాడు. వారిని ఆయన ప్రేమించాడు గనుక వారి మేలు కోరి ఆ విధంగా అనుమతినిచ్చెను (కీర్త 119:67).

ఈ పరిస్థితుల వెనుక దేవుడు ఉన్నాడు. వారు ఐగుప్తులో బానిసలుగా ఉంటారని కూడా ముందే చెప్పెను (ఆది 15:13). ఐగుప్తు దేశానికి వారిని బంధించిన బంధకాలను తెంచుటకు, శ్రమలు అనే పదునైన కత్తిని వాడాల్సివుంది.

ఐగుప్తునుండి వారిని దూరం చేయుటకు దేవుడు వాడుకోబోయే సాధనం ఫరో. ఒక చిన్నపాప రైలులో ప్రయాణం చేస్తుంది. అకస్మాత్తుగా ఒక పొదలాంటి, చీకటి సొరంగం గుండా ఆ రైలు ప్రయాణం చేస్తుంది. భయకంపితురాలై ఆ పాప తన తండ్రి దగ్గరకు వెళ్లి తండ్రి వడిలో కూర్చుంది. మన మందరం కూడా పరిస్థితులను బట్టి తండ్రియైన దేవుని వల్లోకి వెళ్లాల్సివుంది. ఐగుప్తులో దాస్యంకూడా యూదులు తండ్రి వడిలోకి వెళ్లడానికే చేయడం. తన వాగ్దానాలను నెరవేర్చాడు గనుక యూదులు ఐగుప్తులో బహుగా విస్తరించారు (నిర్గ 1:12). ఫరో మరో పథకం వేశాడు.

**రెండవ పథకం:కుయుక్తితో కూడిన జాతి సంహరణ.** మగశిశువులను చంపేయమని మంత్రసానులకు ఆజ్ఞాపించాడు (నిర్గమ 1:17-19). దేవుడు సాతాను వ్యతిరేకతను అడ్డుకొని తన ఉద్దేశం కోసం వాడుకుంటాడు (రోమా 8:28). దేవుడు తన ప్రజలకు వ్యతిరేకంగా సాతాను చేసే ప్రయత్నాలను అడ్డుకోని తన ఉద్దేశాన్ని నెరవేర్చుటకు వాడుకుంటాడు. ఇక్కడ యూదులు తనవైపు తిరగాలని దేవుడు


భావించాడు. అయినప్పటికీ యూదుల సంతతి అంతకంతకు అభివృద్ధి చెందుతూనే ఉండెను. దేవుడు తన వాగ్ధానాన్ని నెరవేర్చుకున్నాడు. అయితే ఫరో సాతాను పన్నాగం పండలేదు (నిర్గమ 1:20-21).

పథకం- 3: **బహిరంగ జాతి సంహరణ కోసం మగబిడ్డలను నైలునదిలో పడవేయమని ఆజ్ఞాపించాడు.** యూదులు దేవుని వైపు మళ్లారు. తన ప్రజలు తన నుండి దూరంగా వెళ్లిపోయినప్పుడు వారిని తిరిగి తన యొద్దకు రప్పించుకొనుటకు వారి జీవితంలో కొన్ని కఠినమైన శ్రమలకు అనుమతిస్తాడు.

ఒకరోజున ఒక నిర్మాణ కార్మికుడు పై అంతస్తులో ఇరుకొని పోయాడు. తనకు సహాయము కోసం ఎవరినైనా పంపించమని కేకలు వేశాడు గాని ఎవ్వరికి వినబడలేదు. పైనుండి చిన్నచిన్న రాళ్లను క్రిందికి విసిరాడు గాని ఎవ్వరు గమనించలేదు. చివరికి ఒక పెద్దరాయని విసరగా అది ఒకనికి తగిలి పైకి చూశాడు. అప్పుడు తన సహాయం కోసం పంపమని కోరగా పంపడం జరిగింది. అలాగే మనం ఆయన వైపు చూచుటకు ఎంత పెద్ద ఉపద్రవం (రాయి) నీ మీదికి విసరాల్సి వుంటుంది? ఆయన నిన్ను ఆయనవైపు త్రిప్పుకొనుటకు ప్రయత్నిస్తూ ఉన్నాడు?

యూదులు ఐగుప్తునుండి బయటపడడానికి మరో 80 ఏండ్లు అవసరమైంది. మోషే వారికి నాయకత్వం వహించి ఐగుప్తు నుండి వారిని విడిపించాడు. అయితే ఒకటి గమనించాలి, శ్రమలన్నియు అన్ని దేవుని నుండి వచ్చిన క్రమశిక్షణలు కావు. నీకు, దేవునికి మధ్య సంబంధం సరిగ్గా ఉందో లేదో నీకు తెలుసు. సరిచేసుకోవలసిన విషయాలు ఏవైనా ఉన్నాయేమో చూసుకోవాలి. ఏదైనా తప్పు ఉంటే ఆయన ఆత్మ నిన్ను ఒప్పిస్తుంది. అప్పుడు నీవు మారుమనస్సు పొందాలి, దానిని నుండి దూరంగా ఉండాలి. "ఆయనను ప్రేమించు వారికి సమస్తం సమకూడి మేలు కరంగా జరుగును" అనే విషయాన్ని మరువకూడదు(రోమా 8:28).

# 9. మోషే




**ముఖ్యసంఘటనలు:** మోషే, ఐగుప్తు నుండి విడుదల

**ముఖ్య వ్యక్తులు:** మోషే, అహరోను, ఫరో


**బైబిలులోని గ్రంథం:** నిర్గమ –ద్వితీయోప


**బైబిలు వచనం:** నిర్గమ 33:11-7 "మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను"

**కాలము:** క్రీ.పూ. 1500

**ఈ కాలము ప్రపంచ సంఘటనలు**: భారతదేశంలో బ్రహ్మ ఆరాధన ఆరంభం గ్రీసులో మాసినేనియన్ నాగరికత, చైనాలో షాంగ్ రాజ్యం, మెక్సికోలో సూర్యపిరమిడ్ నిర్మాణం ఐగుప్తు ఏకం, విస్తరణ

**భౌగోళిక స్థలం:** ఐగుప్తు, సీనాయి పర్వతం, ఎడారి.








బైబిలు చరిత్రలో తొమ్మిదొవ భాగం, మోషే పేరుతో పిలువబడు తుంది. దీనిలో అనేకమైన సంగతులు జరిగాయి. బైబిలులోని మిగతా సత్యాలను తెలుసుకొనుట అనేకమైన పూజ్యం మౌళిక సత్యాలు ఇందులో మనం

నేర్చుకోగలము. ఈ కాలములో యూదులు ఐగుప్తును విడిచి, ఒక స్వతంత్ర దేశముగా అవతరించారు. దేవుడు ఇశ్రాయేలీయులను విడిపించి వారికి రాజయ్యాడు గాని తరచుగా వారు ఆయనను తిరస్కరించారు మరియు అవిధేయత చూపారు. తత్ఫలితంగా వారు 40 సంవత్సరాల పాట అరణ్యంలో తిరుగులాడిరి. మ్యాపును చూడుడి.

ఈ కాలంలో పులియని రొట్టెల పండుగను, పస్కాపండుగ వారు ఆచరించారు. అవి మనకు యేసును గురించి, ఆయన మనకోసం చేసిన పనిని గురించి బోధిస్తాయి. ప్రభువు బల్ల సంస్కారానికి పునాదిని వేశాయి. ఈ సమయంలోనే ధర్మశాస్త్రము ఇవ్వబడెను. ప్రత్యక్ష గుడారం, యాజకత్వం పండుగలు, అర్పణలు మున్నగువాటిని గురించి వివరింపబడినవి. ధర్మశాస్త్రాన్నిచ్చుట ద్వారా యూదులతో దేవుని వ్యవహారికం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు వారు ధర్మశాస్త్రం క్రింద ఉన్నారు (నిర్గమ 19:1). మోషే సిలువమీద ధర్మశాస్త్రాన్ని నెరవేర్చే వరకు అదికొనసాగుతుంది (రోమా 10:4; ద్వితీ 18:18; మత్త 5:17). ధర్మశాస్త్రాన్ని నెరవేర్చే బాధ్యత మానవునిది అయితే అనేకసార్లు అతడు తప్పిపోతూనే ఉన్నాడు. చివరికి దేవుడు వారిని చెరలోకి పంపించడం ద్వారా తీర్పుతీర్చాడు . ఉత్తర భాగంలో వున్న 10 గోత్రాల వారు అష్షూరు సామ్రాజ్యానికి చెరపట్టబడి కొనిపోబడ్డారు. కొన్ని సంవత్సరాల అనంతరం దక్షిణ భాగం యూదా ప్రాంతంలో వున్న రెండు గోత్రాల వారు బబులోనుకు చెరగకొనిపోబడ్డారు.

ఈ సమయంలో కూడా ఇంకా దేవుని కృపను చూడగలం. పశ్చాత్తాపపడిన వారికి క్షమాపణ దొరికింది. మన పాపములకోసం నిర్దోషియైన ప్రతిక్షేపణ బలిరక్తం వెల చెల్లించింది. దేవుని దీర్ఘశాంతం కృపను కనబరచింది. వారు ఆయన కృపకు పాత్రులు కానప్పటికినీ, జాతిని ఆయన సంరక్షించాడు. దేవుడు రాబోయే మెస్సియాను గూర్చి అనేక ప్రవచనాలను ప్రవక్తల ద్వారా తెలియజేశాడు. అఖరుకు ఆయన రాజ్యము భూమి మీద స్థాపించబడును.




## మోషేను కలుసుకుందాం

ఈ కాలంలో ముఖ్యవ్యక్తి మోషే. బైబిలు అంతటిలో అతి ప్రాముఖ్యమైన వ్యక్తి మోషే. ఆయన నుండి మనం అనేక పాఠాలను నేర్చుకోగలము.

మొదటి **నలభైఏండ్లు** మోషే తండ్రి పేరు అమ్రాము (నిర్గ 6:20; సంఖ్య 26:59), తల్లి యోకెబెదు (నిర్గమ 6:20; నిర్గమ 59). ఇద్దరు ఎంతో భక్తిపరులు. మోషేకు తనకంటె పండ్రెండు ఏండ్లు పెద్దదైన అక్క మిర్యాము కలదు (నిర్గమ 2:4). మూడు ఏండ్లు పెద్దవాడైన అన్నయగు అహరోను ఉన్నాడు (నిర్గ 2:7-10; 7:7). మోషే ఐగుప్తు బాసిసత్వంలో సుమారు క్రీ.పూ. 1525లో పుట్టాడు. మోషే తలిదండ్రులు అతనిని మూడు నెలల పాటు ఫరోకు తెలియకుండా పెంచగల్గినారు (నిర్గమ 2:2; అ.కా. 7:20; హెబ్రీ 11:23) గాని ఆ తరువాత సర్వశక్తిగల దేవునికే ఆయనను అప్పగించాల్సి వచ్చింది. దేవుడు అద్భుతంగా ఫరో కుమార్తెయైన హట్సెపెసట్‌మ్‌కు మోషే పెంపకాన్ని అప్పగించాడు (అ.కా. 7:20-22). మోషే తల్లినే దాదిగా ఏర్పాటు

చేశాడు గనుక మోషే తల్లి పెంపకంలో ఎదిగాడు. అనేక సంవత్సరాలపాటు అతని తల్లి తేడుగా ఉండెను (లూకా 22:25-26). ఐగుప్త రా కుమారునిగా, కాబోయే రాజుగా శ్రేష్ఠమైన విద్యాభ్యాసాన్ని పొందాడు. నాయకత్వంలో ను మరియు సాహిత్యపరంగాను మంచి నైపుణ్యాన్ని పొందాడు. అడిగిన వెంటనే సమస్తం ముందుండే భాగ్యాన్ని పొందాడు గాని ఆత్మనిగ్రహన కొరవడింది. ఆతడు దారి తప్పాడు అని కొందరంటారు. తనకు కావలసిన దానిని పొందుటకు అతని పెంపుడు తల్లి కోపాన్ని వాడడం అతడు చూశాడు. బాల్యంలో ఆత్మనిగ్రహం గురించి నేర్చుకోవలసిందిపోయి (విలాప 3:26-27) తనకు కావలసిన దానిని ఎలాగు పొందాలో నేర్చుకున్నాడు.

తరువాల కాలంలో అతడు ఒక నిర్ణయాన్ని చేసుకోవలసి వచ్చింది: ఐగుప్తులోనే నిలిచిపోయి ఫరోగా ఏలడం లేదా తన వారైన యూదులతో బయలుదేరడం (హెబ్రీ 11:24-26). దృఢ సంకల్పంగల ఐగుప్త తల్లి మాటను జవ దాటడం చాలా కష్టమైంది. ఆమె మోషేను కాబోయే ఫరోగా తీర్చిదిద్దుతూవుంది. ఫరో అయితే ఐగుప్త అతడు మతాధినేతకూడా అవుతాడు. తన జీవితంలో అనుసరించినట్లే ఈ విషయంలోకూడా తన శక్తితో చేయాలనుకున్నాడు. ఒక ఐగుప్తీయుడు ఒక యూదుని కొట్టడం చూడగానే అతనికి కోపం వచ్చింది. ఉగ్రుడై అతని మీద చేయిచేసుకున్నాడు (అపొ.కా. 7:23-29). చర్యకు పూనుకొనుటకు గుణాత్మకమైన ప్రేరణగా దేవుడు కోపాన్ని సృష్టించాడు (ఎఫెసీ 4:26) అయితే అది తప్పుడు స్పందన. నొప్పి కలిగినప్పుడు, గాయపడినప్పుడు, భయపడినప్పుడు కలిగే ప్రాధమికమైన ఆవేశం కోపాన్ని వాడడం జరిగింది.

మోషే తన ఇష్టప్రకారం జరుగకపోవుటచే పరిస్థిని నియంత్రించుటకు కోపాన్ని వాడాడు. అలాగు చేయడం పాపం. కోపాన్ని ఈదుపుచేసుకోలేక హత్య చేశాడు, తరువాత తప్పించుకొని పారిపోయాడు. (అపొ.కా. 7:25-29 నిర్గమ 2:15). అప్పుడు అతని వయస్సు 40 ఏండ్లు, జీవితంలో ఏది సాధించలేదు. ఇంటికి దూరం, సమస్తాన్ని పోగొట్టుకొని ఉన్నాడు, ఇదంతయు కేవలం కోపాన్ని నియంత్రనలో ఉంచుకోకపోవడం వలననే.

**రెండవ నలభైఏండ్లు :** మోషే మిద్యానుకు వచ్చినప్పుడు ఒక యువతి అత్యాచారానికి గురౌవ్వడం చూసాడు (నిర్గమ 2:15-21). ఈ సారి అతనికి కోపం వచ్చింది తన అహం దెబ్బ తిన్నందుకు కాదు, అన్యాయం జరుగుచున్నందుకు, ఆ యువతి మీద అత్యాచారానికి పూనుకున్న వారిని తరిమి వేసి ఆ యువతిని కాపాడాడు. ఈ ఘటన సిప్పోరా అనబడే ఆ యువతిని మోషే వివాహం చేసుకొనుటకు దారితీసింది (నిర్గమ 2:21-22). వారికి ఇద్దరు కుమారులు పుట్టారు (నిర్గమ 18:3-4). మోషే ఎక్కువ సమయాన్ని మిద్యాను అరణ్యంలో గొఱ్ఱెలను కాయుచు గడిపెను. ఈ సమయాన్ని దేవుడు మోషేకు క్రమశిక్షణ నేర్పించుటకు, దీనత్వంలో తర్ఫీదు ఇచ్చుటకు, సంతృప్తి కలగి ఎలాగుండాలో, ఓపికతో ఎలా కనిపెట్టాలో నేర్పించుటకు వాడెను. ఈ సమయంలో దేవునితో ఏకాంతంగా గడుపుట ద్వారా దేవుని గురించి ఎక్కువగా తెలుసుకోగల్గాడు. తరతరాలుగా వస్తున్న విషయాలను ఒక క్రమబద్దంగా వ్రాయుటకు పూనుకున్నాడు మోషే. ఈ కాలంలోనే బహుశా మోషే అదికాండం, యోబు గ్రంథాలను వ్రాసి ఉంటాడు. దేవుడు ప్రేమపూర్వకంగా ఎంతో ఓపికతో మోషేతో, మోషే ద్వారా పని చేయుచుండెను.

ఈ కాలంలోనే ఫరో చనిపోగా, మరొకరు అతని స్థానంలో ఫరోగా నియమించబడ్డారు (నిర్గమ 2:23-25). యూదులు బానిసత్వంలో మగ్గిపోతూ విమోచకుని పంపించమని దేవునికి మొఱ్ఱపెట్టసాగిరి. ఒక రోజున యూదులను ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించుటకు మోషేను పిలిచెను. అయితే మోషే ఆ బాధ్యతను నెరవేర్చుటకు ఒప్పుకోలేదు. ఐదు సాకులతో మోషే దేవుని పనిని చేయకుండా ఉండిపోయెను. దేవుని ప్రణాళికను నెరవేర్చకుండా అభ్యంతరాలను వ్యక్తం చేసాడు గాని, దేవుడు మోషేపై కోప్పడిన తరువాత ఒప్పుకున్నాడు (నిర్గమ 3:1-4, 4:18)!

మోషే తన రెండవ కుమారిని సున్నతి విషయంలో నిర్లక్ష్యం చేసినందువలన దేవుడు మరింతగా కోప్పడెను (నిర్గమ 4:20-26). దీనివలన దేవుడు మోషేను శారీరకంగా మొత్తెను. ఇశ్రాయేలు జాతిని దేవునికి విధేయలైన జనులుగా నడిపించకముందు, తన కుటుంబాన్ని ముందు విధేయత మార్గంలో నడిపించాలి

(1 తిమోతి 3:4-5). తనను సేవించువారు పరిశుద్ధంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు (1 పేతురు 1:15-16). తన భర్తయైన మోషే ప్రాణాన్ని కాపాడుటకు సిప్పోరా తన రెండవ కుమారునికి సున్నతి చేసెను. తరువాత ఆమె తన ఇంటికి వెళ్ళిపోయెను. తరువాత కొంత కాలానికి సిప్పోరా తండ్రి ఆమెను మోషే తగ్గరకు తీసుకొని వచ్చెను. అయితే మోషే సిప్పోరాలు తిరిగి సమాధాన పడ్డారనే విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయం గలదు (నిర్గమ 18:1-5). ఈ సమయంలో అతడు ఒంటరిగా కాలం గడిపెను తన 80వ ఏట ఐగుప్తుకు తిరిగి వెళ్ళెను.

**మూడవ 40 ఏండ్లు :** దేవుడు తానే మోషేతో ఉండెను, మోషేకు సహాయకునిగా అహరోనును పంపెను (నిర్గమ 6:28-30). అయితే కచ్చితంగా ఫరో మాత్రం సహకరించాడు (నిర్గమ 7:1-13). కొద్దికాలానికి యూదులు కూడ మోషే మీద కోప్పడ్డారు. (అపొ.కా. 7:39-43). మోషే మధ్యలో ఇరుకోని పోయెను! దేవుడు 10 తెగుళ్లను వరుసగా పంపించాడు, దేవునికి విధేయత చూపని వారి ప్రథమ సంతానం చనిపోయారు, తరువాత యూదులు ఐగుప్తును విడిచి వెళ్లుటకు ఫరో అనుమతినిచ్చెను. (నిర్గమ 7:14-12:42). ఐగుప్తు సైన్యాన్ని నాశనం చేయుటకు దేవుడు ఎర్రసముద్రాన్ని ఎరగా వాడెను, యూదులు సురక్షితంగా విడుదలను ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించినందుకు యూదులు దేవునికి ఎంతో కృతజ్ఞులై ఉన్నారనుకోకూడదు. వారు అన్ని విషయాలను బట్టి సణుగుకొనుచుండిరి (నిర్గమ 14:22-16:12).


యూదులు సీనాయి పర్వతం యొద్దకు వచ్చినప్పుడు, దేవుని ధర్మశాస్త్రాన్ని తెచ్చుటకు మోషే పర్వతం మీదికి ఎక్కివెళ్లెను. ఆయన కొండ దిగి వచ్చేసరికి, యూదులు బంగారు దూడను చేసికొని భయంకరమైన, అవినీతికరమైన బయలు ఆరాధనను కొనసాగించుచుండిరి. దేవుడు వారిని బట్టి బహుగా కోపించెను, అదే విధంగా మోషే కూడా ఉగ్రుడైయ్యెను. అయితే దేవుడు యూదులను క్షమించులాగున మోషే శిక్షించక విడిచిపెట్టెను, మోషే తన కోపాన్ని నిగ్రహించుకోలేక దేవుడు వ్రాసిన పదాజ్ఞలుగల పలకలను నేలకు విసిరి పగులగొట్టెను. తరువాత మోషే తన

స్వంత దస్తూరితో వాటిని వ్రాయవలసి వచ్చెను. మోషే ఆ బంగారు దూడ విగ్రహాన్ని పొడిచేసి, ఆ పొడిని నీటిలో కలిపి అందరిచేత త్రాగించెను.

ఆ తరువాత యూదులు సీనాయి పర్వతం దగ్గర నుండి కాదేషు బర్నియాకు కదలి వెళ్లారు. వారు దేవుని యందు నమ్మకం ఉంచుటకు భయపడి, ఆ భూభాగంలోనికి ప్రవేశించుటుకు భయపడ్డారు గనుక 40 ఏండ్లు అరణ్యంలో తిరుగులాడాల్సి వచ్చింది. అయినా దేవుడు వారితో ఉండి, వారికి కావలసిన వాటిని సమకూర్చాడు. గాని అవిశ్వాసం అనే పాపం వలన సహవాసం దెబ్బతిన్నది. కోరహు తిరుగు బాటు చేసినప్పుడు, దేవుడు భూమిని బద్దలు చేసి అతినిని అతని కుటుంబాన్ని మ్రింగి వేసేలా చేసెను.

ఈ సమయంలో కూడా అంతా మంచిగానే జరుగుచూ ఉండెను. ఈ కాలంలోనే మోషే నిర్గమ, సంఖ్యాకాండాలను వ్రాసెను. అయినా ఇశ్రాయేలీయులు శరీరాశలలో నుండి ఉన్నందున దేవునితో సహవాసం చేయలేక ఈ సమయాన్ని వ్యర్థ పరచుకొన్నారు. తరువాత ఇంకో సంఘటన జరిగింది. నీళ్లు లేవని యూదులు సణగసాగిరి ఇంకేదో కావాలని సణగసాగిరి. అందువలన మోషే కోపాన్ని ఆపుకోలేక పోయెను (సంఖ్య 20). తత్ఫలితంగా వాగ్దాన భూభాగంలోకి ప్రవేశించ లేక పోయెను. అయితే కండ్లార చూచేలా దేవుడు అవకాశం మాత్రం ఇచ్చెను. తన కోపాన్ని బట్టి దేవుని శ్రేష్టమైన స్థానాన్ని దక్కించుకోలేకపోయాడు. నీ కోపాన్ని కనిపెట్టుకొనుము, దేవుని పరిపూర్ణ చిత్తానికి అది నిన్ను దూరము చేయగలదు (ఎఫెసీ 4:1-2,26,31, కొలస్సీ 3:12-13).

# నిర్గమ కాండం: విమోచన




"బయటికి వెళ్ళుట" "నిష్క్రమణ"

**రచయిత :** మోషే

**రచన తేది :** క్రీ.పూ. 1440

**రచన స్థలం :** ఎడారి, అరణ్యంలో

**కాల పరిమాణం :** క్రీ.పూ. 1875 – 144

**ఎవరికోసం వ్రాయబడింది.** యూదుల కోసం

**ముఖ్యవచనం :** నిర్గమ 3 :8– " కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును. ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు, హిత్తీయులకు, అమోరీయులకు, పెరిజ్జీయులకు, హివ్వీయులకు, యెబిసీయులకు, నివాసస్థానమై, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకు దిగివచ్చియున్నాడు."

**ముఖ్య పదం :** "విడుదల", విమోచన" (10సార్లు)

**ఉద్దేశము :** ఇశ్రాయేలీయులు ఏ విధంగా ఐగుప్తు నుండి బయటకి వచ్చారో, ఏ విధంగా దేవుని ధర్మశాస్త్రాన్ని పొందారో (ఆది 15 :12–16) నెరవేర్పు చూపించుట.

**అంశం :** విశ్వాసుల విమోచనను నిర్గమం ద్వార సాదృశ్య రూపకంలో వివరించుట.

కొద్ది సంవత్సరాల క్రితం ఒక బాలుడు కలపతో ఒక పడవను తయారు

చేశాడు. దానిని చక్కగా నిర్మించుటకును మరియు, రంగులు వేయుటకు ఆ బాలుడు ఎంతో శ్రమించి ఉంటాడో. తన ఇంటికి దగ్గరలో ఉన్న నదిలో దాని మీద ప్రయాణంచేయాలని అతనికిష్ఠం. అయితే ఒక రోజున ఆ పడవ మీద ప్రయాణం చేస్తు ఉండగా ఆ నదిలో మునిగి క్రిందకి కొట్టికొని పోయింది. దాన్ని తిరిగి దరికి చేర వేయాలని ఎంతో ప్రయత్నంచాడు గాని చేయలేక పోయాడు. చివరికి విచారంతో ఇంటకి వెళ్లిపోయాడు. కొన్ని రోజుల తరువాత, ఆ పట్టణం గుండా నడిచి వెళ్లుతున్నప్పుడు, తాను నిర్మించిని పడవ ఒక బొమ్మలు అమ్మే కొట్టు దగ్గర అమ్మకానికి పెట్టడం చూశాడు. దాని ఖరీదు ఎంతో అదికూడా వ్రాసి అంటించారు. ఆ బాలుడు ఎలాగో అలాగు కష్టపడి ఆ పడవను కొనుటకు కావలసిన డబ్బును సంపాదించాడు. ఆ విధంగా అతడు తన పడవను కొనుకున్నాడు. ఆ బాలుడు చేసిన దానిని – “విమోచన” అనే బైలులు మాటను వాడుతారు. అనగా ఒకప్పుడు నీదైవున్న దానిని తిరిగి కొనుక్కోవడం. విమోచించడం అనే మాట వాస్తవంగా తన దగ్గర బానిసగా ఉండి పారిపోయిన వాడిని తిరిగి కొనుక్కోవడం అనే అర్థాన్నిస్తుంది. దేవుడు మనకోసం ఏమి చేశాడో దానికి సరైన సాదృశ్యం ఇది.సృష్టిరిత్వ మనం దేవునికి చేందిన వారం, గాని పాపం వలన ఆయనకు దూరమైపోయాము. కాబట్టి యేసు సిలువ మీద మనలను తిరిగి కొనుటకు ఆయన రుసుము చెల్లించాల్సి వచ్చింది.

**ఆదికాండం మరియు నిర్గమ కాండం :** ఆదికాండం మానవ విఫలతను చూపిస్తుంది. ఆదికాండం మానవుడు దేవునితో నడుస్తూ మాట్లాడుతూ ఉండెనని చెబుతూ అరంభమౌతుంది గాని పాపం ప్రవేశించాక, అదికాండం ముగింపుకు వచ్చేసరికి మనిషి ఫరోకు బానిసలుగా మారిపోయాడు (సాతానుకు సాదృశ్యం)

ఐగుప్తులో (దేవుడు లేని లోకవ్యవస్థకు సాదృశ్యం). నిర్గమ కాండంలో, దేవుడు మానవుని రక్షించుటకు ముందుకు రావడం చూస్తాం, బంధకంలో నుండి విడుదల చేయుట, విమోచించుట. ఈ విమోచన కార్యం రక్తంతోను (పస్కా గొఱ్ఱెపిల్ల) మరియు శక్తి (ఎర్ర సముద్రం విడుదల) ద్వారా జరిగింది.

**పస్కా గొఱ్ఱెపిల్ల :** ఆదికాండంలో ముఖ్యమైన అధ్యాయం 12, (ఈ అధ్యాయంలో అబ్రాహాము ఏ విధంగా దేవునిచే ఎన్నుకోబడి, సమస్తాన్ని విడిచి తనకు తన సంతానానికి దేవుడిచ్చే నిత్య వాగ్దానాల పట్టికను చూస్తాం). అదే విధంగా నిర్గమ కాండం 12వ అధ్యాయం కూడా ముఖ్యమైన అధ్యాయం. ఈ అధ్యాయం పస్కా గొఱ్ఱెపిల్లను గురించి, విమోచించుటకు నిర్దోషమైన గొఱ్ఱెపిల్ల రక్తం చిందించాల్సిన విషయాన్ని చెబుతుంది. యేసుకు ఇది సుందరమైన సాదృశ్యము. ఇది ఎంతో అద్భుతంగా నెరవేరింది (1 పేతురు 1:18-19), యోహాను 1:29, 36, 1 కొరింథీ 5:7). గొఱ్ఱెపిల్ల నిష్కళంకమైనది, నిర్దోషమైనదై ఉండాలి - మగదై ఉండాలి. నిస్సాన్ మాసం 14వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు వధించబడాలి (యేసు సిలువ మీద చనిపోయిన తేదీ, సమయం కూడా అదే). నమ్మినవారి ద్వార బంధాల కమ్మిలకు ఆ రక్తాన్ని అంటించాలి. ఆ గొఱ్ఱెపిల్ల మరణం దానంతట అదే ఎవరిని విమోచించదు, దానిని వ్యక్తిగతంగా అంగీకరించి, అన్వయించుకుంటే తప్ప ఆ ఇంటిలోపల వున్నవారు తీర్పు నుండి రక్షింపబడతారు. ద్వారబంధాల కమ్మిలకు రక్తపు మరకలు లేకపోతే సంహారదూత ఇంటిలో ప్రవేశించును. సిలువ ఆకారంలో రక్తం అంటించబడాలి. ఆ ఇంటిలోపల ఆ గొఱ్ఱెపిల్ల మరణించింది, దానిని భుజించాలి (క్రీస్తు నుండి పోషణ).

సంహార దూత రక్తాన్ని చూచి ఆ ఇంటిని వదలి వెళ్లును. మరణ ఇప్పటికే వచ్చిందని ఆ రక్తపు మరకలు తెలియజేస్తున్నాయి. దోషులైన ప్రజల పక్షాన ప్రతిక్షేపణ మరణం జరిగింది. ఆ విధంగా గొఱ్ఱెపిల్ల రక్తంచే వారు విమోచించబడ్డారు. సృష్టి ద్వారా తనదైన వారిని అనంతమైన మూల్యం చెల్లించి తిరిగి కొనుక్కున్నాడు. ఆరంభ దినాలో ఈ దేశంలో అరణ్యంలో మంటలు చెలరేగి కొండ, పర్వత ప్రాంతాలు అగ్నికి  ఆహుతి అయ్యేవి. అలాంటి మంటలు చెలరేగినప్పుడు తన ఇంటి చుట్టూ వున్న ఎండిన గడ్డిని, చెత్త చెదారాన్ని ముందే కాల్చివేయాలని భారతీయుల నుండి నేర్చుకున్నారు. ఎప్పుడైతే అడవిని కాల్చుకుంటూ మంటలు వారి ఇండ్లకు సమీపిస్తాయో, అప్పటికే అక్కడున్న గడ్డి, చెత్త చెదారం కాలిపోయి ఉంది గనుక వారి ఇండ్లు భద్రంగా ఉంటాయి. ఎందుకనగా – "ఏ ప్రాంతాన్నైతే ఇంతకు ముందే మంటలు కాల్చి వేశాయో అక్కడికి మంట రావు" అని భారతీయులు చెప్పేవారు .దేవుని తీర్పు విషయంలో కూడా ఇది నిజం. యేసును మనం రక్షకునిగా అంగీకరించినప్పుడు, దేవుని తీర్పుకు మనం గురికాము. యేసుక్రీస్తు నందున్న వారికి ఏ శిక్షావిధిలేదు (రోమా 8:1).

**పులియని రొట్టే :** సమయాభావం వలన పులియని రొట్టెలను వారు భుజించాల్సి వచ్చింది, బైబిలులో పులుపు పాపానికి సాదృశ్యంగా వాడబడింది (మత్త 16:6, 11–12, 1 కొరింథీ 5:6–8, గలతీ 5:9). అనేక శతాబ్దాలుగా యూదులు ఐగుప్త బానిసత్వం నుండి విడుదలను జ్ఞాపకం చేసుకుంటూ ద్రాక్షారసాన్ని (గొఱ్ఱెపిల్ల రక్తానికి సాదృశ్యం) త్రాగటం మరియు మాట్జో (పులియని రొట్టె) ను భుజిస్తూ వచ్చారు. పాత నిబంధనలో ముఖ్యమైన అద్భుతమైన దేవుని విడుదలను జ్ఞాపకం చేసుకుంటా

ఈ పులియని రొట్టె పండుగను ఆచరిస్తారు. ఆదికాండం 1 నుండి నిర్గమ 11వ అధ్యాయం వరకు ఈ విషయాన్ని సూచిస్తాయి. నిర్గమ 13 నుండి మలాకీ అంతం వరకు, తన ప్రజల కోసం దేవుడు చేసిన కార్యాలను వివరిస్తాయి.

నూతన నింధనలో యేసు ద్రాక్షారసాన్ని, పులియని రొట్టెను తీసికొని ఇక ఏ మాత్రం భౌతిక విడుదలకు సాదృశ్యంగా కాక, పాపంనుండి, సాతానునుండి ఆధ్యాత్మిక విడుదలకు సూచనగా వాడెను. దీనికి నిజమైన నెరవేర్పు సిలువలో నలుగగొట్టబడిన యేసు శరీరం, ఆయన కార్చిన రక్తం. ప్రభురాత్రి భోజన సంస్కారంలో, దేవుని విడుదలను జ్ఞాపకం చేసుకొనుటకు పాల్గొనాల్సింది (మార్కు 14:22-24).

**ప్రత్యక్ష గుడారం** – నిర్గమ కాండంలో మరో బోధించే పరికరం, ప్రత్యక్ష గుడారం, ఇది కూడా యేసును గూర్చి బోధిస్తుంది.

## నిర్గమకాండం సంక్షిప్త వివరణ :

**1. అవసరత : బానిసత్యం**

(దేవుని ప్రజలు బానిసత్యాన్ని సహిస్తున్నారు) 1-6

ఎ) ఐగుప్తులో బానిసత్యం 1

బి) విమోచకుని జననం (మోషే) 2

సి) విమోచకుని పిలుపు (మోషే) 3-6

**2. సమకూర్పు : రక్షణ**

(విమోచనను చూపించే దేవుని కృప) 7-18

ఎ) అపనమ్మకం మీద తీర్పు (10 తెగుళ్లు) 7-10

బి) విమోచన ఖరీదు (పస్కా) 11-12

సి) విమోచించబడినవారి విడుదల (ఎర్రసముద్రం ద్వారా) 13-15

డి) విమోచించబడిన వారి ప్రమాణం (సీనాయి పర్వతం యొద్దకు) 10-18

**3. ఫలితం : పరిశుద్ధీకరణ ప్రదర్శించబడింది**

**(ఆరాధనలో దేవుని మహిమ ప్రదర్శింపబడుతుంది) 19-40**


ఎ) విమోచించబడిన వారి జీవితం (ధర్మశాస్త్రం, ఆచారాలు) 19-24

బి) విమోచించబడిన వారి ఆరాధన (ప్రత్యక్ష గుడారం) 25-31, 35-40

సి) విమోచించచబడిన వారి విఫలత (బంగారు దూడ) 32-34

# లేవీకాండం : పరిశుద్ధ జీవనం

**శీర్షిక :** గ్రీకు బాషలో – “లేవీయులకు :




**రచయిత :** మోషే

**రచన తేది :** క్రీ.పూ. 1444

**రచన స్థలం :** సీనాయి పర్వతం

**కాల ప్రమానం :** క్రీ.పూ. 1444లో

కొన్ని వారాలు

**ఎవరి కోసం వ్రాయబడింది :** యూదులకు, విశేషంగా లేవీయులకు

**ముఖ్య వచనం :** లేవీ 20:26 – “యెహోవా అను నేను పరిశుద్ధుడను, మీరు నావారై యుండునట్లు అన్యజనులలోనుండి మిమ్మును వేరుపరచితిని”

**ముఖ్య పదాలు :** పరిశుద్ధ / పరిశుద్ద పరచు (131 సార్లు, బలి (300 సార్లు), అపవిత్రమైన / పవిత్రమైన (200 సార్లు ప్రాయశ్చిత్తం (36 సార్లు)

**ఉద్దేశము :** పరిశుద్దుడైన దేవుని పరిశుద్ధ ప్రజలు పరిశుద్ధమైన ఆత్మతో ఆరాధించుట.

నియమాలు, ధర్మ విధులను గురించిన గ్రంథాన్ని చదువుటకు ఎవరూ కూడా ఇష్టపడరు. ప్రత్యేకమైన కారణం లేకుండా చదువుటకు ఆసక్తిని కనబరచారు. లేవీ కాండాన్ని పఠించడం కూడా అలాంటిదే. లేవీకాండాన్ని చదవడం అంటే చట్టాలను, ఆజ్ఞలను శాసనాలకు గురించి చదివినట్లే, ఆదికాండం ఆసక్తికరంగా ఉంటుంది. నిర్గమా

కాండం ఉత్తేజకరంగా ఉంటుంది గాని లేవీకాండం మాత్రం అంత ఆసక్తిగా కనబడదు, మధ్యలోనే పఠించడం ఆపేస్తాం. ఎంత సిగ్గుచేటు? ఆజ్ఞలు, ధర్మ విధులు చదువుటకు ఆసక్తికరంగా లేకపోయినా అవి లేకుండా మనం ఉండగలమా?

**ఆదికాండం, నిర్గమకాండం, లేవీ కాండం:** ఆదికాండం సమస్యను సూచిస్తుంది. మానవుడు పాపం చేయుటవలన దేవునికి దూరమైయ్యాడు. నిర్గమ కాండం పరిష్కారాన్నిస్తుంది : మానవుని పక్షాన నిర్దోషమైన రక్తం చిందించబడింది ఆ విధంగా దేవుడు విమోచనను సమకూర్చాడు. తరువాత ఏమిటి? ఒక వేళ ప్రజలు నిర్గమ కాండం 12 అధ్యాయంతోనే ముగించబడితే, ఆ విధంగా మనం అనుంటే, రక్షణ దానికదే ముగింపు. మనం యేసును రక్షకునిగా అంగీకరిస్తాము, అది అంతే. అంతే బైబిలు అక్కడితో ఆగిపోలేదు. ఇంకెంతో ఉంది, దేవుని కోసం పవిత్రంగా జీవించాల్సి ఉంది. మనిషి తన అవసరతను గుర్తించాక (ఆదికాండం), దేవుని సమకూర్పును అంగీకరించాక (నిర్గమకాండం), అతడు దేవుని కోసం పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాల్సి ఉంది (లేవీకాండం). మనం చేసే ప్రతి విషయంలో మనం దేవుని ఆరాధించి ఆయనను సేవించాలి. ఏ విధంగా ఈ పనిని చేయాలో బైబిలులోని మిగతా భాగాలు చెబుతాయి. విమోచించబడిన యూదులు ఏ విధంగా దేవుని సేవిస్తూ పరిశుద్ధంగా జీవించాలో లేవీకాండం బోధిస్తుంది.

**బల్యర్పణ :** పాపం యొక్క అపరాధ రుసుమును నిర్దోషమైన రక్తాన్ని చిందించుట ద్వారా చెల్లించాలి అని గుర్తు చేయుటకు పాత నిబంధనలో బలి వ్యవస్థను ఏర్పాటుచేశాడు దేవుడు. రక్షణను జీవితంలో ఒక్కసారే అంగీకరించే విషయంలో (గొఱ్ఱెపిల్ల రక్తాన్ని అన్వయించుకొనుట) ఇది నిజం. రక్షింపబడిన తరువాత అనుదినం

శుద్ధి చేసుకోవలసి ఉంది (బలులు). ఈ బల్యర్పణలు కూడా యేసుక్రీస్తుకు సాదృశ్యం చెప్పబడినవి. ఎందుకనగా అవి నిర్దోషమైనవి, పరిపూర్ణమైనవి. గమనించాల్సిన ఒక ముఖ్యమైన సత్యం : ఉద్దేశపూర్వకంగా, తెలిసిచేసిన, కావాలని చేసే పాపానికి క్షమాపణ ఉండదు. ఈ బల్యర్పణలు అజ్ఞానంచే చేసే పాపాల నిమిత్తమే నిర్దేశించబడినవి. దేవుడు ఇతర పాపాలను క్షమిస్తాడు గాని ఆయన కృపను బట్టి మాత్రమే. నేడు మనం సర్వపాపాలు క్షమించబడతాయనే నిశ్చయత కలిగి ఉన్నాము (1 యోహా. 1:9).

**యాజకత్వం :** దేవునికి, మానవునికి మధ్యవర్తి యాజకుడు (యేసుకు మరో సాదృశ్యము). యాజకుని వస్త్రములు, రంగులు యేసుని గురించి తెలియచేస్తాయి, ప్రత్యక్ష గుడారంవలె. లేవీ కాండంలో యాజకులు విధులు, విధానాలను గురించి చెప్పబడింది.

**ప్రాయశ్చిత్త దినం :** నిర్గమకాండం 16 అధ్యాయంలో ప్రాయశ్చిత్త దినమును గూర్చి చెప్పబడింది. ప్రాయశ్చిత్తం అనగా “కప్పివేయుట”, “తొలగించుట”, “తీసివేయుట.” ఈ రోజున జాతి యొక్క పాపాలన్నింటిని దేవుడు క్షమిస్తాడు. రెండు మేకలను తీసుకొని, ఒక దానిని చంపి, దాని రక్తాన్ని సేకరించాలి. అందులో కొంత రక్తాన్ని ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలంలోనికి తీసికొని వెళ్తాడు. అతని చీల మండలానికి ఒక త్రాడును కడతారు. ఎందుకంటే ఒకవేళ దేవుడు బలిని అంగీకరించకపోతే ప్రధాన యాజకుడు అక్కడికక్కడే చనిపోతాడు, అప్పుడు అతని దేహాన్ని బయటికి లాగడానికి ఆ విధంగా చేస్తారు. మనం దేవుని సన్నిధికి వెళ్లినప్పుడు, యేసు సిలువ మీద చేసిన బలియాగాన్ని బట్టి దేవుడు మనలను అంగీకరించి, మన మనవులను వింటాడనే నిశ్చయతతో వెళ్తాము (హెబ్రీ. 10:19). మిగతా రక్తాన్ని

రెండవ మేక మీద చల్లుతారు. దానిని అరణ్యంలోకి తొలివేస్తారు. ఈ 'బలిమేక' పాపాలు తొలిగించబడుటకు సాదృశ్యంగా ఉంది.

**ధర్మశాస్త్రం, నియమాలు మరిన్ని ఆజ్ఞలు:** ప్రజలు దేవునితోను, ఇతరులతోను ఎలాంటి సంబంధాన్ని కల్గి ఉండాలో వాటిని నియంత్రించే నియమాలు, నిబంధనలు ఎన్నో లేవీకాండంలో పొందపరచడం జరిగింది. లైంగిక క్రమబద్ధీకరణ, మరణశిక్ష, పరిశుభ్రత (ఆరాధనకు సంబంధించిన విషయాలు) ఇలాగు ప్రజలకు ప్రయోజనాలను చేకూర్చే నియమ నిబంధనలు పొందుపరచబడినవి. జీవితాన్ని దుర్భరం చేసి, నిస్సారం చేయుటకు గాక జీవితాన్ని సంరక్షించుటకు సంతోషదాయకంగా చేయుటకు ఉపయోగపడేవి. తన ప్రజలకు తన సత్యాలను బోధించుటకు దేవుడు వార, వార్షిక పండగలను కూడా ఏర్పాటు చేశాడు. దేవునికి విధేయత చూపుతూ పరిశుద్ధమైన, సమర్పితమైన జీవితాన్ని జీవించుట ఎంత ముఖ్యమో ఇది సూచిస్తుంది. నేడు మనం కృప క్రింద జీవిస్తున్నాం, ధర్మశాస్త్రం క్రిందకాదు, అయితే తన ప్రజలు పరిశుద్ధంగా, విధేయత గల్గి జీవించాలని దేవుడు కోరుతున్నాడు.

**లేవీకాండం సంక్షిప్త వివరణ :**

**1. దేవుని యొద్దకు మార్గం – పరిశుద్ధ బలి (యాజకులు) (1–10)**

ఎ) స్వచ్ఛంధ బలులు – దహన, సమాధాన, నైవేద్య 1–3

బి) తప్పని సరి బలులు – పాపపరిహారార్థ అపరాధపరిహారార్థ బలి. 4–7

సి) యాజకత్వం 8–10

**2. దేవునితో పని : పరిశుద్ధ సేవ (పండుగలు) 11-27**


ఎ) వ్యక్తిగత పరిశుద్ధత పవిత్రత నియమాలు 11-15

బి) జాతి పరిశుద్ధత 16-20

సి) యాజకత్వం పరిశుద్ధత 21-23

డి) భవిష్యత్ పరిశుద్ధత 24-27

# సంఖ్యాకాండం - విశ్వాసంతో నడుచుట




**రచయిత :** మోషే

**రచన తేది :** క్రీ.పూ. 1405

**రచన స్థలం :** మోయాబు

**కాల పరిమాణం :** 39 ఏండ్లు

(1440-1405)

**ఎవరి కోసం వ్రాయబడింది :** యూదులు

**ముఖ్య వచనం:** సంఖ్యా 10:29- "మోషే మామయగు మిద్యానీయుడైన రెవూయేలు కుమారుడగు హెూబాబుతో మోషే - యెహోవా మాకిచ్చెదనని చెప్పిన స్థలమునకు మేము ప్రయాణమై పోవుచున్నాము, మాతో కూడ రమ్ము, మేము మీకు మేలు చేసెదము, యెహోవా ఇశ్రాయేలీయులకు తాను చేయబోవు మేలును గూర్చి వాగ్దానము చేసెను."

**ముఖ్యపదం**: - "అరణ్యం" (45 సార్లు)

**ఉద్దేశం :** సీనాయి పర్వతమును ఇశ్రాయేలీయులు దాటి వెళ్లినప్పుడు ఏమి జరిగిందో మరియు వారి అవిశ్వాసాన్ని బట్టి అరణ్యంలో ఏ విధంగా చనిపోయారో వాటి నమోదు చేయుట.

**అంశం :** మనిషి ఎంత అపనమ్మకత్యాన్ని ప్రదర్శించిన దేవుడు ఎంత విశ్వసనీయుడో చూపించుట. మానవుడు విశ్వాసంతో నడవాల్సివుంది.

తరచుగా, పాత నిబంధనను కేవలం ఒక చరిత్రగానే చూస్తాము – నేటి పరిస్థితులకు పనికిరాని పాత కథల చుట్టలా భావిస్తాం. అయితే అది నిజంకాదు. అనేక విధాలుగా అది అమూల్యమైనది గనుకనే దేవుడు నేడు మన బైబిలులో పాత నిబంధనను పెట్టాడు. చారిత్రక కథలన్నియు నేటి మన అనుదిన జీవితాలకు కావలసిన నీతిని బోధిస్తాయి. పాత నిబంధన సంగతులు దృష్టాంతముగా వారికి సంభవించి, యుగాంత మందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను అని పౌలు వ్రాస్తున్నాడు (1 కొరింథీ 10:1–12). మనం కూడా పాఠం నేర్చుకొనుటకు సిద్ధంగా లేకపోతే అదే పొరపాటును మరల మరలా చేస్తాము.

**1. దేవుని నమ్మకత్వం – (సంఖ్యా 1–12)** సంఖ్యాకాండం జనాభా లెక్కలతో ప్రారంభమౌతుంది. దాని ఉద్దేశం – పోరాట యోధులు ఎంత మంది ఉన్నారో లెక్కపెట్టుట. ఎందుకంటే ముందు యుద్ధం పొంచిఉంది. ఆదికాండం మానవుని పాపాన్ని చూపిస్తుంది, నిస్సహాయతను సూచిస్తుంది (తనంతట తాను పాపాన్ని అధికమించలేడు). అట్టి మానవుని విమోచించుటకు దేవుడు అతని పక్షాన పోరాటం చేస్తాడని నిర్గమకాండం బయలుపరుస్తుంది (మన స్వంతంగా రక్షణను పొందలేము). లేవీకాండం పరిశుద్ధమైన జీవితాన్ని ఏ విధంగా జీవించాలో చెబుతుంది (పోరాటానికి సిద్ధపడుట). సంఖ్యాకాండం – పోరాటం ప్రారంభమైందని చూపిస్తుంది, మనం పాపంతో పోరాటం చేస్తున్నాం. "ముందు సాగిపోయే క్రైస్తవ సైనికుల్లా" ముందుకు సాగిపోవాలి.

దేవుడు ప్రజలకు పనిని అప్పగించాడు (సంఖ్యా 2:4). దేవుడు సమస్తాన్ని క్రమపరచెను. దేవుని ప్రతి వ్యక్తికి పనిని అప్పగించాడు, వారికి అప్పగించిన పనిని

చేయకపోతే ఇతరులు శ్రమపడతారు తరువాత ప్రజలు శుద్ధి చేయబడుతారు. (సంఖ్యా 5), ప్రతిష్టిస్తాడు (సంఖ్యా 6–10). విడిచివెళ్లుటకు సిద్ధంగా ఉండాలి. అయితే, వాగ్దాన భూమికి బయలు దేరుతూ, వారు ఫిర్యాదు చేయడం మొదలు పెట్టారు (సంఖ్యా 11–12): దేవుడు సణుగుగొనడాన్ని ద్వేషించాడు (కీర్తనలు 95:10–11). బానిసత్వం నుండి విడుదల పొందిన తరువాత ఎవరైనా సణుగుకొంటారా? దేవుడు ఆరోగ్యాన్ని, ఆహారాన్ని నివాసాన్ని వాగ్దానం చేశాకకూడ ఫిర్యాదు చేస్తే ఎలాగుంటుంది? ఈనాడు వారికంటె ఎక్కువగానే దేవుడు మనకు సమకూర్చినా కూడా ఇంకా ఫిర్యాదు చేస్తూనే ఉన్నాము. స్వార్థం, అహంభావం, కృతజ్ఞతాహీనత, పాపం మున్నగు విషయాలను అది సూచిస్తుంది.

**2. మానవుని వైఫల్యం (సంఖ్యా 13–20:13).** ఇప్పుడు పెద్ద పరీక్ష – దేవుడు వాగ్దానం చేసిన భూభాగాన్ని పొందుటకు వారు ఆయన యందు విశ్వాసముంచాలి. ఆజానుబావులను బట్టి వారి భయపడడం (వారు దేవునికంటే ఆజానుబావులు కాదు) దేవుని యందు వారు నమ్మకం ఉంచకుండా చేయడమే కాక, వాగ్దానభూమిలోకి ప్రవేశింపనియ్యలేదు. దేవుని యందు నమ్మకం ఉంచకుండా, విధేయత చూపకుండా నిన్ను ఆటంకపరిచే ఆజానుబావుడెవరు? అలాంటివి దేవుని కంటె పెద్దవా? యూదులు భయపడ్డారు, అవిధేయులైనవారు, తిరుగుబాటు చేశారు, మోషే, అహరోనును చంపడానికి సిద్ధపడ్డారు. వారు తమకోసం క్రొత్తగా యాజకులను ఎన్నుకున్నారు. కోపంతో దేవుడు వారిని వాగ్దాన భూభాగంలోనికి అడుగుపెట్ట నియ్యలేదు. మొత్తం జాతిని నాశనం చేయకుండా మోషే విన్నపం వలన దేవుడు కనికరించాడు. వారు గమ్యం లేకుండా పెద్ద వారందరు చనిపోయేంతవరకు (నలబైయెండ్లకు పైబడినవారు)

అరణ్యంలో తిరిగారు. తమకు తాము నిర్ణయించుకునే అవకాశం దేవుడు వారికిచ్చెను. అవిధేయత వలననే 40 ఏండ్లు వృధా అయ్యాయి మరియు ఐగుప్తునుండి వచ్చిన లక్షలాది మంది చనిపోయారు. మోషే విషయంలో కూడా అంతే. జీవితాంత కోపాన్ని నిగ్రహించుకోని తత్త్వం అతనిది (20 అధ్యాయము). అందువలన అతడు కూడా వాగ్దాన బూభాగంలోకి ప్రవేశించలేక పోయెను. కోపాన్ని నిగ్రహించుకోలేక పోతే భయంకరమైన పర్యవసానాలను తీసుకుని వస్తుందని మోషే జీవితం మనకు తెలియజేస్తుంది.

**3. మానవుని వైఫల్యతకు దేవుని పరిష్కారం (సంఖ్యా 20:14-36)**. మానవుని నిరంతర విఫలత చెందిన తరువాత కూడా దేవుడు నమ్మకంగా ఉన్నాడు. ఆయన యూదులను ఏదోమీయుల నుండి, అరాద్‌వారి నుండి, షియోను, ఓగు వారి నుండి కాపాడాడు (సంఖ్యా 20-21). తెలియని అపాయలనుండి ఆయన సంరక్షించాడు (బాలాము సంఖ్యా 22-26). మరో జనాభా లెక్కల అనంతరం - (సంఖ్యా 26), భూభాగాన్ని ఏ విధంగా విభజించి ఇవ్వాలో చెప్పబడింది (సంఖ్యా 26:31-34). మోషే స్థానంలో యెహోషువ నాయకత్వం వహించాడు (సంఖ్యా 27). నూతన తరానికి మోషే ఆఖరు సందేశాలను అందిస్తాడు. వారికి ముందున్న తరం ఏవిధంగా ప్రవర్తించి అంతమైందో, వివరిస్తూ అలాంటి పొరపాటును చేయకూడదని సవాలు చేశాడు. అదే ద్వితియోపదేశకాండం.

**సంఖ్యాకాండం సంక్షిప్త వివరణ :**

**1. దేవుని విశ్వస నీయత (పాత తరం) 1-12**

ఎ) సినాయి యొద్ద కనిపెట్టుట 1-10:10

1) జనాబా లెక్కింపు 1

2) ప్రజలందరు కూర్చబడ్డారు 2-4

3) ప్రజలు శుద్ధచేయబడ్డారు 5

4) ప్రజలు ప్రతిష్ఠించబడ్డారు 6-10:10

బి) కాదేషు - బర్నాయాకు నడచుట 10:11-12

1) ప్రజల ప్రయాణం 10:11-12

2) ప్రజల ఫిర్యాదు 11-12

**2. మానవుని వైఫల్యం (మరణం) 13- 20:13** కాధేషు బర్నియాలో తిరుగులాడుట

ఎ) దేవుని మాటను జవదాటుట (12 వేగులవారు, 13-14

బి) దేవుని నుండి క్రమశిక్షణ (కొరహు, మోషే పాపం) 15-20:13.

**3. మానవుని వైఫల్యతకు దేవుని పరిష్కారం** (నూతన తరం 20:14-36)

ఎ) మోయాబు వరకు నడుచుట (అహరోను, యూదులు మరణించుట) 20:14-21

బి) మోయాబు యొద్ద కనిపెట్టుట 22-36

1) బిలాము మార్గం తప్పుట 22-24

2) ఇశ్రాయేలు మార్గం తప్పుట 25

3) ఇశ్రాయేలు లెక్కించబడెను, సూచన ఇవ్వబడింది 26-30

4) యోర్దాను నది తూర్పువైపు 31-33

5) యోర్దాను నది పశ్చిమవైపు 34-36

# ద్వితీయోపదేశకాండము: విధేయత

**శీర్షిక:** రెండవ ధర్మశాస్త్రము (గ్రీకు)

**రచయిత:** మోషే (1:1-6)


**రచన కాలము:** క్రీ.పూ. 1405 సుమారు

**రచన స్థలము:** మోయాబు

**కాలము:** క్రీ.పూ. 1405లో 2 నెలలు

గత 39 సంవత్సరాల కాలపు పునసమీక్ష)

**స్వీకర్తలు:** ఇశ్రాయేలు




**ముఖ్యవచనం:** ద్వితీ 10:12-13 కాబట్టి ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గములన్నిటిలో నడుచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణ ఆత్మతోను సేవించి, నీ మేలు కొరకు నేడు నేను నీకాజ్ఞాపించు యెహోవా ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచుకొందునను మాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు?

**ముఖ్య పదం:** "వినుము" (50సార్లు) "చేయుము,గైకొనుము, ఆచరించుము" (177సార్లు) "ప్రేమ" (21 సార్లు)

**ఉద్దేశము:** పాతతరం గతించిపోయింది. మోషే కొద్దిరోజుల్లో చనిపోబోవు చున్నాడు. దేవుని నమ్మకత్వాన్ని జ్ఞాపకం చేసుకోవాలని, గతంలో జరిగిన తప్పిదముల నుండి గుణపాఠం నేర్చుకొని ప్రేమ పూర్వకముగా దేవునికి విధేయులు కావాలని నూతన తరానికి హెచ్చరిస్తున్నాడు.

**అంశం:**గతంలో ఆయన నమ్మకత్వాన్ని బట్టి దేవునికి ప్రేమపూర్వకముగా విధేయులు కావాలి.

బైబిలులో నీకిష్టమైన గ్రంథం ఏది? సాధారణముగా కీర్తనలు, సామెతలు, యోహాను, ఎఫెసీయులు, ప్రకటన లేదా మరికొన్ని అలాంటి గ్రంథాలు. ఒక వేళ నీవు యేసును అడిగితే మరో రకమైన జవాబు వచ్చేది. అదేమిటంటే "ద్వితీయోపదేశకాండము" ఈ గ్రంథంలోని చాలా వచనాలు ఆయనకు కంఠత వచ్చును. సాతానుచేత శోధింపబడినప్పుడు "ద్వితీయోపదేశకాండము" నుండి

లేఖనాలను వక్కానించాడు. మూడుసార్లు శోధనమీద జయం సాధించుటకు ద్వితీయోపదేశకాండంలోంచి వక్కానించాడు. నీవు ఈ మధ్యకాలంలోవాక్యాన్ని వక్కాననించింది ఎప్పుడో చెప్పగలవా?

**మోషే చివరి మాటలు** ఆయన యొక్క కోపం, అవిధేయత అనే పాపాలను బట్టి ఇతర యూదులతో కలిసి మోషే వాగ్దాన భూమిలోకి అడుగిడలేక పోయెను. మోషే చావకముందే యెహోషువ నాయకత్వంలో యూదులు ఆ వాగ్దాన భూమిలోకి ప్రవేశించారు. అంతకు ముందు వారిని ఉద్దేశిస్తూ మోషే ధారావాహిక సందేశాలను ఇచ్చాడు. దేవుడు వారికి ఎల్లప్పుడు నమ్మకంగా ఉన్నందున వారు ఆయన పట్ల నమ్మకంగా లేకపోయినప్పటికీ, యూదులు ఆయనకు ప్రేమపూర్వకంగా విధేయత చూపాల్సి ఉందని వారికి ఉద్భోదిస్తాడు. మనం కేవలం విని నేర్చుకుంటే, ఇతరులతో పంచుకునేందుకు ఎంతో జ్ఞానమును మనకు బోధించుటకు చరిత్ర గొప్ప బోధకుడు. ఈ తరం చేయవలసింది ఇదే అని మోషే కోరుకున్నాడు. వారి తల్లిదండ్రులు చేసిన పొరపాట్లను ఈ తరం వారు చేయక దేవునికి విధేయులు కావాలని వారిని ప్రోత్సహించెను. దేవుని నియమాలు మన మంచి కొరకే, ఖనిజ పొలములో ఖనిజాలను చూపించే సూచికల లాంటివి అవి. ఏవి వారికి నష్టం కలిగిస్తాయో ఏది వారికి నాశనం కలుగజేస్తాయో దేవునికి తెలుసు గనుక వీటికి దూరంగా ఉండాలని మోషే తన ప్రజలను హెచ్చరిస్తున్నాడు.

మనం దేవునికి విధేయులమైతే అవి మనకు ప్రయోజనకరంగా ఉంటాయి. దీవెనకరంగా ఉంటాయి. దేవునికి ప్రేమపూర్వకంగా విధేయులమౌవ్వాలి అని మోషే తన ప్రజలను కోరాడు (ద్వితీ 6:5). “నా తలిదండ్రులను నేను ప్రేమిస్తున్నాను” అని ఒక బిడ్డ చెప్పడం ఒక ఎత్తు, విధేయత చూపడం ఒక ఎత్తు. దేవుని బిడ్డల విషయంలో ఇది నిజం కూడాను.

గత 30 సంవత్సరాలుగా ఈ తరంవారు దేవునికి అవిధేయులై జీవిస్తున్నందున దేవుడు సీనాయి పర్వతం మీద ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని మోషే పునసమీక్షించాడు. ప్రేమ పూర్వకంగా దేవుని ధర్మశాస్త్రానికి విధేయత చూపుతామని ప్రజలు అంగీకరించారు. గతం నుండి వారు నేర్చుకోవాలని కోరుకున్నారు. మళ్ళీ అలాంటి తప్పిదాలు చేయకూడదని నిర్ణయించుకున్నారు.

మోషే ప్రస్తుత పరిస్థితిని బట్టి మరికొన్ని క్రొత్త నియమాలను ఇచ్చాడు. ఏమి చేయాలో అవి మాత్రమేగాక ఎందుకు చేయాలో కూడా చెప్పాడు. ఆ తరువాత దేవుడు మోషేను తనతో పరలోక నివాసానికి కొనిపోయెను. సాతాను మోషే శరీరాన్ని కోరుకున్నాడు గాని (యూదా 9) మిఖాయేలు దాచాడు. బహుశా మోషే మృత శరీరాన్ని కనుగొని, దేవుని కాకుండా మోషేను పూజించేలా చేద్దామనుకొని ఉంటాడు సాతాను. రూపాంతర కొండమీద మోషే తన పునరుత్థాన శరీరంలో యేసుకు కనబడ్డాడు అలాగే మనం ఆయన పరలోకంలో కలుసుకున్నప్పుడు ఆయనను మనం చూస్తాం.

దేవుని పట్ల నీ విధేయత విషయం ఏమిటి? నీ మరియు ఇతరుల గత పొరపాట్లనుండి నీవు నేర్చుకుంటున్నావా? ప్రేమపూర్వకంగా విధేయత చూపుచున్నావా? ఆదాము హవ్వలు ఎల్లప్పుడు విధేయత చూపలేదు. కయీను విధేయత చూపలేదు. నోవహు విధేయత చూపాడు. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు కొన్నిసార్లు విధేయత చూపారు కొన్నిసార్లు చూపలేదు. యోసేపు విధేయత చూపాడు. యూదులు విధేయత చూపలేదు. అహరోను విధేయత చూపలేదు, మిరియాము విధేయత చూపలేదు, యెహోషువా, కాలేబులు చూపారు. నీ జీవితం గురించి దేవుడు ఏమి చెబుతాడు? నీకు నీవే నిర్ణయించుకొనుము. నీ జీవిత పరమావధి ప్రేమపూర్వకంగా దేవునికి విధేయత చూపడమే అయి ఉండనిమ్ము, అప్పుడు నీవు తప్పుడు మార్గంలో పయనించవు!

## ద్వితీయోపదేశకాండం సంక్షిప్త వివరణ

**1. వెనుకకు చూచుట** (గతంలో ఏవిధంగా అరణ్యంలో తిరిగారో నెమరువేసుకొనుట) 1-4

ఎ. ప్రయాణ సమీక్ష 1-3

బి. ఆధ్యాత్మిక అన్వయం 4

**2. లోపలికి చూచుట** (ప్రస్తుతానికి ధర్మశాస్త్రాన్ని అబ్యాసం చేయుట) 5-26

ఎ.పాత ధర్మశాస్త్రాన్ని తాజాగా చూచుట 5-7

బి. విధేయత యొక్క ప్రాధాన్యత 8-11

సి. ఆచార కర్మకాండలు 12-16

డి. పౌర విధులు 17-20

ఈ. సామాజిక కట్టుబాట్లు 21-26

**3. పైకి చూచుట** - భవిష్యత్‌లో నిబంధన స్థిరీకరణ 27-34

ఎ. నిబంధన స్థిరీకరణ 27-30

బి. వీడ్కోలు, మోషే మణము 31-34

## ధర్మశాస్త్రము యొక్క ప్రణాళిక మరియు ఉద్దేశము

ధర్మశాస్త్రమును గురించి మనమెంతో మాట్లాడుతాముగాని దాని అర్థం ఏమిటో మనకు తెలియదు! ఐగుప్తు బానిసత్యం నుండి యూదులను విడిపించి వారిని తన ప్రజలుగా చేసికొని వారికి రాజుగా దేవుడు ఉన్నప్పటి నుండి వారి పట్ల ఆయనకున్న బాధ్యత మరియు వారికి ఆయనపట్ల వున్న బాధ్యతను బట్టి ఒక నిబంధన చేశాడు. ప్రతిదేశంలో ప్రతిరాజు ఈ విధంగానే రాజ్యపరిపాలన చేస్తాడు. ప్రజల పట్ల శ్రద్ధను కలిగి ఉంటానని దేవుడు బేషరతు వాగ్దానం చేశాడు. ఆయనను సేవించుటకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేశాడు (నిర్గ 19:5-6). వారు దేవుని అనుసరిస్తూ ఉండగా యూదులు దేవునికి బాధ్యులై ఉండాలి (నిర్గమ 19:1). రక్షణను సంపాదించుకునే విధానం కాదది, గాని వారికి రక్షణ అవసరతను చూపించుటకు ఎందుకంటే వారు దేవుని ఉన్నత ప్రమాణాలను పాటించలేనితనాన్ని చూపించుటకు (గలతీ 3:24). ఈ నిబంధనలో వారు తమవంతు పాత్రను పోషించలేకపోయారు, అందుకే దాని స్థానంలో కృపా నిబంధన అనే క్రొత్త నిబంధన అమలులోకి తేబడింది(యిర్మీ 31:31-34; హెబ్రీ 8:8-13). మోషేకు ఇవ్వబడిన ధర్మశాస్త్ర చట్టంలో ఆజ్ఞలు కూడా ఉన్నవి (నిర్గమ 20:1-17). ఇశ్రాయేలు సామాజిక జీవన విధానాన్ని గురించి కూడా ఉన్నది (నిర్గమ 21-23); ఇశ్రాయేలీయుల ఆరాధన క్రమాన్ని గురించి కూడా ఉన్నది (నిర్గమ 25-31). ఇందులో ప్రత్యక్షగుడారం, రాబోయే మెస్సీయాను గురించి ఉంది. యాజకత్వం, బల్యర్పనలు, పండుగలు, పరిశుద్ధ దినాలు మరియు

వీటన్నింటి నెరవేర్చగలవాడు రాబోవు చున్నాడనే విషయం కూడా అందులో వివరించబడింది. నిర్దోషమైన రక్తప్రోక్షణ ద్వారా పాపక్షమాపణ, రాబోయే మెస్సీయాను సూచిస్తుంది (ఆది 3:15), పౌర మరియు ప్రభుత్వ విధివిధానాలు, ఆరోగ్య, పారిశుద్ధ్య సూత్రాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నవి.

ఈ మోషే వ్యవస్థ జీవనశైలి విధానంగా పదాజ్ఞలు కూడా ఉన్నవి. యేసు క్రీస్తు మరణంలో అవి ముగించబడినవి (యోహా 1:7; రోమా 10:4). దేవుని ప్రజలు ప్రభువు యొక్క ధర్మశాస్త్రాన్ని సంరక్షించి, అధ్యయనం చేయాలి (ద్వితీ 4:2–6:6–7)

## మొదటి పస్కా

సుమారు 750 మార్లు గొఱ్ఱెలను గురించి బైబిలులో అతి తరచుగా పేర్కొనబడినది. ఇది సహజమే ఎందుకంటే యూదులు సంచార గొఱ్ఱెల కాపరులు, పాలస్తీనా లాంటి ఎడారి ప్రాంతాలకు సరిపోయిన వృత్తి గొఱ్ఱెల పెంపకం. గొఱ్ఱలు ఆహారం కోసం (పాలు, వెన్న, నెయ్యి, మాంసం) మరియు వస్త్రాలకోసం వాడతారు (ఉన్ని, తోలు చర్మం). స్వభావ సిద్ధంగా గొఱ్ఱెలు నిస్సాహాయ జీవులు నీటికోసం, పచ్చిక బయళ్లకోసం, రక్షణకోసం కాపరి మీద ఆధారపడతాయి. దేవుడు మన గురించి ఎలాంటి శ్రద్ధ కలిగి ఉన్నాడో చూపించుటకు ఉదాహరణంగా గొఱ్ఱెల కాపరి, గొఱ్ఱెలను వాడతారు (యోహా 10:1–18; కీర్త 23).

**"దేవుని గొఱ్ఱెపిల్ల"** యేసును వర్ణించుటకు మొదట వాడబడిన పదం గొఱ్ఱెపిల్ల, ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తన ప్రజా పరిచర్య ప్రవేశ సమయంలో ఇది జరిగింది. ఆయనను ఒక రాజుగాని, ప్రభువుగాగాని లేదా దేవునిగా గాని చూడలేదు, ఆయన ఈ మూడు అయినప్పటికీ, దేవుని గొఱ్ఱెపిల్లగా చూడబడ్డాడు (యోహాను 1:29, 36). బాప్తిస్మమిచ్చు యోహాను బాప్తిస్మమిస్తున్న చోటికి యేసు వచ్చినప్పుడు బాప్తిమిచ్చు యోహాను పిలుపు అది.' దేవుని గొఱ్ఱెపిల్ల' అని ఎందుకు పిలిచాడు? ఎందుకనగా ఆయనను గురించి, ఆయన వచ్చిన ఉదేశాన్ని అది వివరిస్తుంది. కచ్చితంగా, ఆయన యేసు అని పిలువబడ్డాడు. రక్షకుడని, మెస్సీయా/క్రీస్తుని పిలువబడినప్పటికీ, దేవుని గొఱ్ఱె పిల్లగా ఆయన చేసిన వాటిని పైవన్నియు వర్ణిస్తాయి. యేసు అనగా 'రక్షిస్తాడు' . రక్షకుడు అనగా విడుదల చేస్తాడు. మెస్సీయా క్రీస్తు అనగా ఆయన మరణం కొరకు అభిషేకించబడినాడు. ఆయనను దేవుని గొఱ్ఱెపిల్లగా పిలుచుట ద్వారా అందరి పాపాల నిమిత్తం బలిఅవ్వడానికి వచ్చిన వానిగా ప్రజలు

గ్రహిస్తారు. ఈ విషయాన్ని వారెలాగు తెలుసుకున్నారు? ఎలానంటే, పస్కా గొఱ్ఱెపిల్లను గురించి వారికి తెలుసు గనుక.

## జంతు బలి

ఆదాము హవ్వలు పాపం చేసినప్పుడు వారి పాపాన్ని కప్పుటకు నిర్దోషమైన రక్తాన్ని చిందించాల్సివచ్చింది. దేవుడు తానే త్రిత్వంలో రెండోవ్యక్తి, కుమారుడైన దేవుడు, పాత, క్రొత్త నిబంధనలలో మానవునిగా ప్రత్యక్షమైనవాడు, నిర్దోషమైన రక్తముచే పాపాన్ని కప్పే ఈ దృశ్యం, ఏబెల్, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు దాకా కొనసాగింది.

దేవునికిబలిగా అర్పించుటకు అబ్రాహాము ఇస్సాకును తీసుకున్నప్పుడు దీనిని స్పష్టంగా చూడగలము (ఆది 22:7-8). ఇస్సాకు స్థానంలో చనిపోవుటకు దేవుడు ఒక పొట్టేలును సమకూర్చాడు, ప్రత్యక్షంగా ఈ కొండమీదే సొలొమోను దేవాలయాన్ని కట్టించాడు. యామ్‌కిప్పూర్ (ప్రతిక్షేపణ రోజున) ప్రతి సంవత్సరం రక్తప్రోక్షణ జరుగుచోట అది, జాతిపాపాలను కప్పివేయుటకు ఈ కొండపైనే యేసు సిలువేయబడి చనిపోయాడు. ఆఖరుకు ఇస్సాకుకు ప్రత్యమ్నాయంగా అబ్రాహాముకు లభించిన యేసు. ఎందుకనగా మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయగలిగింది ఒకే ఒకడు యేసు. మన అందరి స్థానంలో యేసు అక్కడ చనిపోయాడు. ఈ సాదృశ్య రూపాలంకరణ ఎంతో సుందరంగా వర్ణించబడింది.

## పస్కా గొఱ్ఱెపిల్ల

నిర్గమ 12వ అధ్యాయంలో పస్కా గొఱ్ఱెపిల్లను గురించిన సమగ్ర సమాచారం ఇవ్వబడింది. ఐగుప్తులో యూదులు బానిసత్వం క్రింద ఉండిరి, తెగుళ్లు సోకిన ఒక సంవత్సరం అనంతరం దేవుడు ఐగుప్తీయులు జ్యేష్ఠకుమారులను చంపుటద్వారా వారిని విడుదల చేయుటకు పూనుకున్నాడు. ఐగుప్తు వారిజ్యేష్ఠ కుమారులవలె యూదుల జ్యేష్ఠ కుమారులు కూడా చనిపోవలసివచ్చినప్పటికీ, బహుశా మరి ఎక్కువగా ఎందుకంటే వారు దేవునికి మరింత జవాబు దారులు గనుక. వారి పాపాలను దేవుడు ఏ విధంగా ఉపేక్షిస్తాడు, న్యాయమంతుడు, పరిశుద్ధుడునునైన దేవుడు ప్రత్నామ్నాయాన్ని సమకూర్చుటద్వారా చేయగలడు. పస్కా గొఱ్ఱెపిల్ల ప్రత్నామ్నాయం, ఒకరోజున సర్వమానవాళి పాపక్షమాపణార్థం సిలువలో చనిపోయే అంతిమ

ప్రత్నామ్నాయానికి సాదృశ్యంగా అది ఉన్నది.

జంతువుల యొక్క రక్తము కేవలము పాపాన్ని కప్పివేసింది గాని కేవలం యేసు రక్తం మాత్రమే దానిని పూర్తిగా తుడిచివేసింది. ఒక తెల్లని దుప్పటి పైన ద్రాక్షాపండ్లరసం పడితే మరక ఏర్పడుతుది. ఆ మరక కనబడకుండా ఉండాలంటే దాని మీద వేరే దుప్పటిని కప్పాలి. ఒకరోజున దానిమీద వేసిన దుప్పటిని తొలగిస్తే దాగివున్న మరక కనబడుతుంది. మరకను తొలగించే సబ్బుతో దానిని ఉతికితే మరకపూర్తిగా మాటుమాయమౌతుంది. జంతువుల రక్తం మరకను కప్పే మరో దుప్పటి లాంటిది, యేసు రక్తము పాపాన్ని మటుమాయం చేసే సబ్బులాంటిది (నిర్గమ 12:3,5). గొఱ్ఱెపిల్ల ఎంపిక చేయబడింది- నిర్దోషమైన, మృదువైన, దీనమైన, నిస్సహాయమైన జంతువు గొఱ్ఱె. మానవునిగా యేసుకు సాదృశ్యం కళంకము లేనిదై ఉండాలి. (పరిపూర్ణమైన, కళంకములేని యేసు), మగదై ఉండాలి (యేసు యొక్క బలము శక్తి) అది ఏడాదై యండాలి (నవయవ్వనం).

**గొఱ్ఱెపిల్ల వధించబడెను** (నిర్గమ 12:6) గొఱ్ఱెపిల్ల బ్రతికివుంటే ఏ ప్రయోజనం లేదు అది చనిపోవాలి. దాని రక్తము ఛిందించబడాలి యేసు పరిపూర్ణ జీవితం కేవలం మనలను శిక్షిస్తుంది, అలాంటి పరిపూర్ణ జీవితం జీవించవచ్చుని సూచిస్తుంది. ఆయన మరణమే మనలను రక్షిస్తుంది.

ఆ గొఱ్ఱెపిల్ల యజమాని దాని తలమీద చేతులుపెట్టి తన పాపాలను ఒప్పుకోవాలి, ఆ విధంగా తన పాపాలకు దానిని బాధ్యులుగా చేయడం. కాబట్టి ఆ జంతువు చనిపోవాల్సిందే, ఎందుకనగా పాపము మరణాన్ని తెస్తుంది. దాని గొంతు కోసి, రక్తాన్ని ఒక గిన్నెలో పట్టాలి.

పస్కాపండుగ ప్రతిక్షేపణగా ఉండుటకు ఏర్పాటు చేయబడిన గొఱ్ఱెపిల్ల నిస్సాను మాసం 10నాడు వేరు చేయబడి ఉండాలి. నిస్సకళంకమైనదై, నిర్దోషమైనదిగా ఉండాలి. నాలుగు రోజుల అనంతరము 14 నిస్సాను రోజున అది చనిపోవాలి సుమారు నాలుగు సంవత్సరాలపాటు బహిరంగంగా యేసు పరిచర్య చేశాడు. పాపరహితుడననే కళంకము లేనివాడినని చూపించాడు. ఆ తరువాత 14 నిస్సాను మాసంలో చనిపోయాడు. అదే రోజు, అదే సమయానికి మధ్యాహ్నం మూడు గంటలకు, యేసు పస్కాగొఱ్ఱెపిల్ల నెరవేర్పు. నీవు పెంచిన గొఱ్ఱెపిల్లను చంపడం పాపం తెచ్చే వృధాకు మరియు మరణానికి మంచి దృశ్యము. దోషిని కప్పుటకు నిర్దోషమైన రక్తం

కార్చబడాలి. ఈ సిద్ధాంతం మీదే బలి అర్పణ వ్యవస్థ నిర్మించబడింది.

**గొఱ్ఱెపిల్ల రక్తం ప్రోక్షించాలి** (నిర్గమ 12:7) – సజీవమైన గొఱ్ఱెపిల్ల రక్షించదు, అలాగే చనిపోయిన గొఱ్ఱె రక్షించదు. కేవలం రక్తాన్ని వ్యక్తిగతంగా ప్రోక్షించుటవలననే పాపం కప్పివేయబడును. రక్తము ద్వారబందాల మీద ఉంటే, ఆ కుటుంబం సురక్షితము రక్తం లేకపోతే మరణం ప్రవేశిస్తుంది. జాతీయత, విద్యావంతులు, విద్యలేనివారని లేదా పేదలని, ధనికులని తేడా లేదు. కేవలం రక్తం ప్రోక్షింపబడాలి.

"రక్తప్రోక్షణ లేకుండా పాపక్షమాపణ లేదు" (హెబ్రీ 9:22). "రక్తము దేహామునకు ప్రాణము" (లేవీ 17:10). మన మంచి క్రియలు మురికి గుడ్డలు (యెష 64:6). "పెంటకుప్ప" (ఫిలి 3:8). కేవలం రక్తము మాత్రమే పరిగణలోకి తీసుకోబడుతుంది. ఎందుకంటే అది యేసు ప్రాణము.

రక్తాన్ని బహిరంగంగా అందరికి కనిపించేలా ప్రోక్షించాలి. ఇంటి ద్వారా బంధాల మీద ప్రోక్షించాలి. అందుకు హిస్సోపును వాడతారు దానికి పవిత్రీకరణ, శుద్ధీకరణ ఆచారకర్మకాండలో వాడతారు. గొఱ్ఱెపిల్లను ద్వారం ముందుచూపాలి. ఇంటి ద్వార బంధపు రెండు నిలువుకమ్ముల మీదను పైకమ్మి మీదను చల్లాలి. అప్పుడది సిలువ ఆకారం ఏర్పడుతుంది. తల, కాళ్లు, చేతుల నుండి యేసు సిలువమీద రక్తం కార్చెను. రక్తాన్ని ప్రోక్షించిన తరువాత కుటుంబ సభ్యులు ఇంటిలోకి ప్రవేశించాలి. రక్తం గుండా' వెళ్లాలి. వారు ప్రవేశిస్తుండగా పైన రక్తం, ఇరువైపుల రక్తము అప్పుడు రాత్రింతయు ఇంటిలోనే ఉంటెనే భద్రత ఇంటి బయట మరణము, ఇంటిలోపల జీవము, సంహారక దూత రక్తాన్ని చూసినప్పుడు, ఆ ఇంటిలోకి ప్రవేశించక దాటిపోవును. 'నేను రక్తమును చూచి మిమ్మును నశింపజేయక దాటిపోయెదను" సంహారక దూతకు, ఇరుగుపొరుగువారికి, అవిశ్వాసులకు 'సూచిక' దేవదూతలకు, సాతానుకు మరియు అతని సైన్యానికి అది 'భద్రత వలయం' యేసు రక్తమే మన భద్రత, నిత్యజీవానికి 'గుర్తు' ఎఫెసీ 1:7; 1 యోహా1:7; 1 పేతు 119; మత్త 26:28; హెబ్రీ 9:12; ప్రక 1:5, రోమా 5:8–9).

**గొఱ్ఱెపిల్ల మాంసాన్ని తినాలి** (నిర్గమ 12:8–10, 46). గొఱ్ఱెపిల్ల చనిపోగానే, రక్తాన్ని చల్లాలి, దాని దేహాన్ని భుజించాలి. కేవలం దాని వంక చూచుటకే గొఱ్ఱెపిల్ల చంపబడలేదు. గాని దానిని భుజించుట ద్వారా వ్యక్తిగతంగా దానిలో గుర్తింపును

కలిగి ఉంటాం. అది వారికి ప్రయాణానికి కావలసిన శక్తిని, సామర్థ్యాన్ని ఇస్తుంది. యేసు మన పాపముల నిమిత్తం చనిపోయెను. గాని రక్షణను కొనసాగించుటకు కావలసిన పోషణ, బలాన్ని మనం పొందుకోవలసి ఉంది (యోహాను 6:53-57). అదేరాత్రి ఆ గొఱ్ఱెపిల్ల మాంసాన్ని యూదులు భుజించాలి. అలా చేయకుండా ఉండకూడదు. ఏ మాత్రం వదలిపెట్టకుండా తినాలి (యేసు దేహం కూడా కుళ్లిపోలేదు). దానిని కాల్చుకొని తినాలి, పచ్చిది తినకూడదు, ఉడక బెట్టకూడదు, ఇది యేసు కేవలం మరణాన్ని మాత్రమేగాక అగ్నిని సూచిస్తుంది. సిలువమీద నరక తీర్పును కూడా ఆయన భరించాడు. పచ్చిమాంసాన్ని తినకూడదు, అగ్నిచేత కాల్చబడాలి. మనలను విమోచించుటకు యేసు మన నరకం గుండా వెళ్లాల్సి వచ్చింది. నీటిలో ఉడకబెట్టకూడదు ఎందుకంటే యేసు దాహాన్ని తీర్చడానికి నీరు లేకపోయెను. ఎముకను విరుచకూడదు ఇది యేసును గురించిన ప్రవచనము.

ఆ విధంగా గొఱ్ఱెపిల్లను ఎంపిక చేసుకోవాలి (నిర్గమ 12:5), జగత్తుపునాది వేయబడక ముందే క్రీస్తు మన పాపముల కొరకు చనిపోవుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చెను. ఈ ఆచారాన్ని పాటించాలి (నిర్గమ 12:5). పస్కా క్రీస్తుకు సాదృశ్యము, గొఱ్ఱెపిల్ల వధించబడాలి, (నిర్గ 12:6), క్రీస్తు పరిశుద్ధీకరిస్తాడు (1 కొరి 5:7), కాల్చబడాలి (నిర్గమ 12:8), క్రీస్తు శ్రమలకు సాదృశ్యము (కీర్త 88:7; 89:46). దానిని భుజించాలి (నిర్గ 12:5,8), క్రీస్తును భుజించినట్లు, ప్రభు భోజన సంస్కారములో (1 కొరింథీ 5:8). **లోపల** యూదుల పస్కా గొఱ్ఱెపిల్ల మాంసాన్ని నిలువబడి, ప్రయాణానికి వెళ్తున్నట్లుగా బట్టలు ధరించి, చెప్పులు తొడుగుకొని కఱ్ఱను చేతపట్టుకొని త్వరపడుచు తినవలెను. ఐగుప్తు వారి స్వగృహము కాదని, అక్కడ వారు స్థిరపడకూడదని యాత్రికులని వారు భావించాలి. ఈ లోకంలో జీవితం పట్ల మన ఆలోచన కూడా అలాగే ఉండాలి.

**పులియని రొట్టె** పిండి పులిసేటంత సమయం లేదని పులియుట పాపానికి సాదృశ్యం. ఈస్ట్ అనే శిలీంద్రయం పిండి ముద్దను పులియజేస్తుంది. పిండి పిసికి వెంటనే రొట్టె చేసి కాల్చాలి. పాపం కూడా అలాంటిదే (1 కొరింథీ 5:6-8). ఏడు రోజులపాటు వారు పులియని రొట్టెలను తినాలి. యేసు పాపరహిత దేహాన్ని ఇది సూచిస్తుంది. ప్రభు బల్లలో పాలు పొందే మనలో ఎలాంటి పాపం లేకుండా చూసుకోవాలి (1 కొరింథీ 11:23-32).

**బయట మరణం** ఎవరి ద్వారా బంధాల మీద రక్తప్రోక్షణ కలిగి ఉంటుందో అందులో ఉండే వారందరు సురక్షితము ఇతరులు దేవుని మరణ తీర్పును ఎదుర్కొంటారు. వారికి భద్రత లేదు. అమెరికాలో ఆరంభదినాలలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగేవి. అయితే వారికి భారతీయులు ఎలాగు భద్రంగా ఉండాలో నేర్పించారు. మంటలు వారి వైపు ప్రాకుచున్నట్లు అనిపించినపుడు, వారి సమీపంలో మరోమంటను పెట్టేవారు ఆ ప్రాంతం కాలినతీరు వలన వారి సామాగ్రిలో ముందుకు కదిలేవారు పెద్దమంట వచ్చేవరకు వీరు తప్పించుకొని సురక్షిత స్థావరాలను చేరుకునే వారు "ఎక్కడ మంట ఉంటుందో అక్కడికి మంటరాదు" రక్తం ద్వారా మనం ప్రవేశించినప్పుడు, మనం సిలువ పాదాల చెంతకు చేరినప్పుడు మనం కాలిపోయిన స్థలంలో ఉన్నాం. యేసు మనతీర్పును భరించాడు గనుక మనం తీర్పులోనికి రాము. భయము లేదు (రోమా 8:1).

**పాత నిబంధన ద్వారా బల్యర్పణ** యూదులు ఐగుప్తును విడిచి సీనాయి కొండకు చేరుకున్నప్పుడు అక్కడ దేవుడు వారికి బలులను ఎలాగు అర్పించాలో సూచనలిచ్చాడు. ఎవరు? ఎప్పుడు? ఎందుకు? ఎక్కడ? ఎలాగు? నిర్గమ, లేవీకాండాలలో బలులను గురించిన వివరణ ఉంటుంది. దేవుని మరకను తొలగించే వాడు వచ్చేదాకా పాపాన్ని ఇది కప్పి ఉంచుతుంది. 1400 సంవత్సరాల వరకు ఇది కొనసాగింది. ఆ తరువాత దేవుని గొఱ్ఱెపిల్లగా యేసువచ్చెను.

**యేసు దేవుని గొఱ్ఱెపిల్ల** మెస్సీయా దేవుని గొఱ్ఱెపిల్ల అని ముందుగానే ప్రవచించబడెను (యెష 53:7-8). యేసు వీటిని నెరవేర్పులని యోహాను గుర్తించాడు (యోహా 1:29, 36). అలాగే పౌల్‌కూడా (1 కొరింథీ 5:7), పేతురు కూడాను (1 పేతురు 1:19) మరియు ఫిలిప్పు (అ.కా. 8:32) ప్రభువు భోజనం పస్కా స్థానాన్ని ఆక్రమించింది. యేసు తన శిష్యులతో ఆఖరు భోజనం చేస్తున్నప్పుడు యూదులు ఐగుప్తును విడిచిపెట్టి వచ్చుటకు సాదృశ్యంగా ఉన్న రొట్టెను తీసికొని తన శరీరానికి అన్వయించుకున్నాడు "పుచ్చుకొని తినుము, ఇది నా శరీరము" (మత్త 26:26). వారు త్రాగిన ద్రాక్షారసము యేసు రక్తానికి సాదృశ్యం. యూదులు ఐగుప్తును విడిచి వచ్చినప్పుడు వారికి ఇండ్లులేవు, గుడారాలలోనే నివశించారు. రక్తాన్ని చల్లుటకు వారికి ద్వారా బంధాలు లేవు కాబట్టి వారు రక్తానికి సాదృశ్యంగా ద్రాక్షారసాన్ని వాడారు. ఇప్పుడు తన రక్తానికి సాదృశ్యం ఇది నా రక్తము వలనైన క్రొత్త నిబంధన

(మత్త 26:28). ఆ విధంగా ఇక మీదట పస్కా నిర్గమ 12వ అధ్యాయంలో వివరించినట్లుగా గొఱ్ఱెపిల్లకు సంబంధించిన దిక్కులు, ఐగుప్తు నుండి విడుదల కలిగిన దానిని సాదృశ్యం కాదు. ఇప్పుడు దేవుని గొఱ్ఱెపిల్లకు అన్వయించబడింది. పాపం, మరణం నుండి విడుదల.

పాత నిబంధనలలో మొదటి ప్రాధాన్యతగల అద్భుతము పస్కా మరియు ఎర్రసముద్రం పాయులుగా చేయబడుట. యేసు ఏమి చేయబోవుచున్నారో దానికి సాదృశ్యం పాతనిబంధన మరియు యూదుల చరిత్రలో ఇది ప్రధానమైనది. శిలువవేయబడుట, పునరుత్థానం చెందుట క్రొత్త నిబంధనలో అతి ముఖ్యమైన సంఘటన వాస్తవానికి, చరిత్రంతటిలో ఇది అతి ప్రాముఖ్యమైన సంఘటన.

**గొఱ్ఱెపిల్ల లేపబడింది**

పాత నిబంధనలో, పస్కా గొఱ్ఱెపిల్ల చనిపోయి అలాగే పడి ఉంటుంది. అయితే దేవుని గొఱ్ఱెపిల్ల చనిపోయి తిరిగి బ్రతికెను. ఊహించండి; గొఱ్ఱెపిల్ల వదించబడింది. రక్తం ప్రాక్షింపబడింది, మాంసాన్ని తిన్నారు, అయినా తిరిగి బ్రతికి గంతులేస్తూ ఉంటే, భౌతిక శరీరంలో కాదు గాని నూతనమైన నిత్యమైన శరీరములో ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది. కాని ఇది నిజము, గొఱ్ఱెపిల్ల ఇంకా సజీవంగానే ఉంది, అందుకే మనం ఆరాధిస్తున్నాం, స్తుతిస్తున్నాం. చనిపోయి మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేశాడు, తిరిగి లేచుట ద్వారా నిత్యత్వాన్ని మనకు నిశ్చయం చేశాడు.

**నేడు గొఱ్ఱెపిల్ల** పరలోకంలో గొఱ్ఱెపిల్ల ఇంకా జీవిస్తుంది. వాస్తవానికి, ప్రకటన గ్రంథం అంతటిలో గొఱ్ఱెపిల్ల అనే బిరుదులో యేసు పిలువబడడం చూస్తాం. 33సార్లు గొఱ్ఱెపిల్లగా పిలువబడాడు. గొఱ్ఱెపిల్ల గా సార్వభౌమత్వం, ఘనతను పొందెను (ప్రక. 7:17). తండ్రిలో సమానంగా మహిమను, కృపను పంచుకుంటాడు (ప్రక 22:13). ఆయన తన పరిశుద్ధులకు నాయకుడు, కాపరి (ప్రక 7:17; 14:4). దేవదూతలు, విశ్వాసులు గొఱ్ఱెపిల్ల ను ఆరాధిస్తారు (ప్రకటన 5:6; 8:12, 13,15:3). ఏమని? "వధింపబడిన గొఱ్ఱెపిల్ల , శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడు" గొఱ్ఱెపిల్ల అంటే 'చిన్నది' అని అర్థం కాదు అది యేసును వర్ణిస్తుంది. మనం ఆయనను చూసినప్పుడు సాధువుగాను, పవిత్రంగాను కనబడతాడు. ఆయన మీద సిలువ గుర్తులు ఉంటాయి. కేవలం

ఆయన సార్వభౌమత్వపు శక్తిని బట్టి కాక లోకపాపాలను తీసివేసిన దేవుని గొఱ్ఱెపిల్లగా మనకోసము ఆయన చేసిన పనిని బట్టి, ఆరాధిస్తాం.

## భవిష్యత్‌లో గొఱ్ఱెపిల్ల

ఒకరోజున గొఱ్ఱెపిల్ల తన వధువుకోసం - అనగా మనకోసం తిరిగివస్తాడు. అప్పుడు మనమందరము కలిసి గొఱ్ఱెపిల్ల, వివాహవిందులో పాల్గొంటాం (ప్రకటన 19:7; 9). భూమి మీద మహాశ్రమలు ఆరంభమౌతాయి. ఈ కాలంలో రక్షింపబడిన వారిలో అనేకులు హతసాక్షులౌతారు. వారు పరలోకంలో గొఱ్ఱెపిల్లను స్తుతించుటకు గుమికూడెదము (ప్రకటన 7:7-14; 13:8; 15:3). తీర్పు తీర్చుటకు నియమింపబడిన గొఱ్ఱెపిల్ల (ప్రకటన 6:1,16; 13:8). క్రూరమృగమునకు విరుద్ధంగా యుద్ధం చేస్తాడు. (ప్రకటన 17:14; 12:11). అప్పుడు మహాశ్రమలు అంతమగును (ప్రక14:1). అద్భుతమైన విజయం చేకూరును (ప్రక 19:11-16). గొఱ్ఱెపిల్ల మహా ఉగ్రత నుండి ఎవ్వరూ తప్పించుకోలేరు (ప్రక.6:16). గొఱ్ఱెపిల్ల సింహంలా తిరిగివచ్చును. ఎప్పుడైతే సాతాను, పాపం లేకుండా పోతాయో, అందరూ నిత్యము ఆరాధిస్తుండగా గొఱ్ఱెపిల్ల సింహాసనం మీద నుండి నిరంతరం పాలించును. నిజంగా "గొఱ్ఱెపిల్ల నీవు అర్హుడవు".

## పులియని రొట్టెల పండుగ

దొంగిలించబడిన బక్కెట్ ఒక యుద్ధానికి దారితీసి ఉద్యోగానికి చరమగీతం పలికిన కథ ఒకటి ఉంది. ఒకరోజున చాలా ఏండ్ల క్రితం ఒక సైనికుడు ప్రజాబావి నుండి ఒక ఆకర్షణీయమైన బక్కెట్‌ను దొంగలించాడు. అది ఆ విధంగా ఒకరిచేతులు మారి చివరికి ఆ దేశపు యువ రాజు చేతిలోకి వెళ్లింది. దానికోసం ఒక యుద్ధమే ఆరంభమైంది. ప్రిన్స్‌హెబ్రీ పట్టుబడి చెరసాలలో వేయబడెను. ఆయన తండ్రి హెబ్రీని బయటికి తీసుకొని వచ్చుటకు ఏడు మైళ్లపొడవైన బంగారు గొలుసును ఇస్తానని ఒప్పుకున్నాడు. అయితే ఆయన తరువాత అందుకు ఒప్పుకోలేదు. ఆ యువరాజు చనిపోయేంత వరకు 20సం॥రాల పాటు చెరసాలలోనే మగ్గెను. ఐరోపాలోని దేశాలన్నియు ఆ యుద్ధంలో పాల్గొన్నారు. వేలాది మంది చనిపోయారు, ఆస్తినష్టం అపారంగా జరిగింది. అదంతయూ ఒక చిన్న బక్కెట్‌ను తీసుకున్నందుకు అది అతిస్వల్పమైన సంఘటనే గాని పర్యవసానాలు చూడండి ఎంత తీవ్రంగా ఉన్నాయో!

ఇప్పుడు ఒక క్షణం ఆలోచించుము. 'చిన్నపాపం' అనేది నీలో ఉందా? నీదృష్టిలో ఒక రకమైన పాపం చాలా తీవ్రమైన పర్యవసానాలను కలిగివుండి గొప్ప దోషాన్ని తేవచ్చునేమో లేదా మరో పాపము ప్రయోజనకరముగా ఉండి సుఖసంతోషాలను ఇస్తుందేమో అయితే దేవుని దృష్టిలో భేదమేమిలేదు? "ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును" (యాకోబు 2:10). దేవుడు ఏ పాపాన్ని చిన్నదని, పెద్దదని చూడడని స్పష్టమౌతుంది గదా?

## పాపం ఏదైనా పాపమే

పాపం అనగా "గురి తప్పుట" "ఏ భేదము లేదు, అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు" (రోమా 3:23). మన లక్ష్యం యేసువలె ఉండుట, దేవునివలె పరిశుద్ధులుగా ఉండుట. వెయ్యిమైళ్లు లేదా ఒక అంగుళం గురి తప్పినా, తప్పినట్లే, పాపం ఏదైనా పాపమే వాస్తవానికి, చిన్నపాపము మిగతా పాపం కంటె ఘోరమైనది ఎందుకంటే దానిని గుర్తించడం కష్టం ఎంతో అపాయకరమైనది. మన శత్రువు ఎరిగిన విధంగా మనం చిన్నపాపాలనే అధికంగా చేస్తాము అందుకే మనం శోధింపబడతాము తరచుగా అలాంటి పాపాలను చేయుటకై. అవి పాపాలు అని తెలియకుండానే వాటిని చేసేస్తూ ఉంటాం. వాస్తవంగా పెద్దపెద్ద పోరాటాలను జయించుట ద్వారా క్రైస్తవ జీవితంలో విజయం సాధించలేముగాని చిన్నపోరాటాలను జయించుటవలన సాధించగలము. పెద్దపోరాటాలు అనగా ఎదగడానికి పాపానికి అనుమతి నిచ్చామని అర్థం, చిన్నగా ఉన్నప్పుడు వాటిని ఓడించలేదు. పెద్దపోరాటాలను జయించుటకు ఒకే ఒక మార్గం చిన్నచిన్న పోరాటాలను జయించుట. కాబట్టి 'చిన్న' పాపానికి దూరం ఉండడం దేవుని ప్రజలకు చాలా ప్రాముఖ్యమైన విషయము. వాస్తవానికి రక్షణ అనంతరం దేవుడు తన ప్రజలకు నేర్పించే మొట్టమొదటి పాఠం ప్రార్థన గురించి లేదా దేవుని చిత్తాన్ని గురించి లేదా ఆధ్యాత్మిక వరాలను గురించి కాదుగాని భయంకరమైన 'చిన్న' పాపాలను గురించే వారికి బోధిస్తాడు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని స్పష్టం చేయుటకు పులియని పిండిని గురించి వివరిస్తున్నాడు.

## పులియనిరొట్టెల పండుగ

అంధకార కాలంలో దేవుడు మోషేతో పులియని రొట్టెలను తినాలని చెప్పెను (నిర్గమ 12:15-20). మోషే ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేశాడు (నిర్గమ 13:3-10). ప్రజలు దానికి విధేయులైనారు (నిర్గమ 12:34,39). నిస్సాను మాసం 10వ దినము (దశమినాడు) నిర్దోషమైన ఏడాది మగపిల్లను తీసుకొనవలెను. సాయంకాలమందు దానిని చంపి, దానిరక్తమును కొంచెం ఆ రాత్రియే వారు అగ్నిచేత ద్వారబంధాలమీద చల్లి, ఆ రాత్రియే వారు అగ్నిచేత కాల్చబడిన మాంసమును పొంగని రొట్టెలను తినవలెను నడుము కట్టుకొని, చెప్పు తొడుగుకొని మీ కఱ్ఱను చేతపట్టుకొని త్వరపడుచు దానిని తినవలెను. ఐగుప్తును విడిచివెళ్లుటకు సిద్ధంగా ఉన్నట్లు పిండి పులియుటకు సమయం లేదన్నట్లుగా తినాలి. మార్గంలో రొట్టెలు చేసుకొనుటకు పిండిని సిద్ధంచేసుకోవాలి గాని దానిని పులియ చేయకూడదు. 7 రోజుల పాటు వారు పులియని రొట్టెల పండుగను ఆచరించవలెను. నిస్సాను 14-21 వరకు దీనినే పులియని రొట్టెల పండుగ అంటారు.

పులిసినది లేదా పులియనది అనేది ఇక్కడ ముఖ్యాంశము. ఈస్ట్ అనేది సూక్ష్మమైన మొక్క అది పులియజేస్తుంది. ఈ శిలీంద్రియం ఎండిపోయాక కూడా తేమ, వేడిమి తగిలినచో తిరిగి జీవం పోసుకుంటుంది. అతివేగంగా పెరుగుతుంది. పిండిపదార్థాలు, చక్కెర బొగ్గుపులుసు వాయువు, అల్కాహాలుగాను (సారాయి) మారిపోతుంది. దీని వలన పిండి పులిసిపోతుంది. ఈ శిలీంద్రయాన్ని వేడిచే చంపకపోతే పిండి పులిసి పోతుంది. రొట్టెను కాల్చినప్పుడు వేడి శిలీంద్రియ కణాలు పెరుగకుండా అరికట్టి, కుళ్లిపోకుండా చేస్తుంది. అందుకే పులియని రొట్టె దళసరిగా, గట్టిగా, గాలి బుడగలతో ఉబ్బిపోకుండా ఉంటాయి. ఈ కారణం చేత పులిసిన పిండి పాపానికి సాదృశ్యం.

## పులిసినది అనగా పాపము

పాపంలా లోకాన్ని పాడుచేసేది ఏమిలేదు. క్రీస్తు రక్తంచే పవిత్రపరచబడి, పాపాన్ని ఒప్పుకొని దీనిని ఆపలేకపోతే అది దేనిని తాకితే అది నాశనమగును. రొట్టెను తినకముందు పులియజేసే దానిని చంపివేయాలి. క్రైస్తవుడు యేసులా మారకముందు పాపాన్ని నాశనం చేయాలి. పౌలు 1 కొరింథీ 5:6-8లో పాపానికి సాదృశ్యంగా పులుసును కలుగజేయు దానిని వాడతాడు. అది చాలా కొంచెమే, కంటికి కనబడదు.

గాని దానిని ఆపకపోతే విస్తరించి సమస్తాన్ని నాశనం చేస్తుంది.

ఈ మధ్యకాలంలో కొలొండోలో పెద్దచెట్టు ఒకటి గొప్ప శబ్దంలో విరుచుకు పడింది. కొలంబస్ అమెరికా రాకముందు అనగా 400 ఏండ్ల కాలం నాటిది ఆ చెట్టు. 14సార్లు పిడుగుపాటుకు గురైంది. పెనుతుఫానులకు కదలక నిలిచింది, భూకంపాలను తట్టుకుంది. అగ్ని ప్రమాదాలను ఎదుర్కొంది. అలాంటి చెట్టు తొలచే చీడపురుగు బారినపడి విరిగిపడిపోయింది. అలాగే పాపం పనిచేస్తుంది.

పాత ఈ పులుపును కలుగజేసే సాదృశ్యాన్ని మరింత లోతుగా తీసుకొనిపోయాడు. మన పాపానికి ప్రాయశ్చిత్త బలిగా అర్పించబడుటకు పాపరహితుడైన క్రీస్తు సరిపోయాడు. పులియని రొట్టె ఎలాగు పాపరహితమో అలాగే క్రీస్తు కూడా పాపరహితుడు దేవుని నిర్దోష్టమైన గొఱ్ఱెపిల్ల, పులియని రొట్టె కూడా క్రీస్తు రొట్టెను గురించి ఇది నా శరీరము అని యేసు చెప్పినప్పుడు, అది ఆయన పాపరహిత శరీరానికి సాదృశ్యము.

## పస్కా నుండి ప్రభు రాత్రి భోజనం వరకు

ఆయన 12 ఏండ్ల ప్రాయం నుండి ప్రతి సంవత్సరం యేసు పస్కా పండుగ సమయంలో యెరూషలేమును దర్శించేవాడు. ఈ భూమి మీద ఆయన ఆఖరు క్షణాలలో కూడా ఈ పండుగను ఆచరించాడు. వాస్తవానికి యేసు ద్రాక్షారసం యొక్క అర్థాన్ని పస్కాగొఱ్ఱెపిల్ల రక్తంగా తన రక్తానికి మార్చెను. పులియని రొట్టెల పండుగ అర్థాన్ని ఐగుప్తునుండి త్వరపడుతు బయటికి వచ్చేదానిని మనకోసం విరువబడిన ఆయన పాపరహిత శరీరంగా అభివర్ణించాడు (లూకా 22:14-22).

1 కొరింథీ 11:23-32లో పౌలు ఈ విషయాన్ని నొక్కి చెప్పాడు. ప్రభువు భోజన సంస్కారంలో మనం పాల్గొనునప్పుడు మనం కూడా పాపరహితులముగా ఉండాలని మనకు చూపించాడు. పులియని రొట్టెల వలె మనలో పాపం ఏ మాత్రం ఉండకూడదు. మన జీవితంలో నుండి పులిసిన దానిని అనగా పాపాన్ని సమూలంగా తీసివేయాలి. మనంతట మనమే తీసివేసుకోలేకపోతే దేవుడు మనలను శిక్షించి సరిచేస్తాడు. యేసు సిలువలో మన పాపాలను క్షమించుటకే చనిపోయాడు. అది మరచి పాపంలో ఉంటూ ఆయన ఏర్పాటు చేసిన సంస్కారంలో పాల్గొనకూడదు. అట్లా చేస్తే అది పరస్పర విరుద్ధమైన చర్య. మెక్సికో మరియు దక్షిణ అమెరికా ఉష్ణమండలాలలో

అంజూరపు చెట్లు విరివిగా పెరుగుతాయి. వీటిని 'ఉరివేసే అంజూరపు చెట్లు' అని పిలుస్తారు. అది చెట్టును చంపేస్తుంది. ఆ అంజూరపు పండ్లను పశువులు, పక్షులు మాత్రమే తింటాయి. ఆ పండ్లు ఎంత బంకగా ఉంటాయంటే, పక్షులు ఆ పండును తిన్నాక దాని ముక్కును సమీపంలో వున్న చెట్టు బెరడుతో శుభ్రం చేసుకోవలసి వస్తుంది. దాని ముక్కులో ఇరుకొనిపోయిన ఆ అంజూరపు చెట్టు యొక్క గింజలు చెట్టు బెరడులోకి వెళ్లి అక్కడి నుండి చెట్టుమొలుస్తుంది. చిన్న చిన్న వేళ్ళు ఆ లోతుల్లోకి వెళ్లి సారాన్ని పీల్చి, ఆ చెట్టును నిర్వీర్యం చేస్తుంది. కొని సంవత్సరాలలో ఆ చెట్టు చనిపోతుంది.

పాపం కూడా ఇలాగే మనకు చేస్తుంది. చిన్నదిగా ఆరంభమై మనలను సమూలంగా నాశనం చేసేదాక వదిలిపెట్టదు. పులుపు అనగా పాపం చేసేది అదే. కొన్ని క్షణాలపాటు నిన్ను నీవు పరీక్షించుకొని నీలో వున్న పాపపు పులుపును కనుకొనుటకు దేవుని సహాయాన్ని కోరుము. చిన్న పాపాలే జీవితంలో పెద్ద ఓటమికి దారితీస్తాయి. ప్రతి పాపాన్ని ఒప్పుకొని వాటి మీద ఆయన విజయాన్ని అడుగుము. ప్రభువు కోసం పులియని రొట్టెగా మారుము.

**పత్యక్షగుడారము**

గతంలో ప్రస్తుతకాలానికి లేదా భవిష్యత్ కాలానికి మానవునిచే కట్టబడిన అతి ప్రాముఖ్యమైన నిర్మాణం ప్రత్యక్ష గుడారం ; గతంలో వెయ్యి సంవత్సరాలకు, భవిష్యత్‌లో మరో వెయ్యి సంవత్సరాలకు దేవుని సన్నిధి అందులో నివాసం చేసింది (దేవాలయం శాశ్వతమైన ప్రత్యక్ష గుడారం). బైబిలులో ఈ అంశానికి 50 అధ్యాయాలు కేటాయించబడినవి. విశ్వం అంతటిని భూమిని సృష్టించడానికి కేవలం రెండు అధ్యాయాలే కేటాయించబడినవి. యూదుల బల్యర్పణ వ్యవస్థను పండుగలను, యాజకత్వాన్ని అర్థం చేసుకొనుటకు తప్పని సరిగా ప్రత్యక్ష గుడారం గురించి తెలుసుకోవాలి. ప్రత్యక్ష గుడారంలో శ్రేష్ఠమైన విషయం ఏదనగా రక్షణ మరియు క్రైస్తవ జీవితం గురించిన సాదృశ్యరూపక వివరణను చూడగలం. చిన్న పిల్లలు, పెద్దవారు అర్థం చేసుకొనుటకు వీలుగా ప్రత్యక్ష గుడారం యేసును మహిమపరుస్తుంది. బైబిలు సత్యాలైన రక్షణ, యేసు శిలువలో చేసిన కార్యము, పాపాలను ఒప్పుకొనుట, విధేయత, సహవాసం, స్తుతి ఆరాధన లాంటి విషయాలను ప్రత్యక్ష గుడారం గురించి

నేర్చుకొనుట ద్వారా గ్రహించగలం. ఎమ్మాయి మార్గంలో పునరుత్థానుడైన యేసు ప్రత్యక్షమైనప్పుడు, మేడగదిలో తరువాత శిష్యులందరితో వారికి పాతనిబంధనలో తనను గురించి చెప్పబడిన విషయాలను, మోషే రచనలతో ప్రారంభించి వారికి చూపించెను (లూకా 24:27, 44). మోషే తనను గురించి వ్రాసెనని ఇంతకు ముందే చెప్పెను (యోహాను 5:39-40,46). ఆయన చెప్పిన వాటిని సాదృశ్యరూపకాలు అని మనం పిలుస్తున్నాయి. సాదృశ్యరూపకం అనగా పాతనిబంధన సంగతులు క్రొత్త నిబంధనలోని సంఘటను, వ్యక్తి లేదా సత్యానికి ముంగుర్తుఅని అర్థం. ఒక వాస్తవమైన వస్తువును చూడకముందు దాని నీడను చూస్తున్నట్లు యోనా యేసుకు సాదృశ్యం (మూడు దినముల తరువాత తిరిగిలేచెను) మత్త 12:39-40; లూకా 11:29,30), పస్కా గొఱ్ఱెపిల్ల కూడా యేసుకు సాదృశ్యమే (యోహాను 1:29:30); 1 కొరింథీ 5:7). ఎత్తబడిన ఇత్తడి సర్పము సిలువమీదనున్న యేసుకు సాదృశ్యము (యోహా 3:14-15). ఇలాగు అనేక ఉదాహరణలు ఉన్నవి. పాతనిబంధనలో అనేకమై ఉదాహరణలు, దృశ్యాలు వున్నవి అవన్నియు క్రొత్త నిబంధనలో వాస్తవీకరించబడినది (1 కొరింథి 10:1-6; 11 రోమా 15:4; కొలొ 2:17). వాస్తవానికి పాతనిబంధనలో భౌతిక సత్యాలను (చారిత్రక సంఘటనలను) గ్రహించకుండా నూతన నిబంధనలోని ఆధ్యాత్మిక సత్యలను గ్రహించలేం. (దైవజ్ఞానాన్ని) ప్రత్యక్ష గుడారం విషయంలో ఇది మరి విశేషంగా వాస్తవం. ఆయన కుమారుని ఫోటోలతో నిండిన ఆల్బమ్ లాంటిది యేసుకు సంబంధించిన వందలాది చిత్రాలు అందులో ఉన్నవి. కొన్ని క్లోజ్ అప్ మరికొన్ని గ్రూపు ఫోటోలు ఈ ఫోటోలు నడుస్తాయి, మాట్లాడుతారు ఆ విధంగా అవి ఆయన పుట్టుకముందే వున్న వీడియో లాంటివి. ప్రత్యక్ష గుడారాన్ని అర్థం చేసుకొనుట ద్వారా యేసు జీవితాన్ని ఆయన పనిని నూతన విధంగా, ప్రత్యేకంగా మనకు గ్రహింపునిస్తాయి, చిన్నపిల్లలకు సహితం. కంచెలో నుండి ద్వారం దీనికి పరిపూర్ణ ఉదాహరణ.

ప్రత్యక్ష గుడారాల చుట్టూ కంచె ఉంటుంది. తెల్లటి బట్టతో 71/2 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఈ కంచె దేవుని నుండి ప్రజలను వేరు చేస్తుంది. తెలుపు పరిశుద్ధతకు చిహ్నం, మానవుడు ప్రవేశించజాలని దేవుని పరిశుద్ధతను అది జ్ఞాపకం చేస్తుంది. అయితే దేవుడు లోనికి ప్రవేశించుటకు ఒక ద్వారాన్ని ఏర్పాటు చేశాడు. అది అన్ని వేళలా తెరువబడే ఉంటుంది. దేవుని యొద్దకు ఏకైక మార్గమైన యేసును

ఇది సూచిస్తుంది (యోహాను 14:6; అ.కా. 4:12). ఈ ద్వారం పైన వున్న తెర ఎర్రనిది (యేసు రక్తానికి సాదృశ్యాల), నీలిరంగుది (యేసు దైవత్వానికి గుర్తు) వంకాయరంగు నీలి, ఎర్రరంగుల కలయిక – రాజరికానికి సాదృశ్యం. ఎందుకనగా యేసు మెస్సీయా తెలుపు యేసు పరిపూర్ణతకు మరియు పవిత్రతకు చిహ్నం మనం దేవుని యొద్దకు కేవలం యేసు ద్వారానే చేరగలం (యోహా 3:15–16); 6:51; 7:37; 10:9; రోమా 10:13). ప్రత్యక్ష గుడారంలో ఏడు రకాల సామాగ్రి ఉంచబడును ద్వారం లోపల అవి ఉంచబడాలి. ఇత్తడి బలిపీఠం 7'6"×7'–6" దీనిని కట్టతో చేయాలి, భూమినుండి వచ్చేది, ఇది యేసు మానవ స్వభావాన్ని సూచిస్తుంది. ఇత్తడితో పొదగబడుతుంది. ఇత్తడి తీర్పుకు సాదృశ్యం (ప్రకటన 1:15; యోహాను 3:14–15) మానవునిగా ఆయన మన తీర్పును భరించాడు (యోహాను 3:14–15; 2 కొరింథీ 5:21; గలతీ 3:13). బలిపీఠం యొక్క ఉద్దేశం అగ్నిని పట్టుకోవడం (తీర్పు) దేవునికి అర్పించే బలులను దహించివేస్తుంది. నిర్దోషమైన రక్తాన్ని భందించాలి.

పరిశుద్ధుడైన దేవుడు పాపాన్ని తీర్పుతీర్చాలి. ఒక వ్యక్తి తన చేతిని నిర్దిష్టమైన గొర్రెపిల్ల మీద ఉంచినప్పుడు, తన పాపాలకు ప్రతినిధిగా ఆ గొర్రెపిల్ల భావించబడును. ఆ జంతువు బలివ్వబడుతుంది. దాని గొంతు కోసినప్పుడు రక్తం కారిపోతుంది. జంతువు అగ్నిలో దహించబడును. పాపము మరణాన్ని తెస్తుంది. నిత్యత్వం నరకంలో నడిపేలా చేస్తుంది. యేసు మనకోసం సిలువలో తీర్పును భరించెను అందుకే ఆయన అన్నాడు, "నా దేవా, నాదేవా, నన్నెలా చేయి విడిచితివి?" ఆయన మన మరణాన్ని, నిత్య నరకాన్ని మనకోసం భరించాడు. గనుక, మనం తప్పించబడ్డాము (రోమా 8:1) మన పాపాలు క్షమించబడినవి, అని ఎన్నటికి జ్ఞాపకం చేసుకోబడవు.

అయితే చనిపోయిన నిర్దోషమైన జంతువుల సంగతేమిటి? ఏదోను తోటలో పాపాన్ని కప్పుటకు ఆ నిర్దోషమైన జంతువులు చనిపోవాలన్న బోధ మన పాపం కోసము సిలువమీద యేసు చనిపోవుటకు సాదృశ్యంగా చెప్పబడింది. సిలువలో తాను చేయబోవు దానికి సాదృశ్యంగా వున్నదాని ఎరిగి ఆదాము హవ్వల పాపాన్ని కప్పుటకు ఆ జంతువులను చంపడం జరిగింది. ఏదేనులో ఆయన పుట్టుకముందే. యేసు తానే బలియ్యాడు. పాత నిబంధనలో కోట్లాది నిర్దోషమైన జంతువులు చంపబడిన సంగతి పాపం యొక్క భయంకరత్వాన్ని సూచిస్తుంది. అవి పాపమరకను

తీసివేయజాలవు. గాని యేసు క్రీస్తు సిలువలో కార్చిన రక్తము పాపపు మరకను తొలగిస్తుంది (హెబ్రీ 9:22; 1 పేతురు 3:18; 2:24; యెష 53:5-6; మత్త 22:28; 2 కొరింథీ 5:21; 1 యోహాను 1:7). నీవు దేవుని దగ్గరకు బల్యర్పణ బలిపీఠం ద్వారా యేసు సిలువ ద్వారా వచ్చావా? ప్రవేశ ద్వారం మరోటి లేదు, నిర్దోషమైన రక్త బలిద్వారా తప్ప నీ కొరకు బంధించబడిన యేసురక్తము నిర్దోషమైన రక్తము ద్వారా ప్రవేశం యొక్క ప్రాధాన్యతను ప్రత్యక్షగుడారం వివరంగా తెలుపుతుంది. ప్రత్యక్ష గుడారంలో ప్రవేశించగానే పొగను, చనిపోవుచున్న జంతువుల అరుపులు, కాలుతున్న మాంసాన్ని, జుట్టును కాళ్ల మధ్యలో ఇరుక్కొని పోయిన రక్తంలో తడిసిన మట్టిని మరియు కాలుచున్న మాంసం వాసనను చూడగలం. నేడు మనం కూడా దేవుని యొద్దకు అలాగే వస్తామనే విషయాన్ని మరచిపోవద్దు సుమా!

ఆవరణలో ఇత్తడి బలిపీఠం తరువాత ఉండే మరో వస్తు సామాగ్రి గంగాళము. యేసుక్రీస్తు రక్తంలో ఒక్క సారే పవిత్రపరచడానికి బలిపీఠం సాదృశ్యంగా ఉంది (యో3:16), రక్షణ తరువాత ప్రతి క్షణం శుద్ధీకరించబడుటకు సాదృశ్యంగా గంగాళము ఉంచి(1 యోహా 1:9). దేవుని సేవించుటకు ఈ రెండు కూడా అత్యవసరమే 1యోహా 5:6; తీతు 3:5). గంగాళములో కడుగుకొనుటకు నీటిని ఉంచుతుంది. యాజకులు దేవుని సేవించుటకు ముందు గంగాళంలో వున్న నీటితో కడుక్కోవాలి. దేవుడు శుభ్రంగా ఉంటాడు గనుక ఆయనను సేవించువారు కూడా శుభ్రంగా ఉండాలి (కీర్త 24:3-4). గంగాళము కేవలము యాజకులకు మాత్రమే. ఈ నాడు క్రైస్తవులందరు యాజకులే (1 పే 2:5-9). రక్షణ సమయంలో వారు కడగబడినప్పటికి, వారు దేవుని సేవిస్తున్న సమయంలో మురికి అంటుతూనే ఉంటుంది గనుక శుభ్రం చేసుకోవలసిన అవసరం ఉంది. నేలంతము రక్తంలో తడిసి బురదమయమైంది, అన్ని కూడా దుమ్ము, ధూళితో నిండి ఉంది, అన్నిచోట్ల రక్తమే.

ప్రత్యక్ష గుడారం నిర్మాణం కఱ్ఱపలకలతో చేయబడింది. (యేసు మానవ స్వభావం), వాటిపై బంగారు పొదుగు (యేసు దైవస్వభావం). కఱ్ఱ పలకలు 15 అడుగుల పొడవు 2 అడుగుల ఆరు అంగుళాల వెడల్పు, 4 అంగుళాల మందము వాక్యమే శరీరధారియైన వాడు యేసు (యోహా 1:1,14; హెబ్రీ 2:17, 14. 1 తిమోతి 2:5; 1 పేతురు 2:22; యోహాను 3:5, 2 కొరింథీ 5:21). తుమ్మకఱ్ఱ దృఢమైనది, పుచ్చిపోదు, శెదలు పట్టదు; లోపంలేని తుమ్మకఱ్ఱ యేసుక్రీస్తుకు సాదృశ్యం

లోపరహితుడు (హెబ్రీ 4:15; 7:25; 1 పేతురు 2:22; 1 యోహాను 3:5). వెండి దిమ్మల మీద తుమ్మపలకలను నిలిపి నిర్మించాలి. వెండి విమోచన క్రియధనాన్ని సూచిస్తుంది. రక్షణకోసం చెల్లించబడిన రుసుము.

ప్రత్యక్ష గుడారంలో నాలుగు తెరలు గలవు. మొదటిది తెల్లని తెర–యేసు సంపూర్ణతకు సూచిక. దానిమీద కెరూబులు అలంకరణ దానిమీద ఎరుపు, నీలము, వంకాయరంగు అద్దవలెను. ఇవే రంగులను దృశ్యం మీద కూడా వేయాలి. యేసు దేవుడు (ఎరుపు) మానవుడు(నీలము) వంకాయ రంగు (మెస్సీయారాజు) అని సూచిస్తున్నాయి. దేవుని పరిశుద్ధతను కాపాడి, ప్రకటించే దేవదూతలే కెరూబులు, యాజకులు కన్నులెత్తి ఈ దృశ్యాన్ని చూసినప్పుడు దేవుని మహిమను వారు గ్రహించగలిగారు, ఎక్కడచూసిన రెక్కలు, రెక్కలు శక్తికి సూచికలు అందుకే దేవుని రెక్కల క్రింద భద్రత ఉందని అనేక కీర్తనలు చెబుతున్నాయి ( కీర్త61:4,7; 17:8; 57:1; 91:4, 36:7). రెండవ తెర మేక వెండ్రుకలతో చేసిన తెర : పాపపరిహారార్థ బలిగా మేకలు అర్పించబడును (లేవీ 4:23; 27:28; 9:2–3; సంఖ్య 7:16–11–15 : 24–27; 28:11–15), ప్రాయశ్చిత్తపు రోజున బలిమేకగా అర్పింపబడేవి మేకలు లేవీ 16; సంఖ్యా 28:11–15). యేసు మన పాపపరిహార్థబలి (యెష 28:11–15). యేసు మన పాపపరిహార్థబలి (యెష53:6,10; హెబ్రీ 9:14; 26,28; 10:10,14; 2 కొరి 5:21 ఎఫెసీ 5:2). మరియు ఎర్రరంగు వేసిన పొట్టేళ్లు వాడతారు. పొట్టేలు యేసుకు సాదృశ్యంగా ఉంది (1పే 3:18; 2:21; 2 కొరింథీ 5:21; గలతీ 1:4; యెష 53:6; రోమా 4:25; 5:8; యోహా 3:16).

ఎర్రరంగు యేసు రక్తానికి సాదృశ్యం. మన ప్రతిక్షేపణమైన యేసు మన స్థానంలో తన రక్తాన్ని ఛిందించెను (పొట్టేలు చర్మము) మనకోసం పాపపరిహారార్థ బలిగా (మేక వెంట్రుకలు) అందుకే మనము ఆయనను మహిమపరుస్తాము (కెరూబులు అద్దిన తెల్లని తెర).

ఈ మూడు తెరలపై తోలు ఉంచుతాయి. సముద్రపు వత్సలతోలు. ఇది ఎంతో మందంగాను, దృఢంగాను ఉంటుంది. ఇది లోపల వున్న వాటిని సంరక్షిస్తుంది (యేసు వలె). బయటినుండి చూస్తే ప్రత్యక్షగుడారం అంత ఆకర్షణగా కనబడదు, మిగతా గుడారాలకు ప్రత్యక్ష గుడారముకి అంత పెద్ద తేడా ఉండదు. యేసుకూడా

మనలాగే ఉండెను (యెష 53:2–3) శిష్యులల్లో కలిసిపోయేవాడు. ఆయనను గుర్తుపట్టడానికి యూదా ఇస్కరియోతు ముద్దు పెట్టుకోవలసి వచ్చింది. ఆయన సౌందర్యాన్ని బయటినుండి ఆస్వాదించలేము, లోపలికి వెళ్తేనే తప్ప (యోహాను 1:10–13).

మొదటి ద్వారం యొద్ద వున్నట్లే ఈ ద్వారానికి కూడా అవే తెరలు ఉంటాయి. అయితే సైజు సగం మాత్రమే. అనేకులు రక్షణ నిమిత్తం యేసునొద్దకు వస్తారుగాని (ఇత్తడి బలిపీఠం) దినదినం ఆయన సన్నిధిలో తమ జీవితాలలో యేసును సేవించుటకు వస్తారు. అంతర్భాగంలో వున్న దేవుని సన్నిధికి చాలామందిరారు. అనేకులు ప్రత్యక్షగుడారంలోనికి వచ్చి అక్కడి నుండి అంతర్భాగంలో వున్న దేవుని సన్నిధికి వచ్చెదరు.

లోపల సిలువ ఆకారంలో ఐదు రకాల వస్తుసామాగ్రి ఉంటుంది. ఎడమవైపున దీపస్తంభము వెలుగునిచ్చుటకు, లోపల వెలుతురు రాదు. బంగారంతో చేయబడినది, లోకానికి వెలుగైయున్న దేవుడు యేసు అని సూచిస్తుంది. వెలుగు చీకటికి వ్యతిరేకం చీకటి పాపానికి, కీడుకు సాదృశ్యం(సామె 4:19; యోహా 3:19). ఈనాడు లోకం చీకటిలో ఉంది (రోమా 1:22,25). మనుష్యుడు కూడా వెలుగు నుండి దాచుకొనుటకే ప్రయత్నిస్తున్నాడు (ప్రకటన 6:15–17). అయితే చీకటి కంటె వెలుగు గొప్పది. వెలుగు చీకటిని తొలిగిస్తుందిగాని చీకటి వెలుగును తొలగించలేదు (యోహా 11:9) దీపస్తంభానికి ఎదురుగా సముఖపు రొట్టెల బల్ల ఉంటుంది. ఇది కూడా బంగారంతో కఱ్ఱతోను చేయబడింది (యేసు దేవునిగా, మానవునిగా ఉన్నాడు). యాజకులకోసం రొట్టె దానిమీద ఉంచబడుతుంది. దేవుని సన్నిధిలో సేవచేస్తున్న యాజకుల పోషణ నిమిత్తం రొట్టెను బల్ల మీద ఉంచుతారు (1 సమూ 21:6; లేవీ 24:5–9). యేసు సన్నిధిలో ఆయన సహవాసంలో పరిపుష్టి పొందుట, ఇతరు విశ్వాసులతోపాటు 1 కొరింథి 10:116–17) వ్యక్తిగతంగా దేవుని ఆరాధిస్తాం, ధ్యానిస్తాం.

**మూడవది ధూపవేదిక** ఒకరోజున జెకర్యా యాజకుడు ధూపం వేయుచుండగా బహుశా ఆ తేది క్రీ.పూ.6, అక్టోబర్ మొదటి వారం కావొచ్చును, అది అతని జీవితాన్ని సమూలంగా మార్చివేసిన దినం, లూకా 1 అధ్యాయంలో ఈ ఘటనను గూర్చి చదువగలం. ధూపము ప్రార్థన, సహవాసానికి సాదృశ్యం (కీర్తనలు 142:2;

141:2; లూకా 1:10; ప్రకటన 5:8; 8:3-4; ఎజ్రా 9:5; దాని 9:25). నీ ప్రార్థనలు ఆలకించబడినవని గాబ్రియేలు జెకర్యాతో చెప్పినప్పుడు అతడు యెరూషలేము దేవాలయంలో ధూపము వేయుచుండెను (లూకా 1 అధ్యా). బంగారు బలిపీఠం ఎప్పుడు మండుచుండాలి. అది యేసుక్రీస్తు సిలువలో చేసిన పనిని సూచిస్తుంది. ఆయన చేసిన ప్రార్థనలు ధూపములవలె దేవుని సన్నిధికి చేరేవి. పరలోకంలో యేసు ఇప్పుడేమి చేస్తున్నాడు? ఆయన మనకోసము విజ్ఞాపన చేస్తున్నారు (హెబ్రీ 7:25; 8:11లో రోమా 8:34). ఆయన ఈ భూమి మీద ఉన్నప్పుడు ఆయన శిష్యులకోసం ప్రార్థించెను, ఈనాడు కూడా ఆయన శిష్యులకోసం ప్రార్థించుచున్నాడు (లూకా 22:31-32). ఆయన మనకోసం ఏమి విధంగా ప్రార్థిస్తాడో దానికి ఉదాహరణ యోహాను 17 అధ్యాయం.

మనం పాపం చేయక ముందే యేసు మనపక్షాన విజ్ఞాపన చేస్తాడు. పాపం చేశాక ఆయన మన ఉత్తరవాది న్యాయవాదిగా మారి దేవుని ఎదుట వాదిస్తాడు (1 యోహా 2:1). మనం పాపం చేశాక సాతాను మనకు మరణశిక్షవేయమని దేవుని పట్టుబడితే యేసు మన పక్షాన వాదించి క్షమించమని విజ్ఞాపన చేస్తాడు. ఎలాగంటే ఇత్తడి బలిపీఠం మీద మన పాపాలకు రుసుము చెల్లించబడింది. ధూపవేదిక వెనుక ఒక అడ్డు తెర ఉంటుంది. మూడు ప్రవేశాలలో ఇది మూడవది, యేసే మార్గం, సత్యం, జీవం అని సూచిస్తుంది (యోహా 14:6), మొదటి ద్వారం (1) దేవుని యొద్దకు చేయుటకు యేసేమార్గం (క్రియల మూలంగా కాదు, కుటుంబంకాదు - ఎఫెసీ 2:8,9 గలతీ 2:16). రెండవ ద్వారం ( 2) యేసు దేవుని సత్యం (యేసు జ్ఞానం సరిపోతుంది. ఆయన మన వెలుగు, పోషణ (యోహా 4:25). (3) ముసుగు- యేసు దేవుని జీవం,ఆయన శరీరాన్ని సూచిస్తుంది (1 యోహాను 1:1-2; యోహా 3).

15×15 అడుగుల చతురస్రాకారంలో ఉన్న తెరసన్నని నారతో చేయబడింది. (యేసు పవిత్రతకు, నీతికి సాదృశ్యం). దానిచుట్టు ఎరుపు, నీలం, వంకాయరంగులతో దారపు అల్లిక చేయబడి ఉంటుంది. కెరూబుల నమూనాలో దేవుని శక్తిని, మహాత్యమును ఆయన గొప్ప తనాన్ని, సారభౌమత్వాన్ని చూపిస్తుంది. రెండవ ద్వారం, మూడవ ద్వారం ఒకే రకంగా ఉంటుంది. గాని ఒకటి తెరచుకొని ఉంటుంది. ఒకటి మూతబడి ఉంటుంది. అందరిని బయట ఉంచుతుంది. పాపియైన మానవుని

ఆయన సన్నిధి నుండి దూరంగా ఉంచుటకే ఈ తెర ఉద్దేశించబడింది. ఈ తెర లేకపోతే తక్షణమే ఆ వ్యక్తి భస్మమైపోయేవాడు. దేవునికి మానవునిగల ఏర్పాటు తనాన్ని తెరచూపిస్తుంది. అయితే గమనించాల్సిందేమిటంటే అది గోడకాదు, తెరమాత్రమే, ఒక రోజున తెరచుకోబోతుందనే సంగతిని అది సూచిస్తుంది.

అతిపరిశుద్ధ స్థలంలోకి కేవలం ప్రధాయాజకుడు మాత్రమే ప్రవేశించగలడు, ప్రాయశ్చిత్తదినమున, సంవత్సరానికొక్కసారి, నిర్దోషమైన రక్తంలో ప్రవేశించాల్సి ఉంటుంది (లేవీ 16:2; హెబ్రీ 9:6-8). అయినా అతని కాళ్ళకి ఒక తాడును కట్టుకొని లోపలికి ప్రవేశించేవాడు. ఎందుకంటే, బలి దేవుడు అంగీకరించకపోతే వెంటనే అతడు చచ్చిపోతాడు, అతని బయటికి తీసుకొని వచ్చుటకు ఎవరు వెళ్లినా వారు కూడా చనిపోతారు కాబట్టి కాలుకు కట్టిన తాడుతో బయటనుండి లాగే ఏర్పాటు చేయబడింది. దేవుడు పరిశుద్ధుడు. ఆపరేషన్ గదిలోకి ఎలాంటి సూక్ష్మక్రిములు వెళ్లకూడదు గదా అలాగే దేవుని సన్నిధికి ఎలాంటి పాపం ప్రవేశించుటకు వీలులేదు. తెరమనకు దేన్ని సూచిస్తుంది. అది యేసుక్రీస్తుకు సాదృశ్యంగా ఉంది. హెబ్రీ 10:19-20 కచ్చితంగా ఈ విషయాన్ని మనకు తెలియజేస్తుంది.

సొలొమోను, హేరోదు నిర్మించిన దేవాలయం ప్రత్యక్ష గుడారం నమూనాతో కట్టబడింది. యేసుకాలంలో వున్న తెర 30 చదరపు అడుగులు, 4 అంగుళాల మందం అది ఎంతో అందంగా రూపుదిద్దబడి, అలంకరించబడిన కళాఖండం. ప్రపంచంలో కెల్ల అది గొప్ప తెర అది. తరచుగా మార్చబడుతూ ఉంటుంది. నాలుగు మూలలు ఎద్దులచే లాగబడి పరీక్ష చేయబడుతుంది. దేవుని తీర్పుకు మానవుడు గురికాకుండా తెర అడ్డుకుంటుంది గనుక చాలా జాగ్రత్త తీసికొనే వారు.

యేసు చనిపోగానే దేవాలయంలో అనేక విషయాలు జరిగాయి. మొత్తం జాతి నిమిత్తం ఒకే ఒక పస్కా పశువు వధించబడింది. అలానే ఒక యాజకుడు ధూపవేదిక యొద్ద దేవునికి ప్రార్థన చేస్తూ ఉండెను. అతని కంటె ముందే దేవాలయపు తెరపై నుండి క్రిందికి జరిగెను. దేవుని చేతితో చేసినది (మత్త 27:46-52; మార్కు 15:34-38; లూకా 23:44-46). యేసు కాసేపటి క్రితమే "సమాప్తమైనది" అని చెప్పెను. దేవునిలో మానవుడు సమాధానపరచబడే కార్యం సమాప్తమైనదనే అర్థంతో చెప్పెను. తెరను చించడం ద్వారా ఇక దీని అర్థం లేదని దేవుడు సెలవిస్తున్నాడు.

యేసు శరీరం చీల్చబడినట్లుగా దేవాలయంలో తెరచినిగింది. ప్రభువు బల్ల సంస్కారంలో మనం ఈ సంఘటను జ్ఞాపకం చేసుకుంటూ రొట్టెను విరుచుతాము. తెరపై నుండి క్రిందికి చించబడింది. లోక పాపాలకు యేసు బలియాగం తగిన పరిహారం చెల్లించిందని దేవుడు భావించడాన్ని సూచిస్తుంది. మధ్యలో అది చినిగింది అంటే బహిరంంగా యేసు సిలువవేయబడుటకు గుర్తు. అది పూర్తిగా జరిగింది. అడ్డు తొలగించబడింది. లోనికి వెళ్లుటకు మార్గం సుగమమైంది.

ఈ సంఘటన ధర్మశాస్త్రానికి ముగింపు పలికింది, కృపను ఉనికిలోకి తెచ్చింది (హెబ్రీ 10:19–22). ఇప్పుడు ఎప్పడు కోరుకుంటే అప్పుడు దేవుని సన్నిధికి రావొచ్చును. ఒకే వ్యక్తి మన ప్రతినిధిగా సంవత్సరం మారు, కాలికి తాడును కట్టుకొని అతి పరిశుద్ధ స్థలంలోకి వెళ్లాల్సిన అవసరం లేదు. ఆ యాజకునిలాగా మనం ప్రార్థించిన ప్రతిసారి దేవుని సన్నిధికి వస్తూవున్నాం. యేసుసిలువ మీద చేసిన యాగాన్ని బట్టి మనం ఇప్పుడు దేవుని సన్నిధికి రాగలిగాం. 'యేసు నామంలో' మనం ప్రార్థించినప్పుడు ఆ విధంగా జరుగును. యేసు నామంలో మనకున్న ఆధిక్యత గొప్పది. యేసు మరణం వలన మనకు క్షమాపణ దొరికింది. ఆయన మరణం మనలను దేవుని యొద్దకు చేర్చింది. ప్రతిసారి ప్రార్థనలో ఆయన సన్నిధికి చేరినప్పుడు ఆయన కృతజ్ఞతలు చెల్లించాలి. అతిపరిశుద్ధస్థలంలో నిబంధన మందసం ఉంటుంది. దాని మీద కరుణాపీఠం ఉంటుంది. అది యేసు దేవుడు మరియు మానవుడని చెబుతుంది (యోహా 1:1,14). అది కఱ్ఱతో చేయబడింది (యేసు మానవత్వానికి గుర్తు) యెష 53:2); బంగారు పూతపూయబడి ఉంటుంది. యేసు దైవత్వానికి గుర్తు (కొలొ 2:9). దానిలో పదాజ్ఞలుగల పలకలు, మన్నా బంగారు పాత్ర; చిగురించిన అహరోను కర్ర ఉంటాయి (హెబ్రీ 9:1–5). నిబంధన మందసానికి మరోపేరు 'సాక్ష్యపు మందసం' ఎందుకనగా ఇందులో వున్న ప్రతి ఒక్కటి దేవుని పరిశుద్ధతకు, కృపకు మరియు మానవుని పాపాభూయిష్టతకు మరియు అవిధేయతకు సాక్ష్యం చెబుతాయి. మానవుని విఫలత, దేవుని విశ్వాసనీయతకు అవి సాక్ష్యం చెబుతాయి.

**కరుణా పీఠం**

మేలిమి బంగారంతో చేయబడింది. కారుణాపీఠం రెండు కెరూబుల ముఖములు కరుణాపీఠం తట్టు నుండవలెను కరుణాపీఠాన్ని మందసం మీద ఉంచవలెను. రెండు కెరూబుల మధ్యస్థలం చాలా ప్రాముఖ్యమైనది ఎందుకంటే ఈ స్థలంలో

దేవుని సన్నిధి ఉంటుంది (1 సమూ 4:4; 2 సమూ 6:2; 2 రాజు 19:15; కీర్తన 80:1; 99:1). అది ఆయన సింహాసనము (ప్రకటన 11:19). 'షెకీనా' మహిమగా పిలువబడు తుంది. (దేవుని సన్నిధి). ఇక్కడి నుండి దేవుడు మాట్లాడుతాడు (సంఖ్యా 7:90; నిర్గమ 25:22).

నూతన నిబంధనలో దేవుని సన్నిధి, దేవుడై వున్న క్రీస్తులో ఉన్నది. భూమిమీద ఆయనే ప్రత్యక్ష గుడారం (యోహా 1:1-14). 'ఇమ్మానుయేలు' అనగా దేవుడు మనకు తోడు (యెష 7:14; మత్త 1:23).

ప్రాయశ్చిత్త దినమున రక్తము ప్రోక్షింపబడినప్పుడు (లేవీ 17 (యామ్‌కిప్పోర్), అహరోను ఒక మేకను బలిపీఠంమీద బలిఇచ్చి దాని రక్తాన్ని బంగారు పల్లెములో పట్టుకొని, దానిలో కొంతభాగం రెండవ మేకమీదను (బలిమేక) మిగతాది అతిపరిశు ద్ధ స్థలంలోకి అతని కొరకు తాడును కట్టుకొని ప్రధాన యాజకుని ద్వారా తీసుకొని పోబడేది. బల్యర్పణ దేవునిచే తృణీకరించబడితే యాజకుడు అక్కడికక్కడే చచ్చి పడిపోయేవాడు. రక్తం కరుణా పీఠం మీద చల్లాల్సి ఉంటుంది (లేవీ 16:14). ఏడు మారులు చేయాలి అలాగు (పవిత్ర సంపూర్ణత) నిర్దోషమైన, రక్తం లేకుండ ఏమానవుడు దేవుని సన్నిధికి వెళ్లేమార్గం లేదు (హెబ్రీ 9:22). హెబ్రీ గ్రంథకర్త క్రీస్తు (సాదృశ్యముగా) తన రక్తాన్ని ఆఖరి బల్యర్పణగా సర్వపాపం కోసం దేవునికి అర్పించాడని వ్రాశాడు (9:24-28). ప్రాయశ్చిత్త దినం యేసు క్రీస్తు సిలువ బల్యర్పణకు సాదృశ్యం, ఆయన దానిని నెరవేర్చాడు. మళ్లీ దాని అవసరం లేదు. అందుకే దేవునిచే తెర చించబడింది. దాని అవసరం ఇక ఎన్నిటికి లేదు.

ప్రత్యక్షతగుడారంలో వున్న ప్రతిదీ మనకోసం చేసిన యేసు బలియాగానికి సాదృశ్యంగా ఉంది (హెబ్రీ 9:11-14) ప్రత్యక్ష గుడారం, విశేషంగా కరుణాపీఠం, దేవుడు మానవుని కలుసుకునే చోటు నిబంధన మందసంపై మూతను కరుణాపీఠం అంటారు. పాతనిబంధనలో 26సార్లు క్రొత్త నిబంధనలో 4సార్లు ఆ పదం వాడబడింది (1యో 2:2; 4:10; హెబ్రీ 9:5; రోమా 3:21-25). 'కరుణాపీఠం' అనగా 'ప్రాయశ్చిత్తం' అనగా కప్పివేయుట. యేసురక్తం మన పాపాలను కప్పివేస్తుంది. ప్రత్యక్ష గుడారంలో కరుణాపీఠాన్ని రక్తం కప్పివేసినట్లుగా. పాపం యొక్క మూల్యం చెల్లించబడింది. కాబట్టి దేవుని ఉగ్రత చల్లారింది గనుక ఆయన సన్నిధికి స్వేచ్ఛగా రాగలిగాం. క్రీస్తే మన కరుణా పీఠము (హెబ్రీ 10:19-22).

సమస్తం రక్తం మీదే ఆధారపడి ఉంటుంది. కెరూబులు రక్తం వైపు చూస్తున్నట్లుగా అమర్చబడినది. దేవుని విమోచన ఉద్దేశ్యాన్ని బయలుపంచుటకు అవి ఆసక్తిని చూపిస్తాయి. వాటిని అవి అనుభవించలేవు గాని మనలో అవి చూస్తాయి. కెరూబులు దేవుని గురించి మనకు తెలియజేస్తాయి (1పేతురు 1:11-12; 1 కొరింథీ 4:9; ఎఫెసీ 3:10). దేవుడు మనపట్ల చూపే 'కరుణ'ను బట్టి అవి ఆశ్చర్యపడతాయి. అనారోగ్యమైన పాపులపట్ల దేవుడు తన మంచితనాన్ని కుమ్మరించడాన్ని కరుణాపీఠం చూపెడుతుంది.

యేసు రక్తం ద్వారానే మనం దేవుని చేరగలం నిర్దోషమైన రక్తం లేకుండా ఆయన సన్నిధికి వచ్చుటకు ప్రయత్నం చేస్తే పరిశుద్ధుడైన దేవుని ఉగ్రత అతని కబలిస్తుంది. 50 - 70 మంది ఆ విధంగా చనిపోయారు (1 సమూ 6:19-28). రక్తం లేకుడా కరుణ లేదు కేవలం తీర్పు. మేఘంలో ప్రత్యక్షగుడారం కదలికను దేవుడే నిర్దేషించాడు. రాత్రిపూట దేవుని సన్నిధి, పగటిపూట మేఘస్తంభము వారిని సంరక్షించించి ప్రత్యక్ష గుడారం చుట్టూ గుడారాలు వేసుకొని నివశించిన యూదా జాతి అంతయు మేఘము కదలిపోతున్నప్పుడు వారుకూడా కదిలిపోయిరి.

మోషేకు దేవుడిచ్చిన నమూన ప్రకారం కచ్చితంగా యూదులు స్థిరమైన ప్రత్యక్షగుడారాన్ని, దేవాలయాన్ని యెరూషలేములో నిర్మించారు. దావీదు పథకం వేసెను. సొలొమోను నిర్మించెను. ప్రాచీన ప్రపంచంలో అద్భుతంలో ఒకటి యెరూషలేము దేవాలయము మూడువందల సంవత్సరాల అనంతరం నెబుకద్నేజరు దానిని నాశనం చేసెను 70 ఏండ్ల అనంతరం ఎజ్రా బబులోను నుండి తిరిగి వచ్చి దేవాలయము పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టెను. 400 సంవత్సరా పాటు యూదులు ఆ దేవాలయాన్ని వాడుకున్నారు. తరువాత హేరోదు దానిని శృంగార దేవాలయముగా తీర్చిదిద్దాడు. వందసంవత్సరాలకే క్రీ.శ.700లో రోమా సామ్రాజ్యం వారిచే ధ్వంసం చేయబడింది. రాబోయే మహాశ్రమలకాలం అదే స్థలంలో దేవాలయం నిర్మించబడుతుంది, క్రీస్తు విరోధి వచ్చి తననే ఆరాధించాలని చెప్పువరకు యూదులు ఆ దేవాలయాన్ని వాడుకుంటారు. ఆర్మెగిద్దోనుకాలంలో అది ధ్వంసం చేయబడుతుంది. వెయ్యేండ్ల పాలనలో దేవుని సింహాసనము వెయ్యేండ్ల వరకు అక్కడ ఉంటుంది. యేసు భూమి మీదికి వచ్చినప్పుడు దేవుడు, మానవుడు కులుసుకునే చోటుగా మారాడు, దేవుడు మనుష్యుల మధ్య నివసించెను. "ఆయన శరీరధారియై

మన మధ్య నివసించెను (యోహాను 1:14). ఆయన శరీరధారియై "ప్రత్యక్షగుడారమై"య్యెను. ఆయన భూమిమీద ఉన్నప్పుడు యేసు ప్రత్యక్షగుడారం. ఆయనే దానిని నెరవేర్చెను. ప్రత్యక్ష గుడారంవలె భూమిమీద యేసు జీవితం తాత్కాలికమైనది. దీనత్వంతో కూడినది. సరళమైనది, దేవునిలోనే స్థలం, బల్యర్పణ స్థలం.

నేడు దేవుడు మానవ నిర్మితకట్టడాలలో నివాసం చేయడు. ఆయనను ప్రేమించి, ఆయనను రక్షకునిగా అంగీరించిన వారి హృదయాలలో నివాసం చేస్తాడు. మనమే ఆయన గుడారం నేడు (1కొరి 3:16-17; 6:19; 2 కొరి 6:16). ఆ విధంగా ప్రత్యక్ష గుడారం మనలను గురించి కూడా మాట్లాడుతుంది. మనమే ఆయన ప్రత్యక్షగుడారాలము. ఆయన రాజులైన యాజకులము (1పేతు 2:5; 9-10) మన జీవితాలలో దేవుని సేవించే ఆధిక్యత ఎంత గొప్పదో కదా!

దేవుడు ప్రత్యక్షగుడారాన్ని ఏ విధంగా సిద్ధపరచాడో, శ్రద్ధచూపించాడో దానిని గురించి ఆలోచించుము. ఆయన మహిమను బయలు పరచుటకు ఆయన ఏ విధంగా వాడాడో, భూమి మీద మనుష్యుల మధ్య ఏ విధంగా నివాసం చేశాడో దానిని గురించి ఆలోచించుము. అంతకంటె ఎక్కువగా దేవుడు మనలను సిద్ధపరుస్తాడు, శ్రద్ధ చూపుతాడు. నేడు మనకున్న ప్రత్యేక దీవెనను చూడండి!

## యాజకత్వం

'యాజకుడు' అనేమాట వినగానే నీకేమనిపిస్తుంది? ప్రత్యేకమైన దుస్తులు ధరించి మానవునికి, దేవునికి మధ్యవర్తి వహించేవాడనిపిస్తుంది? అలాగైతే నీ భావన సరైనదే. అన్ని మతాలలో యాజకులు వ్యవస్థ ఉంటుంది. అయితే ఇప్పుడు మనం చూడబోయేది ఇశ్రాయేలు ప్రజలకోసం బైబిలులో దేవుడు ఏర్పాటు చేసిన యాజకత్వం గురించి, మిగతా వన్నియు సాతాను నకిలీ యాజకత్వాలే.

దేవుని నుండి ధర్మశాస్త్రాన్ని తీసుకొని మోషే పర్వతం దిగి వస్తున్నప్పుడు ఇశ్రాయేలీయలంతా పాపంచేస్తుండగా ఒకలేవీ గోత్రం మాత్రం దేవునికి నమ్మకంగా ఉన్నందున వారిని దేవుడు యాజకులుగా నియమించెను. యాకోబుకు లేయాలకు పుట్టిన కుమారుడు లేవీ, అతని సంతానమే లేవీయులు. తరువాత కాలంలో లేవీయులు యాజకులకు సహాయపడుతూ ప్రత్యక్ష గుడారాన్ని మోస్తూ, అందలి వస్తువులను మోస్తూ సేవచేసేవారు. వారు ద్వార పాలకులు, సంగీత విద్వాంసులు, బలులను

సిద్ధపరచేవారు, శుభ్రంచేసేవారు, గుడారాన్ని మరమ్మతు చేసేవారు, బలిపీఠం మీద అగ్నిని రాజేసేవారు. 25–50 ఏండ్ల గల యువపురుషులు ఆ సేవలో నియుక్తులైయ్యే వారు. అందుకు వారు ప్రతిష్ఠపరచుకునే వారు. వారు సేవచేస్తుండగా గంగాళంలో వున్న నీళ్లతో శుభ్రంగా కడుకొనేవారు.

లేవీయులకు భూమి ఇవ్వబడలేదుగాని ప్రతి గోత్రము వారికియ్యబడిన భూభాగంలో వారికి సేవచేయుటకు వారి మధ్యలోనే నివాసం చేయుటకు నాలుగు పట్టణాలు వారికియ్యబడేవి. వారు ప్రజలు దేవునికిచ్చే దశమభాగాలలోంచి వారికి జీతభత్యాలు సమకూర్చేవారు. అంతేగాక బలులలో కొంతభాగం వారికే చెందేది. వారు ధర్మశాస్త్రాన్ని ఎత్తి వ్రాసి, బోధించి, దానిని పాటింపజేసేవారు, అంతేగాక యాజకులకు సహాయ సహకారాలు అందించేవారు.

లేవీయులలో నుండే యాజకులు నియమింపబడేవారు. లేవీయుడైన అహరోను సంతానంలోంచి వచ్చిన వారిని యాజకులుగా నియమించేవారు. పెద్దకుమారుని పెద్దకుమారుడు ప్రధాన యాజకుడు ప్రధాన యాజకునిగా మోషే దేవుని ఎంపిక అయితే సాకుచెప్పడం వలన అహరోనుకు ఆ అవకాశం దొరికింది. అయితే అహరోను అంతగా ఆ పనిని నిర్వర్తించలేకపోవుటచే తిరిగి మోషేకు ఆ పదవి దక్కింది. అహరోను ప్రధాన యాజకుడు, అతని కుమారులు, యాజకులు, నాదాబు, అబీహు దేవునికి అవిధేయులై దేవుని మార్గం నుండి తొలగిపోయిరి. అందుకే దేవుడు వారిని సంహరించెను. వారి తరువాత. ఎలీయాజర్, ఈతామార్ ఆ పదవిలోకి వచ్చిరి. కుంటివారు, అంగవైకల్యం గలవారు యాజకులుగా ఉండుటకు అనర్హులు. 30–50 సంవత్సరాల వయస్సు గలవారు యాజకులుగా పనిచేయవచ్చును. ముప్పై సంవత్సరాలలోపు వయస్సుగలవారు బాధ్యతను నిర్వర్తించుటకు అనర్హులు. వారు ప్రజల మధ్యలోనే నివాసం ఏర్పరచుకొని జీవించేవారు. ప్రజలు ఇచ్చే దశమభాగాలు, ఆహార పానీయాలమీద వారు జీవించేవారు. వారు ముందుగా గంగాళంలో వున్న నీటిలో తమకు తాము శుద్ధిచేసుకోవాలి. వారు బలిపశువు తలమీద తమ చేతులను ఉంచాక అది బల్యర్పింపబడుతుంది. దాని రక్తాన్ని బలిపీఠం కొమ్ములకు అంటించాలి. యాజకులు తెల్లని దుస్తులు ధరించి నూనెతో అభిషేకించబడాలి. బలి రక్తాన్ని వారు కుడిచేతికి, చేతికి, కాలికి అంటించుకోవాలి, ప్రభువుకు సంపూర్ణ సమర్పణకు ఇది గుర్తు.

యాజకుల దుస్తులు తెల్లటి వస్త్రములచే తయారు చేయబడినవే. అయినా ప్రధాన

యాజకుని దుస్తులు, ఎరుపు, నీలం, వంకాయరంగుతో చేయబడాలి. ఎఫోదును ధరించి దేవునికి మనిషికి మధ్యవర్తిగా వ్యవహారించే వాడు వాటిలో ఊరీము, తుమ్మీములు ఉండేవి. ప్రధాన యాజకుడు దేవునికి మానవునికి మధ్యవర్తి. జెకర్యా ధూపం వేస్తుండగా దేవుని దూత వచ్చి బాప్తిస్మమిచ్చు యోహాను నీ భార్యకు పుట్టబోవుచున్నాడని చెప్పినప్పుడు దీపస్తంభము మీద ప్రమిదలను సరిచేస్తూ, సముఖపు రొట్టెల బల్లను అమర్చుతూ ఉండెను. యాజకుడు బలిపీఠం మీద అగ్నిని రాజేస్తుండాలి. కుష్ఠ రోగులలో దేవుడు బాగుచేస్తే పరీక్షచేసి తరువాత వారిని పవిత్రులుగా ప్రకటించడం, లేవీయులు తీర్చలేని పంచాయతీ ఏదైన వుంటే యాజకులు తీర్చేవారు, ధర్మశాస్త్రాన్ని బోధించి, ఆచరణలో అమలుపరచేవారు యాజకులు. బంగారు ధూపం వేదికమీద ధూపం వేసే బాధ్యత యాజకులది.

ప్రత్యక్షగుడారం మరియు దేవాలయం విషయంలో సమస్తం ఏ విధంగా సత్యమో అదే విధంగా యాజకత్వం కూడా యేసును గురించి బోధిస్తుంది. యేసు మన ప్రధాన యాజకుడు (హెబ్రీ 3:1, 4:14). యూదా ప్రధాన యాజకుడు రక్తాన్ని కరుణాపీఠం మీద ఏ విధంగా చల్లుతాడో అదే విధంగా యేసు మన పాపముల నిమిత్తం తన స్వరక్తాన్ని ప్రోక్షించాడు (1 పేతు 1:18–19). యేసు మన మధ్యవర్తి, దేవుని ప్రజలతో, ప్రజలను దేవునితో కలిపేవాడు (1 తిమో 2:5–6; హెబ్రీ 4:14–16). పాపానికి తానే బలిగా అర్పింపబడిన అద్భుతమైన దయగల మన ప్రధాన యాజకుని ఇచ్చినందుకు మనం దేవునికి వందనాలు చెల్లించాలి. పాత నిబంధన యాజకత్వాన్ని యేసు సంపూర్ణంగా నెరవేర్చాడు. కాబట్టి పాతనిబంధనలో వున్న యాజకత్వం యేసు మన ప్రధాన యాజకుడని మాట్లాడుతుంది. అలాగైతే ఆయన క్రింద పనిచేసే యాజకులు ఎవరు? మన మందరం! విశ్వాసులందరూ యాజకులే (1 పేతురు 2:4–5). ఆదాము మొదలుకొని ప్రతి ఒక్కరు తమ స్వంత యాజకులే, వారు దేవునికి బలులనర్పించారు. తరువాత యాజకత్వపు బాధ్యత కుటుంబ యజమానికి అప్పగించబడింది; నోవహు, అబ్రాహాము మొదలగువారు.

సీనాయి పర్వతం తరువాత, లేవీ గోత్రానికి తరువాత అహరోను కుటుంబానికి అప్పగించబడింది. ఇప్పుడు, సంఘం యుగంలో దేవుని దృష్టిలో తిరిగి జన్మించిన ప్రతి విశ్వాసి కూడా యాజకుడే. మన జీవితం, సాక్ష్యం ద్వారా మానవునికి దేవునికి మధ్య మధ్యవర్తిత్వాన్ని వహించే గొప్ప ఘనతను, ఆధిక్యతను దేవుడు మనకు ఇచ్చాడు! అదే విధంగా ప్రార్థన విజ్ఞాపణ ద్వారా మానవుని ప్రతినిధులుగా దేవునితో

విన్నవించుకునే భాగ్యాన్ని ఇచ్చాడు.

మనం కూడా దేవుని కుటుంబంలో జన్మించుట ద్వారా పుట్టుకుతోనే యాజకులం. రక్షింపబడినప్పుడు యాజకులుగా పనిచేయుటకు మనం శుద్ధిచేయబడి, ప్రతిష్ఠచేయబడినాం. మన పాపములను అనుదినం ఒప్పుకొనుట ద్వారా అనుదినం మన మురికిని కడుక్కొని పవిత్ర పరచబడుచున్నాం (1 యోహాను 1:9). ఆ తరువాత తెల్లని వస్త్రములను ధరించి ఆయన దృష్టిలో మన పవిత్రతను చూపించుచున్నాం. అంతేగాక మనం పరిశుద్ధాత్మ అనే తైలముతో అభిషేకించబడాం కూడా. మన కుడి చెవి, చేయి మరియు కాలు పై రక్తం కాక, యేసు రక్తంచే మనం కప్పబడియున్నాం. ఆయనకు మన అవసరత కొద్దీ ఆయనను సేవించుటకు మనం అందుబాటులో ఉన్నాము. ఒకరినొకరు సేవచేసుకొనుట ద్వారా మనం దేవుని సేవిస్తున్నాం ఒకరి భారాన్ని ఒకరు భరించాలని దేవుడు మనలను కోరుతున్నాడు (గలతీ 6:2). ఉద్వేగాల విషయంలో ప్రోత్సహిస్తూ (సంఖ్యా 6:22-27), ఒకరికొరకు ఒకరు విజ్ఞాపన చేసుకుంటూ (కొలొ1:3; 2 థెస్స 1:11), పాపంలో ఉన్నవారిని ప్రేమపూర్వకంగా హెచ్చరిస్తూ (నిర్గమ 32-25-29; 2 దిన 26:16-21; గలతీ 6:1) ఉండాలి.

నీవు యాజకుడవే, నేను యాజకుడనే ఎంత గొప్ప ఆధిక్యతో! మనం మరొకరి ద్వారా దేవుని చేరుకోవలసిన అవసరం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు మనంతట మనమే నేరుగా ఆయన యొద్దకు వెళ్లగలం. ఇతరులను గురించి దేవునితో మాట్లాడగలం. ఆయన సన్నిధిలో ఎప్పుడైన మనం కనబడవచ్చును. పాత నిబంధనలో సంవత్సరానికి ఒక్కసారే ప్రధాన యాజకుడు దేవుని సముఖంలో కనబడేవాడు. భయంతో, వణుకుతో యేసు సిలువలో తన పనిద్వారా అతిపరిశుద్ధ స్థలానికి పరిశుద్ధస్థలాకి మధ్యవున్న తెరను చించాడు. యేసు యాజకులం మనకు ఎంతటి ఘనత, ఆధిక్యత!

## యేసు రాకడ ముందు రక్షణ

యేసుకంటె ముందు పుట్టిన వారు లేదా యేసును గురించి వినని వారి సంగతేమిటి. వారికి కూడా రక్షణ అందుబాటులో ఉందా? ఒకవేళ ఉంటే ఎలాగు? మొదట స్పష్టంగా తెలుసుకోవాలిసిందేమిటంటే, రక్షణ కేవలం యేసులోనే లభ్యం (యోహాను 14:6; అ.కా.4:12; 1 తిమోతి2:15) మరో మార్గంలేదు, వ్యక్తిద్వారాగాని, మతం ద్వారాగాని లేదు. కేవలం యేసు ద్వారానే పరలోకాన్ని చేరుకోగలం. అయితే యేసును

గురించి ఎన్నడు వినని వారి సంగతి ఏమిటి?

ప్రతి వ్యక్తి దేవునికి జవాబుదారి, యేసు నామాన్ని వారు విన్నా, వినకపోయినా (రోమా 1:18–32; 3:23). దేవుని నుండి నిత్య వేర్పాటుకు వారు బాధ్యులు (రోమా 6:23). ఆయన వారి పాపాలకు పరిహారం చెల్లించాడు. వారు ఆయనను గురించి వినినా, వినకపోయినా (యోహాను 4:42; 1 యోహాను 2:22). ఎవరైతే ఆయన చెల్లించిన పాపపరిహారాన్ని తృణీకరిస్తారో, వారు నరకంలో దేవుని ఉగ్రత నిత్యం భరించాల్సి ఉంటుంది (యోహా 3:16,36; ప్రకటన 20:15).

క్షమా సువార్తను వినుట ద్వారానే రక్షణ (రోమా 10:13–14). దేవుడు న్యాయవంతుడని మనకు తెలుసు కాబట్టి న్యాయం కాని దేనిని మనం చేయం (ఆది 18:25; రోమా 2:11). అందరూ నరక పాత్రలే, పరలోకానికి వెళ్లే అర్హత ఎవ్వరికి లేదు. కేవలం యేసు ద్వారానే పరలోక ప్రవేశం (ఎఫెసీ 219). అయితే యేసును గురించి వినకుండానే ఒకరిని బాధ్యులనుగా దేవుడు ఎలా చేస్తాడు!

**పాత నిబంధన లేనివారి సంగతి?**

మొదట, పాతనిబంధనలు ఆయన లిఖితవాక్కుల ద్వారా దేవుని గురించి ఎరుగని వారి సంగతిని చూద్దాం. ఇశ్రాయేలీయుల సృష్టికర్తయైన దేవుని గురించి వారు విని ఉండకపోవచ్చును. గాని దేవుడున్నాడనే విషయాన్ని వారి మనస్సాక్షి తేటపరుస్తుంది (రోమా 1:19; 32; 2:15; ప్రసంగి 3:11). దేవుడున్నాడనే విషయాన్ని చెప్పే సాధనం ప్రతి ఒక్కరిలో ఉంది. అయితే ఆ విషయానికి చెవియొగ్గడు లేదా పెడచెవిని పెట్టడం వారి ఇష్టం. అంతేగాక దేవుడు తన నిత్యశక్తిని, దైవిక స్వభావాన్ని ప్రకృతి ద్వారా బయలుపరిచాడు. సృష్టిదానిని స్పష్టం చేస్తుంది(రోమా 1:20). కాబట్టి దేవుని ఉనికిని గురించిన మౌలిక విషయాలను తెలుసుకున్న తరువాత బాధ్యత అతని మీదే ఉంటుంది. ఒకవేల ఒక చీకటి గుహలో నీవు త్రోవ తప్పిపోతే, ఒకవైపు నుండి ఒక చిన్న దీపకాంతి నీకు కనబడితే దానిని అనుసరించి చీకటి గుహనుండి బయటపడకుండా అక్కడే ఉండిపోతే బాధ్యత ఎవరిది? నీదే అవుతుంది. మన హృదయంలో ప్రకృతిలో దేవుడు తన చిన్న వెలుగును ప్రకాశింపచేశాడు. వాటిని నీవు అనుసరించాలి.

కాబట్టి రక్షణ పొందుటకు అవసరమైనవి ఏమిటి? తాను దేవుని గురించి తెలుసుకున్న వాటికి చెవియొగ్గాల్సి ఉంది. మళ్లీ నేను పునరుద్ఘాటిస్తున్నాను. దేవుని గురించి ఒకనికేమి తెలుసునో దానిని బట్టి తన జీవితాన్ని మల్చుకోవాల్సి ఉంది.

చిన్న బిడ్డలు సహితం తమ హృదయాలను దేవునికి సమర్పించవచ్చును. దేవుడున్నాడనే వాస్తవాన్ని నమ్మితేచాలు, దేవుని గురించి పూర్తిగా తెలుసుకోవలసిన అవసరం లేదు. యేసు నామాన్ని వినకపోయినా, పాతనిబంధనను కలిగిఉండకపోయినా దేవుడున్నాడనే విషయాన్ని గ్రహించిన ప్రతి ఒక్కరూ దేవునికి తమ హృదయాలను సమర్పించవచ్చును.

అందరూ రక్షింపబడాలనే దేవుని కోరిక (1 తిమో 2:4; 2 పేతురు 3:9). తమ ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి ఆయనను వెదకు వారికి దేవుడు స్వాగతిస్తాడు (యెహె 34:11; లూకా 19:10). తన సృష్టికర్తయైన దేవుని వాస్తవాన్ని ఒక వ్యక్తి అంగీకరించినప్పుడు ఆయనను గురించి తెలుసుకొనుటకు సిద్ధపడతాడు. ఒక దూత ద్వారా దేవుడు ఆ వ్యక్తికి మరింత తెలియజేస్తాడు (అపొ.కా. 16:6–10). సహజాతీత స్వప్నం ద్వారా అంతరంగిక ప్రత్యక్షతను అనుగ్రహిస్తారు. దేవుని వాగ్దానం ఇంకా నిజం. “అయితే అక్కడి నుండి నీ దేవుడైన యెహోవాను, మీరు వెదకిన యెడల నీ పూర్ణ హృదయముతోను పూర్ణాత్మతోను వెదకునప్పుడు ఆయన నీకు ప్రత్యక్షమగును” (ద్వితీ 4:29).

ఆయన వైపు మరలుటకు ఇష్టపడని వారు అజ్ఞానం వలనకాదు ఎందుకంటే వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది (రోమా 1:19–20). వారు ఆయనకు స్పందించకుండా ఉంటే ఆయనను తిరస్కరించిన దోషాన్ని మూటగట్టుకుంటారు (రోమా 1:21–23). సత్యాన్ని మనుష్యులు తిరస్కరించవచ్చును (రోమా 1:18). దేవుని ఘనపరచకుండా ఉండవచ్చును (రోమా 1:21). అందుకు భిన్నంగా విగ్రహారాధనకు మరల వచ్చును (రోమా 1:23). మీరు దేవుని నీతి ప్రమాణాన్ని నిర్లక్ష్యం చేయవచ్చును గాని అలా చేసినందుకు వారు దేవునికి జవాబుదారులే (రోమా 1:24–32). అయితే తీవ్రమైన విషయం ఏమిటంటే, ఒకరు దేవుని తిరస్కరించినట్లయితే ఆయన వారిని తిరస్కరించును (రోమా 1:4–32).

ఇలా చేయుట ద్వారా దేవుడు న్యాయంగా వ్యవహరించుట లేదని అనుకోవద్దు (రోమా 2:1–16). దేవుడు న్యాయవంతుడు ఆయన తనకు తాను మనుష్యుని అంతరంగంలో (హృదయం/మనస్సాక్షి) బయలు పరచుకుంటాడు. బాహ్యంగా ప్రకృతిలో బయలుపరచుకుంటాడు. మానవుడు చేయవలసిందల్లా సత్యాన్ని అంగీకరించి సృష్టికర్తను గుర్తించడమే. దేవుడు ఒక వ్యక్తికి అధికంగా బయలుపరచుకోవచ్చును లేదా బయలు పరచుకోకపోవచ్చును గాని తనకు తెలిసినంత మట్టుకు దేవుని గుర్తిస్తే, అంగీకరిస్తే ఆయన అతనిని క్షమించి రక్షిస్తాడు. ఇంతకంటె

న్యాయమైన చర్య ఇంకోటి ఉందా?

పాత నిబంధన గలవారు విషయము అయితే, పాతనిబంధనలో మరింత స్పష్టమైన ప్రత్యక్షత గలవారి సంగతేమిటి? వారు యేసుకంటె ముందే జీవించారు. భవిష్యత్‌కు సంబంధించి ప్రవచనాలను కలిగి ఉన్నారు. రక్షింపబడుటకు వారి ప్రమాణం ఏమై ఉంటుంది? ఇంతకు ముందే చెప్పుకున్నట్లు వారి కివ్వబడిన ప్రత్యక్షతకు పూర్తి విదేయత చూపి అంగీకరించాలి. చూడండీ, రక్షణ కొరకు ఆధారం ఎప్పటికైనా క్రీస్తు యొక్క మరణమే. ఎవరి పాపాలనైనా దేవుడు క్షమించే విధానం అదే. ఎందుకంటే సిలువమీద యేసు పాపపరిహారాన్ని చెల్లించాడు. మరోమార్గం లేదు. దేవుని యందు విశ్వాసముంచడమే రక్షింపబడుటకు ఇష్టపడే వ్యక్తి చేయవలసింది. బైబిలు చరిత్ర ద్వారా వచ్చే మార్పు ఏమిటంటే విశ్వాసంలో గుణం కనబడుతుంది. దేవుడు ఒక వ్యక్తికి బయలుపరచిన దానికనుగుణంగా ఉంటుంది. ఎవరికైతే లిఖితమైన దేవుని ప్రత్యక్షత లేదో వారి విశ్వాస సారం సార్యభౌముడైన సృష్టికర్త దేవుని గురించిన అవగాహన. ఉదాహరణకు, ఆదాము పాపాన్ని, దోషాన్ని కప్పుటకు, నిర్దోషమైన రక్తం ప్రోక్షించాలనే విషయాన్ని అర్థం చేసుకున్నారు. వారి పాపాలను తొలగింపబడాలని దేవుని పట్ల తమ విశ్వాసాన్ని చూపించుటకు ఆదాము సంతానం బలులను అర్పించింది.

ఇప్పుడు దేవుడు మోషేకు సీనాయి పర్వతం మీద ధర్మశాస్త్రాన్ని ప్రత్యక్షపరచి నందువలన దేవుడు ఎలాంటివాడో, ఆయన వారి నుండి ఏమి ఆశిస్తున్నాడో లోతైన ప్రత్యక్షతను వారు కలిగి వున్నారు. దేవునియందలి వారి విశ్వాసాన్ని బయలుపరచుటకు వారు నిర్గమకాండం, లేవీకాండంలో పేర్కొనబడిన శాసనాలను, ఆజ్ఞనలను, కట్టడాలను అనుసరించు వాడుకొనుటకు నేర్చుకున్నారు. వీటిని పాటించుట ద్వారా వారు రక్షింపబడలేదు ఎందుకంటే రక్షణ ఉచిత వరం (ఎఫెసీ 2:8-9). అయితే దేవుని అనుసరించుటకు అంతరంగంలో కలిగే ఆ కోరికను వారు బాహ్యంగా చూపించారు. క్రియలులేని విశ్వాసం వ్యర్థం (యాకోబు 2:14-20). వారు చేస్తున్న వాటియందు విశ్వాసముంచడం ద్వారా రక్షణ కలుగులేదుగాని చేయమని చెప్పిన దేవుని యందు వారు విశ్వాసముంచారు. వాస్తవానికి ధర్మశాస్త్రము రక్షణ తేలేదు. దానిని ఎంత చక్కగా పాటించినప్పటికీ రక్షణ పొందుటకు అది ఉద్దేశింపబడలేదుగాని మానవునికి తన పాపాన్ని చూపించి దేవుని దృష్టిలో నీతిమంతునిగా ఉండుట ఎంతటి అసాధ్యమో చూపించుటకే ఉద్దేశించబడినది (గలతీ 3:14-24). ఆయన


ధర్మశాస్త్రంలో చూపినట్లు, నేడు మన విశ్వాసము దేవుని యందు మన నమ్మకాన్ని చూపెట్టుటలేదు, నేడు మనం కృపక్రింద ఉన్నాం! ఉచితమైన రక్షణను సమకూర్చుటకు కృపగల దేవునియందే మనం విశ్వాసముంచుచున్నాం (ఎఫెసీ 2:8–9). నూతన నిబంధన క్రింద వున్న వారికి ఇవ్వబడినట్లే పాత నిబంధన క్రింద ఉన్నవారికి కూడ కృప ప్రత్యక్ష పరచబడింది. మానవుని హృదయం ఘోరమైన వ్యాధిగలది (యిర్మీ 17:9). మన స్వనీతికార్యాలు దేవుని దృష్టిలో మురికి గుడ్డలాంటివి (యెష 64:6). దేవుడు పరిశుద్ధుడు గనుక పాపభూయిష్టమైన మనుష్యుల నుండి వేరుగా ఉండాలి. మానవుడు దేవుని చేరుకోలేడు. మానవుని చేరుటకు దేవుడే చొరవ చూపాల్సి వుంది (యెషయా 59:1–2). నిర్దోషమైన తన రక్తాన్ని చిందించుట ద్వారా యేసు క్రీస్తు దేవునికి మానవునికి మధ్యవర్తిగా వ్యవహరించాడు (లేవీ 17:11). జంతువుల రక్తం పాపాన్ని ప్రాయశ్చిత్తం చేయలేదుగాని పాపరహితమైన దైవ మానవుని బలిమాత్రమే పాపపరిహారాన్ని చేయగలదు (యెషయా 53:1–2).

కాబట్టి పాతనిబంధనలోని విశ్వాససారం ఏదనగా రాబోయే మెస్సీయా యందు నమ్మిక ఉంచడం. ఆయన భూలోక నామం 'యేసు' అనే సంగతి వారికి తెలియదు. అయితే అది సమస్యకాదు రాబోయే మెస్సీయా యందు విశ్వాసముంచడమే కీలకాంశం. దేవుడే వారి పాపాలకు ప్రాయశ్చిత్తాన్ని ఏర్పాటు చేస్తాడు. అందుకు మెస్సీయా బలికావలసి వచ్చింది (దానియేలు 9:20). అది మహాశ్రమ, వేదన కాలంతోనే అంశము (కీర్తనలు 22:1–31). దేవుడు బయలుపరచిన సత్యము ఇది. పాతనిబంధనలో వున్నవారు విశ్వాసముంచాల్సినది దీని మీదే (ఆది 15:6).

## ప్రజల నిరంతర వైఫల్యం

దేవుడు తన ప్రజలకు తన గురించి బోధించినప్పటికీ, ప్రజలు దేవునికి నిత్యము అవిధేయులౌతూ వచ్చారు. మోషే ధర్మశాస్త్రాన్ని తెచ్చుటకు సినాయికొండ మీద ఉన్నప్పుడు వారు బంగారు లేగదూడను చేసుకొని పాపం చేశారు (నిర్గమ 32). మోషేమీద ఫిర్యాదు చేసి,సణుగుకొన్నారు ( నిర్గమ 15:29; 16:2, 7–9, 12; 17:3; సంఖ్య 14:2–27–29, 36; 16:11; 41; 17:5, 10). ఆజానుభాహులకు భయపడి వారు వాగ్దాన భూమిలోకి ప్రవేశించుటకు విషలమైయ్యారు (సంఖ్యా 13, 14 అధ్యా) వారి పాపాన్నిబట్టి వారు 40 ఏండ్లు అరణ్యంలో తిరుగులాడాల్సివచ్చింది (సంఖ్య 32:13). తన కోపమనే పాపాన్ని బట్టి మోషే సైతం భూభాగంలోకి ప్రవేశించలేక పోయాడు (సంఖ్యా 20; ద్వితీయో 32:48–52).

# 10. యెహోషువ




**ముఖ్య సంఘటనలు:** వాగ్దాన భూమిని స్వాదీనపరచుకొనుట

**ముఖ్య ప్రజలు:** – యెహోషువ, పండ్రెండు గోత్రాలు


**బైబిలు గ్రంథం:** యెహోషువ

**బైబిలు వచనం:** యెహోషువ 1:2–3

"కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యోర్దాను నది దాటి నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకు ఇచ్చుచున్నాను."

**కాలము :** క్రీ.పూ. 1400

**ఈ కాలంలో ప్రపంచ సంఘటనలు:** భారతదేశము ఆర్యన్‌లచే ఆక్రమించబడింది. వారు హిందు మరియు సింధు నది లోయలో స్థిరపడ్డారు. వేదాలు ఈ కాలంలోనే వ్రాయబడినవి. తరువాత భారతదేశంలో హరప్ప సంస్కృతి.







మోషే చనిపోగానే దేవుడు ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన భూమిలోకి నడిపించుటకు యెహోషువను ఎంచుకొనెను. అయితే మోషేలా ప్రత్యేకమైన విద్యగాని, గొప్పవరాలుగాని యెహోషువకు లేవు. అయితే తన జీవితాంతం దేవునికి నమ్మకంగా ఉండెను. దేవునికి

అందుబాటులో ఉండెను. అక్కడున్న కనానీయులను ఓడించి వాగ్దాన భూమి జయించి ఇశ్రాయేలీయులను అందులోకి తీసుకొనిపోయే బాధ్యతను దేవుడు యెహోషువకు అప్పగించెను.

**యుద్ధ సమయం అది-** వారికి దేవుడు వాగ్దానం చేసిన భూభాగాన్ని దేవుని ప్రజలు స్వాధీనపరచుకునే సమయం అది. అదే మాదిరి మనది కూడా ఆధ్యాత్మికపోరాటమే. ఈ పోరాటం ఏదోను తోటలో ఆరంభమైంది (ఆది 3:15), అది యేసు తిరిగి వచ్చి ఈ భూమి మీద తన రాజ్యాన్ని స్థాపించేంత వరకు కొనసాగుతుంది. ఈ పోరాటం బైబిలులోని ప్రతి పేజీలో ఉంది గనుక ఈ మౌలిక సత్యాన్ని మనం మరచిపోకూడదు. ఆయన ప్రజలు నమ్మకంగా ఆయనను అనుసరించి, విధేయత చూపినప్పుడు దేవుని శక్తి వారికి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఇదే సత్యం నేడు కూడ మన జీవితంలో నిజం.

## యెహోషువను కలుసుకొనుము

క్రైస్తవ జీవితం ఒక పోరాటం. ఎప్పటికీ ఈ వాస్తవాన్ని యెహోషువ జీవితంలో కూడా మనం చూస్తాం. తన కాలంలో ఆయన అనేక యుద్ధాలు చేశాడు. దేవుని కోసం జీవించుటకు ఇష్టపడేవారందరూ పోరాటం చేయవలసిందే. ఆ కాలంలో ఐగుప్తువారితో, కనానీయులతో వారు పోరాటం చేశారు. ఈనాడు మనం దేవుని శత్రువులతో పోరాడుతున్నాం. అంతేగాదు మనలో వున్న పాత స్వభావంతో పోరాడుచున్నాం (స్వార్థం, గర్వం). అంతేగాక దేవరహిత లోకవ్యవస్థతో పోరాడుచున్నాం. యెహోషువ వ్యతిరేకంగా వాడబడిన ఆయుధాలు కత్తులు, బాణాలు, బాకులు, ఈనాడు మనకు వ్యతిరేకంగా వాడబడే ఆయుధాలు లోభం, స్వార్థం, కామం, కోపం, గర్వం, భయం. ఆయన భౌతికంగా వేటినైతే అనుభవించారో మనం ఆధ్యాత్మికంగా అనుభవిస్తున్నాం (1 కొరింథీ 10:11, రోమా15:4).

మనం పోరాడే పోరాటం నిజానికి దేవునికి సాతానుకు మధ్య జరిగేది. భూమి మీదే పోరాటం దేవుని ఓడించలేక దేవుని ప్రజల మీద దాడి చేయుటతో ఏదేను తోటలో ప్రారంభమైంది. ఆదాము, హవ్వ మీద దాడి ఆ తరువాత కయీను మీద దాడి జరిగింది. దేవుడు జలప్రళయం ద్వారా అందరిని తుడిచివేసేదాక అది దారితీసింది. ఒక నోవహు, అతని కుటుంబం మాత్రమే మిగిలించి. జల ప్రళయం తరువాత సాతాను ప్రజల వెంట పడ్డాడు. బాబేలు గోపురాన్ని నిర్మించేలా ప్రజలను

రెచ్చగొట్టాడు. అప్పుడు దేవుడు ఒక వ్యక్తిని ఏర్పరచుకొని అతని ద్వారా ఒక జాతిని ఏర్పరచి, వారి ద్వారా తన్నుతాను లోకానికి బయలు పరచుకోవాలనుకున్నాడు. ఆ వ్యక్తే అబ్రాహాము ఆయన కూడా గాయపరచబడెను. ఇస్సాకు, యాకోబు, యోసేపు వీరందరు సాతాను దాడికి గురైనవారే. ఆఖరికి నూతన జాతి ఐగుప్తు చెరలోకి వెళ్లింది. ఐగుప్తు (లోకానికి సాదృశ్యం) ఫరోచేతిలో (సాతాను) నిస్సహాయులైన బానిసలు. పస్కా గొఱ్ఱెపిల్ల నిర్దోషమైన రక్తము ద్వారా దేవుడు చొరవచూపి వారికి విడుదల కలుగజేశాడు. (పస్కా గొఱ్ఱెపిల్ల సిలువ మీద యేసు చేసిన బలియాగానికి సాదృశ్యం). ఎఱ్ఱ సముద్రం యొద్ద దేవుడు వారి సైన్యాన్ని ఓడించాడు (ఆయన పునరుత్థాన బలానికి సాదృశ్యం). విశ్వాసులందరూ ఈ పోరాటంలో ఉన్నారు. ఐగుప్తులో యూదులు ఎలాంటి పోరాటం చేయలేదు వారు నిస్సహాయులు, ఎదురాడుటకు శక్తిహీనులు. వారు ఐగుప్తును విడిచి పెట్టగానే పోరాటం ఆరంభమైంది. మన విషయంలో ఇది నిజం.

ఐగుప్తులో యెహోషువ ఒక బానిసగా జన్మించాడు. పస్కాను, ఎర్రసముద్రం గుండా సాగిన ప్రయాణాన్ని యెహోషువ జ్ఞాపకం పెట్టుకున్నాడు. దేవుని అద్భుత విడుదలను కన్నులారా చూశాడు. యెహోషువ అనగా “యెహోవాయే రక్షణ” గ్రీకు భాషలో ‘యేసు’ అని అర్థం. ఫరోసైన్యంలో ఒక సైనికుడు. అందుకే అమాలేకీయులపై (శరీరానికి సాదృశ్యం) పోరాటానికి యూదులకు నాయకత్వం వహించుటకు మోషే యెహోషువను ఎన్నుకున్నాడు.

ఆయన పక్షాన మనం ఉన్నప్పుడు దేవుని శత్రువులే మన శత్రువులు, ఒక్కసారి జయించజాలమనిపించ వచ్చును. యూదులు అరణ్యంలో 40 ఏండ్లు అటు ఇటు తిరిగారు. ఎందుకంటే వాగ్దాన భూభాగంలో ఆజాను బాహులు ఉన్నారని వేగులవారు చెప్పినందు వలన భయపడ్డారు. ఎప్పుడైతే పాతతరం చనిపోయిందో, క్రొత్త తరాన్ని వాగ్దాన భూమిలోకి నడిపించుటకు దేవుడు యెహోషువను ఎన్నుకున్నాడు (యెహోషువ 1:1). గొప్పనాయకుడైన మోషేను అనుకరించడం అంత తేలికకాదు. యెహోషువకు తనవల్ల అయ్యేపని కాదు. దేవుడు యెహోషువకు సామర్థ్యాన్ని కలిగించి విజయపథంలో నడిపించెను. విజయం సాధించడానికి యెహోషువ సంపూర్ణంగా దేవుని మీదే ఆధారపడ్డాడు. భూమిని ఇస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. అయితే విశ్వాసంలో వారు ముందుకు సాగాల్సివుంది (యెహోషువ 1:2).

"... మీరు అడుగుపెట్టిన ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను" (యెహో 1:34; ద్వితీ 11:24; ఆది 12:17) భూమి వారిదేగాని వారు అందులో అడుగుపెట్టాలి. అక్కడ అప్పటికే నివాసం చేస్తున్న కనానీయులు వారిని నిరోధించుటకు సాయశక్తుల పోరాడారు.

అదృష్టవశాత్తు దేవుడే వారి పక్షాన యుద్ధం చేస్తానని చెప్పాడు. వారికి విజయం తథ్యం చేసెను (యెహో1:5). మీకు నేను తోడైయుందును అని దేవుడు వాగ్దానం చేశాడు (ఆది 28:15; రోమా 8:38-39; నిర్గమ 33:14) కాబట్టి మనం భయపడాల్సిన అవసరం లేదు. (యెహో 31:6; కీర్త 118:6; 23:4; యెష 41:10; ద్వితీ 31:6; మత్త 14:27) అన్ని విషయంలో విధేయత చూపాలి అని దేవుడు మననుండి ఆశిస్తున్నాడు. అనుకోండి! (యెహో 1:7-8). ఎందుకనగా అవిధేయత ఆయన అధికారం, సంరక్షణ నుండి మనలను దూరంచేస్తుంది. "నిబ్బరము కలిగి ధైర్యముగా ఉండుము, దిగులు పడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో, నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుందును" (యెహో 1:9). మన ప్రతి అక్కరను తీర్చుతానని దేవుడు వాగ్దానం చేశాడు (కీర్తన 84:11; 23:1-3; ఫిలి 4:19; హెబ్రీ 13:5) ఆయన మనలను నడిపిస్తాడు (కీర్త 48:14; 32:8; సామె 3:5-6), ఆయన మనకు శక్తినిస్తాడు (ఫిలి 4:13; 2 కొరి 12:9; ద్వితీ 33:25; యెష 40:29). మన పోరాటంలో కూడా విజయాన్ని వాగ్దానం చేశాడు (1 కొరింథీ 10:13). మనం కేవలం ఆయన వాక్యం నందు నమ్మకం ఉంచి, ఆయన బలాన్ని ఆశ్రయించాలి.

కాబట్టి మనం పోరాటం చేయాల్సివచ్చినప్పుడు యెహోషువ పోరాటం నుండి మనం నేర్చుకోవాలి. ఆయనది భౌతికమైనది, మనది ఆధ్యాత్మికమైనది (ఎఫె 6:12). దేవుని బలంతో పోరాడాలి, ఆయన కవచాన్ని ధరించాలి (ఎఫెసీ 6:10-17) అప్పుడే, అప్పుడు మాత్రమే యెహోషువ విజయం సాధించినట్లే మనం సాధించగలము. యెహోషువ విజయం సాధించినట్లే మనం సాధించగలము. యెహోషువ గ్రంథం పోరాటాల జయాల గ్రంథం. అయితే దేవుని వాగ్ధానాలలో ఆరంభమగును.

విజయం వెంటనే రాదు; జీవితాంతం పోరాడితేనే కలుగును. దేవుడు యెహోషువకు ఈ విషయాన్నే బోధించాడు. పోరాటాన్ని ఆపకుండా

కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఏదీ జరిగినా నమ్మకంగా దేవుని సేవిస్తూ ముందుకు సాగాలి. అంత తేలికగా నేర్చుకునే పాఠం కాదు. ఎందుకనగా ఓపిక మానవులకు సహజ లక్షణం కాదు. దేవుడు నీకు ఓపిక, సహనాన్ని నేర్పిస్తున్నాడా? నీవు ఎలాగు ముందుకు సాగుచున్నావు? బహుశా యెహోషువా కథ నీకు తోడ్పతుడునే. యెహోషువా ఐగుప్తులో పెరిగాడు. ఆయన జీవితంలో మొదటి నలభై సంవత్సరాలు దేవుని విడుదల కోసం వేచిచూస్తూ బానిసగా బ్రతికాడు. విడుదల కలిగిన తరువాత కూడా వాగ్దాన భూభాగంలోకి అడుగుపెట్టుటకు మరో 40 సంవత్సరాలు ఎదురు చూడాల్సివచ్చింది. అనగా మరింత ఓపిక అవసరం చివరికి, యొర్దాను నదిని దాటిన ఐదు సంవత్సరాలకు భూభాగాన్ని ఆక్రమించుకొనుటకు ఆరంభించాడు.

కనానులో స్థిరడిన వారిని ఓడించుట ఎంతో కాలము పట్టింది. దేవుడు వారికి ఓపికను, సహనాన్ని బోధిస్తూ ఉండెను. ఒక ప్రాంతం మీద విజయం సాధించి మరో ప్రాంతంలో పోరాటం చేశారు. మన అనుదిన జీవితంలో కూడా ఇలాగే జరుగును. మొత్తంగా ఒకేసారి ఆక్రమించడం కష్టతరం వారు భూభాగంలోకి ప్రవేశించికముందే కనానీయులనందరిని నాశనం చేస్తే, క్రూరజంతువులు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొంటాయి, నివాసానికి యోగ్యమైన ప్రాంతంగా ఉండదు (నిర్గమ 23:20-30). కాబట్టి దేవుని విధానాలు కొంచెం కొంచెం, క్రమక్రమంగా జయించాలి, ఎదగాలి.

కనానులో వున్న భారీ సైన్యం ఓడిపోయిన్పటికీ కొన్ని పట్టణాలు అక్కడక్కడ మిగిలి ఉన్నవి. వారినందరిని జయించుట జీవితాంతం జరిగే పోరాటం. ఈలోగా మరో నిరోధికం బయలుదేరుతుంది. దాన్ని కూడా అణచి వేయాల్సివుంది. నీ జీవితంలో కూడా ఇలాగే జరుగుచున్నదా? రక్షింపబడిన తరువాత (పస్కా పశువు, ఎఱ్రసముద్రం విడుదల) నీవు నీకొరకు, లేదా దేవుని కొరకు జీవించున్నావో తేల్చుకోవాలి. నీ కొరకు నీవు జీవించాలనుకుంటే 40 సంవత్సరాలు అరణ్యంలో యూదులు తిరుగులాడినట్లు తిరుగులాడు తావు. నీవు దేవుని సేవించుటకు ఎంచుకంటే, ఆయన చిత్తప్రకారం నడుచుకుంటే నీవు వ్యతిరేకతను ఎదుర్కొంటావు పోరాడాల్సిందే. లోకం, శరీరము, అపవాది నిన్ను అడుగడుగున వ్యతిరేకిస్తాయి. అయితే నీవు నమ్మకంగా ఉండి పోరాడితే దేవుడు నీకు విజయాన్నిస్తాడు. శరీరం,

ఆత్మకు మధ్య జరిగే మొదటి యుద్ధాన్ని గెలిచాక నిత్యం పోరాడుతూనే ఉండే సమస్యాత్మకమైనదీజీవితం.

అయితే సమస్య ఏమిటంటే యూదులు పోరాటాన్ని కొనసాగించలేకపోయారు. 90% విజయం చాలులే అనుకున్నారు. రూబేను, గాదు, మనష్షే అర్ధ భాగమువారు యొర్దానుకు తూర్పున స్థిరపడ్డారు. అయితే ఆ భాగము దేవుని సంపూర్ణ పథకానికి ఆవసరత వున్నది. కొంత ప్రయోజనకంగా ఉన్నప్పటికీ, అక్కడ పోరాటాలు, సంఘర్షణలు అయితే భవిష్యత్‌లో మొదటి దాడికి గురై వేలాది మంది ఓడిపోయే అవకాశం వారికి ఉంది. ఎందుకంటే వారు దేవుని పరిపూర్ణ ప్రణాళికలో లేరు.

మనం సేవించే దేవుడు ఎంత గొప్పవాడో చూడుడి. మీరు అడుగుపెట్టే ప్రతిస్థలము మీదే అని ప్రభువు సెలవిచ్చాడు. అయితే ఆయనకు సంపూర్ణముగా లోబడి, అనుసరించాలి (యెహో 1:3-5); యెహోషువా విషయంలో అదే జరిగింది (యెహోషువ 21:43-45). నీ జీవితంలో కూడా ఇలాగే జరుగును. నీవు "యెహోషువా" అనగా యేసును అనుసరించినట్లయితే. నీవు అనుసరిస్తున్నావా? ఓపికతో సహనంతో కొనసాగించాలి. నీవు తరువాత విచారించవు. నీ అనుదిన పోరాటంలో విజయం సాధించుటకు ఇదొక్కటే మార్గం. ఆయన పోరాటం లేకుండా చేస్తాను అనలేదు గాని నీ ద్వారా పోరాటం చేసి జయమిస్తానని వాగ్దానం చేశాడు.

# యెహోషువ : స్వాధీనపరచుకొనుట




**శీర్షిక:** ముఖ్యపాత్రధారియైన వ్యక్తి పేరున వ్రాయబడిన గ్రంథం

**గ్రంథకర్త:** యెహోషువ

**కాలం:** క్రీ.పూ. 1375

**స్థలం:** కనాను (పాలస్తీనా)

**ఎంతకాలం:** 30 ఏండ్లు

**ఎవరికోసం వ్రాయబడింది:** ఐగుప్తును విడిచిన రెండోతరం యూదుల కోసం

**ముఖ్యవచనం:**యెహోషువ 1:2-3 "కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దాను నదిదాటి నేను ఇశ్రాయేలీయుల కిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను"

**ముఖ్యపదాలు:** "స్వాధీనపరచుకొనుము" (22సార్లు) "స్వాస్థ్యము" (63 సార్లు)

**ఉద్దేశము:** ఇశ్రాయేలుకు కనాను ఇచ్చుట ద్వారా దేవుని వాగ్దానం నెరవేరిందని చూపుట (23:4), గాని వారు ఏ విధంగా దానిని స్వాధీనపరచుకొన లేదో చూపుట (18:3), తద్వారా వారు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కొనేందుకు వారే బాధ్యులైయ్యారు.

**అంశం:** కనాను స్వాధీనం మరియు విభజన బాగా పనిచేసిన వ్యక్తి స్థానాన్ని భరించి పనిచేసే సందర్భం నీ జీవితంలో ఎప్పుడైనా వచ్చిందా? అది నీ ఉద్యోగంలో కావొచ్చును లేదా నీ సంఘంలో కావొచ్చును. అలాంటి స్థానంలో విధులు నిర్వర్తించుటకు సహజసామర్థ్యాలు, నైపుణ్యతలు నీకు ఉన్నాయని అనిపించకపోవచ్చునుగాని నీకైతే బాధ్యత అప్పగించబడింది. దేవుని సహాయంతో అది ఆ విధంగా పనిచేసింది. యెహోషువ విషయంలో కూడా ఇలాగే జరిగింది, సామర్థ్యం విషయంలో మామూలువాడే గాని దేవునికి అందుబాటులో ఉండే విషయంలో ఎప్పుడు ముందున్నాడు. మోషే వరాలు కలిగిన సహజనాయకుడు

యెహోషువ కాదుగాని అతడు దేవుని నమ్మాడు. యూదులను వాగ్దాన భూమిలోకి నడపించుటకు దేవుడు ఆయనను వాడుకున్నాడు.

యెహోషువ ఐగుప్తులో బానిసగా పుట్టాడు. మోషేకు సహాయకునిగా పనిచేశాడు. యూదులు ఐగుప్తును విడిచిపెట్టినప్పటి నుండి మోషే ఆధ్వర్యంలో శిక్షణ పొందాడు. మోషే ప్రార్థించుచుండగా అమాలేకీయులతో యుద్ధం చేయునప్పుడు యెహోషువయే సైన్యానికి సారథి (నిర్గమ 17). వేగు చూచుటకు పంపిన వారిలో యెహోషువ, కాలేబులో దేవునియందు నమ్మకం ఉంది  మనం తప్పక వాగ్దాన భూమిని స్వతంత్రించుకుంటామని చెప్పారు. ఇప్పుడు యెహోషువ 80,90 ఏండ్ల ఈడు గలవాడై దేవుని యందలి ధైర్యం, జ్ఞానముతో నిండుకొనిన వాడు (యెహోషువ 1:6–9) యెహోషువ  అనేకరీతుల్లో యేసుకు సాదృశ్యంగా ఉన్నాడు. ఆయనపేరు హెబ్రీ భాషలో ఉంటే యేసుపేరు గ్రీకుభాషలో ఈ రెండు పేర్ల అర్థం ఒకటే యెహోవాయే రక్షణ (అ.కా. 7:45; హెబ్రీ 4:8) పాతనిబంధనలో యెహోషువ యూదులను భౌతికమైన శత్రువులనుండి విజయపథంలో నడిపించాడు. (కనానీయులు). నూతన నిబంధనలో ఆధ్యాత్మిక శత్రువుల నుండి (పాపం, సాతాను, లోకం మరియు శరీరాశలు) తన ప్రజలకు యేసు విజయపథంలో నడిపించును (1కొరింథీ 3:21–23; ఎఫెసీ 6:12). విజయం దానంగా ఇయ్యబడదు. పోరాడి గెలుసుకోవాలి. ప్రజలు యెహోషువను, యేసును వెంబడిస్తే దేవుడు విజయాన్నిస్తాడు. (యెహోషువ 6:3739; 10:14–16; 27–30)

**1. భూభాగంలోకి** మొదటి సగం భాగం యెహోషువ గ్రంథం తమదనుకోవడం (1–5 అధ్యా) మరియు జయించుకొనుట గురించి చెబుతుంది (6–12 అధ్యా). దేవుడు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మరియు యోసేపులకు చాలా కాలం క్రితమే భూమిని వాగ్దానం చేశాడు. యెహోషువ నియమించబడ్డాక (1 అధ్యా). ఎరికో చుట్టూ తిరిగాక (2 అధ్యా), యెహోషువ దేవుని యందు నమ్మకం ఉంచి తనకున్న ఇంగిత జ్ఞానాన్ని వాడుకుని ప్రణాళిక వేసుకోవలసింది ఉందని కూడ ఎరిగాడు. దేవుని యందు సంపూర్ణంగా విశ్వాసముంచాడు, పకడ్బందీగా ప్రణాళిక వేశాడు. అదే మాదిరిని మనం కూడా నేడు అనుసరించాలి. వాగ్దాన భూభాగంలోకి కాలుపెట్టాలంటే ఎరికోను దాటి వెళ్లాలి. ఎరికో గోడలు 30×6 అడుగులు 15 అడుగుల తరువాత లోపలిగోడలు 20×12 అడుగ భాగంలో రెండు కలుపుకొని పోతాయి. మధ్యలో సన్నటి గోడలతో అగాధం. అలాంటి పట్టణాన్ని బాణాలు,

కత్తులు, జయించలేవు. దేవుని సహాయం లేకుండ దానిని జయించడం అసాధ్యం. వేగు చూచుటకు వెళ్లినవారిని రాహాబు అనే వేశ్య రక్షించింది. ఎందుకంటే ఆమె సత్యదేవుని యందు విశ్వాసముంచింది. ఆమె విశ్వాసపు వనిత (హెబ్రీ 11:31; యాకోబు 2:25). ఆమె బోయజుకు తల్లి, దావీదుకు హవ్వ యేసు పితురులలో ఒకరు.

యోర్దానును దాటిన తరువాత (3–4 అధ్యా), కాళ్లు నదిని తాకిన తరువాతే యొర్దాను చీలిపోయింది ఎఱ్రసముద్రం చీలాక నడిచారు. అనగా మనం ఎదుగుచున్నప్పుడు దేవుడు మనలో విశ్వాసం బలపడాలని కోరుతాడు (5 అధ్యా) వారు పునప్రతిష్ఠచేసుకున్నారు. సున్నతి ద్వారా తన ప్రజలు సంపూర్ణంగా పవిత్రంగా ఉండాలని, విధేయులై ఉండాలని దేవుడు కోరుతాడు.

దేవుని నుండి పొందిన పోరాట వ్యూహం ప్రకారం యూదుల ఎరికోను జయించాక, పెద్దగోడలు లోయలోకి విరిగి కూలిపోయాయి, అగాధం ఆ విధంగా పూడ్చబడింది గనుక తేలికగా పట్టణం లోపలికి ప్రవేశించగలిగారు (6 అధ్యా). హాయిలో యూదులు ఓడిపోతారు (7 అధ్యా). కారణం ఆకాను పాపం. ఒకని పాపం మొత్తం కుటుంబాన్ని, సంఘాన్ని లేదా దేశాన్ని పాడుచేయగలదు. దేవుడు పాపాన్ని ద్వేషిస్తాడు, అదెక్కడున్న దానికి తీర్పుతీర్చుతాడు. ఘోరమైన పాపాన్ని బట్టి కనానీయులు వాగ్దాన భూభాగం నుండి తిరిమివేయబడ్డారు. యూదులు కూడా పాపం చేస్తే తరుమబడతారు. యేసు సిలువను చూస్తే పాపం ఎంత ఘోరమైనదో, భయంకరమైనదో చూడగలం.

'విభజించు', 'జయించు' అనే విధానంలో యెహోషువ ముందుకు సాగెను. 1967లో మోషేడైన్ అనే సైన్యాధికారి యెహోషువ వ్యూహాన్ని అనుసరించి అరబ్‌లను 8 రోజుల్లో జయించాడు. 60 మంది అరబ్‌లకు యూదుడు నిష్పత్తిలో ఉన్నప్పటికీ గిబియోనులో ఒప్పందం చేసుకునేటప్పుడె దేవుని యొద్ద విచారణ చేయలేదు, ప్రార్థించలేదు అందును బట్టి దేవుడు యెహోషువను శిక్షించెను. అయితే చివరికి యెహోషువకు దేవుడు విజయాన్ని దయచేశాడు. సూర్యుడు నిలిచిపోయేలా చేశాడు.

ఇతర కనానీయును నిర్మూలం చేశాక శాంతి కలిగింది. అయితే కానానీయులను సమూలంగా నాశనం చేయలేదు తరువాత కాలంలో వారు ప్రక్కలో బల్లెములా తయారైయ్యారు. తరువాత యూదులు వారితో వియ్యమందుకున్నారు. విగ్రహారాధనను ఆచరించారు. అందువలన పాలస్తీనా నుండి వారు తరిమివేయబడ్డారు. నూటికి

నూరుశాతంగా విధేయత చూపడం చాలా ముఖ్యం, ప్రతిపాపాన్ని తీసివేయాలి అది ఎంత చిన్నదైనా సరే!

**11. భూభాగంలో** రెండవ సగబాగం భూమిని పంచిపెట్టడం గురించి చెబుతుంది (13-21 అధ్యా). అలాగే భూమిని ప్రతిష్ఠించడం (22-24 అధ్యా). భూభాగం 12 గోత్రాలకు పంపిణీ చేశాడు. యెహోషువ కాలేబుల విశ్వాసం ఎంతో గొప్పది. 40 సంవత్సరాల కాలం వృధా చేసుకున్నప్పటికీ, యెహోషువ నాయకత్వంలో పనిచేసి హెబ్రోను కొండ ప్రాంతానికి, భయంకరమైన అడవి భాగాన్ని తన భాగంగా స్వీకరించి దేవుని యందలి తన విశ్వాసాన్ని ప్రదర్శించెను. తాను మాత్రమేగాక కుటుంబాన్ని కూడా విశ్వాసంలో పెంచెను (న్యాయాధి 1:12-15).

**యెహోషువ గ్రంథం సంక్షిప్త వివరణ**

**1. భూభాగంలోనికి** (భూమి స్వాధీనపరచుట) 1-12

ఎ) భూమిమాదని చెప్పుట 1-5

1. యెహోషువ నియామకం -1
2. ఎరికో చుట్టూ తిరగడం -2
3. యోర్దాను దాటడం 3-4
4. యూదులు సున్నతి పొందడం -5

బి) భూమిని జయించడం 6-12

1. కేంద్ర ప్రాంతం 6-8
2. దక్షిణ ప్రాంతం -9-10
3. ఉత్తర ప్రాంతం - 11
4. సారాంశము 11-12

**2. భూభాగంలోన** (భూభాగం విభజన)

ఎ) గోత్రాల మధ్య విభజన

1) యొర్దానుకు తూర్పున 21/2-13

2) కాలేబు -14

3) లేవీ 20-21

**బి) భూమి ప్రతిష్ఠంపబడుట** -22-24

1. పవిత్రీకరణ 22
2. వేరుపరచుట 23
3. సేవ -24

# 11. సమూయేలు

**ముఖ్యసంఘటనలు:** న్యాయాధిపతుల కాలము





**ముఖ్యమైన వ్యక్తులు:** గిద్యోను, దెబోరా, సమ్సోను, సమూయేలు, రూతు

**బైబిలులోని గ్రంథాలు:** న్యాయాధిపతులు, రూతు

**బైబిలువచనం:** న్యాయం 2:11,16 "ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడుచేసి, ఐగుప్తుదేశములో నుండి వారిని రప్పించిన తమ పితరులదేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించిరి.... ఆ కాలమున యెహోవా వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను."

**కాలము:** 1350–1050 క్రీ.పూ.న్యాయాధిపతుల కాలం

**ఈ కాలములో ప్రపంచ సంఘటనలు:** గ్రీసులో ట్రోజన్‌యుద్ధం చైనాలో రాజ్యపాలన







బైబిలు సంక్షిప్త వివరణలో యెహోషువ తరువాత ఇప్పుడు మనం న్యాయాధిపతుల కాలానికి వచ్చాం. మొదటి ఇద్దరి రాజులను అభిషేకరించుటకు దేవుడు సమూయేలును వాడుకున్నాడు గనుక ఈ భాగానికి నేను సమూయేలని పేరుపెట్టాను. న్యాయాధిపతులో ప్రముఖులు గిద్యోను, దెబోరా, సమ్సోను రూతు ఈ కాలంలో జీవించినప్పటికి ఆమె న్యాయాధిపతురాలు కాదు.

400ల సంవత్సరాల కాలంలో పాపం, అవిధేయతవలన ఇశ్రాయేలు చరిత్ర అంతటిలో ఇది ఎంతో చీకటి కాలము. అయితే ఎప్పుడైతే ప్రజలు పశ్చాత్తాపపడి, దేవునివైపు మళ్లుతారో అప్పుడు దేవుడు వారిని విడుదల చేశాడు. ఇశ్రాయేలీయులు పరిస్థితి విషమించగానే వారు దేవుని వైపు తిరిగారు. అయినా దేవుడు వారిని చేరదీసి పునరుద్ధరించాడు. ఈచక్రం అనంతంగా కొనసాగింది.

## సమూయేలును కలుసుకొనుడి

సమూయేలు జననం అద్భుతం, ఆయన తల్లియైన హన్నా గొడ్రాలుగా ఉండెను. అయితే దేవుడు ఆమెకు కుమారినిచ్చి ఆశీర్వదించెను (1 సమూ 1:7-20). సమూయేలు పుట్టుకమునుపే హన్నా అతనిని దేవునికి ప్రతిష్ఠించెను (1 సమూ 1:11, 22,24-28). పాలు విడువగానే ఎలీ యాజకుని యొద్దకు తీసికొనిపోయి దేవుని సేవకై ప్రత్యక్ష గుడారంయొద్ద వదిలివేసింది హన్నా (1సమూ 2:11, 18-19). బాలుడైన సమూయేలు మీద దేవుని దీవెనలు మెండుగా ఉండెను (1 సము 2:21, 3:19). సమూయేలు బాలునిగా ఉన్నప్పుడే ఏలీ కుటుంబం ప్రధాన యాజకుని స్థానంలో పనిచేయుటకు తగరని దేవుడు ప్రత్యక్ష పరచెను (1 సమూ 3:1-18). ప్రత్యేకమైన ప్రవక్తగా సమూయేలు ఎదిగాడు (1 సమూ 3:20-21; 4:1), ఇశ్రాయేలు న్యాయాధిపతిగ పనిచేశాడు (1 సమూ 7:15-17). సమూయేలు ప్రత్యక్ష గుడారపు సేవను కొనసాగించెను (1 దిన 9:22; 26:28; 2 దిన 35:18) ఆయన బోధ, హెచ్చరికలు ప్రజలలో పశ్చాత్తాపాన్ని తీసికొనివచ్చాయి (1 సమూ 7:4-6). ఆయన విజ్ఞాపన బల్యర్పణలు ఫిలిష్తీయుల మీద విజయాన్ని తీసికొని వచ్చాయి (1 సమూ 7:7-14). అయినప్పటికీ తన అవినీతిపరులైన కుమారులను ఇశ్రాయేలీయుల మీద న్యాయాధిపతులుగా నియమించెను (1 సమూ 8:1-3).

ఇతర దేశాలవలె ఇశ్రాయేలు ప్రజలు తమకోసం ఒక రాజును నియమించుము అని కోరినప్పుడు సమూయేలు వారి కోరికను నిరాకరించెను (1 సమూ 8:4-22). అయితే చివరికి వారికొరకు సౌలును రాజుగా అభిషేకించెను (1 సమూ 9:10). తరువాత కాలంలో ఇశ్రాయేలు వారిందరిమీద దావీదును రాజుగా అభిషేకరించెను (1సమూ 16). రాబోయే దేవుని తీర్పును గూర్చి సమూయేలు సౌలును హెచ్చరించెను (1 సమూ 13:11-15,15). అంతేగాక సౌలు నుండి పారిపోతున్నప్పుడు సమూయేలు దావీదును దాచెను (1సమూ 19:19).

సమూయేలు చనిపోయినప్పుడు ప్రజలు ప్రలాపించారు (1 సమూ 25:1). యథార్థవంతుడైన న్యాయాధిపతిగా, ప్రవక్తగా సమూయేలు ఇశ్రాయేలీయులకు సేవచేసెను (1సమూ 12:1-5; కీర్త 99:6; యిర్మీ 15:1, హెబ్రీ 11:32).

## గిద్యోనును కలుసుకొందాం

తన పంటకు కాచుకునుచుండగా దేవుని సేవచేయుటకు గిద్యోను పిలువబడెను (న్యాయాధి 6:11,14). మొదట కొంచెం సందేహించాడు (న్యాయాది 6:15). తరువాత ప్రభువును సేవిస్తామని వాగ్దానం చేసెను (న్యాయాధి 6:16-124). తన పిలుపును నిర్ధారించుటకు దేవుడు అద్భుతలను సమకూర్చెను (న్యాయాధి 6:21-2). గిద్యోను తరువాత బయలు బలిపీఠాన్ని కూలద్రోసి ప్రభువు కోసం బలిపీఠాన్ని నిర్మించెను (న్యాయా 6:25-27). దేవునికి విధేయత చూపుటకై పోరాడుతుండగా దేవుని చిత్తాన్ని నిర్ధారణ చేసుకొనుటకు సూచనలను అడిగెను (న్యాయాధి 6:36-40). తరువాత మిద్యానీయుల మీద యుద్ధం చేసి దేవుని సహాయం వలన గెలుపొందెను (న్యాయాధి 6:33-35; 7:8-4-12). తత్ఫలితంగా ఇశ్రాయేలీయులు గిద్యోనును రాజును చేయాలనుకున్నారు గాని అందుకు ఆయన ఒప్పుకోలేదు (న్యాయాధి 8:22-23). విశ్వాసవీరులలో ఒకనిగా పిలువబడెను (హెబ్రీ 11:32).

## దెబోరాను కలుసుకొందాం

ఇశ్రాయేలు ప్రవక్తిని దెబోరా వివాదములను సరిచేసుకొనుటకు ప్రజలు ఆమె యొద్దకు వచ్చేవారు. సీసెరాతో పోరాడుటకు 10వేల మందిని సిద్ధం చేయుమని బారాకుతో చెప్పుటకు దేవుడు డెబోరాను వాడుకున్నాడు. సీసెరా యాబీను సేనాధిపతి దెబోరా చెప్పినట్లు బారాకు చేయగా దేవుడు వారికి విజయమునునుగ్రహించెను. అయితే నీవు మాతో వస్తేనేగాని మేము వెళ్లమని దెబోరాతో బారాకు అనగా డెబోరో వారితో కూడా వెళ్లెను. అవిశ్వాసం వలన బారాకు తనకు రావలసిన ఘనతను పోగొట్టుకున్నాడు. దెబోరాకాలంలో 40 సంవత్సరాలు ఇశ్రాయేలీయులు నెమ్మదికలిగి ఉండిరి.

## సమ్సోనును కలుసుకుందాం

సమ్సోను దాను వంశస్థుడును, మానోహ కుమారుడు, అద్భుత పుత్రుడు. సమ్సోను పుట్టకముందే నాజీరు చేయబడినాడు (న్యాయాధి 13:2-7; 24-25). సమ్సోను యూదురాలును భార్యగా పొందుటకు దేవుని మీద ఆధారపడకుండా ఫిలిష్తీయురాలును


భార్యగా చేసుకున్నాడు. ఆమె ఇంటికి వెళ్తూ మార్గమధ్యలో తన చేతుల్తో సింహాన్ని చంపాడు తరువాత తేనే కోసం కళెబారాన్ని తాకాడు. ఆ విధంగా నాజీరు కట్టుబాటును ఉల్లంఘించాడు.

తన వివాహ విందులో విప్పుడు కథను విప్పమని కోరి, దాని జవాబును తన భార్యకు తెలియజేసెను (న్యాయాధి 14:8–19). 30 మంది ఫిలిష్తీయులను చంపి భావం చెప్పిన వారికి చంపిన వారి బట్టలను ఇచ్చెను (న్యాయాధి 14:19). తరువాత నూతన వధువును విడిచిపెట్టి తండ్రి ఇంటికి వెళ్లెను (న్యాయాధి 14:20; 15:1–2). అన్యుల వివాహ విందులో మత్తుపానీయాలను సరఫరా చేయడం వాడుక, దానిలో సమ్సోను పాలుపంచుకుంటే నాజీరు కట్టడిలో మరో నియమాన్ని ఉల్లంఘించి ఉండేవాడు.

కొన్ని దినములైన తరువాత తన భార్య ఇంటికి తిరిగి రాగా, అప్పటికే ఆమెను మరొకని ఇచ్చి పనర్వివాహం చేసినట్లు తెలుసుకున్నాడు. అప్పుడు 300 నక్కలను పట్టుకొని వాటి తోకలను ముడివేసి, నిప్పుపెట్టి ఫిలిష్తీయుల పంటచేనులోకి వదలివేసెను. అవి ఎంతో పంటనష్టం కలుగజేసెను. కాబట్టి ఫలిష్తీయులు ఆమెను ఆమె తండ్రిని అగ్నితో కాల్చిరి (న్యాయా 15:3–8).

సమ్సోను ఎంతో బలాఢ్యుడు (న్యాయాధి 15:7–14; హెబ్రీ 11:32). ఆయన వెయ్యిమంది ఫిలిష్తీయులను గాడిద దవడ ఎముకతో చంపెను (న్యాయాధి 15:13–15). దెలీలా అనే వేశ్యతో సాంగత్యం చేయుటవలన సమ్సోను పతనం ఆరంభమాయెను. దెలీలా సమ్సోను శక్తి రహస్యాన్ని తెలుసుకొని ఆయనను బలహీనపరచి బంధించాలనుకుంది (న్యాయాధి 16:1–20). తలవెంట్రుకలను కత్తిరించుట వలన నాజీరు మూడవ నియమాన్ని కూడా ఉల్లంఘించెను. ఎంతో దీనుడై పశ్చాత్తాపపడి దేవుని వైపు తిరిగాడు. తరువాత ఆఖరి సారి బలాన్ని పుంజకున్నాడు. తన బలంతో పిలిష్తీయుల దేవాలయాన్ని స్తంభంతో సహా కూల్చి వేలాదిమందిని తనతో పాటు చంపెను (న్యాయాధి 16:21–31; హెబ్రీ 11:32). సమ్సోను శారీరక బలం కలిగిన వ్యక్తేగాని నైతిక బలం లేనివాడు. అహంతో కళ్లు మూసుకునిపోయి ఓటమిని కొని తెచ్చుకొని అకాల మరణాన్ని చవిచూసిన వ్యక్తి సమ్సోను.

# న్యాయాధిపతులు: ఓటమి మరియు విడుదల




**శీర్షిక:** ఇశ్రాయేలీయులను విడిపించుటకు దేవుడు వాడుకొనిన వ్యక్తులు
**రచయిత:** తెలియదు (బహుశా సమూయేలు అయి ఉంటాడు)
**రచన కాలము:** క్రీ.పూ. 1045
**రచన స్థలం:** కనాను
**కాలం:** క్రీ.పూ. 1375 - 1049
**ఎవరికోసం వ్రాయబడింది :** యూదులు
**ముఖ్యవచనం :** న్యాయాధి 2:11-19
"ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడుచేసి... దేవుడైన యెహోవాను విసర్జించి బయలుదేవతలను పూజించిరి. తమ చుట్టునుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి వాటికి నమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి. వారు యెహోవాను విసర్జించి బయలును అష్తారోతును పూజించిరి. కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయులమీద నుండెను; ఆయన దోచుకునువారి చేతికి వారిని అప్పగించెను.... ఆ కాలమున వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను. వీరు దోచుకొనువారి చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించిరి. తమ శత్రువులు తమ్మును బాధింపగా వారు విడిచిన నిట్టూర్పులు యెహోవా విని సంతాపించి వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించి ఆయా న్యాయాధిపతులకు తోడైయుండి వారి దినములన్నిటను వారి శత్రువుల చేతిలోనుండి ఇశ్రాయేలీయుల ను రక్షించెను. ఒక్కొక్క న్యాయాధిపతి చనిపోగా వారు వెనుకకు తిరిగి ఇతర దేవతలను అనుసరించి పూజించుచు వాటికి సాగిలపడుచు ఉండుట వలన తమ క్రియలలో నేమి తమ మూర్ఖ ప్రవర్తనలోనే మీ దేనిని విడువక తమ పూర్వీకుల కంటె మిగుల చెడ్డవారైరి"
**ముఖ్యపదం :** "చెడుతనం జరిగించిరి" (14 సార్లు) "న్యాయాధిపతులు" (22 సార్లు)
**ఉద్దేశము :** యెహోషువ నుండి సమూయేలు వరకు ఇశ్రాయేలు చరిత్రను మరియు పాపభూయిష్టతను చూపించుట ప్రజలు దేవుని వైపు తిరిగినప్పుడు ఏం జరుగునో చూపించుట.
**అంశం :** రాజీపడుట ద్వారా విఫలం చెందుట

తప్పిపోయిన కుమారుని కథ మనందరికి తెలుసు. అతడు తిరిగి వచ్చినప్పుడు ఏ విధంగా క్షమించబడి చేర్చుకోబడినాడో మనకు తెలుసు. సుఖాంతమైన హృదయాన్ని రంజింపజేసే కథ. అతడు తిరిగి వచ్చాక ఏమి జరిగిందో మనకు తెలియదు. ఒకవేళ కొంతకాలం తరువాత అతడు మళ్లీ తనతండ్రి ఆస్తిలో భాగము తీసికొనిపోయి, ఖర్చుచేసి తిరిగి వచ్చాడని అనుకుందాం అలాగు అనేకసార్లు చేస్తూ ఉన్నాడనుకొందాం అలా జీవితకాలమంతా చేస్తూపోతే ఆ కథ అంత ఇంపుగా ఉండదు గదా! అయితే న్యాయాధిపతుల గ్రంథం అలాంటిదే దేవుడు తండ్రి, ఇశ్రాయేలు తప్పిపోయిన కుమారుడు.

**పతనం మరియు విచారం** యెహోషువ గ్రంథం ఆనందాన్ని, విజయాన్ని గురించి చెబితే, న్యాయాధిపతుల గ్రంథం పతనం, విచారంతో నిండిఉంది. నమ్మకత్వం స్వేచ్ఛను తెస్తుందని యెహోషువ బోధిస్తూ ఉంటే, నమ్మకద్రోహం బానిసత్వానికి దారి తీస్తుందని బోధిస్తుంది. ఈ గ్రంథం చివరిలో వున్న అనుబంధం (17–21 అధ్యా), దేవునికి దూరంగా జీవిస్తున్న ఆధ్యాత్మకంగా వికృతరూపం దాల్చి, నైతికంగా కలుషితమైన దేవుని ప్రజలు ఎలాగుంటారో రెండు ఉదాహరణలు చూస్తాం. నీవు కృంగినప్పుడు, నిరాశ చెందినప్పుడు తప్పక చదువవలసిన గ్రంథం. ఇది ఈ గ్రంథం నీ మనస్సును తట్టి లేపుతుంది!

**పాపం యొక్క ఏడు వలయాలు** న్యాయాధిపతుల గ్రంథం పాపంయొక్క ఏడు వలయాల మీద నిర్మితమైంది అని 2:11–19లో సారాంశీకరించబడింది. దేవుని అవిధేయులై ప్రజలు అబద్ధ దేవుళ్లవైపు, విగ్రహారాధనవైపు మళ్లుతారు. దేవుని ఆశీర్వాదాలను వారు కోల్పోయి, శత్రువులకు దాసులౌతారు. అద:పాతాళానికి వెళ్లినప్పుడు తిరిగి దేవుని జ్ఞాపకం చేసుకొని మొఱపెడతారు. దేవుడు వారి మొఱలను విని వారిని విడిపించుటకు న్యాయాధిపతిని లేవనెత్తుతాడు. మనం ఈ నాడు చూస్తున్న న్యాయాధిపతుల్లాంటి వారు కాదు వీరు దేశభక్తిగల సువార్తికులు (జోనా ఆఫ్ ఆర్క్ లాంటి వారు) వీరు ప్రజలను పశ్చాత్తాపంలోనికి నడిపించి, ఆ తరువాత శత్రువుల మీద యుద్ధానికి పిలుపునిచ్చేవారు. కొంతకాలం నెమ్మది, విశ్రాంతి కలిగాక మళ్లీ దేవుని మీద ఆధారపడడం మానేసి పాపంలోకి పడిపోయేవారు ఈ విధంగా ఈ చక్రం పునరుద్ధరణ జరుగుతూనే ఉండేది. వాస్తవానికి ఇది అద:పాతాళానికి జారిపోయే వలయాలు. ఇలాంటి వలయాలు ఏడుసార్లు జరిగాయి. ఈ గ్రంథంలో

సంక్షిప్త వివరణలో వీటిని చూస్తారు (3-16 అధ్యా).

నీ చుట్టు వున్న వారి జీవితంలో జీవితంలో కూడా ఈ విధానాన్ని నీవు గమనించి ఉంటావు. మన మందరం పరిస్థితులు బాగాలేనప్పుడు దేవుని ఆశ్రయించడం, అన్ని చక్కగా ఉన్నప్పుడు దేవునికి దూరమౌవ్వడం సహజమే. ఆయనకు దగ్గరగా మనం ఉండేందుకు దేవుడు వత్తిడిని వాడుతాడు.

**సెక్స్ - సాతాను శ్రేష్ఠమైన ఎర** సెక్స్‌తో నిండిపోయిన సమాజంలో జీవించడం మనకు క్రొత్తేమీకాదు. అనేక తరాలుగా సాతాను సెక్స్‌ను వాడుతూనే ఉన్నాడు. తనకున్నది దాని ద్వారా సాధించాడు కూడ. యూదులు క్రమంగా దేవుని నుండి దూరంగా సెక్స్‌ద్వారానే ఆకర్షితులైయ్యారు. యెహోషువ నాయకత్వంలో కనానీయులను అందరిని నాశనం చేయకుండా కొందరిని విడిచిపెట్టుటతో ఈ పతనం ఆరంభమైంది. కొంతమంది బానిసలుగా వాడబడినప్పటికీ, కనానీయుల జనాభా పెరిగిపోయి, యూదులతో వివాహ సంబంధం పెట్టుకున్నారు. ఆ విధంగా కనానీయులు తమ దేవతలను యూదుల కుటుంబంలోకి తీసికొనివచ్చారు. తమకు పుట్టిన పిల్లలకు బయలు దేవతా ఆరాధనను నేర్పించారు. వాస్తవానికి దేవునికి లోబడి, సేవించేకంటే అదే వారికి మంచిదనిపించింది. బయలు అష్తారోతు ఫలప్రధాత దేవతలను వారు ఆరాధించారు. బయలు(బాలు) దేవతకు, అష్తారోతు దేవతస్త్రీలను మతపరమైన వ్యభిచారంతో ఆరాధించారు. ఐరోపాలో ఇస్టోరోతు దేవతను సేవించేవారు. కొంతకాలానికి అది ఈస్టర్‌గా మారింది. ఫల ప్రధాత దేవత గుర్తులైన కుందేలు, గ్రుడ్డు గుర్తులను వాడతారు. యూదులు పాపంలోకి దూకలేదు గాని జారిపోయారు. ఏ విధంగా నంటే నది ఒడ్డున భూభాగం కోసుకొనిపోయినట్లు మనం దానిని గమనించకుండానే మారిపోతూ ఉంటుంది. ఈనాడు టి.వి కార్యక్రమాలను గమనించి చూసి, 20 ఏండ్ల క్రితం ఎలుగుండెనో చూచుము.

సమ్సోను ప్రత్యేకంగా దేవునిచే ఎన్నుకోబడి, వరాలను పొందాడు. అయినా లైంగిక విషయాలచే నాశనం చేయబడ్డాడు. అతడు వాజీరు రీత్యా బలాఢ్యుడే గాని నైతికంగా బలహీనుడు లైంగిక శోధన అతని జీవితాన్ని పాడుచేసింది. ఎంతో ఆనందాన్ని, సంతృప్తినిచ్చే లైంగికత సాతాను చేతిలో ఎరగా వాడబడినప్పుడు ఎంతగొప్పవాడికైన నాశనమే. నీవు కూడా ఈ ఎరకు బలికాకుండా చూసుకొనుము.

**న్యాయాధిపతుల గ్రంథం సంక్షిప్త వివరణ :**

**1. ఇశ్రాయేలు యుద్ధాలు** (వలయాలకు కారణాలు) 1-2

ఎ) రాజకీయ నేపథ్యం (అపజయం) 1

బి) ఆధ్యాత్మిక నేపథ్యం (అపనమ్మకం ) 2

**2. ఇశ్రాయేలు శ్రమలు** (వలయాల కదలికలు) 3-6

ఎ) మొదటి వలయం - ఓత్నీయేలు (మెసపటోనియా)

బి) రెండవ వలయం - ఏహూదు, షమ్గరు ( మోయాబీయులు)

సి) మూడవ వలయం -దెబోరా, బారాకు (కనానీయులు)4-5

డి) నాలుగవ వలయం - గిద్యోను (మిద్యానీయులు) 6-8

ఈ) ఐదవ వలయం - గాలు, జెబులు (పౌరయుద్ధాలు) 9

యఫ్) ఆరవ వలయం -యెఫ్తా, ఇబ్సాను, ఏలోను అబ్దోను (అమ్మోనీయులు) 10-12

జి) ఏడవ వలయం - సమ్సోను (ఫిలిష్తీయులు) 13-16

**3. ఇశ్రాయేలీయుల మార్గాలు** - (వలయాలలో స్థితిగతులు) 17-21

ఎ) ఆధ్యాత్మిక వికృతం -(దాను) 17-18

బి) నైతిక కలుషితం - (బెన్యామీను) 19-21


# రూతు : రక్తసంబంధియైన విమోచకుడు

**శీర్షిక:** కథానాయిక పేరున, రూతు

**రచయిత:** బహుశా సమూయేలు

**రచన తేది : దావీదు పాలనలో**

**రచన స్థలం :** కనాను




**కాలం:** 10 సంవత్సరాలు, న్యాయాధిపతుల కాలంలో రైతు బోయజు క్రీ.పూ. 1120లో పెండ్లి చేసుకున్నారు.

**ఎవరికోసం వ్రాయబడింది :** యూదులు

**ముఖ్యవచనం :** 1:15-16-11 "ఇదిగో నీ తోడికోడలు తన జనుల యొద్దకు తన దేవుని యొద్దకు తిరిగిపోయినదే; నీవును నీ తోడికోడలు వెంబడి వెళ్లుమనెను. అందుకు రూతు- నావెంబడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమని నన్నుబ్రతిమాలి కొనవద్దు నీవు వెళ్లుచోటికే నేను వచ్చెదను నీవు నివసించుచోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు, నీవు మృతిపొందుచోటనే నేను మృతిపొందుదును"

**ముఖ్యపదం :** "రక్త సంబంధి" (14సార్లు) "విమోచకుడు" (9సార్లు)

**ఉద్దేశము :** మార్గం విడిచి వెళ్లినప్పటికి కొందరు శేషంగా మిగిలి ఉండి ఉంటారని మోయాబీయురాలైన మహిళ దావీదు హవ్వగాను యేసుకు బంధువుగాను ఎలా మారిందో చూపించుట.

**అంశం :** రక్తసంబంధమైన విమోచకుడు ఉదాహరణతో విమోచన విశదీకరణ. అనేక గొప్ప నవలల కథలో మరో కథ ఇమిడి ఉంటుంది. రూతు కథలో కూడా ఇది నిజం. న్యాయాధిపతుల కాలంలో, పాపం మరియు విశ్వాస భ్రష్టత్వం పెచ్చుమీరిన సమయంలో ప్రేమ, విశ్వాసనీయతల విలువలతో కూడిన కథను రూతు గ్రంథం వివరిస్తుంది.

**రూతు నిర్ణయం (1 అధ్యా)** వారి దేశంలో కరువు కారణంగా ఎలీమెలెకు,

నయోమీలు తమ ఇద్దరు కుమారులు; మహ్లోను, కిల్యోనులను వెంటబెట్టుకుని మోయాబు దేశానికి వలసవెళ్లిరి. వారు అన్య స్త్రీలైన ఓర్పా, రూతులను వివాహమాడిరి. అన్యదేశానికి వెళ్లడం, అన్యస్త్రీలను పెండ్లాడడం దేవునికి అవిధేయత చూపినట్లే (ద్వితీ 7:1-3). అందును బట్టి దేవుడు మొదట ఎలీమెలెకును, ఆ తరువాత ఇద్దరు కుమారులను తొలిగించెను. వారు పాపంలో కొనసాగుతా ఉండగా దేవుడు వారిని క్రమశిక్షణలో పెట్టెందుకు ఈ విధంగా చేసెను (1 యో 5:16-17; అ.కా. 5:1-11). విధవాండ్రైన ముగ్గురు స్త్రీలు బ్రతుకు భారమై జీవనోపాధి కరువు కాగా, నమోమి తిరిగి తన దేశానికి వచ్చుటకు నిర్ణయించుంకుంది (1:20-21). దేవుని వైపు మళ్లుటకు ఇది సాదృశ్యం. ఓర్పా తన వారితో ఉండుటకు వెళ్లిపోయింది. గాని రూతు మాత్రం నయోమితోనే ఉండుటకు తీర్మానం చేసుకుంది. తన అత్తగారైన నమోమిని రూతు ఎంతో ప్రేమించింది. నమ్మకత్వాన్ని వ్యక్తం చేయడంతో పాటు నీ దేవుడు నా దేవుడు అని యెహోవా దేవుని పట్ల విశ్వాసాన్ని ప్రకటించింది (1:15-16). ఆమె దేవునితోను, నమోమితోను ఉండుటకే నిర్ణయించుకుంది.

**రూతు హక్కులు (2 అధ్యా)** పేద యూదులు పరిగె ఏరుకొని జీవించేలా దేవుడు ఒక నియమాన్ని పెట్టాడు. ఇలాంటి కరువుకాలంలో ఎవ్వరు కూడా పరిగెను విడిచిపెట్టేవారు కాదుగని బోయజు అనేవాడు దేవుని నియమానుకూలంగా పరిగెను విడిచిపెట్టెను. రూతు బోయజు చేనులో నయోమి కొరకు, తన కొరకు పసలను ఏరుకొని తెచ్చింది. ఆమె చేస్తున్న పనిని బట్టి బోయజు ఆమె గురించి తెలుసుకుని, ఆమెను ఎవ్వరూ కూడా ముట్టువద్దని హెచ్చరించాడు. బోయజుతల్లి రాహాబు కూడా అన్యురాలే (మత్త 1:5). రూతు ముసలిదైన తన అత్తను చూసుకొనుటకు ప్రాధాన్యత నిచ్చింది గనుక దేవుడు రూతును సంరక్షించేందుకు పూనుకున్నాడు.

**రూతు విన్నపం (3 అధ్యా)** ఈ పరిస్థితులో ఇంకెంతో కాలం కొనసాగలేమని గ్రహించి, నమోమి అమ్మిన తమ భూమిని విడిపించుమని బోయజును కోరమని రూతును ప్రోత్సహిస్తుంది. అమ్మివేసి భూమిని విడిపించుటకు రక్తసంబంధి ఎవరైనా అందుకు తగిన మూల్యం చెల్లించవచ్చునని దేవుడు చట్టాన్ని ఏర్పాటు చేశాడు. విడిపించుట అనగా తిరిగికొనుట. పారిపోయిన తన బానిసను తిరిగికొనుటను ఈ పదం వివరిస్తుంది. ఇది యేసు క్రీస్తుకు సాదృశ్యము - పాపం యొక్క అపరాధ రుసుమును చెల్లించి విడుదల పొందలేని మనలను నరావతారిగా వచ్చి మన పక్షాన

ఆయన విమోచన క్రయధనాన్ని చెల్లించెను. మనం సృష్టిద్వారా ఆయనకు చెందిన వారము, ఎప్పుడైతే మనం పాపం చేశామో, అప్పుడు పాపానికి అమ్ముడు పోయాం, సిలువలో ఆయన మరణించుట ద్వారా రుసుము చెల్లించెను. రక్తసంబంధమైన విమోచకుడు దగ్గర బంధువై ఉండాలి (రూతు 2:1,3,20; 3:13). క్రీస్తు మనవలె మానవుడుగా ఉండెను (ఫిలి 25-8; యోహా 1:14; హెబ్రీ :2). విడిపించుటకు ఇష్టపడాలి (రూతు 2:8; 3:11). క్రీస్తు మనలను విడిపించుటకు ఇష్టపడ్డాడు (మత్త 20:28, యోహా 10:28, హెబ్రీ 10:17). రక్తసంబంధమైన విమోచకుడు బంధకంలో ఉన్నవారిని విడుదల చేయగల్గాలి (రూతు 2:1). క్రీస్తు మనలను విమోచించ సమర్థుడు (యోహా 10:11,18). మనలను ఆయన విమోచించాలంటే ఆయన స్వచ్ఛంగా ఉండాలి. బోయజువలె క్రీస్తు కూడా ఉన్నాడు (యోహా 3:16) విమోచన క్రయ ధనాన్ని చెల్లించాలి(రూతు2:1), క్రీస్తు చెల్లించాడు (1 పేతు 1:18-19). మొత్తం మూల్యం చెల్లించెను యేసుకూడా సంపూర్ణంగా చెల్లించెను (గలతీ 3:16; 1 పేతు 1:18-19).

బోయజు స్వచ్ఛంధంగా ఎందుకు చెల్లించాడు? ఆయననే ఎందుకు రూతు కోరింది? తనలాంటి వయస్సు మళ్లిన వానిని రూతు పెండ్లిచేసికుంటుందని బోయజు భావించలేదు, యువకుడెవరైనా సమీప రక్తసంబంధి ఉండే వాడే చూసుకుంటాడు అనుకున్నాడు.

**రూతు ప్రతిఫలం** (అధ్యా 4) సమీపబంధువు ఒకడు భూమిని తిరిగికొనుటకు ముందుకొచ్చాడు గాని భూమితో పాటు రూతునుకూడా చేరదీయాల్సి ఉంటుంది గనుక అతడు వెనుకంజ వేశాడు. లోభం అతనిలో ఉండెను. కాబట్టి బోయజుకు అవకాశం చిక్కింది. భూమిని తిరిగికొనుటతో పాటు రూతును పెండ్లిచేసుకొని నమోమికి కూడా ఆశ్రయం కలిగించగలిగాడు. రూతు బోయజులకు ఓబేదు అనే కుమారుడు పుట్టాడు. ఓబేదుకు యెష్షయ పుట్టెను యెష్షయకు దావీదు పుట్టెను. నయోమి దావీదుకు హవ్వ అయ్యింది. వారు యేసుకు పితరులైయ్యారు. దేవునికి అవకావం ఇస్తే దేవుడు ఎంత శ్రేష్ఠమైన రీతిలో అద్భుతాలు చేస్తాడో అని చెప్పుటకు ఇదొక ఉదాహరణ. రూతు తన భర్త మరణాన్ని బట్టి దేవుని మీద కోపగించుకొని, దేవుని, తన అత్తను విడిచి మోయాబు దేశంలోనే నిలిచిపోతే ఈలాంటి శ్రేష్ఠమైన ఘనమైన జీవితాన్ని నోచుకునేది కాదు. మనం దేవుని మీద ఆధారపడకుండా స్వంత నిర్ణయం తీసుకోవడం

వలన ఎన్ని ఆశీర్వాదాలు పోగొట్టుకుంటున్నామో గదా!

## రూతు గ్రంథం సంక్షిప్త వివరణ

**1 రూతు నిర్ణయం 1**

ఎ) ఆమె కుటుంబ నేపథ్యం

బి) ఆమె ఎంపిక

సి) బెత్లేహేముకు రావడం

**2. రూతు భక్తి 2**

ఎ) పరిగ ఏరుకునేందుకు హక్కు

బి) పరిగె ఏరుకొనుటలో వున్న ఫలితం

సి) పరిగే ఏరుకొనుటను గురించిన నివేదిక

**3. రూతు విమోచకుడు 3**

ఎ) నయోమిచే సూచన

బి) రూతుచే అమలు

సి) బోయజు సమ్మతి

**4. రూతు సంతోషం 4**

ఎ) భర్త

బి) కుమారుడు

సి) వంశావళి

# 12. సౌలు

**ముఖ్య సంఘటనలు :** సౌలు ఆధిపత్యంలో రాజ్యం





**ముఖ్యవ్యక్తులు :** సౌలు, సమూయేలు, దావీదు


**బైబిలులోని గ్రంథం :** 1 సమూయేలు


**బైబిలు వచనం :** 1 సమూ 16:7–"అతని రూపమును అతని ఎత్తును, లక్ష్యపెట్టుకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు, నేనతని త్రోసివేసి యున్నాను"

**కాలము :** క్రీ.పూ. 1050

**ఈ సమయంలో ప్రపంచ సంఘటనలు :** భారతదేశంలో వైదిక సంస్కృతి, ఐగుప్తులు నూతన రాజ్యం అంతం



చివరికి, తమ చుట్టూ వున్న ప్రజలవలె తమకు కూడా రాజు కావాలని ఇశ్రాయేలీయులు కోరుకున్నారు. దేవుని వారు రాజుగా వద్దనుకున్నారు. దేవుని సంపూర్ణంగా అనుసరించకపోయినప్పటికీ, సౌలును వారు రాజుగా కోరుకున్నారు. సౌలు 40 సంవత్సరాల పరిపాలన వ్యక్తిగతంగా సౌలుకును మరియు ఇశ్రాయేలు జాతికి కూడా అపజయాన్ని మిగిల్చింది. ఆరంభం నుండి కూడా విధానమేదనగా దేవుడు నరుని చేరుకొని తన నిర్దేశకత్వాన్ని సంరక్షణను ఇస్తాడు గాని నరుడు మాత్రం దేవుని యందు నమ్మికముంచడం కంటే తన మీద తానే ఆధారపడడం క్షేమం అనుకుంటాడు. ఫలితంగా ఎప్పుడైనా వినాశనమే.

## సౌలును కులుసుకుందాం

సౌలు ఇశ్రాయేలు దేశానికి మొదటి రాజు (1 సమూ 9:2–31; 12:1 దిన 8:1–26:28). సౌలు అల్లకల్లోల సమయంలో జీవించెను. అనేక సంవత్సరాల పాటు నాయకుడు లేకుండా వివిధ గోత్రాల వారి మధ్య ఐక్యత లేకుండా ఇశ్రాయేలు జాతి కొనసాగించి సంక్షోభ పరిస్థితుల్లో నాయకుడు లేచాడు. అయితే వ్యవస్థీకృత ప్రభుత్వం ఏర్పడలేదు. సౌలుకంటె ముందు సమూయేలు నాయకుడుగా ఉండెను. అయితే అతడు ఆధ్యాత్మిక నాయకుడే తప్ప రాజు కాడు. ప్రజలు తమకు రాజు కావాలని కోరినప్పుడు తరువాత మీరు విచారిస్తారని సమూయేలు ద్వారా దేవుడు హెచ్చరించాడు. అయినా వారు రాజు కావాలని పట్టుపట్టారు.

సౌలు ఎందుకు రాజుగా ఎన్నుకోబడెను? వారికేది మంచిదో వారికంటె నాకే బాగా తెలుసునని ప్రజలు ఎరిగేలా దేవుడు సౌలును రాజుగా వారికోసం ఎంపిక చేశాడు. సౌలు బెన్యామీను గోత్రికుడు, ఎఫ్రాయిము యూదా సరిహద్దులో వారి భూభాగం ఉంది. అందువలన ఉత్తర, దక్షిణం, భూభాగాల ప్రజలకు ఆమోదయోగ్యుడైయ్యాడు. అంతేగాక, సామర్థ్యంగల సైనిక నాయకుడు, మొదటి యుద్ధాలలో అతని గెలుపు దీనిని ఋజువు పరుస్తాయి. అతని జీవితంలో అతని ముఖ్యమైన ఘట్టంలో ఒకటి ఫిలిష్తీయులతో అతని మొదటి యుద్ధం. ఓడిపోతాడేమో అనిపించింది. గాని విమోచనాత్మక విజయాన్ని చేకూర్చెను.

సౌలు యొక్క మొదటి పాపం గిల్గాలులో సమూయేలు కోసం ఎదురుచూడలేదు (1 సమూ 13:8–9), యాజకునిస్థానంలో దేవునికి బలులను అర్పించాడు. దీని వెనుకాలే రెండవ పాపం –మోయాబీయులను, అమ్మోను, ఏదోము వారిని ఓడించాక

అమాలేకీయులను ఓడించమని సమూయేలు సౌలుతో "నీవు పోయి కనికరింపక అమాలేయులను హతము చేయుచు, పురుషుల నేమి స్త్రీల నేమి బాలురనేమి పసిపిల్లలనేమి యెద్దులనేమి గొఱ్ఱెలనేమి, ఒంటెలనేమి గార్ధభములనేమి అన్నింటిని హతము చేసి వారికి కలిగిన దంతయు బొత్తిగా పాడుచేసి అమాలేకీయును నిరాశ్రయులను చేయుము" (1సమూ 15:3). సౌలు సమూయేలు చెప్పిన ప్రకారం చేశాడు గాని అగాగు రాజును చంపకుండా బంధించాడు, శ్రేష్ఠమైన జంతువులను చంపకుండా దాచాడు. దేవుని ఆజ్ఞనలు తూచా తప్పకుండా పాటించానని సౌలు సమూయేలుతో చెప్పాడు. అయినా దేవుడు సౌలును రాజుగా కొనసాగేందుకు అనుమతినిచ్చాడు గాని ఆత్మ అతని విడిచివెళ్లిపోయాడు. సౌలు దేవుని చిత్తాన్నిగాక తన స్వంత చిత్తాన్ని అనుసరించాలనుకున్నాడు. అప్పటి నుండి సౌలు దురాత్మచేత పీడింపబడుచుండెను. ఆ సమయంలోనే ఇశ్రాయేలీయుల రాజుగా సమూయేలు దావీదును అభిషేకించెను. మొదటి సౌలు దావీదును ప్రేమించాడు, అయితే గోల్యాతును చంపినందుకు, ఫిలిష్తీయులను ఓడించినందుకు దావీదు ప్రసిద్ధి పెరగడం వలన సౌలు దావీదును బట్టి అసూయచెంది అతనిని చంపనుద్దేశించెను. అలా చేయడం వలన సౌలు మరింత దూరమైయ్యాడు. ఆఖరికి, 40ఏండ్ల పాలన అనంతరం ఒక యుద్ధంలో సౌలును అతని కుమారులు చంపబడిరి.

సౌలు రాజుగా నియమింపబడినప్పుడు ఎన్నో ఆశలు ప్రజలలో ఉండెను. అయితే సౌలు దేవునికి విధేయుడు కానందువలన అన్ని విషయాలలో విఫలంచెందాడు చివరికి మృత్యువాతపడ్డాడు. దేవుని కొరకు ఇశ్రాయేలీయుల కొరకు గొప్పకార్యాలు చేయాల్సి ఉండెను గాని అతడు జాతిని పూర్తిగా రాజకీయంగాను, ఆధ్యాత్మికంగాను విచ్ఛిన్నం చేశాడు. దేవుడు మనకందరికి జీవించుటకు ఒకే జీవితాన్ని ఇస్తాడు, అవకాశాన్ని జారవిడుచుకుంటే మరోకటి ఉండదు గనుక ఆయన కోసం జీవించుటకు కచ్చితంగా వుండుము!

# 1. సమూయేలు :అంతరంగమును చూచుట




**శీర్షిక :** సమూయేలు అనంతరం
**గ్రంథకర్త:** తెలియదు (గాదు లేదా నాతాను కావొచ్చును)
**రచన తేది:**సోలొమోను కాలంలో వ్రాయబడింది
**రచన స్థలం:** ఇశ్రాయేలు
**కాలం:** 56 సంవత్సరాలు( క్రీ.పూ. 1067–1011)
**ఎవరికోసం వ్రాయబడింది :** యూదులు
**ముఖ్యవచనం:** 1 సమూ 16:7–"అతని రూపమును అతని ఎత్తును, లక్ష్యపెట్టుకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు, నేనతని త్రోసివేసి యున్నాను"

**ముఖ్యపదాలు :** "అభిషేకించు"(7) "తిరస్కరించు" (7 సార్లు)

**ఉద్దేశము :** న్యాయాధిపతుల తరువాత ఇశ్రాయేలు చరిత్ర కొనసాగింపు మరియు రాజ్యము యొక్క ఆరంభం గురించి చూపుట

**అంశం :** అంతరంలో భక్తికి, బాహ్యమైన లోకాశకు గల పోలిక

'ఫోన్‌సెట్టియా' అనే పుష్పం క్రిస్మస్ కాలంలో బహుగా పూస్తుంది అయితే అది నిజానికి పువ్వ కాదు. అవి ఎర్రటి రంగుగల ఆకులు మాత్రమే. వాస్తవానికి నిజమైన పువ్వు అంత ఆకర్షణీయంగా ఉండదు. ఎవ్వరూ దానిని పట్టించుకోరు. మకరందం ఉండదు, పొరపాటును తింటే అనారోగ్యం పాలౌతారు. చూడడానికి ఆకర్షణీయంగా కనబడినప్పటికి అది ఆకు మాత్రమే పువ్వ కాదు. నేడు అనేక మంది అలాగే ఉన్నారు. వేషధారులు అని వారిని పిలుస్తాం. బాహ్యంగా వారు ఎంతో గొప్పగా కనబడతారు గాని అంతరంగంలో శూన్యం, భక్తిహీనత కనబడుతుంది. ఈనాడు బాహ్యసౌందర్యన్నే ఎక్కువగా గుర్తిస్తాం. అంతరంగ సౌందర్యాన్ని పట్టించుకోము. యేసు బాహ్య సౌందర్యంకంటే అంతర్ సౌందర్యమే గొప్ప అని చెబుతున్నాడు (యోహా 7:24; 1పేతురు 3:3–4). 1 సమూయేలు

గ్రంథంలో అంతర్, బాహ్య సౌందర్యాల పోలికలెన్నో ఉన్నవి.

**హన్నా** గొంద్రాలైనప్పుడు దేవుని యెదుట తన హృదయాన్ని కుమ్మరించింది. ప్రధాన యాజకుడైన ఏలీ హన్నా ప్రార్థించుచుండగా గమనించాడు. ఆమె మత్తురాలై ఉన్నట్లు భావించాడు. గద్దించాడు గాని ఆమె భక్తిపూర్వకంగా ప్రార్థిస్తున్నది. దేవుడు ఆమె హృదయాన్ని చూసి ఆమె మనవిని ఆలకించి, సమూయేలు అనే శ్రేష్టమైన కుమారుని ఇచ్చాడు ఎలీ ఆధ్వర్యంలో సమూయేలు ప్రత్యక్ష గుడారంలో ఎదిగెను.

**ఏలీ** మంచి దైవజనుడైనప్పటికీ, తన కుమారులను నియంత్రించ లేకపోయెను. వారు బాహ్యంగా భక్తిపరముగా కనబడినప్పటికీ లోపల లోభంతోను, కామంతోను, అవిధేయతతోను నిండిఉండిరి. అందుకే వారు నశించారు.

**ఇశ్రాయేలు జాతిని** నడిపించుటకు భక్తిగల యాజకులు లేకపోవడం వలన రాజు కావాలని వారు కోరారు. వారి చుట్టూ వున్న వారికి రాజులు ఉన్నట్లే తమకు కూడా కావాలనుకున్నారు. రాజు ఉంటే బాగుంటుందనుకున్నారు. వారి సమస్యలు తీరుతాయని భావించారు. కేవలం బాహ్యంగానే చూస్తున్నారు. వారికి గుణపాఠం నేర్పించాలనే దేవుడు వారికి రాజును నియమించాడు. వారు రాజును అనుసరించాల్సి ఉందిగాని అలా వారు చేయలేదు.

**సౌలు** చూడడానికి ఆజానుబాహుడు. బహుష అందరికంటె ఎత్తైనవాడు కాబట్టి రాజుగా ఉండుటకు తగినవాడని భావించారు జనులు అయితే అంతరంగంలో, అభద్రతా భావం, స్వార్థం, గర్వంతో నిండి ఉండెను. బలులను అర్పించుట ద్వారా దేవునికి అవిధేయుడైయ్యాడు(1సమూ 13). అమాలేకీయులను సర్వనాశనం చేయకుండా ఉన్నాడు (1 సమూ 15). దావీదును చంపాలని చూశాడు. చివరికి దేవుడు సౌలును తొలగించాడు.

**దావీదు** సౌలు స్థానంలో గొఱ్ఱెలకాపరియైన దావీదును దేవుడు ఎంపిక చేశాడు. సౌలు లాంటి అజానుబహుడు దావీదు కాదు గాని దేవుడు అతనిలో వున్న భక్తిని చూశాడు (1సమూ 16:7). గోల్యాతును చంపుటకు దేవుడు అంతర్‌శక్తి మీద ఆధారపడ్డాడు. బాహ్యంగా చూస్తే దావీదు రాజుగా పనికిరాడు కాని అంతరంగ బలమే అతని రాజుగా నిలువబెట్టింది.

**యోనాతాను** దావీదు నమ్మకమైన స్నేహితుడు, తన స్నేహితునికోసం యోనాతాను తన సింహాసనాన్ని వదులుకున్నాడు. వారిద్దరి మధ్య వున్న ప్రేమ, అంకితభావం

ఎంతో ధృడమైనది.

**మీకాలు, అబీగయేలు** దావీదు మొదటి భార్య మీకాలు రాకుమారి, అందమైనది. గాని లోపల ఎంతో స్వార్థంతో నిండుకున్నది, దైవభక్తిలో శూన్యం. అబీగయేలు తెలివిగలది, దీనురాలు, మామూలుస్త్రీ అయితే ఆమె అంతరంలో బలం సౌలు నుండి దావీదు తప్పించుకొనుటలో ఉపయోగపడింది. మీకాలు దావీదును విడిచి మరొకరిని పెండ్లాడింది.

**పునరుజ్జీవం** దేవునిలో అంతరంగ సంబంధంపై దృష్టిని నిలుపుతూ కొంతకాలం ఇశ్రాయేలు జాతి దేవుని వైపు తిరిగింది. దేవునితో సమీపంగా ఉండాలనే కోరిక వారిలో కలిగింది (1సమూ 7:1-2), వారు పాపానికి దూరమైయ్యారు (1 సమూ 7:3-4). వారు దేవుని ఆరాధించుటకు ఏకముగా కూడుకొని దేవుని వాక్యాన్ని ధ్యానించుటకు పూనుకున్నారు (1సమూ 7:5). దేవునిలో లోతైన అంతరంగ వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండాలనే ఆపేక్ష వారిలో ఉండెను. ఈ ఉజ్జీవానికి సారథిగా సమూయేలును దేవుడు వాడుకున్నాడు (1సమూ 7:8). వారి నూతన విశ్వాసాన్ని పరీక్షించుటకు దేవుడు ఫలిష్తీయులచే దాడి చేయించాడు, సహాయం కోసం దేవునికి మొరపెట్టుటవలన వారు ఆ పరీక్షలో నెగ్గారు (1సమూ 7:9), దేవుడు వారికి జయాన్నిచ్చి ఆశీర్వదించెను (1సమూ 7:10-11) వారు ఆయనకు వందనాలు చెల్లించి ఆరాధించారు (1 సమూ 7:12).

ఒక యువ అధికారి యుద్ధంలో చూపు పోగొట్టుకున్నాడు. తరువాత ఆర్మీ హాస్పటల్‌లో అతనికి సేవచేసిన నర్సును పెండ్లిచేసుకున్నాడు. ఒకరోజున తన గురించి, తన భార్య గురించి మాట్లాడుకునుచుండగా విన్నాడు. అతనికి చూపుగన వుంటే ఇలాంటి ఉత్తమ ఇల్లాలును భార్యగా పొందేవాడు కాదు. అతనికి చూపులేకపోవడం అతనికి “అదృష్టం” ఆ మాటలు పలికే వారి యొద్దకు అతడు వెళ్లి వారితో ఇట్లనెను. నిజమే నాకు చూపులేకుండ చేసిన దేవునికి హృదయపూర్వక వందనాలు చెల్లించుచున్నాను. ఎందుకంటే చూపు ఉంటే నేను నా భార్యలో వున్న అద్భుతమైన వ్యక్తిత్వాన్ని చూసేవాడిని నేను. నాకు తెలిసినంత వరకు అలాంటి ఉత్తమురాలును నేను చూడలేదు. ఆమె బాహ్య సౌందర్యాన్ని నేను కన్నులతో చూసినట్లయితే ఆమె అంతర్య సౌందర్యాన్ని చూడలేకపోయేవాడని నాకు చూపులేకపోవడమే మేలైంది. కాబట్టి నీవు కూడ బాహ్య సౌందర్యాన్నిగాక అంతర్

సౌందర్యానికి విలువ నిమ్ము (సామె 31:30).

## 1 సమూయేలు సంక్షిప్త వివరణ

**1. అతి క్రమణ 1-15**

ఎ) సమూయేలు (చివరి న్యాయాధిపతి) 1-8

1) సమూయేలు నిర్ణయం 1-3

2) మందసం తిరిగి వచ్చుట 4-6

బి) సౌలు (మొదటి రాజు ) 9-15

1) సౌలు ఏలుబడి 9-11

2) సమూయేలు జ్ఞాపకం చేయుట 12

3) దేవుని తిరస్కారం 13-15

**2) నమ్మకం 16-31**

దావీదు (రెండవ రాజు) 16-31

1. సౌలు స్థానంలో దావీదు 16
2. దావీదు ప్రతిఫలం 17-18
3. ప్రజల స్పందన 19-26
4. దావీదు ఆశ్రయం 27-30
5. సౌలు తొలగింపు 31

# 13. దావీదు





**ముఖ్య సంఘటనలు:** దావీదు ఆధిపత్యంలో రాజ్యం


**ముఖ్యవ్యక్తులు:** దావీదు, సౌలు, మీకాలు, బత్సెబ

**బైబిలు వచనం:** 2 సమూ 12:13– "నేను పాపము చేసితినని దావీదు నాతనితో అనగా నాతాను – నీవు చావకుండునట్లు యెహోవా నీ పాపమును పరిహరించెను"

**కాలము:** క్రీ.పూ. 1010

**ఈ సమయంలో పపంచ సంఘటనలు :** కేంద్ర అమెరికాలో మయాను రాజరికం స్థాపితమవ్వడం




దావీదు ఏలుబడిలో ఇశ్రాయేలు దేశం సుబిక్షంగా ఉండెను. విస్తీరణం, అధికారం, ప్రభావం విషయంలో అత్యున్నత శిఖరాన్ని అందుకుంది అంతకు ముందు లేదా తరువాత అలాంటిది మరల చూడలేము. దావీదు దేవునికి విధయుడై సేవించాడు. దురదృష్టవశాత్తు బత్సెబాతో దావీదు పాపం అనేక పరిణామాలకు దారి తీసి జాతిని నీరుకార్చింది.

## దావీదును కలుసుకుందాం

బైబిలులో దావీదు అనే పేరు 1000 సార్లు పేర్కొనబడింది. దావీదు కుమారునిగా పిలువబడిన యేసు అనే పేరుకూడా కేవలం 12 సార్లు మాత్రమే పేర్కొనబడింది. అతడు సాధించిన గొప్ప విజయాలను బట్టి దావీదు జ్ఞాపకం చేసుకోబడతాడు – గోల్యాత్‌ను చంపడం గొప్ప ఘనకార్యం – బత్సెబతో పాపం – విఫలం. దావీదులో అనేకులు పోల్చుకుంటారు గనుక అత్యధికులు దావీదును ఇష్టపడతారు. ఆయన కథ వినుము దానినుండి పాఠాలను నేర్చుకొనుము !!

**నేపథ్యం** దావీదు తన కుటుంబంలో చిన్నవాడు ఎనిమిదవ సంతానం. అతని తండ్రి మందను కాసేపని అతనికివ్వబడింది. అతడు బలవంతుడని చెప్పవచ్చును ఎందుకంటే సింహాన్ని ఎలుగుబంటిని చంపాడని విన్నాం. అంతేగాదు చక్కటి సంగీత విద్వాంసుడు సితారను వాయించేవాడు యువకునిగా ఎంతో నమ్మకంగా తనకు అప్పగించిన పనిని చేసేవాడు. యోసేపువలె దావీదు కూడా తన సహోదరుల హేళనకు గురైయ్యాడు. దావీదు తండ్రి అతని చిన్నతనాన్ని బట్టి మందను కాసే పనిలో నియమించాడు. అందువలన ఏకాంతంగా దేవుని సంగతులను గ్రహించగలిగాడు. దేవునిపట్ల విశ్వాసాన్ని పెంపొందించుకో గల్గినాడు. ఆ విషయాన్ని గోల్యాతును చంపినప్పుడు గ్రహించగలం. ఇశ్రాయేలు మీద రాబోయే రాజుగా సమూయేలు దావీదును తన కుటుంబం సమక్షంలోనే అభిషేకించాడు. అయితే దావీదు సింహాసనం మీద కూర్చునే ముందు ఎంతో జరుగవలసి వుంది.

**గొల్యాతు** 9 అడుగుల ఎత్తుగల ఆజానబాహుడైన ఫిలిష్తీయుడైన గొల్యాతును చంపుట ద్వారా దావీదు బయట ప్రపంచం దృష్టిలో పడ్డాడు. దావీదును బట్టి ఇశ్రాయేలీయుల ఫిలిస్తీయులను జయించగల్గుతారు. దావీదు ఎంతో పేరు ప్రఖ్యాతలు గావించాడు. అయితే సౌలు దావీదును చూసి అసూయపడెను. అందువలన దావీదు అపాయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.

**తప్పును కప్పిపుచ్చుకోవడం** 17-29 వరకు దావీదు సౌలు నుండి తప్పించుకొని పారిపోతూ కాలం గడిపాడు అలాగున పారిపోకుండా దేవుని యందు నమ్మిక ఉంచి ఉండాల్సింది. గోల్యాతును చంపినప్పుడు ఎట్లాగైతే దేవుని ఆశ్రయించాడో రాత్రి పూట భయంతో పారిపోయేవాడు. సలహాకోసం సమూయేలు నొద్దకు వెళ్లాడు. దేవుని పరిరక్షణ వాగ్దానాన్ని పొందాడు. అయినా భయాందోళనతో

యోనాతాను యొద్దకు వెళ్లాడు. యోనాతానుచేత తన తండ్రితో అబద్దం చెప్పించాడు. భయంతో పారిపోయాడు. తనలో వున్న భయాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నించాడు. దేవునిలో ఒప్పుకొని వుంటే బాగుండేది. తరచుగా పాపం కంటే చెడ్డది కప్పిపుచ్చుకోవడం (1 యోహాను 1:6-10). యోసేపును అమ్మివేసి తమతప్పును కప్పిపుచ్చుకునేందుకు తండ్రితో అబద్ధమాడినట్లుగా వారి జీవిత కాలమంతయు దోషభావనతో బాధపడ్డారు. నిర్దోషులు అనేకులు దాని వలన బాధపడ్డారు.

దావీదు నేదో ఒక విధంగా అహీమెలెకు యాజకుని చెంతకు చేరాడు. సౌలు నిమిత్తం రహస్యంగా వచ్చానని అబద్ధమాడాడు. అయితే దావీదును యాజకుడైన అహీమెలెకు నమ్మి సహాయం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న సౌలు అహీమెలెకును మరి 85 మందిని యాజకులను చంపాడు. ఇంతమంది చావుకు కారణం దావీదు తన తప్పును కప్పిపుచ్చుకోవడం వలననే.

దావీదు రక్షణకోసం శత్రువులైన ఫిలిష్తీయుల చెంతకు చేరాడు. అక్కడ పిచ్చివాని వలె ప్రవర్తించి తలదాచుకున్నాడు. దేవుని మీద విశ్వాసం ఉంచకుండా హీనస్థితికి దిగజారిపోయాడు. అయితే ఏదీ పనిచేయక విసిగి తిరిగి దేవుని ఆశ్రయించినప్పుడు దేవుడు అతని రక్షించాడు. రెండుసార్లు సౌలు మీద పగతీర్చుకునే అవకాశాన్ని జారవిడుచుకున్నాడు. అయితే నాబాలు విషయంలో అలాగు ప్రవర్తించలేదు. అబీగయేలు కలుగజేసుకొని హత్యనేరం పాలు కాకుండా దావీదును కాపాడింది. నిజంగా దేవుడు అతనిలో ఉండెను.

**కప్పిపుచ్చుకోవడం 2** కొద్దికాలానికే ఫిలిష్తీయా భూభాగానికి పారిపోయాడు. అక్కడ నివశించకూడదని దేవుడు తన ప్రజలను హెచ్చరించాడు. అయితే దావీదు అదేమిపట్టనట్లుగా వ్యవహరించెను. మొదట అన్ని సవ్యంగా జరుగుచున్నట్లుగా అనిపించినా అది దేవుని దీవెన కాకపోవచ్చు, సాతాను ఉచ్చు అది. తరువాత సిక్లగును ఏదోవిధంగా జయించారు. ఇక్కడ కూడ దేవుని నుండి తన అవసరాలను తీర్చుకోకుండా శరీర క్రియలను బట్టి తీర్చుకోవలెనని ప్రయత్నించాడు.

కొంతకాలానికే సౌలును ఇష్టపడని వేలాది మంది యూదులు దావీదుతో కూడుకొని తలదాచుకున్నారు. వారందరికి భోజనం పెట్టడం అతనివల్ల కాలేదు. దేవుని యందు నమ్మకం ఉంచకుండా తన స్వంత నిర్ణయం చేశాడు. పొరుగువారి మీద దాడిచేసి వారిని చంపివారి ఆహారాన్ని దోచుకున్నాడు. ఇదంతా ఎవరు చేశారని చెప్పకుండా

అందరిని చంపేశాడు. ఫిలిష్తీయులతో నేను యూదులను చంపి వారి ఆహారాన్ని దోచుకుంటున్నాను అని అబద్ధం చెప్పాడు. ఫిలిష్తీయులు యూదుల తమవారిని చంపుకుంటున్నారనుకునేవారు. ఆ విధంగా దావీదు తన పాపాన్ని కప్పిపుచుకునే వాడు. కప్పిపుచ్చుకోవడం పాపం కంటె ఘోరమైనది. ఇక్కడ కూడ కప్పిపుచ్చుకోవడం హత్యకు దారితీసింది. అబద్దమాడి ఫిలిష్తీయులను యూదాలతో యుద్ధం చేయుటకు సహాయపడినట్లుగా అనిపిస్తుంది. అయితే దేవుడు ఆ విధంగా జరగనీయలేదు వారు తిరిగి తమ ఇండ్లకు వెళ్లిచూడగా సిక్లగు పట్టణం పూర్తిగా దోచుకోబడి, కాల్చబడి ఉండుట వారు చూచారు. ఇతరుల పట్ల వారు చేస్తున్నదే వీరికి జరిగింది. అయితే కుటుంబాలు మాత్రం చెరపట్టబడ్డాయి. దావీదు మరియు అతని అనుచరులు వారి పాపాల నిమిత్తం పశ్చాత్తాపపడినందున దేవుడు తమ వారిని తిరిగి పొందుటకు అనుమతిచ్చాడు. కొంతకాలానికి ఫిలిష్తీయులు యూదులను ఎదుర్కొని యుద్ధం చేయగా సౌలు, అతని కుమారులు చనిపోయిరి. ఆ విధంగా రాజు అగుటకు ద్వారం తెరవబడింది.

**కప్పి పుచ్చుకోవడం 3** దేవుని పూర్ణహృదయంలో సేవించాలని, ప్రేమించాలని ప్రయత్నించిన దావీదు ద్వారా దేవుడు ఎన్నో అద్భుత కార్యాలను చేశాడు. అయితే తన పాత స్వభావానికి తిరిగి వచ్చేను. పాప స్వభావాన్ని కఠినంగా శిక్షించకపోతే రోజులు గడిచేకొద్దీ మరింత జఠిలమైపోతోంది. తన నలభై ఏండ్ల పాలనలో, ఇరవై ఏండ్ల పరిపాలన కాలం వచ్చేవరకు అతని వయస్సు 50 సంవత్సరాలు. ఎంతో పేరు ప్రఖ్యాతలు గావించాడు. అందరిచే ప్రేమించబడ్డాడు. యెరూషలేమును ముఖ్యపట్టణంగా మార్చాడు. దేవునికోసం సుందరమైన దేవాలయాన్ని నిర్మించుటకు సామాగ్రిని సమకూర్చాడు. అనేకమైన కీర్తనలు వ్రాసి ఆరాధనను నడిపించాడు. గొప్ప సంపన్నుడు, ధనవంతుడు, ఇశ్రాయేలు భూభాగము పదింతలు విస్తరించెను. ఇశ్రాయేలు ప్రపంచ ప్రఖ్యాతిగావించెను. అజేయంగా దావీదు నిలిచెను. ఆ సమయంలోనే సాతాను దాడిచేశాడు. దావీదును పాపంలో పడేయాలని వలవేశాడు. దావీదు అందులో ఇరుక్కొనిపోయాడు.

ఒక రోజున దావీదు యెరూషలేములో తన విజయాన్ని ఆస్వాధిస్తూ ఉన్నాడు. తన శత్రువులతో యుద్ధంచేయుటకు ముందుండి దేవుడిచ్చిన బాధ్యతలను నెరవేర్చేది బోయి (2 సమూ 11). యుద్ధానికి వెళ్లకుండా ఇంటిలో ఆగిపోయినందువలన

స్నానం చేసే నగ్నంగా స్త్రీని చూశాడు. చూపును మరల్చి తన దారిని వెళ్ళాల్సింది పోయి, ఆమెను మోహించాడు. తన అవసరాలను తానే తీర్చుకోవాలని ప్రయత్నించాడు. దేవుని యొద్ద కనిపెట్టి ఆయన సమకూర్పుకోసం ఎదురుచూడకుండ ఇక్కడ మరో కప్పిపుచ్చుకోవడం చేశాడు. యుద్ధంలో వున్న ఉరియాను పిలిపించి తన వలన కాక ఉరియా వలన బత్సెబ గర్భవతియైందని లోకానికి చూపేందుకు ప్రయత్నం చేశాడు. తరువాత ఈ పథకం ఫలించకపోవడం వలన ఉరియానే చంపించాడు. అక్కడి నుంచి అతని జీవితం, జాతి మొత్తం అధోపాతాళంలోనికి జారిపోయింది. అనేక సంవత్సరాలుగా సాతాను పన్నాగం పన్నుతూనే ఉన్నాడు. మొదట తన అవసరాలను తానే తీర్చుకునే యువకునిగా ఆరంభించాడు. దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంజేశాడు. తన జీవితం ఆరంభంలో కామాతురత అతనిలో ఉండెను. చట్టబద్దమైన మరియు నిషేదితమైన శారీరక క్రియలను ఆస్వాధించుటలో దిట్ట. 20వ ఏటనే అనేక మంది భార్యలను కలిగి ఉండెను. బత్సెబ అవసరం అతనికేమి లేదు. 50 ఏట బత్సెబతో సంబంధం పెట్టుకొనెను. ముప్పది ఏండ్లుగా సాతాను పన్నాగం పన్నుతూనే ఉండెను. చివరికి అది ఫలించింది.

చిన్న చిన్న కామకలాపాలను, పాపాలను గమనించుము. నీ వ్యక్తిత్వములో కనబడే చిన్న పగుళ్లను గమనించుము. నీ చట్టబద్ధమైన అవసరాలను నీ అంతట నీవే తీర్చుకోవచ్చునే అబద్ధాన్ని గమనించుము. నీ పాపాన్ని ఒప్పించి విడిచిపెట్టే బదులు కప్పిపుచ్చుకునేలా నిన్ను ప్రేరేపించే గర్వాన్ని ఒక కంట కనిపెట్టుము. పాపం ఫలితంగా దావీదు బత్సెబ, తన స్నేహితులు, సేవకులు, కుటుంబం, జాతి, తన శత్రువులతో కలిసి సాక్ష్యాన్ని పోగొట్టుకున్నాడు (2 సమూ 12:14). దేవునితో దావీదుకు సంబంధం కూడా తెగిపోయింది. పశ్చాత్తాపంలో తన పాపాలను ఒప్పుకున్నాక తిరిగి పునరుద్ధరించబడెను. తన పాపం యొక్క పర్యవసానం తన జీవితాంతం కొనసాగింది. నేటికి కూడా కొనసాగుతుంది. అప్పటి నుండే దావీదు కుటుంబం, ఇశ్రాయేలు దేశం పతనం అవడం ఆరంభించి దావీదు కథ అంతటితో మానవునికి దేవునికి మధ్య వున్న ప్రేమ సంబంధాన్ని మనం గమనించగలం. దావీదు తన పాపాలకు తీర్పును పొందాడు. పర్యవసానాలతో జీవితం మొత్తం జీవించాడు. దేవుని కనికరాన్ని బట్టి నాశనం కాకుండా కాపాడబడ్డాడు. దావీదు తన అంతరంగంలో మంచినే చేయాలనే అభిలాషను కలిగి ఉన్నాడనే విషయాన్ని

దేవుడు ఎరిగి సానుకూలంగా స్పందించాడు. దావీదు దేవుడు తీర్పును కనికరాన్ని నమ్మాడు. దావీదు ఇశ్రాయేలు రాజైనప్పటికీ, ప్రభువైన దేవుడే నిజమైనరాజు అని గ్రహించి అంగీకరించాడు.

ఇప్పుడు నీ హృదయాన్ని పరీక్షించమని దేవుని అడుగుము. "దేనా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీ కాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము. నిత్యమార్గమున నన్ను నడిపింపుము (139:23-24). ఆయన నీకు దేనిని చూపిస్తే దానిని ఒప్పుకొనుము. కప్పిపుచ్చుకొనకుము. ఎంతదాచిన దాగదు పాపం. దావీదు అనుభవం నుండి పాఠాలను నేర్చుకొనుము.